

గువహటి: రైల్వే స్టేషన్‌లో లభ్యమైన ఐఎల్‌డీని రోబో సహకారంతో నిర్వీర్యం

ఆంధ్రప్రభ

Estd 1938

www prabhanews com

Journalism first!

సంపుటి: 56 • సంచిక: 129 • శనివారం 19 ఆగస్టు 2017 • హైదరాబాద్ ✻ పేజీలు: 12+4 • వెల: 5.00 Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad

ముహూర్తం | శ్రీ హేవళంబినామ సంవత్సరం, దక్షిణాయణం, వర్ష ఋతువు, శ్రావణ మాసం, తిథి: బహుళ ద్వాదశి ఉ. 6.10 వరకు, అనంతరం త్రయోదశి; నక్షత్రం: పునర్వసు రా. 7.21 వరకు, అనంతరం పుష్యమి; అమృతకాలం: సా. 5.05 నుండి 6.35 వరకు; వర్జ్యం: ఉ. 8.06 నుంచి 9.36 వరకు, తదుపరి రా. 2.54 నుండి 4.25 వరకు; దుర్ముహూర్తం: ఉ. 5.44 నుండి 7.36 వరకు; రాహుకాలం: ఉ. 9.00 నుండి 10.30 వరకు; యమగండం: మ. 1.30 నుండి 3.00 వరకు

సమగ్ర భూ సర్వే విప్లవాత్మకం

సమగ్ర భూసర్వే ఓ విప్లవం. మిగతా రాష్ట్రాలకు ఆదర్శం. దేశవ్యాప్తంగా ఇలాంటి సర్వే నిర్వహించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది.

- హుకుమ్ సింగ్, కేంద్ర అధికారి

రైతుకు ప్రత్యక్ష లబ్ధి చేకూర్చే లక్ష్యంతో చేపట్టిన పెట్టుబడి పథకం సక్రమంగా అమలు చేయడానికి... ఏ భూమి ఎవరి ఆధీనంలో ఉందో తెలియాలి. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర భూ సర్వే చేపట్టాం.

- సీఎం కేసీఆర్

- ఈ విధానం మిగతా రాష్ట్రాలకు ఆదర్శం
- కేంద్రబృందం అధికారుల ప్రశంసలు
- ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌తో ప్రత్యేక భేటీ
- సర్వే లక్ష్యాలను వివరించిన ముఖ్యమంత్రి
- దేశవ్యాప్తంగా అవలంబిస్తామంటే ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసి పంపేందుకు హామీ



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వే అత్యంత విప్లవాత్మకమైన కార్యక్రమమని, మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ భూ వనరుల విభాగం సంయుక్త కార్యదర్శి హుకుమ్ సింగ్ ప్రశంసించారు. దీనికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారులు అందుతాయని హామీ ఇచ్చారు. శుక్రవారం ప్రగతి భవన్‌లో ఆయన తన బృంద సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర భూ సర్వేపై చర్చించారు. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర భూ సర్వేపై ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వ అధికారులకు వివరించారు. 1932-36 మధ్య నిజాం హయాంలో భూ సర్వే జరిగింది. తర్వాత మళ్ళీ ఎప్పుడూ సర్వే జరగలేదు. భూ వివరాలు సరిగ్గా లేకపోవడంవల్ల అనేక అనర్థాలు, వివాదాలు జరుగుతున్నాయి. ఏ భూమి ఎవరి యాజమాన్యంలో ఉందనే విషయంలో గొడవలు జరుగుతున్నాయి. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో మరెక్కడా లేనివిధంగా ప్రతీ ఎకరానికి ఏడాదికి రూ.8వేల చొప్పున పెట్టుబడి అందించేకార్యక్రమం తీసుకుంది. అని సీఎం వివరించారు.

రైతులకు పెట్టుబడి పథకం సరిగ్గా అమలు కావాలంటే, ఏ భూమి ఎవరి ఆధీనంలో ఉందో తెలియాలి. కాబట్టే భూ సర్వే చేస్తున్నాం. రాష్ట్రంలోని 10,875 రెవెన్యూ గ్రామాల పరిధిలో గ్రామం యూనిట్‌గా ఈ సర్వే జరుగుతుంది. ఒక్కో గ్రామంలో నెల రోజుల పాటు అధికారులు ఉండి రైతుల సహకారంతో భూ రికార్డులను ఆప్‌డేట్ చేస్తారు. వాటిని ఆన్‌లైన్‌లో ఉంచుతారు. రికార్డులన్నీ సరిచేసిన తర్వాత కొత్త పాస్‌పుస్తకాలు ఇస్తారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కూడా సంస్కరణలు తెస్తున్నాం. పారదర్శకంగా ఉండే రిజిస్ట్రేషన్ విధానం తెస్తున్నాం. రిజిస్టర్ అయిన రోజే మ్యుటేషన్ చేసేవిధంగా అధికారులకు ఆదేశాలు జారీచేశాం. ఇవన్నీ పనులు జరగడానికి భూ వివరాలు సరిగ్గా ఉండడమే చాలా ముఖ్యం. తెలంగాణ ఏర్పడక ముందు ఏ వివరాలు సరిగ్గా ఉండేవి కాదు. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన తర్వాత ప్రభుత్వానికి ఏది ఎలా ఉంది అనే విషయంలో అవగాహన వచ్చింది. ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయడానికి నిర్దిష్ట ప్రాతిపదిక ఏర్పడింది. అలాగే ఇప్పుడే భూ సర్వే ద్వారా అటు రైతులకు పెట్టుబడి పథకం, ఇటు రిజిస్ట్రేషన్ల ➩ 10వ పేజీలో...

• నేతన్నలకు తెలంగాణ ప్రభుత్వం చేయూత



చేనేతకు రాయితీలు

- పెట్టుబడి, నూలు, నిర్వహణ, విద్యుత్, శిక్షణలో సబ్సిడీలు
- టీఎస్ ఐఐసీ టెక్స్‌టైల్ పార్కుల అభివృద్ధి • ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో టెక్స్‌టైల్ పరిశ్రమను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా రాయితీలు ఇవ్వాలని నిర్ణయించింది. చేనేత రంగానికి పూర్వ వైభవం తెచ్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు చేపట్టింది. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు పరిశ్రమలశాఖ మంత్రి కేటీ రామారావు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులంతా వారానికి ఒకరోజు చేనేత దుస్తులు ధరించాలని నిబంధన విధించిన విషయం తెలిసిందే. అలాగే సినీనటి సమంతను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించి చేనేత ఉత్పత్తులకు ప్రచారం కల్పించే కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టింది. చేనేత వస్త్రాల తయా రీలో నైపుణ్యం ఉన్నప్పటికీ రాష్ట్రంలో అందుకు అనువైన పరిస్థితులు లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్ళిన నేత కార్మికులను రాష్ట్రానికి రప్పించి వారికి ఉపాధి కల్పించడంతో పాటు రాష్ట్రంలో దిగుబడి అయ్యే పత్తికి కూడా మద్దతు ధర కల్పించాలన్న నిర్ణయంతో ➩ 10వ పేజీలో...



"రాజీనామా నిర్ణయంపై కొద్దివారాలుగా తీవ్ర తర్జనభర్జనలు పడ్డాను. చివరకు త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఎండీ, సీఈవో బాధ్యతల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నా. నిరాధార, వ్యక్తిగత విషపూరిత దాడులను నిలువరిస్తూ పనిచేయలేను. బోర్డుకు, మూర్తి వంటి హైప్రొఫైల్ వ్యవస్థాపకులకు మధ్య మూడేళ్లుగా ఎంతో నలిగిపోయా."

- విశాల్ సిక్కా

ఇన్ఫోసిస్‌లో మళ్లీ చిచ్చు

- సీఈఓ విశాల్ సిక్కా రాజీనామా • వైస్ చైర్మన్‌గా కొనసాగింపు
- 2018 మార్చి దాకా సంస్థలోనే • పాలక మండలి కూడా సిక్కాతోనే
- నారాయణమూర్తిపై నిప్పులు • తాత్కాలిక సీఈఓగా ప్రవీణ్‌రావు 7

"సిక్కా ఆరోపణలు నిరాధారమైనవి. వాటిపై స్పందిస్తే నా ఆత్మగౌరవానికే భంగం. ఇన్ఫీ బోర్డు ప్రకటన పూర్తిగా చదివాను. నాపై ఆరోపణలు బాధాకరం. వీటికి సరైన సమయంలో బదులిస్తా. 2014లో బోర్డు నుంచి నేనే స్వయంగా తప్పుకున్నాను. నా పిల్లల కోసం ఇన్ఫీలో అధికారాలను గానీ, డబ్బును గానీ ఆశించలేదు."

- నారాయణమూర్తి



9, 10 షెడ్యూల్స్‌లోని సంస్థల విభజనకు

వీడిన చిక్కుముడి



షీలాబేడీ కమిటీ మార్గదర్శకాలకు అంగీకారం

- స్థిర, చరాస్తుల పంపిణీపై ఇరు రాష్ట్రాల మధ్య స్పష్టత
- తుది దశకు చేరిన కసరత్తు
- విధివిధానాల రూపకల్పన
- కీలక నిర్ణయాలపై త్వరలో రెండు రాష్ట్రాల సీఎస్‌ల భేటీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: విభజన ప్రక్రియలో ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న చిక్కుముడి సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మూడేళ్ళ సుదీర్ఘకాలం తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల మధ్య సమన్వయం కుదిరింది. పునర్విభజన చట్టంలోని 9వ, 10వ షెడ్యూల్‌లలో పేర్కొన్న ప్రభుత్వరంగ సంస్థలు, పరిశోధనా కేంద్రాలు, విశ్వ విద్యాలయాలు 58:42 నిష్పత్తిలో చర, స్థిరాస్తులను విభజించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. అదే నిష్పత్తిలో ఆయా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులను కూడా విభజించి సమస్యకు ➩ 10వ పేజీలో...

సింగరేణి బొనాంజ

- ఒప్పంద కార్మికుల వేతనాలు పెంపు
- ఈ ఏడాది జనవరి 19నుంచి అమలు
- 14,921 మంది కార్మికులకు లబ్ధి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సింగరేణి కాలరీస్‌లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిన వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెరగనున్నాయి. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి.. ప్రతి సంస్థలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీవన ప్రమాణాలు పెరగాలన్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలకు అనుగుణంగా సింగరేణి ➩ 10వ పేజీలో...



ఫిన్‌ల్యాండ్‌లో ఉగ్రదాడి

- కత్తులతో విరుచుకుపడ్డ అగంతకులు • ముగ్గురు మృతి, ఐదుగురికి గాయాలు
- రంగంలోకి పోలీసులు.. ఒకరి అరెస్టు 11



దత్తన్నకు ప్రమోషన్?!

- నిర్మలాసీతారామన్‌కు పార్టీ బాధ్యతలు
- కేంద్రమంత్రిగా రాంమాధవ్... లేదంటే ఏపీ నుంచి హరిబాబుకు అవకాశం
- కొత్త కేబినెట్ కూర్పుపై ఊహాగానాలు
- ఏఐఏడీఎంకే విలీనంతో ముడిపడ్డ కసరత్తు
- ఎన్నికలే లక్ష్యంగా మార్పులు.. చేర్పులు
- గవర్నర్ల పదవుల భర్తీకి కేంద్రం చర్యలు



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: తమిళనాట అన్నాడీఎంకే రెండు వర్గాల విలీనం దాదాపు ఖరారైపోయింది. ఇదే ఊపులో కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ కసర త్తు కూడా వేగవంతమైంది. ఈసారి పునర్వ్యవస్థీకరణలో కొత్తగా జేడీ(యూ)తో పాటు ఏఐఏడీఎంకే పార్టీలకు చోటు కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో జేడీ(యూ) ఇప్పటికే తమ అభ్యర్థుల పేర్లను అందజేసినట్టు తెలుస్తోంది. అన్నా డీఎంకే విషయంలోనే ఇంత వరకు జాప్యం జరుగుతూ వచ్చింది. ఇందుక్కారణం రెండుగా చీలిపోయిన ఆ పార్టీ విలీనంలో జరిగిన జాప్యమే. ఇప్పుడు ఆ విలీనం ప్రక్రియ చివరి దశకు చేరుకోవడంతో ఇటు బీజేపీలోని పెద్దలు, ప్రభుత్వాధినేతలు ➩ 10వ పేజీలో...



మేడారం జాతర... అంతర్జాతీయ పండుగ





• మహాజాతరలో హైటెక్ సేవలు • శబరిమలై తరహాలో సౌకర్యాలు • శాశ్వత హెలీప్యాడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యత • వంద కోట్లతో అభివృద్ధి పనులు • జాతర ప్రాంగణంలో సీసీ కెమేరాలు • డ్రోన్ కెమేరాలతో పర్యవేక్షణ • పకడ్బందీ ప్రణాళికలతో జాతర ఏర్పాట్లు

భూపాలపల్లి, కెఎన్ఎన్ : మేడారం మహా జాతరకు అంతర్జాతీయ గుర్తింపు అభించే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. దేశంలో మహాకుంభమేళా తరువాత అధికంగా భక్తులు పాల్గొనే మహాజాతర మేడారం సమ్మక్క - సారలమ్మ కావడం విశేషం . రెండు సంవత్సరాలకొకసారి జరిగే మేడారం జాతరకు కోటికిపైగా భక్తులు హాజరు అవుతారు. 2018 జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3వ తేది వరకూ జరుగనున్న జాతరకు భారీ ఏర్పాటు చేస్తున్నారు. గత ఆరు నెలలుగా జాతరకు ఏర్పాట్ల చేపట్ట డా నికి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి జాత రలో చేపట్టాల్సిన పనులకు సంబం ధించిన ప్రతిపాదనల ను సిద్ధం చేశారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతరకు వంద కోట్ల వరకు ఖర్చు చేయడానికి సూత్రప్రాయంగా అవకాశం కల్పించారు. వాస్తవానికి 150 కోట్లు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా యంత్రాంగం పంపించింది. అయితే సమగ్ర పరిశీలిన అనంతరం వంద కోట్లను జాతర అభివృద్ధి కేటాయించడానికి నిర్ణయానికి వచ్చారు. ఇక మిగిలిన ఐదు నెలల కాలంలో జాతరకు అవసరమైన పనులను చేపట్టడానికి పనులకు సంబంధించిన టెండడర్లను పూర్తి చేసి ప్రారంభించే బాధ్యతలను ఆయా శాఖలకు అప్పగిం చారు. సెప్టెంబర్ మొదటి వారం నుంచి జాతర పనులు ప్రారం భించే విధంగా అన్ని శాఖల అధి కారులు బాధ్య తలను చేపట్టా రు. ఈ సారి జాత రలో శబరిమలైలో అనుసరించిన తాగునీటి రవాణా, శానిటేషన్ తదితర సౌకర్యాలను ఇక్కడ కూడా అమలు చేయనున్నారు. ఆరు నెలల క్రితమే జిల్లా నుంచి ఉన్నత స్థాయి అధికారుల బృందం శబరిమలైకి వెళ్లి వచ్చారు. అంతేకాకుండా ఈ సారి కూడా ప్రయాణికులకు ఇబ్బందులు కలు గకుండా వన్‌వే ట్రాఫిక్ నియంత్రణ అమలు చేయ నున్నారు. జాతర ప్రాంగ ణంలో పలు చోట్ల సీసీ కెమెరాల ఏర్పాటును గతం కంటే రెండింతలు చేయనున్నారు. జంపన్న వాగు, స్నాన ఘట్టాలు, దేవతల గద్దెల పరిసరాలు, తాడ్వాయి , నార్లాపూర్ తదితర రోడ్డు మార్గంలో భక్తులు ఎక్కువగా బస చేసే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు



చేయనున్నారు. జాతరను సందర్శించే జాతీయ, అంతర్జాతీయ భక్తుల సౌకర్యార్థం కోసం రెండు, మూడు హెలీప్యాడ్ నిర్మాణం స్థలాలను ఇప్పటికే గుర్తించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ సారి జాతరలో ఉపయోగించడానికి పోలీసు యంత్రాంగం కృత నిశ్చయంతో ఉంది. జాతరలో ఎలాంటి అవాం చనీయ సంఘట నలు జరుగకుండా జిల్లా ఎస్పీ భాస్కరన్ ఇప్పటికే జాతర ప్రాంగనాన్ని రెండు మూడు సార్లు సందర్శించారు. ట్రాఫిక్ సమస్యలు, దొంగతనాలు, దోపిడీలు తదితర చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు తావు లేకుండా చర్యలు చేపట్టనున్నారు. ఈ సారి డ్రోన్ కెమెరాలను ఉపయోగించాలని నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీష్‌గఢ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి అధిక శాతం భక్తులు మేడారం జాతరకు తరలి వస్తారు. భక్తులకు తాగు నీరు, మరుగుదొడ్లు స్నానాల గదులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోనున్నారు. జాతరకు వచ్చే భక్తులకు అమ్మవారి దర్శణం తక్కువ సమయంలో జరగాడా నికి మరో రెండు ద్వారాలను చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. గతంలో జరిగిన జాతర కంటే ఈ సారి 20 శాతం భక్తులు అధికంగా వస్తారని అధికారులు భావిస్తున్నారు. జాతరలో నిరంతరం విద్యుత్ సౌకర్యం అందుబా టులో ఉండే విధంగా అధికారులు ఇప్పటి నుంచే చర్యలు చేపట్టారు. గత జాతరలో నిరంతరం విద్యుత్ సరఫరా చేసి మంచి పేరును ఈ జాతరలో నిలుపుకునే ఆలోచనలో విద్యుత్ అధికారులు అడుగులు ముందుకు వేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు కూడా ఇప్పటికే జాతర ప్రాంగణంలో బస్‌స్టాండ్ ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించారు. జాతర ప్రాంగణం లో సింగరేణి అధికారులు పర్మినెంట్ టాయ్‌లెట్లను నిర్మిస్తు న్నారు. అలాగే టూరిజం శాఖ నుంచి హరిత హోటల్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఈసారీ జాతరకు ముందు గా నే భక్తులకు అవసరమైన సౌకర్యాలు సమకూర్చ డానికి జిల్లా యంత్రాంగం నిమగ్నమైంది.



విశ్వవిద్యాలయాలకు పునర్వైభవం!

• రూ. 420 కోట్లు కేటాయింపు • వరంగల్‌లో పదికోట్లతో ఉస్మానియా సెంటినరీ బ్లాక్ • డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

వరంగల్, కెఎన్ఎన్ బ్యూరో : ఉస్మానియా విశ్వవిద్యాలయం శతజయంతి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో వరంగల్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యయంతో ఓయూ సెంటినరీ బ్లాక్ నిర్మాణం చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి వెల్లడించారు. ప్రస్తుతం హన్మకొండలోని సుబేదారి ప్రాంతంలో ఉన్న ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంస్థలంలో సెంటినరీ బ్లాక్ నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. 60 ఏళ్లక్రితం నిర్మించిన ఆడిటోరియం భవనం శిథిలావస్తకు చేరుకున్నదని, దాన్ని కూల్చివేసి అదే స్థలంలో అదునాతన హంగులతో కొత్త ఆడిటోరియం నిర్మించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ శతజయంతి ఉత్సవాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల నుంచి రూ. 10 కోట్లు ఈ ఆడిటోరియం నిర్మాణానికి వెచ్చించనున్నామని దానికి ఉస్మానియా సెంటనరీ బ్లాక్‌గా నామకరణం చేయనున్నట్లు చెప్పారు. శుక్రవారం సాయంత్రం శ్రీహరి ఆర్ట్స్ కళాశాల, ఆడిటోరియంను పరిశీలించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ఆర్ట్స్ కళాశాల 1975 నాటికి ఉస్మానియాకు అనుబంధ పీజీ సెంటర్‌గా కొనసాగేదని తాను ఆ కళాశాలలో విద్యార్థిని అని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ వంద సంవత్సరాల ఉత్సవాలు జరుగుతున్నందున ఓయూ అనుబంధ కళాశాల అభివృద్ధికి మౌళిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం రూ.200 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ యేడాది ఏప్రిల్‌లో ఉస్మానియా శతజయంతి ఉత్సవాలను రాష్ట్రపతి ప్రారంభించారన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా యూనివర్సిటికి పూర్వ అనుబంధంగా ఉన్న వరంగల్ ఆర్ట్స్ కళాశాలలో గుర్తింపుగా ఏదైన నిర్మాణం తలపెట్టాలని ప్రభుత్వానికి ఆలోచన ఉందన్నారు. పలు మార్లు ఈ విషయం కాకతీయ యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి పట్టించుకోక పోవడంతో తానే స్వయంగా పరిశీలించానని చెప్పారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో 60 ఏళ్ల క్రింద నిర్మించిన ఆడిటోరియంలో జీర్ణావస్థకు చేరుకుందని, దాన్ని కూల్చివేసి అదేస్థానంలో ఓయూ ఉత్సవాల గుర్తింపుగా సెంటినరీ బ్లాక్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. 1500 మంది కూర్చునే విధంగా పెద్ద ఆడిటోరియం, మరో రెండు మినీ కాన్ఫరెన్స్ హాల్స్, కాపేటేరియా, కార్యాలయం, పార్కింగ్ సముదాయంతో భవన నిర్మాణం చేయనున్నామన్నారు. తక్షణమే ఇంజనీర్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయించి రెండు మాసాలల్లో డిజైన్ డీపిఆర్ టెండర్లు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, యూనివర్సిటీ అధికారులను కడియం ఆదేశించారు. ఇది పూర్తయితే వరంగల్ లాంటి విద్యాకేంద్రానికి ఆధునిక వసతులతో కలిగిన ఆడిటోరియం కాన్ఫరెన్స్ హాల్ అందుబాటులోకి వస్తాయని అంతే కాకుండా కళాశాలకు ఆదాయ వనరులుగా మారుతుందని శ్రీహరి అన్నారు.

ఖాళీలను తక్షణమే భర్తీచేయండి

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఉన్న ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిప్యూటీ సీఎం శ్రీహరి విశ్వవిద్యాలయాల ఉపకులపతులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 11 విశ్వవిద్యాలయాల్లో 1550 ఖాళీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మంజూరు ఇచ్చిందన్నారు. పోస్టులను భర్తీ చేసే అధికారాన్ని యూనివర్సిటీలకే అప్పగించామన్నారు. 159 మంది ప్రొఫెసర్లు, 717 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 734 అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. వాటిని భర్తీ చేసే అధికారాన్ని వైస్ ఛాన్సలర్‌కు అప్పగించామన్నారు. గత ప్రభుత్వం జి ల్లాకో యూనివర్సిటీ ఏర్పర్చిందే తప్పా.. వాటిలో బోధన సిబ్బంది నియామకాలు, మౌలిక వసతుల కల్పనను పట్టించుకోలేదని అన్నారు. నిధులు, ప్యాకల్టీ లేక యూనివర్సిటీలు నీరసించాయన్నారు. దీంతో నాణ్యతతో కూడిన విద్యాబోధన కొరవడిందని, రెండు దశాబ్దాలుగా ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో విశ్వవిద్యాల యాల్లో విద్యాబోధన అస్తవ్యవస్థంగా తయారైందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విశ్వవిద్యాలయ అభివృద్ధికి రూ.420 కోట్ల నిధులు, 1550 ఖాళీ పోస్టుల భర్తీకి మంజూరు ఇచ్చిందన్నారు.యూని వర్సిటి వ్యవహారాల్లో తమ ప్రభుత్వం జోక్యం చేసుకోదని, మా అజమాయిషి ఉండదని, పదే పదే వైస్ ఛాన్సలర్ సమావేశాలల్లో స్పష్టం చేశామన్నారు. వీసీలు యూనివర్సిటీ అభివృద్ధి ఖాళీల భర్తీపై దృష్టిపెట్టాలని సూచించారు. విద్యాప్రణాళిక, పరిశోధన విద్యపై దృష్టిసారించాలని తెలంగాణ విశ్వవిద్యాలయాలు ఇతర రాష్ట్రాల యూనివర్సిటీలకంటే పై చెయిగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపు కోసం విచారణ సాగుతున్నదని త్వరలోనే కాకతీయ విశ్వవిద్యాలయం ఇన్స్‌పెక్షన్ జరుగుతుందన్నారు. న్యాక్ గుర్తింపు వస్తే యూజీసీ నిధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, దాని వల్లయూనివర్సిటీలు మరింత అభివృద్ధి సాధిస్తాయని శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదిశగా యూనివర్సిటీల అధికారులు దృష్టి పెట్టి టీం వర్క్ చేయాలని గ్రూపులు,రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పరంగా విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ఎప్పుడు సహకారం ఉంటుందని శ్రీహరి అన్నారు. విలేకరులసమావేశంలో ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, కేయూ ఉపకులపతి ఆచార్య,. ఆర్. సాయన్న, రాష్ట్ర వికలాంగుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వాసుదెవరెడ్డి, జాయింట్ కలెక్టర్ దయానంద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ స్థాపన అద్భుతంగా ఉండాలి

• 125 అడుగుల ఎత్తు నిర్మించాలన సీఎం నిర్ణయం
• అర్కిటెక్ కన్సల్టెంట్‌కు మంత్రి జగదీశ్‌రెడ్డి సూచన

హైదరాబాద్,ఆంధ్రప్రభ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ స్థాపన దేశానికే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దాలని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి సూచించారు. సీఎం చంద్రశేఖర్ డ్రీమ్ ప్రాజెక్టు అయిన అంబేద్కర్ విగ్రహ స్థాపన రాష్ట్రానికి రోల్‌మోడల్‌గా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. 125 అడుగులు ఎతైన విగ్రహం ఏర్పాటుకు ఢిల్లీలోని నోయిడా ప్రాంతానికి చెందిన డిజేయిన్ స్టూడియో అసోసియేట్స్ ముందుకు వచ్చి నమునాలు సిద్ధం చేశారు . శుక్రవారం మంత్రి జగదీశ్‌రెడ్డి సచివాలయంలో వారితో సమావేశం కాగా.. విగ్రహానమునాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి నమూనాలను పరిశీలించిన తర్వాత కొన్ని మార్పులు, సూచనలు చేశారు. విగ్రహం ఏర్పాటు ఎంత స్థలంలో ఉండాలనే దానిపై చర్చించి తదుపరి సమావేశం నాటికి కొలిక్కి వచ్చేలా చూడాలని డిజేయిన్ అసోసియేట్స్ సభ్యులతో పాటు అధికారులను మంత్రి ఆదేశించారు. విగ్రహం ఏర్పాటుకు సంబంధించి కమిటి సభ్యులు గతంలోనే చైనా, సిక్కిం తదితర ప్రాంతాలను సందర్శించారు. ఈ సమావేశంలో బుద్ధవనం అభివృద్ధి ఛైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య, ఎమ్మెల్యేలు వేముల విరేశం, గాదరి కిషోర్, ఎస్సీ అభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్‌మిశ్రా, ఆర్ అండ్ బీ ఈసీ గణపతిరెడ్డి, ఎస్సీ అభివృద్ధి శాఖ డైరెక్టర్ పి. కరుణాకర్, జెన్‌టీయూ శిల్పి శ్రీనివాస్‌రెడ్డి, డిజేయిన్ అసోసియేట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వర్సిటీల పరిధి మార్పు?

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం 10 జిల్లాలను కాస్త 31 జిల్లాలుగా విభజించింది. ఈ నేపథ్యంలో గతంలో ఉన్న యూనివర్సిటీల పరిధిని మార్చుతూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. సర్కార్ నిర్ణయంతో కొన్ని జిల్లాలు గతంలో ఒక యూనివర్సిటీలో ఉండగా ఇప్పుడు మరొక యూనివర్సిటీ పరిధిలోకి వెళ్లాల్సి వచ్చింది. ప్రధానంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గతంలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉండగా ఇప్పుడు అది కాస్త రెండు యూనివర్సిటీల పరిధిలోకి వెళ్లింది. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలు తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోకి రాగా, మంచిర్యాల, కుమురం భీం జిల్లాలు కాస్త శాతవాహన యూనివర్సిటీలోకి వెళ్లాయి. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలు మాత్రమే ఉన్నాయి. గతంలో మెదక్ జిల్లాను తెలంగాణ వర్సిటీ పరిధిలోకి మార్చగా అప్పుడు ఆ జిల్లాకు చెందిన మంత్రులు దానిని వ్యతిరేకించి ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోనే కొనసాగేలా చూశారు. ఇప్పుడు కూడా అలాగే ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోనే కొనసాగుతోంది.

ప్రస్తుత యూనివర్సిటీల పరిధి

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్, సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలు ఉన్నాయి. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, జనగాం, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాది కొత్తగూడెం జిల్లాలు ఉన్నాయి. శాతవాహన వర్సిటీ పరిధిలోకి కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కుమురంభీం, మంచిర్యాల జిల్లాలు ఉన్నాయి. యూనివర్సిటీ పరిధిలో నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోకి నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలు యధాతథంగా కొనసాగుతున్నాయి. పాలమూరు యూనివర్సిటీ పరిధిలో మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల జోగులాంబ జిల్లాలు ఉన్నాయి.

ప్రస్తుతం జిల్లాలను కేవలం రెవిన్యూ, పోలీస్ విభాగాల్లో మాత్రమే విభజించారు. త్వరలోనే మిగిలిన అన్ని అంశాల్లోనూ మార్పులు జరగనున్నాయి. ఇప్పుడు కేవలం భౌగోళిక హద్దులు మాత్రమే మారాయి. ఈ నేపథ్యంలో వర్సిటీల పరిధులను మార్పు చేస్తూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. తరువాత కాలంలో పూర్తిస్థాయిలో మార్పులు వచ్చాక వర్సిటీలకు స్పష్టమైన పరిధులు ఏర్పడనున్నాయి.

ఆందోళన చెందొద్దు

• 17న సీట్ల కేటాయింపు పొందిన వారు కాలేజీల్లో చేరాలి: ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పాపిరెడ్డి

హైదరాబాద్,ఆంధ్రప్రభ: డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడం కోసం మూడో విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య తుమ్మల పాపిరెడ్డి తెలిపారు. 17న సీట్లు కేటాయింపు అయిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరాలని సూచించారు. 11న సీట్ల కేటాయింపు జరిగిన విద్యార్థులకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. అయితే సీజీజీలో జరిగిన సాంకేతిక లోపం మూలంగా 11న ఏ కాలేజీలో అయితే సీటు పొందారో... 17న జరిగిన సీట్ల కేటాయింపులో అదే కాలేజీలో సీటు రాని వారు ఉన్నారని, అటువంటి వారి సమస్య తమ దృష్టికి వచ్చిందని వారికి నష్టం జరగకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఈ సమస్యతోపాటు డోస్టులో వస్తున్న ఇతర సమస్యలను పరిష్కరించడం కోసం శనివారం డోస్టు కమిటీ సమావేశం అవుతున్నట్టు సమాచారం.




ఇదీ సమస్య

మూడో విడతలో దరఖాస్తు పక్రియను జూలై 31తో ముగించి ఆగస్టు 4న సీట్ల కేటాయింపు చేస్తామని డోస్టు కన్వీనర్ ప్రకటించారు. అయితే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఎక్కువ సమయం ఇవ్వాలనే ఉద్దేశంతో సీట్ల కేటాయింపును 7వ తేదికి పొడిగించారు. 7న సీజీజీలో సాంకేతిక లోపం తలెత్తడంతో దానిని కాస్త 9కి పొడిగించారు. 9న సీట్ల కేటాయింపు చేయకపోగా 10 అర్ధరాత్రి కేటాయింపులు చేశారు. సీటు పొందినట్టు సమాచారం అందుకున్న విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరాలని వెళ్లగా ఆయా కాలేజీలు సర్వర్ డౌన్ ఉంది తమకు కేటాయింపుపై స్పష్టత లేదని, కేటాయింపులు మరోసారి జరుగుతాయని యాజమాన్యాలు చెప్పాయి. దీంతో విద్యార్థులు వెనుదిరిగారు. ఆ తరువాత నుంచి 4 రోజులపాటు సెలవులు వచ్చాయి. ఈ నేపథ్యంలో 16న సీట్ల కేటాయింపు చేస్తారేమోనని ఎదురు చూసిన విద్యార్థులకు నిరాశే ఎదురయింది. 17న సీట్ల కేటాయింపు జరిగింది. ఇక్కడే అసలు సమస్య ప్రారంభం అయింది. విద్యార్థికి 11న ఏ కాలేజీలో అయితే సీటు వచ్చిందో... 17న జరిగిన కేటాయింపులో 11న కేటాయించిన కాలేజీ కాకుండా వేరే కాలేజీలో సీటు పొందినట్టు సమాచారం వచ్చింది. దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. 11న సీటు పొందిన విద్యార్థుల్లో కొందరు ఆయా కాలేజీల్లో చేరారు. ఫీజులు సైతం చెల్లించారు. 11న జరిగిన కేటాయింపుల్లో మంచి కాలేజీలో సీటు పొందిన వారు 17న జరిగిన కేటాయింపులో అంత మంచి కాలేజీలో సీటు రాలేదు. దీంతో విద్యార్థులు పాత కాలేజీలోనే ఉండాలని కోరుకుంటున్నారు. కొత్త కాలేజీలో చేరడానికి ఇష్టపడటం లేదు. కానీ అధికారులు మాత్రం 11న జరిగిన కేటాయింపులు కాకుండా 17న జరిగిన కేటాయింపులే ఫైనల్ అని చెబుతున్నారు. ఇటువంటి సమస్య ఎంత మంది విద్యార్థులకు ఉందో పూర్తి వివరాలను తీసుకుని వారికి నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ పాపిరెడ్డి చెబుతున్నారు.

డోస్టు కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్-1 ఆచార్య ఆర్ లింబాద్రి ఉస్మానియా యూనివర్సిటీలో న్యాక్ బృందం పర్యటిస్తున్న నేపథ్యంలో ఆ పనుల్లోనే నిమగ్నమయి ఉన్నారు. డోస్టు వ్యవహారాలను ఇంకా చూడటం లేదు. దీంతో సీజీజీలో తలెత్తిన సాంకేతిక సమస్యలపై ఆయన దృష్టి సారించలేకపోయారు. దీంతో విద్యార్థులకు నష్టం జరిగిందని వారికి నష్టం జరగకుండా చూడాలని అధికారులు భావిస్తున్నారు.

రూ. 250కోట్లతో స్టార్టప్స్ అభివృద్ధి

• విజ్ఞాన రాజధానిగా తెలంగాణ



హైదరాబాద్, ఆంధ్రప్రభ: దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో స్టార్టప్స్ అభివృద్ధికి రూ.250కోట్లు ఖర్చు చేయనున్నట్టు పరిశ్రమలు ఐటీ శాఖల ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ వెల్లడించారు. శుక్రవారం సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులార్ బయాలజీ (సీసీబీఎం)లో నీతి అయోగ్ సహకారంతో ఏర్పాటు చేసిన అటల్ ఇంకుబేటర్ సెంటర్‌కు జయేశ్ రంజన్ ప్రారంబోత్సవం చేశారు. ఈ సందర్భంగా జయేశ్ మాట్లాడుతూ రాష్ట్రం లో స్టార్టప్స్ అభివృద్ధికి తొలిదశలో రూ50కోట్లు, రెండవ దశలో రూ200కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రాజధానిగానే కాకుండా దేశానికి నాలెడ్జ్ క్యాపిటల్‌గా కూడా హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందుతోందన్నారు. రెండేళ్ల కిందట ప్రారంభించిన టీ-హబ్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతూ వస్తోందన్నారు. త్వరలో గ్లోబల్ ఎంటర్ ప్రైన్యూర్స్ సమ్మిట్‌కు కూడా హైదరాబాద్ వేదిక కాబోతోందన్నారు. సీఎం కేసీఆర్ ప్రోత్సాహంతో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఇటు వంటి కార్యాక్రమాలకు కీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారన్నారు. నీతి ఆయోగ్‌కు నాలుగువేల దరఖాస్తులు రాగా అందులో బయోటెక్నాలజీకి సంబంధించి అటల్ ఇన్నోవేషన్ మిషన్ కింద హైదరాబాద్ సీసీబీఎం ఎంపిక కావాటం తెలంగాణా రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. బయోటెక్నాలజీ , లైఫ్‌సైన్స్ వంటి అంశాల్లో నూతన పరిశోధనలకు సీసీబీఎంలో ఏర్పాటు చేసిన అటల్ ఇంకుబేషన్ సెంటర్ ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. క్యాన్సర్ , మధుమేహం వంటి వ్యాధిలక్షణాలను ప్రారంబదశలోనే గుర్తించి వాటి చికిత్సకు ఇటు వంటి పరిశోధనలు దోహదపడతా యని జయేశ్ రంజన్ పేర్కొన్నారు. సీసీబీఎం డైరెక్టర్ రాకేశ్ మిశ్రా మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన ఎన్నో రకాల ఆధునిక పరిశోధనలు సీసీబీఎం లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నీతి ఆయోగ్ సహకారంతో అటల్ ఇంకుబేషన్ సెంటర్ ద్వారా మరింత ప్రగతిని సాధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీబీఎం అటల్ ఇంకుబేటర్ లో చేరేందుకు వచ్చిన నాలుగు కంపెనీలతో ఎంవోయులు కుదర్చుంది.

నేడు, రేపు వర్ష సూచన

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఈశాన్య రాష్ట్రాలను వణికిస్తున్న పెనుతుపాను తెలుగు రాష్ట్రాలపై కూడా కొంతమేరకు ప్రభావం చూపుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తునారు. శుక్రవారం మధ్యాహ్నానికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోకి విస్తరించిన అల్పపీడనం కారణంగా అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఈ ప్రభావం మరో రెండు రోజులపాటు ఉంటుందని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం, హైదరాబాద్‌లోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ వర్షాలు వ్యవసాయ రంగాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతాయని, పంటల సాగుకు మేలు చేస్తాయని వ్యవసాయ వర్సిటీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అల్పపీడనానికి తోడు రుతుపవనాలు కూడా చురుకుగా కదులుతున్నందున కొన్ని చోట్ల కుండపోత వర్షాలు కూడా కురిస్తాయని అంచనా వేశారు. గడిచిన 24 గంటల్లో వరంగల్ జిల్లా ఖానాపూర్, మహబూబాబాద్, గూడూరు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లా చింతకాని, గార్ల, దుమ్ముగూడెం తదితర ప్రాంతాల్లో 3 నుంచి నాలుగు సెంటిమీటర్ల చొప్పున వర్షపాతం రికార్డయింది. మిగతా అనేక ప్రాంతాల్లో 2 సెంటిమీటర్ల వరకు వర్షం కురిసింది. అల్పపీడనం మరింతగా బలపడితే భారీ వర్షాల తీవ్రత మరిన్ని రోజులపాటు కొనసాగనుంది.

ఎస్సారెస్పీ రెండోదశ పనులకు నిధులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎస్సారెస్పీ రెండోదశ పెండింగ్ పనులకు ప్రభుత్వం శుక్రవారం నిధులు మంజూరు చేసింది. కాకతీయ మెయిన్ కెనాల్, డిబిఎం 65వద్ద కొన్ని నిర్మాణాలు జరిపేందుకు ప్రభుత్వం రూ.65లక్షలు మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. నీటిపారుదల శాఖ స్పెషల్ సిఎస్ జోషి శుక్రవారం ఈ ఉత్తర్వులు జారీచేశారు.

మెటర్నిటీ సెలవు

12 నుండి 26 వారాలకు పెంపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగినులకు ప్రస్తుతం ఉన్న 12వారాల మెటర్నిటీ సెలవును 26వారాలకు పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారీచేసింది. మహిళా ఉద్యోగి డెలివరీ అంచనా సమయానికి ముందు 8వారాలకు మించకుండా ఈ మొత్తం సెలవును వినియోగించుకోవాల్సి ఉంటుంది. మెటర్నిటీ బెనిఫిట్ చట్టం-1961లో మార్పులు చేసి, భారత ప్రభుత్వ అధికారిక గెజిట్‌లో ప్రచురించిన నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం ఈ మెటర్నిటీ సెలవులను పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. ఇద్దరు, అంతకంటే ఎక్కువ పిల్లలు ఉన్న మహిళా ఉద్యోగుల విషయంలో 12వారాల సెలవును కొనసాగించడం జరుగుతుందని యాజమాన్యం పేర్కొంది.

ఫలించిన ఎంపీ కవిత కృషి

వేతనాలు, మెటర్నిటీ లీవ్‌లపై కొంతకాలంగా ఒత్తిడి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సింగరేణి కార్మికుల సమస్యలపై గత కొంతకాలంగా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్న నిజామాబాద్ ఎంపీ, తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కృషి ఫలించింది. సింగరేణి కాలరీస్‌లో ఔట్‌సోర్సింగ్ పద్దతిన వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశించడం, ఇందుకు అనుగుణంగా సింగరేణి సంస్థ ఆదేశాలు జారీచేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేసింది. గత కొన్ని మాసాలుగా..ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని కేంద్ర కార్మికశాఖకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ నిర్ణయం వల్ల 14,921మంది కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. మరోవైపు మెటర్నిటీ లీవు కూడా మహిళా ఉద్యోగినులకు 12వారాల నుండి 26వారాలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం, తన వినతిని మన్నించడంపై ఆమె హర్షం వ్యక్తం చేసింది.

జీఎస్టీ ఫైలింగ్‌లో కీలక సవరణలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: జీఎస్టీపన్ను ఫైలింగ్‌లో పలు సవరణలను అమలులోకి తెస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యాపారులు తమ ట్రేడ్‌కు చెందిన పన్ను ఫైలింగ్‌లను జీఎస్‌టీఆర్-3కి బదులుగా జీఎస్‌టీఆర్-3బి ఫారాన్ని వాడాలని జీఎస్టీ కౌన్సిల్ తీర్మానించిన నేపథ్యంలో ఈ సవరణను అమలులోకి తెచ్చారు. ఈ నెల 20 వరకు చివరి తేదీగా నిర్ధారించారు. ఆ తర్వాతే ట్రాన్సిషనల్ క్రెడిట్‌తో పాటు, ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ వర్తించనుంది. ఇంటిగ్రేటెడ్ టాక్స్ అండ్ సెంట్రల్ టాక్స్‌కు బదులుగా సెంట్రల్ టాక్స్, స్టేట్ టాక్స్, కేంద్రపాలిత ప్రాంత టాక్స్‌లను చేర్చింది. ఐజీఎస్టీని సీజీఎస్టీగా మార్చుతూ సవరణల్లో పొందుపర్చింది. ఇంటిగ్రేటెడ్ పన్నుల రిఫండ్‌కు ఫారం జీఎస్టీ ఆర్ఎఫ్‌డీ-11 ను వాడాలని ఇందులో పేర్కొంది. ఇన్‌స్పెక్షన్, సీజ్, రికవరీ, జరిమానాలు, ఇతరత్రా అనేక ఫైలింగ్‌లలో కీలక మార్పులు చేస్తూ సంబంధిత ఫారాలను మార్పులు చేస్తూ సవరణ ఉత్తర్వులను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసింది.

గ్రామీణ రెవన్యూ వ్యవస్థను కొనసాగించాలి

డిప్యూటీ సీఎం, సీఎస్‌లకు నోటీస్ ఇచ్చిన రెవెన్యూ జేఏసీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేయొద్దని కోరుతూ తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి శుక్రవారం ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిలను కలిసి విజ్ఞప్తి చేసింది. గ్రామస్థాయిలో పనిచేస్తున్న విఆర్ఏ, విఆర్‌వోలను వ్యవసాయ శాఖలో విలీనం చేయాలన్న ప్రభుత్వ యోచనపై వాస్తవాలను వెల్లడించాలని కోరారు. ఇటీవలే ఈ అంశంలో వస్తున్న వార్తలతో ఆందోళనలో ఉన్నామని, ప్రయోగాల పర్యావసానాలను పరిగణలోకి తీసుకోవాలని అభ్యర్థించారు. గతంలో కూడా రెవెన్యూ వ్యవస్థపై అనేక ప్రయోగాలు చేశారని, అవేవీ విజయవంతం కాలేదని ఈ సందర్భంగా వారి దృష్టికి తెచ్చారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ పాలనకు కీలకమైన ఈ రెండు పోస్టులు అన్ని రాష్ట్రాల్లో రెవెన్యూ విభాగంలోనే ఉన్నాయని గుర్తు చేశారు. రెవెన్యూ రికార్డుల పరిరక్షణకు కంకణబద్దులుగా ఉన్నామని, ప్రభుత్వం విలీన ప్రతిపాదన చేసినట్లయితే తీవ్రంగా వ్యతిరేకిస్తామని నేతలు తెలిపారు. డిప్యూటీ సీఎం, సీఎస్‌లను కలిసిన వారిలో ఐకాసా నేతలు కె కృష్ణారెడ్డి,. వి లచ్చిరెడ్డి, కె గౌతమ్ కుమార్, బాణాల రాంరెడ్డి, జి సత్యనారా యణరెడ్డి, రవినాయక్, రాజయ్య, ఈశ్వర్, వంగూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

స్టాంపులు- రిజిస్ట్రేషన్ శాఖ అదనపు ఐజీగా వెంకటరాజేష్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖలో అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్(అడిషనల్ ఐజీ)గా ఎం వెంకటరాజేష్‌కు పదోన్నతిని వర్తింపజేస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతుల కమిటి (డిపార్ట్‌మెంటల్ ప్రమోషనల్ కమిటీ) నిర్ణయం మేరకు ఈ శాఖలో సీనియార్టీ కలిగి ఉన్న ఆయనకు అన్ని అర్హతలను పరిశీలించి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆయన జాయింట్ ఐజీగా పనిచేస్తుం డగా ఇకపై తాత్కాలిక అదనపు ఐజీగా పదోన్నతిని కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కిడ్నీ రోగుల కోసం

డయాలసిస్ సెంటర్లు

- రాష్ట్రవ్యాప్తంగా 40 కేంద్రాలు ఏర్పాటు
- సిద్ధిపేటలో మొదటి సెంటర్ ప్రారంభం
- మంత్రులు హరీష్‌రావు, లక్ష్మారెడ్డి

సిద్ధిపేట, కెఎన్ఎన్ : కిడ్నీ రోగులు శారీరకంగా, ఆర్థికంగా పడుతున్న బాధలు వర్ణనాతీతమని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో ఐదు పడకలతో నిర్మించిన అత్యాధునిక సింగిల్ యూజర్ డయాలసిస్ సెంటర్‌ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి, ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హరీష్‌రావు మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్థులు చికిత్స కోసం హైదరాబాద్, కరీంనగర్ వంటి నగరాలకు వెళ్లి పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో 40 డయాలసిస్ సెంటర్‌లను ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అందులో మొదటి డయాలసిస్ సెంటర్‌ను సిద్దిపేటలో ప్రారంభించామని చెప్పారు. మరో 39 సెంటర్లను నెల రోజుల్లోనే ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు కిడ్నీ వ్యాధిగ్రస్థుల ఇబ్బందులు మంత్రి అడిగి తెలుసుకున్నారు. పటేల్ పురకు చెందిన రాజేశం అనే కిడ్నీ బాధితుడు గత 4 సంవత్సరాలుగా చికిత్స కోసం తాను పడుతున్న ఇబ్బందులను ఏకరవు పెట్టి కంట తడిపెట్టుకున్నారు. ఈ సెంటర్ ఏర్పాటుతో తమ లాంటి నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు చేయించుకున్న డయాలసిస్ సెంటర్‌లో ఒకే ఫిల్టర్‌ను 5 నుంచి 10 సార్లు వినియోగించడం వలన సరిగ్గా రక్త శుద్ధి కాక ఎన్నో సమస్యలు వచ్చేవన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లో వాడే ఫిల్టర్‌తో పాటు వాడే పరికరాలు ఒకే సారి వాడి పాడేయడం వలన రక్తం శుభ్రంగా శుద్ధి అవుతుందన్నారు. సిద్దిపేట డయాలసిస్ సెంటర్ 6 గంటల నుండి 10 గంటల వరకు మూడు షిఫ్టులు గా పని చేస్తుందన్నారు. ఐదు పడకలపై ప్రతీ రోజు 20 మంది రోగులకు డయాలసిస్ చేస్తారని చెప్పారు. జపాన్,జర్మనీల నుంచి తెప్పించిన అత్యాధునిక పరికరాలతో కిడ్నీ డయాలసిస్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సెంటర్లకు దూర ప్రాంతం నుంచి వచ్చే రోగులకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.


కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న మంత్రి హరీష్‌రావు

గత ప్రభుత్వాల హయాంలో ప్రభుత్వ వైద్యం నిర్లక్ష్యానికి గురైందని, దీంతో ప్రభుత్వాసుపత్రులకు రావాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి ఉండేదని మంత్రి హరీష్‌రావు తెలిపారు. అయితే తెలంగాణ సర్కార్ ఏర్పడిన తర్వాత ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేయడంతో ప్రజలు సర్కార్ దవాఖానలకు క్యూ కడుతున్నారన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రతిభావంతులైన డాక్టర్లు, శిక్షణ పొందిన సిబ్బందితో అత్యాధునిక సౌకర్యాలు కల్పించడంతో ప్రజలకు ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం పెరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న 300 పడకల ఆసుపత్రిని మంత్రి పరిశీలించి 20 రోజుల్లో పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ పద్మాకర్, మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'తుమ్మిళ్ల' కదిలింది

- టెండర్లు ఖరారు
- పనులపై దృష్టి పెట్టిన అధికారులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాజోలిబండ డైవర్షన్ స్కీం ఆయకట్టును పరిరక్షించేందుకు, బచావత్ అవార్డు ప్రకారం కేటాయించిన 15.9టిఎంసిలను సమర్థంగా వినియోగించుకునేందుకు రాష్ట్రప్రభుత్వం చేపట్టిన తుమ్మిళ్ళ ఎత్తిపోతలకు సంబంధించిన పనులు చకచకా కదులుతున్నాయి. రూ.750కోట్ల వ్యయంతో చేపట్టే ఈ పథకాన్ని ఏడాదిలో పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తుండగా, ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా ఎట్టకేలకు పూర్తయింది. తుంగభద్ర ఫోర్‌షోర్ నుండి సుంకేశులకు ఎగువన ఏడుకి.మీ దూరంలో తుమ్మిళ్ళ దగ్గర లిఫ్ట్ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించగా, 60నుండి 65మీటర్ల లిఫ్ట్‌తో మూడుమాసాల పాటు 8టిఎంసిల నీటిని తీసుకోనున్నారు. తుమ్మిళ్ళదగ్గర డిశ్చార్జి సామర్థ్యాన్ని 1030క్యూసెక్కులుగా డిజైన్‌చేశారు. అక్కడ లిఫ్ట్ చేసిన నీటిని 9కిమీ కాల్వ ద్వారా మల్లమ్మకుంటలోకి పోస్తారు. అక్కడి నుండి ఆర్డీఎస్ ప్రధాన కాల్వకు సమాంతరంగా వెళ్ళే కాల్వ ద్వారా మరో రెండు రిజర్వాయర్ల మీదుగా ఆర్డీఎస్ డిస్ట్రిబ్యూటరీ 24-25మధ్య అనుసంధానిస్తారు. తద్వారా వడ్డపల్లి, మానపాడు, ఆలంపూర్ మండలాలతో పాటు కర్నూల్ జిల్లాలోని నాలుగు గ్రామాలకు కూడా పుష్కలంగా నీరందుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 74వేల ఎకరాలకు ప్రయోజనం కలగనుంది. ఉమ్మడి ఏపిలో ఖమ్మం జిల్లాలో చేపట్టిన రాజీవ్‌సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను సమీకృత ప్రాజెక్టుగా.. సీతారామ సాగర్‌గా ప్రభుత్వం డిజైన్ మార్చింది. అక్కడ 8మెగావాట్ల సామర్థ్యమున్న ఆరు మోటార్లలో రెండింటిని భక్తరామదాసు ప్రాజెక్టుకు వినియోగించగా, మూడు మోటార్లను తుమ్మిళ్ళ లిఫ్ట్‌లో వినియోగించుకోవాలని నిర్ణయించారు. ఈమేరకు మంత్రి వర్గ ఉపసంఘం కూడా గతంలో సిఫార్సుచేసింది. ఒక్కో మోటారు ద్వారా 8క్యూమెక్స్ (దాదాపు 275 క్యూసెక్కులు) డిశ్చార్జి ఉంటున్నందున రెండు మోటార్ల ద్వారా లిఫ్ట్ చేసి ఒక మోటార్‌ను స్టాండ్‌బైగా ఉంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. తుమ్మిళ్ళ తొలిదశలో భాగంగా తంగడి వద్ద తుంగభద్ర నుండి ఈ మోటార్ల ద్వారా నీటిని లిఫ్ట్ చేసి సుమారు 9కిమీ ప్రెషర్ మెయిన్స్ ద్వారా నీటిని తరలించి ఆర్డీఎస్ కాల్వలోకి పోస్తారు. ఈమేరకు కుంటను 0.34 టిఎంసిల సామర్థ్యంతో అభివృద్ది చేసేందుకు నిర్ణయించారు.

కాంగ్రెస్‌లో కస్సుబుస్సులు

- కుంతియాపై నాయకుల కన్నెర్ర
- కోమటిరెడ్డి బ్రదర్స్‌పై ఫిర్యాదులు
- మళ్లీ తెరపైకి గ్రూపు తగాదాలు

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : రాష్ట్ర కాంగ్రెస్‌లో నివురుగప్పిన నిప్పులా ఉన్న గ్రూపు తగాదాలు మరో మారు బయటపడ్డాయి. ఏకతాటిపై ఉన్న పార్టీలో మళ్లీ విభేధాలు భగ్గుమంటున్నాయి. విబేధాలకు అతీతంగా పీసీసీ అధ్యక్షులు ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి సారథ్యాన్ని బడానేతలు ఏదో విధంగా బలపరుస్తూ వచ్చారు. అభి ప్రాయబేధాలున్నటికీ అధిష్టానం నియమించింది కదాని సహకరించేవారు. పార్టీ కార్యక్రమాలు చేపట్టడంలో ఐక్యత ప్రదర్శించే వారు. నేతల మధ్య ఐక్యత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడేందుకు తోడ్పడింది. కానీ, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీగా డాక్టర్ రామచంద్ర కుంతియాను నియమించిన తర్వాత ఆయన చేసిన ప్రకటనలతో తెరవెనుక ఉన్న అసమ్మతి ఒక్కసారిగా బయట పడ్డాయి. ఇంకా చెప్పాలంటే పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్ రెడ్డికి కొత్త చిక్కులు తెచ్చిపెట్టాయని గాంధీభవన్ వర్గాలు అంటు న్నాయి. రాష్ట్ర ఇంచార్జీగా నియమితులైన తర్వాత గత వారం కుంతియా హైదరాబాద్ వచ్చారు. మూడు రోజుల పాటు ఇక్కడే మకాం వేశారు. సీనియర్లతో భేటీ అయ్యారు.

నాయకులు, కార్యకర్తలతో విడివిడిగా మాట్లాడారు. అనుబంధ సంఘాలతో సమావేశమయ్యారు. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం తెచ్చేందుకు ప్రయత్నించారు. పార్టీని మూడు నెలల్లో జవసత్వాలు తెచ్చేందుకు కృషి చేయాలంటూ పిలుపునిచ్చారు. అంత వరకు బాగానే ఉంది.అందరు కూడా పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేం దుకు కృషి చేస్తున్నారని సంబరపడ్డారు. ఇదే సందర్భంగా వచ్చే ఎన్నికల వరకు పీసీసీ చీఫ్‌గా ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉంటారని చేసిన ప్రకటన ఉత్తమ్ వ్యతిరేకుల్లో ఆగ్రహం తెప్పించింది. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో పీసీసీ అధ్యక్షుడు ఎవరో తేలాల్సి ఉండగా,ఇంకా రెండు నెలలముందే ఉత్తమే చీఫ్ అని ప్రకటించడం విమర్శలకు దారి తీసింది. కుంతియా ప్రకటనను ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరులు బహాటంగా వ్యతిరేకించారు. పీసీసీ చీఫ్ ఎవరో ప్రకటించేందుకు కుంతియా ఎవరు ? ఈ ప్రకటన చేయాలని ఎఐసీసీ ఆయనకు అధికారాలు ఇచ్చిందా ? అని ప్రశ్నించారు. విలేఖరుల సమావేశాల్లోనే వేర్వేరుగాతమ నిరసనను ప్రకటించారు. కుంతియాపై నేరుగా విమర్శలు చేసినందుకు కోమటిరెడ్డి బ్రదర్స్‌పై కుంతియా, ఉత్తమ్‌కు అనుకూలమైన నాయకులు ఎఐసీసీకి ఫిర్యాదు చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ పార్టీని వీడి బీజేపీ లేదా టీఆర్ఎస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తున్నారని, అందువల్ల పోతూపోతూ కుంతియాపై ఆరోపణలు చేస్తున్నారని వారు అధిష్టానానికి పంపిన ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనరసింహ కూడా కుంతియా ప్రకటనపై అధిష్టానానికి తమ నిరసనను తెలిపినట్లు సమాచారం. ఉత్తమ్ వ్యవహార శైలిపై ఆయన నేరుగా కుంతియాకే ఫిర్యాదు చేశారు. అందరినీ కలుపుకుపోవడం లేదని ఇటీవలహైదరాబాద్ వచ్చినకుంతియాకు చెప్పారు. రాష్ట్ర మాజీఇంచార్జీ దిగ్విజయ్ సింగ్‌కు నేరుగా ఫోన్‌చేసి ఈ విషయమై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎఐసీసీకి లేఖ రాశారు. సీఎల్పీ నాయకుడు కె జానారెడ్డి,మండలిలో విపక్ష నాయకుడు మహ్మద్ అలీ షబ్బీర్ కూడా కుంతియా ప్రకటనను వ్యతిరేకిస్తున్నట్లు తెలిసింది. కుంతియా ప్రకటనలో వాస్తవం ఎంత ఉందో వారిద్దరు ఎఐసీసీ ప్రధాన కార్యదర్శి గులాం నబీఆజాద్, సోనియాగాంధీ కార్యదర్శి అహ్మద్ పటేల్‌తో మాట్లాడినట్లు తెలిసింది. కుంతియా హైదరాబాద్‌లో చేసిన వ్యాఖ్యల పత్రికా ప్రకటనలు, వీడియా ఫుటేజీలను వారికి పంపారు. ఈ విషయమై సోనియా, రాహుల్‌తో మాట్లాడుతామని ఆజాద్, అహ్మద్ పటేల్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. పీసీసీ పదవిని ఆశిస్తున్న పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్యే డీకే అరుణ సైతం కుంతియా వైఖరిని తప్పుబడుతున్నారు. పార్టీ రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే బాగు పడుతుందనుకుంటే కుంతియా వ్యాఖ్యలు కొంపముంచేట్లు ఉన్నాయని బాధపడుతున్నారు. మొత్తం మీద 2014 ఎన్నికల్లో ఓటమి అనంతరం మూడేళ్ల వరకు అసమ్మతులు లేకుండా సజావుగా సాగిన కాంగ్రెస్‌లో కుంతియా వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయని చెప్పవచ్చు.



సంస్థాగత ఎన్నికల్లో పీసీసీ చీఫ్ ఎంపిక : పొంగులేటి

కుంతియా ప్రకటనను ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకరరెడ్డి కూడా దాదాపు వ్యతిరేకించారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని,ఈ ఎన్నికల్లోనే పీసీసీ చీఫ్ ఎంపిక జరుగుతుందని, ఎవరిని ఎన్నుకోవాలనేది అధిష్టానం నిర్ణయిస్తుందని చెప్పారు. శుక్రవారం శాసనసభ మీడియా పాయింట్‌లో ఆయన విలేఖరులసమావేశంలో మాట్లాడారు. పార్టీలో విబేధాలపై అంతర్గతంగా చర్చించి పరిష్క రించుకుంటామన్నారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందన్నారు.

రైలు ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు

యాద్గిరిలో రైలు బోగీల కర్మాగారం: సురేష్ ప్రభు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : దక్షిణ మధ్య రైల్వే పరిధిలో తొలి రైల్ బోగి కార్ఖానాను రైల్వే మంత్రి సురేష్ ప్రభు కర్ణాటకలోని యాద్గిరి సమీపంలో ప్రారంభించారు. వాడిలోని రైల్వే బైపాస్ లైన్‌కు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. ఢిల్లీ నుండి వీడియో రిమోట్ లింక్ ద్వారా సురేష్ ప్రభు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించి, భారీగా తరలి వచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో రాయచూర్ పార్లమెంట్ సభ్యులు బి.వి. నాయక్, శాసనమండలి సభ్యులు అమర్‌నాథ్ ఎన్. పాటిల్‌తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు. కర్ణాటకలో రైల్వే పరంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సురేష్ ప్రభు వివరించారు. ఉత్తమ ప్రమాణాలతో కూడిన ప్రయాణ సౌకర్యాలను మెరుగు పరుస్తున్నందున ప్రజలు రైళ్లలో ప్రయాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత రైల్వేలు ఇంధన పొదుపు పై దృష్టి కేంద్రీకరించాయని, సౌరశక్తితో కూడిన ఇంధన వినియోగం పెంచుకుంటుందని వివరించారు. సరకు రవాణాకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, నెట్ వర్క్‌ను ఆధునీకరిస్తున్నామని, విద్యుదీకరణ విస్తరించుకుంటూ పోతున్నామని పేర్కొన్నారు. భారత రైల్వేలకు అవసరమైన ఎల్‌హెచ్‌బి కోచ్‌లను తయారు చేయడంలో యాద్గిరి రైల్ కర్మాగారం కీలక భూమిక పోషించబోతుందన్నారు. రైళ్ల సామర్థ్యం పెంచుకోవడానికి మరింత మంది రైలు ప్రయాణం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. అంతకు ముందు దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ జాన్‌థామస్ కార్యక్రమానికి స్వాగతం పలికారు. జోన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. రైల్ బోగీ కర్మాగారం అనేక ఆధునికతలను సంతరించుకుందని, దాదాపు రూ. 80 కోట్లతో ఏర్పాటు చేసిన కర్మాగారంలో ఏటా 600ల వరకు ఫియెట్ బోగీ లు సిద్దం కాగలవన్నారు.



ప్రజలకు ఇబ్బందులు లేకుండా బైపాస్‌లు

జాతీయ రహదారుల నిర్మాణాలపై మంత్రి తుమ్మల

హైదరాబాద్, ఆంధ్రప్రభ : జాతీయ రహదారుల నిర్మాణాల్లో బైపాస్‌ల ఏర్పాటుకు జాతీయ రహదారుల అథారిటీ విముఖత చూపిందని, భూ సేకరణ, నిర్మాణ వ్యయ పరిమితులకు మించకుండా నిర్మాణం చేపట్టాలని ఆర్ అండ్ బి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన జాతీయ రహదారుల నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. ఖమ్మం-అశ్వారావుపేట, ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారుల ఎలైన్మెంట్‌లపై అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వీలైనన్ని పట్టణాలగుండా బైపాస్‌ల ఏర్పాటుకు ఆయన అభ్యర్థించారు. అవసరమైతే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని వ్యక్తిగతంగా కలవనున్నట్లు చెప్పారు. పనులను త్వరగా పూర్తిచేయాలని, నిర్లక్ష్యం వీడాలని ఆయన అధికారులకు సూచించారు.

కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణ ఆపాలి

కేంద్రానికి మర్రి శశిధర్‌రెడ్డి ఫిర్యాదు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : విధి, విధానాలు పాటించకుండా కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి ఆరోపించారు. దీనిపై ఆయన కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఢిల్లీలో శుక్రవారం పర్యావరణ శాఖ కార్యదర్శి అజయ్ ఝూని ఆయన కలుసుకుని తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి జరుగుతున్న అక్రమాలను వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 80 వేల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుపై విస్తృత ప్రజాభిప్రాయం అవసరమని ఆయన పేర్కొన్నారు. కేంద్ర పరిశీలకులను పంపి సరైన పద్ధతిలో ప్రజాభిప్రాయం సేకరించాలని ఆయన కోరారు. ముందస్తుగా అందరికీ సమాచారం ఇవ్వాలని, ప్రజాభిప్రాయ సేకరణ స్వేచ్ఛగా జరిగేందుకు సీసీ కెమెరాలో రికార్డ్ చేయాలని శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు తెలంగాణా ప్రజలపై భారం మోపుతున్న ఈ ప్రాజెక్టుపై హైదరాబాద్‌లోనూ ప్రజాభిప్రాయం సేకరించాలని ఆయన కోరారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు రాష్ట్ర సర్కార్ జాతీయ హోదా అడగలేదని, కేంద్రం ఇస్తామని హామీ ఇచ్చినా సాధించుకోలేకపోయిందని మండిపడ్డారు. రీ డిజైన్ పేరుతో ప్రాజెక్టు అంచనాలను 50 వేల కోట్లకు పెంచారని చెప్పారు.ప్రాజెక్టుల నిర్మాణం పేరిట బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చి తెలంగాణ ప్రజలపై రుణ భారం మోపుతున్నారని శశిధర్ రెడ్డి విమర్శించారు. ప్రజలపై భారం పడకుండా ఉండేందుకు కోర్టులను ఆశ్రయించడంలో తప్పు లేదన్నారు. న్యాయం కోసం 156 కేసులే కాదు... అవసరమైతే మరో 250 కేసులు వేస్తామని ఆయన ప్రకటించారు. శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకంపై ప్రభుత్వానికి స్పష్టత లేదని శశిధర్ రెడ్డి ఆరోపించారు.

సంస్కరణలు భేష్ - రాబడి హుష్

- భారీగా తగ్గిన రిజిస్ట్రేషన్ శాఖ రాబడి
- డాక్యుమెంట్ల సంఖ్యా తగ్గుతోంది
- ఎనీవేర్ రద్దు తర్వాత భారీ లోటు
- వాస్తవ మార్కెట్ విలువ అంచనాలు లేనేలేవు
- 47ఏ రద్దుతో ఇబ్బందులు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నూతన సంస్కరణల ప్రభావం స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయంపై తీవ్రంగా పడుతోంది. కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేసిన తర్వాత స్థిరాస్తుల క్రయవిక్రయాలపై తిరోగమనం పడింది. ఆ తర్వాత మియాపూర్ భూ కుంభకోణం వెలుగులోకి వచ్చీరాగానే ఎనీవేర్ రిజిస్ట్రేషన్ రద్దు, 47ఏ రద్దు వంటి కీలక నిర్ణయాలు, రూ. 2 లక్షలకు మించిన నగదు లావాదేవీల నిషేదం వంటివి ఈ శాఖపై పెను ప్రభావం చూపాయి. ఇదంతా వెరసి ఈ ఏడాది ఇప్పటివరకు 10.61 శాతం రాబడి తగ్గుదల నమోదైంది. గతేడాది ఇదే సమాయానికి రూ. 1005.60కోట్లు ఖజానాకు చేరగా ఈ ఏడాది రూ. 898.91 కోట్లకు పరిమితమైంది. డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ల సంఖ్య లోనూ 12.77 శాతం తగ్గుదలతో రిజిస్ట్రేషన్ల శాఖ ఈ ఆర్థిక ఏడాది మొదటి నాలుగు మాసాలు లోటునే మూటగట్టు కున్నది. గతేడాది నాలుగు నెలల్లో 273306 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ కాగా ఈ ఏడాది అవి 238405కు మాత్రమే పరిమితమైంది. ఇందులో ప్రధానంగా హైదరాబాద్ జిల్లాలో భారీ లోటు నమోదైంది. 83.49 శాతం లోటుతో అట్టడుగు స్థానానికి పరిమితమైంది. మేడ్చేల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ సౌత్ మినహామిగతా అన్ని జిల్లాల్లో డాక్యుమెంట్ల వారీగా తగ్గుదల నమోదైంది. ఇక ఆదాయ సాధనలోనూ ఒక్క జిల్లా కూడా పురోగతి సాధించలేదని స్పష్టమైంది. ఆదిలాబాద్‌లో 43.87 శాతం, మహబూబ్ నగర్ జిల్లాలో 50.70 శాతం, వరంగల్‌లో 23.32 శాతం, ఖమ్మంలో 22.97 శాతం తగ్గుదలతో కునారిల్లుతున్నది. ఈ ఏడాది రూ. 4600కోట్ల లక్ష్యానికి చేరువవడం కష్టసాధ్యమేనని రిజిస్ట్రేషన్ శాఖ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

అక్రమాల నేపథ్యంలో...

తాజాగా అక్రమాలు బైటకు రావడంతో కీలక దిద్దుబాటు చర్యలు మొదలయ్యాయి. ఈ శాఖలో అక్రమాలకు చెక్ పెట్టే దిశలో భాగంగా ఎనీవేర్ రిజిస్ట్రేషన్ల విధానాన్ని పూర్తిగా రద్దు చేసింది. అదేవిధంగా దొంగ రిజిస్ట్రేషన్లకు మంగళం పాడేలా ఆధార్‌ను అనుసంధానం చేసింది. తద్వారా డబుల్ రిజిస్ట్రేషన్‌లు, ఇంపర్‌ష్యుయషన్‌లపై సర్కార్ దృష్టిపెట్టినట్లయింది. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల వేలిముద్రలు సేకరించి బయోమెట్రిక్ విధానంలో రిజిస్ట్రేషన్ డాక్యు మెంట్‌లో పొందుపర్చాలని యోచిస్తున్నారు. దీంతో అక్ర మాలు జరిగినట్లు తేలితే ఆయా అధికారినే బాధ్యుడిని చేయ నున్నారు. ఈ మేరకు సంబంధిత సామాగ్రిని అందుబాటు లోకి తేవాలని రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించింది. ఇందుకు జాతీయ సమాచార కేంద్రంతో ఒప్పందం చేసు కుంది. మరోవైపు పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్ డీడ్‌తో పాటు సదరు భూమి రెవెన్యూ వెబ్ ల్యాండ్‌లో నిక్షిప్తం అయితేనే రిజిస్ట్రేషన్ కార్యాలయం రికార్డుల్లో కనిపించేలా రూపొం దించారు. ఈ విధానంతో అనేక అక్రమాలకు చెక్ పడింది. ఇందుకు రెవెన్యూ రికార్డ్ ఆఫ్ రైట్స్(ఆర్‌వోఆర్) చట్టంలో ఉమ్మడి రాష్ట్రంలో సవరణలు చేశారు.

రాబడి వివరాలు....

జిల్లా	లక్ష్యం	వచ్చింది	వృద్ధి శాతం
ఖమ్మం	25.38	16.32	-22.97
వరంగల్	39.62	33.10	-16.47
కరీంనగర్	31.20	23.92	-23.32
ఆదిలాబాద్	20.98	11.77	43.87
మహబూబ్‌నగర్	44.07	21.73	-50.70
రంగారెడ్డి	320.65	300.42	-6.31
నిజామాబాద్	17.90	15.30	-14.50
మెదక్	76.34	54.09	-29.15
నల్గొండ	47.57	34.61	27.25
హైదరాబాద్	95.44	130.08	36.29
హైదరాబాద్ సౌత్	82.46	99.41	20.55
మేడ్చేల్ మల్కాజ్‌గిరి	208	158.16	-24.02

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్

ఆంధ్రప్రభ

శనివారం 19 ఆగస్టు 2017

అవకాశవాదమే ఐసిస్‌కి ఊపిరి

ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదుల ప్రధాన లక్ష్యం పాశ్చాత్యులే.అందుకే వారు పర్యాటక కేంద్రాలు, నగరాలపైనే ఎక్కువగా దాడులు జరుపుతున్నారు. ఈ విషయం ముందే తెలిసినా పర్యాటక నగరాల్లో నైట్ క్లబ్‌లు, పబ్‌ల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నా దాడులు జరుగుతూనే ఉన్నాయి. గతంలో మాదిరిగా గ్రెనేడ్‌లు విసరడం వంటి పద్ధతులకు బదులు ట్రక్కులు, ఇతర వాహనాల్లో వేగంగా దూసుకుని పోయి ప్రాణ, ఆస్తి నష్టాలను కలిగిస్తున్నారు. బార్సిలోనాలో ఉగ్రవాదుల దాడితో స్పెయిన్ మాత్రమే కాకుండా, యావత్ యూరప్ ఉలిక్కి పడింది. ఈ దాడి తమ పనేనని ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు ప్రకటించడం ఎవరికీ ఆశ్చర్యాన్ని కలిగించలేదు. అయితే, ఇస్లామిక్ స్టేట్ (ఐసీస్) పీచమణచివేశామని అమెరికా మీడియా ప్రకటనలతో హోరెత్తించడంతో ఈ దాడి చాలా మందికి దిగ్భ్రాంతిని కలిగించింది. ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులను ఇరాక్ నుంచి తరిమి వేశామని అమెరికా గొప్పలు చెప్పుకున్న కొద్ది రోజులకే ఆఫ్ఘనిస్థాన్‌లో దాడి జరిగింది. ఇప్పుడు బార్సిలోనాలో జరిగిన దాడి పాశ్చాత్యులను లక్ష్యంగా చేసుకున్నదే. గత సంవత్సరం ఫ్రాన్స్‌లో నైస్ సిటీలోని నైట్ క్లబ్‌పై జరిగిన దాడి కూడా పాశ్చాత్యులను ఉద్దేశించిందే. అలాగే, ఆ తర్వాత బెర్లిన్‌పై జరిగిన దాడి కూడా పాశ్చాత్యులను లక్ష్యంగా చేసిందే. పదహారేళ్ళ క్రితం అమెరికన్ నగరాలైన న్యూయార్క్, వాషింగ్టన్‌లపై దాడి జరిపిన అల్‌ఖైదా ఉగ్రవాదుల లక్ష్యం కూడా పాశ్చాత్యులే. అసలు అమెరికా అనుసరిస్తున్న విధానాల వల్లనే ప్రపంచంలో పలు ప్రాంతాల్లో ఉగ్రవాద సంస్థలు పుట్టుకుని వస్తున్నాయి. ఆ మధ్య ఆఫ్ఘనిస్థాన్‌లో జరిగిన దాడిలో తాలిబన్లకు ఐసిస్ ఉగ్రవాదులు తోడ్పడ్డారు. పదిహేనేళ్ళుపైగా ఆఫ్ఘనిస్థాన్‌లో తిష్ఠవేసిన సంకీర్ణ దళాలను ఉపసంహరించుకోవాలని తాలిబన్లు రెండు రోజుల క్రితం అమెరికాను హెచ్చరించారు. ప్రపంచంలో అమెరికా, దాని మిత్ర దేశాల వారు ఎక్కడున్నా వారిపైనే ఉగ్రవాదులు దాడులు జరుపుతున్నారు. ఈ దాడులన్నింటికీ అమెరికా, దాని మిత్ర దేశాలు అనుసరిస్తున్న ఒంటెత్తు పోకడలే కారణం. సిరియాలో అమెరికా జోక్యాన్ని నిరోధించడానికి ఐసిస్ సంస్థ పుట్టింది.సిరియా,ఇరాక్‌లలో శాఖోపశాఖలుగా విస్తరించింది. సిరియా నుంచి తరిమివేయబడిన ఐసిస్ ఉగ్రవాదులు వివిధ ప్రాంతాల్లో ఆశ్రయాన్ని పొందుతూ సమయం చూసి దాడులకు పాల్పడుతున్నారు. బార్సిలోనాలో చోటు చేసుకున్న తాజా సంఘటనలో పాశ్చాత్య పర్యాటకుల సమూహంపైకి ఉగ్రవాదుల వాహనం దూసుకుని పోయింది. కాశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కూడా పర్యాటకులను లక్ష్యంగా చేసుకునే దాడులు చేస్తున్నారు. వీకెండ్‌లలో వివిధ దేశాల్లోని పర్యాటక ప్రాంతాలకు విదేశీ పర్యాటకులు తరలి రావడం పాశ్చాత్య నాగరికతలో భాగం.అమెరికా, దాని మిత్ర దేశాల పాలకులపై ఉన్న కోపాన్ని పర్యాటకులపై చూపడంలో న్యాయం ఏమిటి? విచక్షణ లేకుండా ఉగ్రవాదుల దాడులు ముమ్మాటికీ ఉన్మాదమే. ఒక చోట తరిమి వేయబడిన ఉగ్రవాదులు మరో చోట ఆశ్రయాన్ని సంపాదించుకోగలగడం వల్లనే వారు దాడులు చేయగలుగుతున్నారు. అంటే అన్ని దేశాల్లో అన్ని సమాజాల్లో ఉగ్రవాదులకు రహస్యంగా ఆశ్రయం ఇస్తున్న వారు ఉన్నారన్న విషయం స్పష్టమవుతోంది. ఉగ్రవాదుల కన్నా, ఇలా ఆశ్రయం ఇచ్చేవారి వల్లనే మానవ సమాజానికి ఎక్కువ హాని జరుగుతోంది. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తామని ప్రాంతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో గంభీరోపన్యాసాలు చేసే దేశాధినేతలు తమ అవసరాలను బట్టి ఉగ్రవాదులకు ఊతం ఇస్తున్నారు. అరబ్ దేశాలకే పరిమితమైన ఐసిస్ దాడులు యూరప్‌కి విస్తరించడంలో కూడా దేశాలమధ్య ఆధిపత్య పోరాటం దాగి ఉంది. వలసల వల్ల పెరుగుతున్నభారాన్ని తగ్గించుకోవడానికి యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి వైదొలగాలన్న బ్రిటన్ నిర్ణయాన్ని (బ్రెగ్జిట్‌ని) వ్యతిరేకించేవారు పరోక్షంగా ఉగ్రవాదులకు తోడ్పాటును అందిస్తున్నట్టుగా కథనాలు వెలువడ్డాయి. ఇరాన్, సిరియాలకు వ్యతిరేకంగా ఐసిస్ ఉగ్రవాదులకు సౌదీ అరేబియా బహిరంగంగానే మద్దతిస్తోంది.

ఇలా ప్రతి ప్రాంతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పరోక్షంగా అందిస్తున్న సహాయ,సహకారాల వల్లనే ఐసిస్ ఎప్పటికప్పుడు ఊపిరి పోసుకుంటోంది. అలాగే, ఇప్పుడు భారత ఉపఖండంలో దాడులకు అల్‌ఖైదా సంస్థ సిద్ధమవుతోంది. అల్‌ఖైదా వ్యవస్థాపకుడు బిన్ లాడెన్ వారసులు ఇందుకు సమాయత్తమవుతున్నారు. దేశాల అవకాశవాద, ఒంటెత్తుపోకడలు కొనసాగుతున్నంత కాలం ఉగ్రవాదం ఎప్పటికప్పుడు ఇలా విజృంభిస్తూనే ఉంటుంది. ఈ దాడులు అనాగరికం, మానవతకు మాయని మచ్చని ఖండించడంతో సరిపెట్టకుండా చిత్తశుద్ధితో అన్ని దేశాలూ కలిసి పని చేసినప్పుడే ఉగ్రవాదం అంతమవుతుంది. ఉగ్రవాదులను అణచివేయడంలో ఫ్రాన్స్, బ్రిటన్‌లకు స్పెయిన్ సహకారంఅందించడం వల్లనే బార్సిలోనాలో దాడి చేసినట్టు ఐసిస్ ఉగ్రవాదులు ప్రకటించడం ఆ సంస్థ అనుసరిస్తున్న బరితెగింపు ధోరణికి నిదర్శనం. ఐసిస్‌కి ఆశ్రయం ఇచ్చే దేశాలూ, సంస్థలు, వాటి అధిపతులు ఇప్పటికైనా ఆత్మ విమర్శ చేసుకోవడం అత్యవసరం.

జయ మృతిపై విచారణ 'న్యాయం'గా ఉండాలి

తమిళనాడు ముఖ్యమంత్రిగా పురచ్చితలైవి జయలలిత అహోరాత్రులు రాష్ట్రం అభివృద్ధే ధ్యేయంగా పనిచేసారు. గత ఏడాది చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో 75 రోజులు మంచంలో ఉండి డిసెంబర్ 5న దివంగతులైనారు. కానీ, ఆ 75 రోజులు దగ్గరుండి ఆమె నెచ్చెలి శశికళ ఎవ్వరినీ ఆమెను చూడటానికి అనుమతించని కారణం ఇప్పటికీ రహస్యమే. దాన్ని ఛేదించేందుకు అనేక ప్రయత్నాలు సాగాయి. చివరికి ఆపధర్మ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వంను కూడా జయలలితను చూడటానికి అనుమతించలేదు. ఆ తరువాత పరిణామాలు తెలిసిందే. శశి పరప్పణ జైలుకు వెళ్లడం, సీఎంగా పళనిస్వామి ప్రమాణస్వీకారం, ప్రస్తుతం పన్నీర్, పళని ఒకటయ్యేందుకు పన్నీర్ సెల్వం షరతుల్లో ప్రధానమైనది జయ మరణంపై న్యాయ విచారణ. ఎట్టకేలకు తాజాగా పళని జయ మృతిపై హైకోర్టు జడ్జితో విచారణకు అనుమతించారు. ఈ విచారణలో నిజానిజాలు తేటతెల్లమవుతాయా లేక ఒక నాటకంలా ముగిస్తారా అనేది వేచిచూడాల్సిందే. ప్రభుత్వం స్వచ్ఛందంగా విచారణ న్యాయంగా ఉండేట్టు ఉంటుందనే ఆశిద్దాం.
అయితే, బెంగళూరు జైలులో శశికళ సకల వైభోగాలు అనుభవిస్తున్న విషయంపై మాజీ డీజీపీ రూప మౌద్గిల్ ఆరోపణలపై కర్నాటక ప్రభుత్వ రిటైర్డు ఐఏఎస్ వినయ్ కుమార్ చేస్తున్న విచారణలో పురోగతి లేదు. ఒకపక్క శశికళ భోగాలు మామూలైపోయాయి. ఇక సమాచార హక్కు చట్టం ద్వారా సామాజిక కార్యకర్త నరసింహమూర్తి దీనిపై సమాచారం సేకరించి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. చెన్నైలో 'తమిళ్ మురసు' సాయంకాల పత్రికలో కూడా ప్రచురించారు.
ప్రధాని మోడీ అవినీతి రహిత భారత్‌ను చూడాలని ప్రకటనలు గుప్పిస్తూ, దేశంలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్న నేపథ్యంలో శశికళ జైలు అధికారులకు లంచాలిచ్చి దర్జాలు అనుభవిస్తోంది. తమిళ ప్రభుత్వం జయ మృతిపై న్యాయవిచారణలో ఎటువంటి ఆటంకాలు లేకుండా సమగ్రంగా ఉంటుందనే ఆశిద్దాం.

- కోనేటిరాయుడు, హైదరాబాద్

మంచి మాట

జీవితం పూటకూళ్ళ ఇల్లు.
మనమంతా బాటసారులం.


● జేమ్స్ హోవెల్

తమిళ చెలగాటం తెలుగుకు సంకటం

ప్రచారానికే పరిమితమైన భాషాభిమానం

తెలుగు బాష విస్తృత అభివృద్ధికి ప్రవాస రాష్ట్రాలలోని అమెరికా లాంటి దేశాలలోని తెలుగు అభిమానులు సైతం గొంతు చించుకుని ఒక పక్క ఉద్యమిసున్నారు. ప్రభుత్వాల వైఖరి మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా వుంది. తమిళనాడులో తెలుగు బాషాధ్యయన వ్యతిరేక వైఖరి, దాని పర్యవసానాలు గత నాలుగైదేళ్లుగా తెలుగు చదువుకునే వారి ఆశలను నీరుకారుస్తున్నాయి. ప్రధానంగా దీనికి రాజకీయ కారణాలు దోహదపడితే నాయకులలో, ప్రజలలో అనాసక్తి, మారుతున్న సాంఘిక వాతావరణం, ఆంగ్ల భాష అధ్యయనానికి వాడకానికి తెలుగు సమాజంలోనే ఎక్కువగా పెరుగుతున్న ఆదరణ, మోజు ఇతర కారణాలుగా చెప్పుకోవచ్చు. తమిళనాట తెలుగు ప్రజల జనాభా 2 కోట్లు పైనే ఉంటుందని అధికార గణాంకాలు చెబుతున్నాయి. జనాభా గణాంకాల నమోదులో తెలుగు వారిని కూడా తమిళులుగా నమోదు చేసే ఒక భయంకరమైన కుట్ర తెలుగు వారి సంఖ్యను తగ్గించి చూపడానికి చాపకింద నీరులాగా సాగుతోందని తెలుగు ప్రముఖులు, కొన్ని వర్గాల ప్రజలూ చెబుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్ వంటి రాష్ట్రాలు తమిళులు ఇతర భాషల వారు చదువుకోవడానికి అవకాశాలు కల్పిస్తుంటే కరుణానిధి నాయకత్వంలో డీఎంకే ప్రభుత్వం 2006 లో అన్నిపాఠశాలల్లోను విద్యార్థులందరూ విధిగా తమిళం చదవాలని జారీ చేసిన ఉత్తర్వు తమిళ భాషా దురభిమానానికీ, అల్పభాష సంఖ్యాక వర్గాల పట్ల ప్రభుత్వ దురహంకారానికీ పరాకాష్టగా నిలిచింది. మరొకవైపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లలో తెలుగు టీచర్లను తగ్గించడమో, పదవీ విరమణ చేసిన వారి స్థానాలను భర్తీ చేయకపోవడంలాంటి వ్యూహాన్నీ అనుసరించింది. తరువాత శాసన సభ ఎన్నికలలో జయలలిత విజయానికి తెలుగు జనాభా అధిక సంఖ్యలో ఉన్న అల్పభాష సంఖ్యాక వర్గాల పూర్తి మద్దతే దోహదం చేసిందనేది చరిత్ర కాదనలేని సత్యం. హిందీ సహా నాలుగు దక్షిణాది భాషలలోను అనర్గళంగా మాట్లాడగల నైపుణ్యం వారి అవసరాలను సమస్యలను అర్థం చేసుకుని తదనుగుణంగా స్పందించే లక్షణం జయలలితను తిరుగులేని నాయకురాలిగా చేశాయి. ఐదేళ్లలోనూ తెలుగు భాష సమస్య పరిష్కారమైపోతుందని తొలిరోజుల ఆమె చూపిన స్పందన చూసి అందరు అనుకున్నారు. కొణిజేటి రోశయ్య గవర్నర్ గా రావడంతో తెలుగు ప్రముఖుల వినతి మేరకు ఆయన తీసుకున్న చొరవతో తెలుగు భాషసమస్యను పరిష్కరించడానికి, తెలుగు వారికి ఒక అకాడమీనీ, ఢిల్లీలో మాదిరి ఆంధ్రాభవన్ ను నెలకొల్పడానికి జయలలిత అంగీకరించారు. అధికారుల స్థాయిలో ఇవేవీ కార్యరూపం దాల్చలేదు. పళ్ళికిరణ్ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయించుకున్న తెలుగు సంఘాల నాయకులూ తరువాత వాటి సంగతి మరచిపోయారు. అఖిల భారత తెలుగు సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సి ఎంకే రెడ్డి, ద్రావిడ దేశం అధ్యక్షుడు వి. కృష్ణారావు మాత్రం రాజకీయంగా తమకు ఉన్న సంబంధాలను పురస్కరించుకుని తమిళనాట తెలుగు చదువుకునే అవకాశాలు పూర్తిగా మృగ్యం కాకూడదనే తలంపుతో న్యాయ పోరాటానికి కూడా సిద్ధపడ్డారు. జయలలిత హామీలు కూడా ఫలించకపోవడంతో అయన విరక్తి చెందారు. తరువాత






ఎన్నికలలో ఆయన బీజేపీలో చేరారు. బిజెపి తరపున ప్రచారంలో తెలుగు భాష సమస్యను ప్రతి చోట లేవనెత్తారు. జిల్లాలవారీగా తెలుగు వారిని సమీకృతం చేసి మాతృ భాష రక్షణకు సరికొత్త ఉద్యమాన్ని చేపట్టారు. ఇక జయలలిత జాయిల్కు వెళితే దీక్షలు చేసి సభలు పెట్టి ప్రకటనలు చేసి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న తమిళ నాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి జయలలిత వైఖరి పట్ల ఎంతగానో నిస్పృహ చెందారు. ఆర్కే నగర్లో ఆమె మీద పోటీ చేసేంత స్థాయిలో ఆ నిస్పృహ పేరుకుంది. ఆర్‌కే నగర్లో తెలుగు జనాభా ఎక్కువగా వున్నారు. తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత గురించి అర్థం కానీ తమిళులతో మమేకమైన తెలుగు జనాభా అది. ఇక్కడ బాధాకరమైన పరిణామం ఏమిటంటే, తెలుగు భాష గురించి దాని వైభవాన్ని, మద్రాసులో దాని చారిత్రాత్మక ప్రాముఖ్యతను తెలుసుకుని కూడా వ్యాపార కారణాలవల్ల రాజకీయ బెదిరింపులు ప్రలోభాలవల్ల ఆర్కే నగర్ జనాభా మనస్తత్వాన్ని ఇతర చోట్ల కూడా తెలుగు ప్రజలు అలవరుచుకుంటూ తమ అస్తిత్వానికి తిలోదకాలిచ్చి తమిళ భాష జీవన వాహినిలో కలిసిపోతున్నారు. వారి సంతానం నుంచి తెలుగు భాష ప్రేమను అభిమానాన్ని ఆశించడం అవివేకమే అవుతుంది. ప్రపంచ తెలుగు మహాసభ , పొట్టి శ్రీరాములు మెమోరియల్ సొసైటీ , ఆంధ్ర సోషల్ కల్చరల్ అసోసియేషన్, ఆంధ్ర కళా స్రవంతి, జనని వంటి సంస్థలు సాహిత్య సంగీత కార్యక్రమాలకే తమ వేదికలను పరిమితం చేసుకుంటూ భాష పట్ల తెలుగు వారిలో అభిమానాన్ని ఆసక్తిని పెంచే ప్రయత్నాలు చేస్తున్నా సినిమా పాటలు నృత్యాలు వంటి ఆకర్షణ కార్యక్రమాలకే యువతరం తెలుగు ప్రేక్షకులు వస్తారు తప్ప భాష గురించి నిర్వహించే వేద విజ్ఞాన వేదిక, జనని, నెలనెలా వెన్నెల వంటి కార్యక్రమాలకు ఎక్కువగా రారు. వచ్చిన యువకుల్లో తెలుగు చదవడం రాయడం తెలియని వారే ఎక్కువ. ఇటువంటి పరిస్థితులలో కనీసం తెలుగు ప్రాథమికంగా చదువుకునే అవకాశం ఉన్న విద్యాసంస్థలలో కూడా తమిళం నిర్బంధం చేస్తూ విడుదలయిన జీవో తెలుగు ఇంకా ఇతర మైనారిటీ వర్గాలలో
సృష్టించిన గందరగోళం ఇంత అంతా కాదు. దీనిపై ఆంధ్ర ప్రభుత్వానికి మొరపెట్టుకుంటే ఒకసారి పల్లె రఘునాథ రెడ్డి వచ్చి విద్యామంత్రిని కలిసి విజ్ఞప్తి చేసి వెళ్లారు. కానీ ఏమి జరగలేదు. పన్నీరు సెల్వం మద్రాసుకు నీరు కోసం, చిత్తూరు అడవులలో పట్టుబడ్డ తమిళ స్మగ్లర విషయంలోనూ అమరావతి వెళితే ఘన స్వాగతం చెప్పాం కానీ, ప్రభుత్వం నుంచి తెలుగు భాషలో చదువుకునే అవకాశం కల్పిస్తామని హామీని సంపాదించే ప్రయత్నం నిజాయితీగా చేయలేదనేది కళ్ళకు కనబడుతున్న వాస్తవం. అసలు తెలుగు భాష పట్ల అంత అభిమానం నిజమైన ప్రేమే ఈ పాలకులకు ఉంటే మునిసిపల్ పాఠశాలల్లో తెలుగు ప్రాథమికంగా చదువుకోవడానికి ఉన్న ఒక్క ఆధారాన్ని కూడా దూరం చేసి తెలుగు మాధ్యమాన్ని రద్దు చేసే సాహసం చేస్తారా? ఇక తమిళనాడులో తెలుగు ప్రముఖులు పుణ్యమా అని మద్రాసు హైకోర్ట్ జోక్యంతో 2015-16 విద్యాసంవత్సరంలో మైనారిటీ విద్యార్థులు మాతృభాషలో పబ్లిక్ పరీక్ష రాసే అవకాశం వచ్చింది. ఇక్కడ ఒక మెలిక వుంది.
ఈ అవకాశం 2016-17 విద్యాసంవత్సర సమయానికి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన మైనారిటీ విద్యార్థులకే వర్తిస్తుందని ప్రభుత్వ నిబంధనలు నిర్దేశించాయి. ఇటీవల డాక్టర్ సీఎం కే రెడ్డి , ద్రావిడదేశం కృష్ణారావు విడివిడిగా విద్యాశాఖ మంత్రి బాలకృష్ణ రెడ్డి ని (ఆయన తెలుగు వాడే) కలుసుకుని ఈ పరిణామాలు వివరించారు. తమిళ నిర్బంధ జీవో ను రద్దు చేయాలనీ లేదా 2011 లో ప్రభుత్వం జరీ చేసిన 50 శాతం తెలుగు 50 శాతం తమిళం ఉండేలా చూడాలని కోరారు. ఇది తమిళనాడులో తెలుగు వారి సమస్య మాత్రమే కాదు. కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా బెంగాల్ లాంటి అన్ని రాష్ట్రాలలోను తెలుగు వారితో సహా అన్ని బాషలవారు తమ మాతృభాషను మరిచిపోయి బ్రతకావాల్సిన పరిస్థితిలో జీవిస్తున్నారు. వీళ్ళందరూ సంఘటితం కాగలరా?
ఇక తెలుగు జనాభా మద్రాసులో ఐటి రంగంలో అభివృద్ధి పుణ్యమా అని పెరిగిందే కానీ తగ్గలేదు. తెలుగు సినిమా తరలిపోయినా అందుకు రెట్టింపు సంఖ్యలో ఐటి కంపెనీలు పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. 1965లో తెలుగు వారి సంఖ్య అధికారికంగా 40 శాతం గా ఉంటే 1993 లో దీనిని 15 శాతంగా చూపడంలోనే ఇక్కడ భాషోన్మాద పాలకులు చేస్తున్న కుట్ర అర్థమవుతుంది. 1965 తరువాత జనాభా పెరిగింది. సినిమా ఇంకా ఇతర వృత్తుల మూలంగా చెన్నై ఇంకా ఇతర తమిళ పట్టణాలకు వచ్చిన వారి సంఖ్య రెట్టింపు కాకపోయినా 50 శాతమైనా ఉండాలి. కానీ ఇదేమిటి? నిజాయితీగా కేంద్ర ఎన్నికలసంఘం మళ్ళీ ఓటర్ల జాబితాను తయారు చేయిస్తే మైనారిటీ లకు న్యాయం జరుగుతుంది. ఇలాంటి సంఘటిత పోరాటం చేయకుండా కనీసం 2018 మార్చి వరకు తెలుగు భాషలో పరీక్ష రాయనివ్వండి మళ్ళీ ఏడాదికి తమిళం నేర్చుకుంటాం అని బ్రతిమాలుతు మైనార్టీ నేతలు మంత్రుల చుట్టూ తిరుగుతుంటే తెలుగు వారితో సహా అందరు అభిమానంతో చచ్చిపోతున్నారు. మన తెలుగు భాషాభిమానం పాటల్లోనూ, వేదికలు పురస్కారాలలోను కవితాల్లోనూ, సోషల్ మీడియాలో ఎంతోమంది భాషాభిమానులు వ్యక్తం చేసే ఆవేదనల్లోనూ వుంది కానీ. నాయకులలో లేదు. అదే తెలుగు జాతి చేసుకున్న దురదృష్టం. ప్రాచీన హోదా తెలుగుకు ఇవ్వరాదని తమిళులు కోర్టులో స్టే తెస్తే దానిని తొలగించడానికి మన నాయకులకు ఎంతకాలం పట్టిందో అందరికీ తెలుసు.

-ఎస్.వి. సూర్యప్రకాశరావు

మైనారిటీలు కోరుతున్న భద్రత ఇదేనా?

ఉపరాష్ట్రపతి పదవిని పదేళ్ళ పాటు నిర్వహించిన హమీద్ అన్సారీ చివరి రోజున చేసిన వ్యాఖ్యలు అగ్గి రాజేశాయి. మైనారిటీల్లో అభద్రతా భావం ఉందన్న ఆయన వ్యాఖ్యలపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధి ఇంద్రేష్ కుమార్ ఘాటుగా స్పందించారు. మైనారిటీలకు ఎక్కడ భద్రత ఉంటుందో ఆ దేశానికి వెళ్ళి స్థిరపడవచ్చునంటూ ఆయన ఇచ్చిన సమాధానం అన్సారీపై సానుభూతిని పెంచాయి. అన్సారీ మైనారిటీ వర్గానికి చెందిన వారైనప్పటికీ, ఆయన ఎప్పుడూ ఇంతలా బయటపడలేదు. ఒకటి రెండు సందర్భాల్లో మైనారిటీల భద్రత గురించి మాట్లాడినా, ఇంత తీవ్రమైన వ్యాఖ్య చేయలేదు. ఆయన చెప్పిన దానినే కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా మరో రూపంలో చెప్పారు. దేశ విభజన సమయంలో భారత్‌లో అంతర్భాగంగా కొనసాగాలని నిర్ణయించుకున్న కాశ్మీరీలను అనుమానపు దృక్కులతో చూడటం ఏమిటని ప్రశ్నించారు.తమను అందరిలా కాకుండా అనుమానంగా చూస్తున్నారనే సరికి ఎవరికైనా అభద్రతా భావం ఏర్పడుతుంది. నిరంతరం నిఘాపై జీవించడం ఎవరికైనా కష్టమే. ఈ దేశంలో పుట్టిన వారంతా ఈ దేశ పౌరులేనని ఫరూక్ అబ్దుల్లా ఇప్పటికి చాలా సార్లు స్పష్టం చేశారు. ఆయన మాటల్లో నిజాయితీ ఉంది. అయితే, రాష్ట్రంలో రాజకీయ ప్రయోజనం కోసం అప్పుడప్పుడు వేర్పాటు వాదులకు అనుకూలంగా మాట్లాడుతూ ఉండాలి. ప్రస్తుతం అధికారంలో ఉన్న పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ కూడా అధికారంలో ఉన్నప్పుడో మాట,లేనప్పుడో మాట మాట్లాడేందుకు అలవాటు పడ్డారు. సరిహద్దు రాష్ట్రం కనుక, కేంద్రంలో అధికారంలో ఉన్న పెద్దలు కూడా ఇంతకాలం ఇలాంటి ధోరణులను చూసీచూడనట్టు వదిలి వేయడం వల్ల అపోహలు పెరిగిపోయాయి. కాశ్మీర్‌లో నెలకొన్న ఈ అస్థిర పరిస్థితిని సమయానుకూలంగా వినియోగించుకోవడానికి పాక్ పాలకులు అలవాటుపడిపోయారు. పాక్ పాలకులుతమ దేశానికి చేసిందేమీ లేదు. ఇప్పుడు చేస్తున్నదీ ఏమీ లేదు. కాశ్మీర్ సమస్యను అడ్డుపెట్టుకుని పబ్బం గడుపుకుంటున్నారు. మనదేశంలో కూడా కాశ్మీర్‌పై రాజకీయాలు చేయడంలో పీడీపీ, ఫరూక్ నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ అలవాటుపడిపోయాయి. రాజకీయ ప్రయోజనాన్ని ఆశించేవారు ఏ పార్టీలో ఉన్నా, సమస్యను పరిష్కరించడానికి బదులు నానబెట్టడానికే ప్రయత్నిస్తారన్నది జగద్విదితం. మెహబూబా, ఫరూక్‌ల సంగతి అలా ఉంచితే, హమీద్ అన్సారీ వ్యాఖ్యలనే ఎవరైనా సీరియస్‌గా తీసుకోవాలి. హమీద్ అన్సారీ విద్యావేత్తగానే కాక, దౌత్యవేత్తగా సుప్రసిద్ధులు, యూనివర్శిటీలో పాఠాలు చెప్పిన పండితుడు. అటువంటి ఉన్నత స్థానాన్ని అలంకరించిన వ్యక్తి నోటంట వచ్చే మాటలు ప్రయోజనం ఆశించి వచ్చినవని అనుకోలేం.



ఆయన అత్యున్నతమైన ఉపరాష్ట్రపతి పదవిని పదేళ్ళు నిర్వహించిన దృష్ట్యా, పదవుల కోసం నోరు జారారని కూడా అనలేం. వివిధ వర్గాలు, కులాలు, మతాలతో దశాబ్దాలుగా భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉన్న మన దేశంలో గడిచిన మూడున్నర సంవత్సరాల్లో మార్పులు చోటు చేసుకున్న మాటవాస్తవం. పూర్వపు పాలకులు మైనారిటీవర్గాలను బుజ్జగించేవారని ప్రస్తుత అధికార పక్షమైన బీజేపీ తరచూ ఆరోపించేది. ప్రస్తుత అధికార పార్టీ అయిన బీజేపీ సంఘ్ పరివార్ నాయకులను సంతుష్ట పర్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఈవలివర్గం వారు ఆరోపిస్తే ఖండియలేని పరిస్థితి దేశంలో ప్రస్తుతం నెలకొంది. ప్రజాస్వామ్యంలో ఎవరి వాదనను వారు వినిపించుకోవచ్చు కానీ, మనకు మనం రూపొందించుకున్న నియమ నిబంధనలను మనమే ఉల్లంఘిస్తే ఇతరులు అసలు ఏమాత్రం పట్టించుకుంటారు. ఇప్పుడు అదే జరుగుతోంది. స్వాతంత్ర్య దినోత్సవంనాడు కాశ్మీర్‌లోయలో వేర్పాటు వాదులు జాతీయ జెండాతో పాటు పాక్ జెండాలను ఆవిష్కరించడం చాలా కాలంగా చూస్తున్నాం. ఇప్పుడు వారికి పోటీగా సంఘ్ పరివార్ నాయకులు ప్రొటోకాల్‌ని ఉల్లంఘించి తమ జెండాలను ఆవిష్కరిస్తున్నారు. పోటాపోటీగా జెండాలను ఆవిష్కరించడం వల్ల దేశ ప్రజల్లో సంఘీభావం లేదనే విషయం ఇతరులకు తెలియజెప్పినట్టు అవుతుంది. ఇది ఎంత మాత్రం వాంఛనీయం కాదు. ఫరూక్ చెప్పినట్టు కాశ్మీరీ ముస్లింలంతా పాక్ అనుకూల వాదులు కాదు. అలాగే, జాతీయ వాదం, సాంస్కృతిక జాతీయవాదాల గురించి హోరెత్తించే ప్రకటనలు చేసే వారు మాత్రమే దేశభక్తులు కారు. ఎటువంటి అటు వారూ, ఇటు వీరూ కూడా రాజకీయ ప్రయోజనాలను ఆశించి నినాదాల హోరు పెంచుతున్నారన్న సంగతి జనానికి తెలుసు.సాధారణ పౌరులకు ఇవన్నీ అవసరం లేదు. అందరం కలిసి ఉండాలన్నదే వారు కోరుకునేది. హెచ్చుతగ్గులు లేకుండాఅందరం సమానావకాశాలతో సమన్వయంతో జీవించాలని కోరుకునే వారిని మతోన్మాదులుగా ముద్రవేయకూడదు. వేర్పాటు వాదుల ఆత్మబంధువులుగా బ్రాండ్ చేయకూడదు. ఫరూక్ వ్యక్తం చేసిన ఆవేదనలోని అంతరార్థం ఇదే. కాశ్మీర్‌లోకి చొరబాట్లను అరికట్టేందుకు సరిహద్దు భద్రతాదళాలు కంటిపై కునుకు లేకుండా గస్తీకాస్తున్నప్పటికీ రహస్యంగా చొరబాట్లు జరుగుతూనే ఉన్నాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. ఉగ్రవాదులని ఎవరి ముఖం మీదా రాసి ఉండదు. పార్లమెంటు మీద దాడి కేసులో ఉరిశిక్ష అమలు కాబడిన మహ్మద్ అఫ్జల్‌ని చూస్తే ఉగ్రవాదిఅని ఎవరూ అనుకోరు. అతడు యూనివర్శిటీ ప్రొఫెసర్. నిత్యజీవితంలోనూ అతడు ఒక అధ్యాపకునిగానే గడిపాడు. అయితే, కాశ్మీర్‌లో జరుగుతున్న పోరాటానికి మద్దతుపలికడం, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం వల్లనే ఉరిశిక్షకు గురి అయ్యాడు. అతడి మాదిరిగా ఉగ్రవాదులకు సాయం అందిస్తున్న వారు ఇప్పటికీ ఉన్నారు. అయితే అందరూఅలాంటి వారు కారు.చట్టానికి బద్ధులై తమ వ్యాపకాలను చూసుకునే వారే అధికులు. అలాంటి వారిని కూడా అనుమానించి ప్రశాంతంగా బతకనివ్వని పరిస్థితులు గడిచిన మూడేళ్ళలో దేశంలో పెరిగాయి. అటు మిత వాదుల్లో తీవ్రవాదులు, ఇటు అతివాదుల్లో తీవ్రవాదులు ఏకమై ప్రజల ప్రశాంత జీవనాన్ని భంగపరుస్తున్నారు. ఇలాంటి వారిని పసిగట్టి, ఏరివేయడానికి కేంద్రంలో నిఘా, ఇంటిలిజెన్స్ విభాగాలు ఎప్పుడూఉంటాయి. అయితే, ఈ విభాగాల్లో పని చేసే వారు గతంలో నిష్పాక్షికంగా వ్యవహరించేవారు. ఇలాంటి వారికి ప్రభుత్వం నుంచి తగిన రక్షణ లేకపోవడం వల్ల వేర్పాటు, ఉగ్రవాదుల చేతుల్లో కీలుబొమ్మలవుతున్నారు. ప్రభుత్వం ఇలాంటి వారికి రక్షణ కల్పిస్తే, వేర్పాటు వాదులను ఏరివేయడం పెద్ద కష్టమేమీ కాదు. అందరినీ అనుమానించడం కన్నా, అవసరమైన వారిపై నిఘా పెంచి అసలైన అనుమానితులను పట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యం కావాలి. ఈ విషయంలో నిఘా విభాగాల్లో పనిచేసే వారికి తగిన గుర్తింపు, భద్రత అవసరం. ఇప్పుడు అలాంటి భద్రత లభించడం లేదు. బహుశా దీనిని దృష్టిలో ఉంచుకునే హమీద్ అన్సారీ మైనారిటీలలో భద్రతా భావం కొరవడిందని వ్యాఖ్యానించి ఉంటారు.

-సి.ఎ.పి.

కీటకం చిన్నది! సవాలే పెద్దది!!

రేపు దోమల నివారణ దినం

చూసేందుకు చిన్నదే అయినా దోమ మనిషి ప్రాణాలకే ప్రమాదం తెస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వంద దేశాల్లో ఈ సమస్య ఉన్నా.. ఉష్ణ దేశాల్లోనే తీవ్రత అధికం. ఏటా ప్రపంచవ్యాప్తంగా 30 కోట్ల నుంచి 50 కోట్ల మంది దోమకాటు బారిన పడుతుండగా వీరిలో 10 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారనేది చేదు నిజం. భారత్‌లో ఏటా నాలుగు కోట్ల మంది ప్రజలు దోమల వల్ల విషజ్వరాల బారిన పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే అటవీ ప్రాంతాల్లోని ప్రజలు విషజ్వరాలతో మంచానపడుతున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, ప్రాంతాల ప్రజలు దోమల వల్ల సంక్రమించే వ్యాధుల బారిన పడుతున్నారంటే.. పరిస్థితి తీవ్రతను మూలాల నుంచి అధ్యయనం చేయాల్సి ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలు, ఉష్ణ దేశాల్లో ప్రజలు పరిశుభ్రత పాటించకపోవడంవల్ల దోమల సమస్య తీవ్రతరమవుతోంది.



లక్షల్లో మలేరియా పీడితులు

మనదేశంలో 2016లో 18 లక్షల మలేరియా కేసులు నమోదయ్యాయి. 331 మంది మృత్యువాతపడ్డారు. ఈ ఏడాది ఇప్పటికే 5,98,000 మలేరియా కేసులు నమోదయ్యాయి. 30 మంది మరణించినట్లు సమాచారం. డెంగ్యూ జ్వరంతో గతేడాది 1,29,166 మంది బాధపడగా 245 మంది మృతి చెందారు. ఈఏడాది ఇప్పటికే 33,964 మందికి డెంగ్యూ జ్వరం సోకింది. 52 మంది మరణించారు. ఇవన్నీ అధికారిక లెక్కలు. సుదూర గ్రామీణ, అటవీ ప్రాంతాల్లోని వ్యాధి పీడితులకు వైద్య చికిత్స అందక మృతుల సమాచారం తెలియని కేసులు ఎన్నో. దేశంలో 55.5 కోట్ల మంది ప్రజలు ఫైలేరియా వ్యాధి బారినపడే ప్రమాదం ఉందని నేషనల్ వెక్టర్ బోర్న్ డిసీజెస్ కంట్రోల్ ప్రోగ్రామ్ సంస్థ ప్రకటించింది. దాదాపు 250 జిల్లాల ప్రజలు బోదకాలు, హైడ్రోసిల్ వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. దేశంలో 3.1 కోట్ల మంది మైక్రోఫైలేరియా వ్యాధితో బాధపడుతున్నారనీ, 2.3 కోట్ల మంది ప్రజలు ఫైలేరియా (బోదకాలు) వ్యాధి పీడితులున్నారనీ అంచనా. వ్యాధుల నిర్మూలనకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టినా ప్రజలు గ్రామీణ, పట్టణ, నగర మురికివాడల్లోని వారికి ఆరోగ్య పరిశుభ్రతను తెలియజెప్పడం సవాలుగా మారుతోంది. తెలుగు రాష్ట్రాల్లో గత ఏడాది ఆంధ్ర ప్రదేశ్‌లో మలేరియా-41 వేలు, డెంగ్యూ-3417 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 15 వేల కేసులు నమోదయ్యాయి. డెంగ్యూ వల్ల ఇద్దరు మరణించారు. తెలంగాణలో గత ఏడాది మలేరియా-21వేలు, డెంగ్యూ- 4037 కేసులు నమోదయ్యాయి. ఈ రెండు వ్యాధుల బారిన పడి నలుగురు చొప్పున మరణించారు. ఈఏడాది ఇప్పటి వరకు 369 డెంగ్యూ బాధితులు ఆస్పత్రుల్లో చేరారు.

పరిశుభ్రత ముఖ్యం

మనదేశంలో మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడువాపు వంటి వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయి. వీటిని నివారించాలంటే ప్రజలకు వ్యాధుల గురించి సరైన అవగాహన కల్పించడంతోపాటు, పరిశుభ్రతను పాటించే పద్ధతులు, దోమతెరల వినియోగం గురించి తెలియజెప్పాల్సి ఉంటుంది. ముఖ్యంగా మల, మూత్ర విసర్జనలు ఆరుబయట చేయకుండా ఉండడం, మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాల్లో చెత్తను పారవేయకుండా ఏరోజుకారోజు ఇళ్ల నుంచి తరలించడం వంటివి కీలకమైనవి. గృహనిర్మాణాలు, మురికి వాడల సంఖ్య పెరగడం దోమలకు ప్రాణంపోస్తున్నట్లవుతున్నది. మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో త్వరగా దోమలు వృద్ధి చెందుతాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు వలసవచ్చే ప్రజలవల్ల ఆవాసాల నిర్మాణం భారీగా అవసరమవుతున్నది. దీనికితోడు పేద, దిగువ మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా మురికివాడల్లో నివాసం ఉంటున్నారు. ఇవన్నీ కూడా దోమల వ్యాప్తికి కారణమవుతున్నాయి. చెత్తను, మురికిని శుభ్రం చేసి క్లోరైడ్ చల్లడం ముఖ్యం. మూతలేని మురికి కాలువలను రోజూ శుభ్రం చేయడం కూడా జరగాలి. నిల్వ నీరు ఉండే ప్రాంతాలను గుర్తించి దోమలు వృద్ధి చెందకుండా చూడాల్సి ఉంది. అప్పుడే ప్రజారోగ్యానికి తగిన భద్రత కల్పించినట్లవుతుంది. దోమల నివారణ జరగాలంటే పురపాలికల చిత్తశుద్ధితోపాటు ప్రజలూ భాగస్వామ్యం వహించి చెత్తను బహిరంగంగా పారేయకుండా, బహిరంగంగా మల, మూత్రవిసర్జనలు చేయకుండా పరిసరాలను శుభ్రంగా పెట్టుకున్నప్పుడే సాధ్యమవుతుంది.

ఏ దోమ నుంచి ఏ వ్యాధి..

దోమ రకం	వ్యాధి
అనాఫిలిస్	మలేరియా
ఏడిస్ ఈజిప్టి	డెంగ్యూ
క్యూలెక్స్	బోదకాలు
కింక్యూఫాసియాటస్	(ఫైలేరియాసిస్)
క్యూలెక్స్	మెదడు వాపు
ఏడిస్	చికున్ గున్యా

-కె. బాలకిషన్ రావు, సీనియర్ జర్నలిస్ట్,
సెల్-9966554945.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ, సిద్దిపేట జిల్లా

ఫారం-C
నోటిఫికేషన్

(భూ సేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం-2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన భూ సేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) ప్రకారము మరియు 10A మినహాయింపు అనుసరించి (రూల్ 6/12) చూడుము

జిల్లా కలెక్టర్, సిద్దిపేట ఫైల్ నెం.G1/2938/2017 తేది: 17.08.2017
గెజిట్ నెం.91 తేది: 17.08.2017

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారు ఈ దిగువ నిర్దిష్టపరచిన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలము గుండారం గ్రామ పరిధిలో ఉన్న భూమి సుమారు విస్తీర్ణము 46.25¼ ఎకరములు ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్, ప్యాకేజ్-10 అనంతగిరిసాగర్ డిస్ట్రిబ్యూటరి నెట్వర్క్ సిస్టం నిర్మాణము కొరకు, ఈ దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించడమైనది.

కావున పైన తెలిపిన రిజర్వాయర్ నిర్మాణమునకు సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలము గుండారం గ్రామ భూముల విస్తీర్ణం 46.25¼ ఎకరములు నిర్దిష్ట కొలతలు ఈ దిగువ వివరాలతో ఉన్న భూములు భూ సేకరణ చేయుటకు ప్రతిపాదించడమైనది.

షెడ్యూలు

గ్రామము: గుండారం | మండలం: బెజ్జంకి | జిల్లా: సిద్దిపేట

వరుస సంఖ్య	సర్వే నెం.	భూమి రకం	భూమి స్వభావము	భూసేకరణ చేయు విస్తీర్ణం	భూమి పట్టాదారు, అనుభవదారు, ఆసక్తిదారు/ తండ్రి పేరు లేదా భర్తపేరు	సరిహద్దులు: తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	నిర్మాణాలు (రకము, సంఖ్య)
1	2	3	4	5	6	7	8	9	10	11
1	21	పట్టా	ఖుష్కి	0.22	**పట్టాదారులు & అనుభవదారులు**	50	రోడ్డు	77	22	-
					చిరంజీ రామయ్య తం.అంజయ్య					-
					చిరంజీ సత్తయ్య తం.రామయ్య					-
					చిరంజీ రంగయ్య తం.రామయ్య					-
					చిరంజీ రాజేశం తం.రామయ్య					-
					చిరంజీ నవీన్ కుమార్ తం.రామయ్య					-
					బీ.సి. కాలనీ					-
					ఫోడి వివరములు					
					చిరంజీవి సత్తయ్య తం.రామయ్య					పొత్తులో 1.సైడ్ డ్రైన్, 1.సరింగ్, 1.చింత
					చిరంజీవి రంగయ్య తం.రామయ్య					
					చిరంజీవి రాజేశం తం.రామయ్య					
					చిరంజీవి నవీన్ కుమార్ తం.రామయ్య					-
					(పొత్తులో 0.22)					-
2	26	పట్టా	ఖుష్కి	0.07	**పట్టాదారులు & అనుభవదారులు**	28	26	22	27	-
					పరకాల సురేష్ తం.బాలరాజు					-
					పరకాల నరేష్ తం.బాలరాజు					-
					పొదయ్యగారి అగయ్య తం.దుర్గయ్య					-
					రోల్ల యాదయ్య తం.నర్సయ్య					-
					జుమల్ల భీరయ్య తం.మైనయ్య					-
					రోల్ల దుర్గయ్య తం.భూమయ్య					-
					లక్క బాలయ్య తం.నర్సయ్య					-
					ఫోడి వివరములు					-
					పొదయ్యగారి అగయ్య తం.దుర్గయ్య(0.06 1/2)					-
					లక్క బాలయ్య తం.నర్సయ్య(0.00 1/2)					-
3	27	పట్టా	ఖుష్కి	0.10	**పట్టాదారులు & అనుభవదారులు**	28	27	26	31	-
					పెద్దోళ్ల లచ్చయ్య భర్త.బాలమల్లు					-
					మల్యపురం రాములు తం.మల్లయ్య					-
					కొలుగు సత్తయ్య తం.బాలమల్లు					-
					బొడపట్ల రాజయ్య తం.మల్లయ్య					-
					ఎల్లంటి మహేందర్‌రెడ్డి తం.బాల్‌రెడ్డి					-
					బొయ్యిన భూమవ్వ భర్త.కొమురయ్య					-
					పెద్ది మొండయ్య తం.రాజయ్య					-
					పెద్దోళ్ల లచ్చవ్వ భర్త.బాలమల్లు					-
					కోడూరొళ్ల భాగ్య లక్ష్మి భర్త.రాజయ్య					-
					ఫోడి వివరములు					-
					రోడ్డు (0.01)					-
					పెద్ది మొండయ్య తం.రాజయ్య(0.09)					-
4	28	పట్టా	ఖుష్కి	2.17	**పట్టాదారులు & అనుభవదారులు**	28	27	21	29	-
					పెద్ది మొండయ్య తం.రాజయ్య					-
					పుల్లయ్యగారి మల్లా రెడ్డి తం.రాజయ్య					-
					వెగ్గలం వెంకటదాసి తం.నర్సయ్య					-
					వెగ్గలం రాజయ్య తం.నర్సయ్య					-
					చింతజీ సత్తయ్య తం.రామయ్య					-
					చింతజీ రంగయ్య తం.రామయ్య					-
					చింతజీ రాజేశం తం.రామయ్య					-
					చింతజీ నవీన్ కుమార్ తం.రామయ్య					-
					వెగ్గలం రత్నయ్య తం.రామచంద్రం					-
					ఫోడి వివరములు					-
					రోడ్డు (0.02)					-
					పెద్ది మొండయ్య తం.రాజయ్య (1.29 1/2)					1.సరింగ్, 16.టేకు (చిన్నవి), 1.మునగ, 2.కుస్యుడు, 5.వేప, 1.తుమ్మ, 1.బావి
					పుల్లయ్యగారి మల్లా రెడ్డి తం.రాజిరెడ్డి (0.02 1/2)					-
					చింతజీవి సత్తయ్య తం.రామయ్య					-
					చింతజీవి రంగయ్య తం.రామయ్య					-
					చింతజీవి రాజేశం తం.రామయ్య					-
					చింతజీవి నవీన్ కుమార్‌తం.రామయ్య					-
					(పొత్తులో 0.23)					-
5	29	పట్టా	ఖుష్కి	0.29	**పట్టాదారులు & అనుభవదారులు**	29	31	28	35	-
					ఎల్లంటి మనెమ్మ, భర్త.రాజి రెడ్డి					-
					ఎల్లంటి మోహన్ రెడ్డి తం.రాజి రెడ్డి					-
					ఫోడి వివరములు					-
					ఎల్లంటి మనెమ్మ, భర్త.రాజి రెడ్డి (0.29)					1.బావి, 27.వేప, 2.చింత, 15.సమిలి నార, 16.సరింగ్, 50.సీతా ఫల్
6	30	పట్టా	ఖుష్కి	0.15	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					ఎల్లంటి మనెమ్మ, భర్త.రాజి రెడ్డి					-
					ఎల్లంటి మోహన్ రెడ్డి తం.రాజి రెడ్డి					-
					ఫోడి వివరములు					-
					ఎల్లంటి మనెమ్మ, భర్త.రాజి రెడ్డి (0.07 1/2)					-
					ఎల్లంటి మోహన్ రెడ్డి తం.రాజి రెడ్డి (0.07 1/2)					-
7	31	పట్టా	ఖుష్కి	0.08	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					వంగాల లలితబాయి తం.రామయ్య					-
					ఫోడి వివరములు					-
					వంగాల లలితబాయి తం.రామయ్య(0.08)					-
8	34	పట్టా	ఖుష్కి	0.24	**పట్టాదారులు & అనుభవదారులు**	35	34	31	36	-
					ఎల్లంటి శివన్ రెడ్డి తం.బాల రెడ్డి					-
					ఎల్లంటి రాఘవేందర్ తం.బాల రెడ్డి					-
					ఎల్లంటి మల్లా రెడ్డి తం.అనంత రామయ్య					-
					ఎల్లంటి శ్రీనివాస రెడ్డి తం.మల్లా రెడ్డి					-
					ఎల్లంటి నారాయణ రెడ్డి తం.అనంత రామయ్య					-
					ఫోడి వివరములు					-
					ఎల్లంటి శ్రీనివాస రెడ్డి తం.మల్లా రెడ్డి (0.24)					1.తుమ్మ, 2.వేప, 1.మొలుకు
9	35	పట్టా	ఖుష్కి	0.26	**పట్టాదారులు & అనుభవదారులు**	35	34	29	36	-
					ఎల్లంటి మనెమ్మ భర్త రాజి రెడ్డి					-
					ఫోడి వివరములు					-
					ఎల్లంటి మనెమ్మ భర్త రాజి రెడ్డి(0.26)					-
10	36	పట్టా	ఖుష్కి	1.06	**పట్టాదారులు & అనుభవదారులు**	36	36	34	37	-
					ఎల్లంటి కొండా రెడ్డి తం.కిష్టయ్య					-
					ఎల్లంటి చంద్రా రెడ్డి తం.కిష్టయ్య					-
					ఎల్లంటి రాం రెడ్డి తం.కిష్టయ్య					-
					ఎనుగుల రాజవ్వ భర్త.గంగాధర					-
					లక్క అంజయ్య తం.నర్సయ్య					-
					ఫోడి వివరములు					-
					లక్క అంజయ్య తం.నర్సయ్య (1.05 1/2)					-
					పుల్ల బాలమల్లు భర్త.పోచయ్య (0.00 1/2)					-
11	37	పట్టా	ఖుష్కి	0.20	**పట్టాదారులు & అనుభవదారులు**	37	627	36	626	-
					గాజర్ల బాలయ్య తం.సీతా రామయ్య					-
					గాజర్ల రాజవ్వ భర్త.రాజ మల్లయ్య					-
					గాజర్ల బాలయ్య తం.నారాయణ					-
					గాజర్ల రత్నయ్య తం.నారాయణ					-
					గాజర్ల మనెవ్వ భర్త.వెంకటమల్లయ్య					-
					గాజర్ల ప్రభాకర్ తం.కిష్టయ్య					-
					రామమల్ల హేమలత తం.నారాయణ రెడ్డి					-
					బొమ్మెన వినయ్ కుమార్ తం.రాజి రెడ్డి					-
					పెద్ది హేమ భర్త.దివాకర్ రెడ్డి					-
					కెదిక చంద్రశేఖర్ రెడ్డి తం.మల్లా రెడ్డి					-
					ఎగుర్ల శంకర్ తం.మొండయ్య					-
					ఫోడి వివరములు					-
					గాజర్ల మనెవ్వ భర్త.వెంకటమల్లయ్య (0.11 1/2)					-
					గాజర్ల రత్నయ్య తం.నారాయణ (0.08 1/2)					-
12	50	పట్టా	ఖుష్కి	0.15	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					చిరజీ సత్తయ్య తం.రామయ్య					-
					చిరజీ రంగయ్య తం.రామయ్య					-
					చిరజీ రాజేశం తం.రామయ్య					-
					చిరజీ నవీన్ కుమార్ తం.రామయ్య					-
					ఫోడి వివరములు					-
					చిరంజీవి సత్తయ్య తం.రామయ్య					-
					చిరంజీవి రంగయ్య తం.రామయ్య					-
					చిరంజీవి రాజేశం తం.రామయ్య					-
					చిరంజీవి నవీన్ కుమార్ తం.రామయ్య					-
					(పొత్తులో 0.15)					-
13	77	పట్టా	ఖుష్కి	2.38	**పట్టాదారులు & అనుభవదారులు**	80	77	76	21	-
					వడ్లకొండా దశరథం తం.మల్లయ్య					-
					తాళ్లపల్లి స్వరూప భర్త.శ్రీనివాస్					-
					పత్తూరి సురేష్ రెడ్డి తం.మాణిక్య రెడ్డి					-
					పత్తూరి శ్రీధర్ రెడ్డి తం.మాణిక్య రెడ్డి					-
					తాళ్లపల్లి పద్మ భర్త.సత్తయ్య					-
					తాళ్లపల్లి తిరుపతి తం.రాములు					-
					తాళ్లపల్లి శ్రీనివాస్ తం.రాములు					-
					ఫోడి వివరములు					-
					పత్తూరి సురేష్ రెడ్డి తం.మాణిక్య రెడ్డి (2.22)					22.ఈత, 3.వేప, 6.తుమ్మ, 1.సరింగ్, 16.బొంగ్రీ ఖనీలు
					వడ్లకొండా దశరథం తం.మల్లయ్య (0.16)					-
14	79	పట్టా	ఖుష్కి	1.38	**పట్టాదారులు & అనుభవదారులు**	79	79	77	77	-
					గుజ్జాల అమృత దేవి భర్త.ఆనందా రెడ్డి					-
					గుజ్జాల జితేందర్ రెడ్డి తం.వెంకట్ రెడ్డి					-
					గుజ్జాల సురేందర్ రెడ్డి తం.వెంకట్ రెడ్డి					-
					గుజ్జాల నర్సింహా రెడ్డి తం.వెంకట్ రెడ్డి					-
					పాతూరి సురేష్ రెడ్డి తం.మాణిక్య రెడ్డి					-
					పాతూరి శ్రీధర్ రెడ్డి తం.మాణిక్య రెడ్డి					-
					గుజ్జాల శ్రీధర్ రెడ్డి తం.సురేందర్ రెడ్డి					-
					గుజ్జాల శ్రీకాంత్ రెడ్డి తం.సురేందర్ రెడ్డి					-
					ఫోడి వివరములు					-
					పాతూరి సురేష్ రెడ్డి తం.మాణిక్య రెడ్డి (0.04)					-
					గుజ్జాల సురేందర్ రెడ్డి తం.వెంకట్ రెడ్డి(1.08 1/4)					1.తుమ్మ, 1.సమాధి, బొంగ్రీ ఖనీలు
					గుజ్జాల శ్రీధర్ రెడ్డి తం.సురేందర్ రెడ్డి (0.24)					27.మామిడి, 2.వేప, 1.అల్లనేరుడు, 1.తాటి, 1.సైడ్ డ్రైన్, 7.బొంగ్రీ ఖనీలు
					నల్లూరి శ్రీకాంత్ రెడ్డి తం.సురేందర్ రెడ్డి (0.03 1/2)					-
					గుజ్జాల మానస తం.శ్రీకాంత్ రెడ్డి (0.01 1/4)					(150 చ.గ.) 4.బొంగ్రీ ఖనీలు
15	83	పట్టా	ఖుష్కి	0.06	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					రంగు ప్రభాకర్ తం.నర్సయ్య					-
					రంగు శ్రీనివాస్ తం.నర్సయ్య					-
					కొని నర్సయ్య తం.ఐల్లయ్య					-
					అవరు రామయ్య తం.నర్సయ్య					-
					ఫోడి వివరములు					-
					అవరి రామయ్య తం.నర్సయ్య (0.06)					7.మామిడి (పెద్దవి)
16	84	పట్టా	ఖుష్కి	1.38	**పట్టాదారులు & అనుభవదారులు**	84	83	V.B	85	-
					తాళ్లపల్లి బాలయ్య తం.రామయ్య					-
					రంగు ప్రభాకర్ తం.నర్సయ్య					-
					రంగు శ్రీనివాస్ తం.నర్సయ్య					-
					రంగు నర్సయ్య తం.నర్సయ్య					-
					కొని నర్సయ్య తం.ఐల్లయ్య					-
					అవరు మొండయ్య తం.రామయ్య					-
					అవరు మనెమ్మ భర్త.కనకయ్య					-
					పాతూరి రాజా బాయి భర్త.మాణిక్య రెడ్డి					-
					ఫోడి వివరములు					-
					రంగు శ్రీనివాస్ తం.నర్సయ్య(0.24)					1.సైడ్ డ్రైన్
					తాలపెల్లి బాలయ్య తం.రాములు(1.14)					1.అల్లనేరుడు, 1.వేప, 1.సైడ్ డ్రైన్
17	85	పట్టా	ఖుష్కి	0.14	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					నల్లూరి రాములు తం.చిన్న రాజయ్య					-
					నల్లూరి కనకయ్య తం. రాజయ్య					-
					నల్లూరి రాజయ్య తం.నర్సయ్య					-
					ఫోడి వివరములు					-
					నల్లూరి మొండయ్య తం.నర్సయ్య (0.14)					-
18	86	పట్టా	ఖుష్కి	2.11	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					నల్లూరి మొండయ్య తం.నర్సయ్య					-
					నల్లూరి రాజయ్య తం.నర్సయ్య					-
					ఫోడి వివరములు					-
					నల్లూరి రాజయ్య తం.నర్సయ్య (0.37)					-
					నల్లూరి మొండయ్య తం.నర్సయ్య (1.14)					1.మామిడి, 1.వేప, 1.సైడ్ డ్రైన్
19	87	పట్టా	ఖుష్కి	1.34	**పట్టాదారులు & అనుభవదారులు**	87	Road	86	79	-
					నల్లూరి మల్లయ్య తం.నర్సయ్య					-
					నల్లూరి రాములు తం.చిన్న రాజయ్య					-
					నల్లూరి కనకయ్య తం.చిన్న రాజయ్య					-
					నల్లూరి రాజయ్య తం.నర్సయ్య					-
					ఫోడి వివరములు					-
					నల్లూరి రాములు తం.చిన్న రాజయ్య (1.02)					2.తాటి, 1.కొబ్బరి, 1.సీతాఫల్, 1.చింత, 1.సమాధి, 1.రావి, 5.జామ
					నల్లూరి పుష్పలత భర్త. కనకయ్య (0.32)					-
20	573	పట్టా	ఖుష్కి	2.25	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					గొల్లపల్లి మైసయ్య తం.రామయ్య					-
					అర్కాల ముత్తయ్య తం.ఓదయ్య					-
					వసుల భాస్కర్ తం.రాజయ్య					-
					అర్కాల కనకయ్య తం.ఓదయ్య					-
					పాశం అయిలయ్య తం.రాజయ్య					-
					వసుల రవీ తం.పోచయ్య					-
					వసుల మల్లేశం తం.పోచయ్య					-
					గుజ్జాల సుజాత భర్త వెంకట లక్ష్మా రెడ్డి					-
					ఫోడి వివరములు					-
					వసుల మల్లేశం తం.పోచయ్య (0.18)					1.సి.సి. ప్లాట్‌ఫాం, 48.టేకు (చిన్నవి), 2.చింత, 1.సైడ్ డ్రైన్, ఫెన్సింగ్
					వసుల భాస్కర్ తం.రాజయ్య(0.17)					3.వేప
					అర్కాల కనకయ్య తం.ఓదేలు(0.24)					1.నీళ్ల తొట్టి, 2.కొబ్బరి, 1.సైడ్ డ్రైన్
					అర్కాల కనకయ్య తం.ఓదేలు					-
					నారెడ్డి శంకర్ రెడ్డి తం.ధర్మా రెడ్డి					-
					అర్కాల ముత్తయ్య తం.ఓదేలు					-
					వసుల భాస్కర్ తం.రాజయ్య					-
					పాశం అయిలయ్య తం.రాజయ్య					-
					(పొత్తులో 0.02)					-
					పాశం అయిలయ్య తం.రాజయ్య(1.02)					-
					అర్కాల ముత్తయ్య తం.ఓదేలు (0.01)					1.సైడ్ డ్రైన్
					గొల్లపల్లి మైసయ్య తం.రామయ్య(0.01)					10.నీలగిరి
21	574	పట్టా	ఖుష్కి	0.25	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					ఎర్రవెల్లి ముత్తయ్య తం.రాజయ్య					-
					ఎర్రవెల్లి లక్ష్మీరాజం తం.రాజయ్య					-
					వసుల భాస్కర్ తం.రాజయ్య					-
					పాశం అయిలయ్య తం.రాజయ్య					-
					వసుల రవీ తం.పోచయ్య					-
					వసుల మల్లేశం తం.పోచయ్య					-
					గుజ్జాల సుజాత భర్త వెంకట లక్ష్మా రెడ్డి					-
					అర్కాల కనకయ్య తం.ఓదయ్య					-
					ఫోడి వివరములు					-
					ఐరవెల్లి ముత్తయ్య తం.రాజయ్య (0.10 1/2)					1.పశువుల షెడ్
					వసుల మల్లేశం తం.పోచయ్య(0.04 1/2)					-
					వసుల భాస్కర్ తం.రాజయ్య(0.06)					-
					అర్కాల కనకయ్య తం.ఓదయ్య(0.04)					-
22	575	పట్టా	ఖుష్కి	2.00	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					వసుల లింగయ్య తం.నర్సయ్య					-
					వసుల పోచయ్య తం.మీసయ్య					-
					వసుల రవీ తం.పోచయ్య					-
					వసుల మల్లేశం తం.పోచయ్య					-
					ఫోడి వివరములు					-
					వసుల మల్లేశం తం.పోచయ్య(0.15)					1.సైడ్ డ్రైన్
					వసుల రవీ తం.పోచయ్య(1.25)					1.సైడ్ డ్రైన్
23	576	పట్టా	ఖుష్కి	1.18	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					ఎర్రవెల్లి లక్ష్మీరాజం తం.రాజయ్య					-
					ఎర్రవెల్లి బాలయ్య తం.వెంకటయ్య					-
					ఫోడి వివరములు					-
					ఎరవెల్లి రవీ తం.వెంకటయ్య(0.17)					1.సైడ్ డ్రైన్
					ఎరవెల్లి సదానందం తం.వెంకటయ్య(0.13)					1.సైడ్ డ్రైన్
					ఎర్రవెల్లి లక్ష్మీరాజం తం.రాజయ్య (0.28)					1.ఉద్ది, 1.సైడ్ డ్రైన్
24	577	పట్టా	ఖుష్కి	1.03	**పట్టాదారులు & అనుభవదారులు**	578	రోడ్డు	578	వీబీ	-
					గాలి రాజేశం తం.వీరమల్లయ్య					-
					ఫోడి వివరములు					-
					గాలి రాజేశం తం.వీరమల్లయ్య(1.03)					1.సైడ్ డ్రైన్
25	588	పట్టా	ఖుష్కి	0.33	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					గొల్లపల్లి మైసయ్య తం.రాజయ్య					-
					గొల్లపల్లి కొమురవ్వ భర్త.మైసయ్య					-
					పాశం అయిలయ్య తం.రాజయ్య					-
					వసుల భాస్కర్ తం.రాజయ్య					-
					వసుల పోచయ్య తం.మీసయ్య					-
					నారెడ్డి శంకర్ రెడ్డి తం.ధర్మా రెడ్డి					-
					ఫోడి వివరములు					-
					నారెడ్డి శంకర్ రెడ్డి తం.ధర్మా రెడ్డి (0.33)					1.బావి, 1.సైడ్ డ్రైన్, ఫెన్సింగ్, 4.టేకు (చిన్నవి)
26	589	పట్టా	ఖుష్కి	1.17	**పట్టాదారులు & అనుభవదారులు**	589	589	590	589	-
					గుంటి ఎల్లయ్య తం.ఐల్లయ్య					-
					గుంటి కుమార్ తం.ఐల్లయ్య					-
					గుజ్జాల సురేందర్ రెడ్డి తం.గోపాల్ రెడ్డి					-
					ఫోడి వివరములు					-
					గుంటి ఎల్లయ్య తం.ఐల్లయ్య					-
					గుంటి కుమార్ తం.ఐల్లయ్య					-
					(పొత్తులో 1.17)					-
27	590	ప్రభుత్వ భూమి/ ఖారిజు ఖాతా	-	2.08	ప్రభుత్వ భూమి/ఖారిజు ఖాతా	591	రోడ్డు	592	589	-
28	591	పట్టా	ఖుష్కి	0.12	**పట్టాదారులు & అనుభవదారులు**	591	590	592	587	-
					ఎల్లంటి కిష్టా రెడ్డి తం.జోగి రెడ్డి					-
					ఎల్లంటి నారాయణ రెడ్డి తం.జోగి రెడ్డి					-
					ఎల్లంటి నర్సింహా రెడ్డి తం.జోగి రెడ్డి					-
					ఫోడి వివరములు					-
					ఎల్లంటి నర్సింహా రెడ్డి తం.జోగి రెడ్డి (0.12)					-
29	592	పట్టా	ఖుష్కి	1.38	**పట్టాదారులు & అనుభవదారులు**	592	592	606	591	-
					ఎల్లంటి లక్ష్మవ్వ భర్త.జోగి రెడ్డి					-
					కొమ్మిరి నర్సయ్య తం.పెద్ద మల్లయ్య					-
					గుజ్జాల మల్లయ్య తం.రాజయ్య					-
					ఎలుగుమెట్ల మోహన్ తం.రాజయ్య					-
					ఎల్లంటి మల్లా రెడ్డి తం.రాం రెడ్డి					-
					ఫోడి వివరములు					-
					ఎల్లంటి లక్ష్మవ్వ భర్త.జోగి రెడ్డి(0.23)					1.వేప
					ఎల్లంటి మల్లా రెడ్డి తం.రాం రెడ్డి(0.13)					-
					పర్స లక్ష్మి భర్త మల్లయ్య(0.34)					1.బోర్ బావి
					గుజ్జాల లక్ష్మి భర్త.రాజయ్య(0.08)					-
30	605	పట్టా	ఖుష్కి	3.10	**పట్టాదారులు & అనుభవదారులు**	605	606	610	604	-
					బొంతాల సార భర్త.తిరుపతి					-
					కొమ్మిరి లక్ష్మి భర్త.నారాయణ					-
					కొమ్మిరి మల్లయ్య					-
					ఎలుగుమెట్ల వెంకటయ్య తం.దుర్గయ్య					-
					ఎలుగుమెట్ల చంద్రయ్య తం.దుర్గయ్య					-
					ఎలుగుమెట్ల బాలయ్య తం.బాగయ్య					-
					ఎలుగుమెట్ల తిరుపతి					-
					ఎలుగుమెట్ల వెంకటయ్య తం.రాజయ్య					-
					ఫోడి వివరములు					-
					బొంతాల నర్సయ్య తం.అశయ్య (0.27 1/2)					3.వేప, 1.టేకు (చిన్నవి)
					ఎలుగుమెట్ల తిరుపతి తం.చంద్రయ్య (0.17)					1.మామిడి (పెద్దవి), 2.టేకు, 1.సైడ్ డ్రైన్
					ఎలుగుమెట్ల వెంకటయ్య తం.దుర్గయ్య (1.11 1/4)					1.చింత (చిన్నవి), 1.సైడ్ డ్రైన్
					ఎలుగుమెట్ల వెంకటయ్య తం.రాజయ్య (0.34 1/4)					1.వేప
31	606	పట్టా	ఖుష్కి	2.31	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					గుజ్జాల రాజయ్య తం.రాజయ్య					-
					ఎల్లంటి వెంకట నర్సవ్వ భర్త.రాం రెడ్డి					-
					గ్రిండ్ల పెద్దోళ్ల భూమయ్య తం.ఎల్లయ్య					-
					గ్రిండ్ల పెద్దోళ్ల నర్సయ్య తం.ఎల్లయ్య					-
					గుజ్జాల రాములు తం.రాజయ్య					-
					ఫోడి వివరములు					-
					ఎల్లంటి వెంకట నర్సవ్వ భర్త. రాంరెడ్డి(1.10)					-
					గుజ్జాల రాములు తం. రాజయ్య (0.00 1/4)					-
					గ్రిండ్ల పెద్దోళ్ల భూమయ్య తం. ఎల్లయ్య (0.13)					-
					గుజ్జాల రాజయ్య తం.రాజయ్య (1.07 3/4)					2.వేప, 1.సైడ్ డ్రైన్
32	607	పట్టా	ఖుష్కి	0.03	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					ఎల్లంటి బాల రెడ్డి తం.కొండా రెడ్డి					-
					ఎల్లంటి రాజీ రెడ్డి తం.కొండా రెడ్డి					-
					లక్క సాయి చరణ్ తం.లక్ష్మణ్					-
					గ్రిండ్ల పెద్దోళ్ల భూమయ్య తం.ఎల్లయ్య					-
					గ్రిండ్ల పెద్దోళ్ల నర్సయ్య తం.ఎల్లయ్య					-
					ఫోడి వివరములు					-
					లక్క సాయి చరణ్ తం.లక్ష్మణ్(0.03)					1.వేప (చిన్నవి)
33	610	పట్టా	ఖుష్కి	0.14	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					మ్యాకల బుచ్చయ్య తం.ఓదయ్య					-
					ఎలుగుమెట్ల వెంకటయ్య తం.దుర్గయ్య					-
					ఎలుగుమెట్ల చంద్రయ్య తం.దుర్గయ్య					-
					ఎలుగుమెట్ల వెంకటయ్య తం.రాజయ్య					-
					కొమ్మిరి చిన్న మల్లయ్య తం.నర్సయ్య					-
					కొమ్మిరి ప్రభాకర్ తం.రఘుపతి					-
					ఫోడి వివరములు					-
					ఎలుగుమెట్ల వెంకటయ్య తం. రాజయ్య (0.09)					-
					మ్యాకల బుచ్చయ్య తం. ఓదయ్య (0.05)					-
34	611	పట్టా	ఖుష్కి	0.25	**పట్టాదారులు & అనుభవదారులు**	611	610	619	612	-
					గుండావరం శ్రీనివాస రావు తం.వెంకటేశ్వర్ రావు					-
					ఎలుగుమెట్ల స్వరూప భర్త వెంకటయ్య					-
					సూరం మల్లయ్య తం.మల్లయ్య					-
					సూరం రాజయ్య తం.మల్లయ్య					-
					మ్యాకల బుచ్చయ్య తం.ఓదయ్య					-
					రోల్ల వీరయ్య తం.రాజాం					-
					ఫోడి వివరములు					-
					ఎలుగుమెట్ల వెంకటయ్య తం. రాజయ్య (0.05)					-
					మ్యాకల బుచ్చయ్య తం. ఓదయ్య (0.20)					-
35	619	పట్టా	ఖుష్కి	0.14	**పట్టాదారులు & అనుభవదారులు**	621	610	631	611	-
					సూరం మల్లయ్య తం.కిష్టయ్య					-
					సూరం రాజయ్య తం.మల్లయ్య					-
					సూరం అంజయ్య తం.మల్లయ్య					-
					సూరం మల్లయ్య తం.మల్లయ్య					-
					ఫోడి వివరములు					-
					సూరం శ్రీనివాస్ తం.మల్లయ్య(0.04)					-
					సూరం రాజయ్య తం.మల్లయ్య(0.08)					-
					సూరం మల్లయ్య తం.మల్లయ్య(0.02)					-
36	627	పట్టా	ఖుష్కి	1.10	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					గాజర్ల రత్నయ్య తం.నారాయణ					-
					గాజర్ల బాలయ్య తం.నారాయణ					-
					గాజర్ల బాలయ్య తం.సీతారాములు					-
					గాజర్ల రాజవ్వ భర్త.రాజ మల్లయ్య					-
					గాజర్ల దుర్గయ్య					-
					గాజర్ల ప్రభాకర్ తం.కిష్టయ్య					-
					గాజర్ల మనెమ్మ భర్త వెంకటమల్లయ్య					-
					గాజర్ల రామచంద్రం					-
					ఫోడి వివరములు					-
					గాజర్ల నరేష్ తం.ప్రభాకర్(0.38)					-
					గాజర్ల మనెమ్మ భర్త.వెంకటమల్లయ్య (0.12)					-
37	628	పట్టా	ఖుష్కి	0.00 1/4	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					రోల్ల మనెమ్మ భర్త మల్లయ్య					-
					గాజర్ల ప్రభాకర్ తం.కిష్టయ్య					-
					రోల్ల దుర్గయ్య తం.రాజాం					-
					ఫోడి వివరములు					-
					దుర్గ సుసైటీ (0.00 1/4)					-
38	629	పట్టా	ఖుష్కి	1.14	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					రోల్ల మనెమ్మ భర్త.మల్లయ్య					-
					వనంపెల్లి శ్రీనివాస రెడ్డి తం.కిష్టా రెడ్డి					-
					వనంపెల్లి గరిమా రెడ్డి తం.నర్సింహా రెడ్డి					-
					గాజర్ల రత్నయ్య తం.నారాయణ					-
					గాజర్ల బాలయ్య తం.నారాయణ					-
					సంటు కనకయ్య తం.బాలయ్య					-
					ఫోడి వివరములు					-
					దుర్గ సుసైటీ (0.24)					-
					రోల్ల మనెమ్మ భర్త.మల్లయ్య(0.27)					-
					బండ్ల బాట (0.03)					-
39	630	పట్టా	ఖుష్కి	0.31	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					జుమల్ల అప్పయ్య తం.నర్సయ్య					-
					ఫోడి వివరములు					-
					జుమల్ల అప్పయ్య తం. నర్సయ్య (0.31)					1.వేప
40	631	పట్టా	ఖుష్కి	0.05	**పట్టాదారులు & అనుభవదారులు**					-
					సూరం శ్రీనివాస్ తం.మల్లయ్య					-
					ఎల్లంటి సులోచన భర్త.మోహన్ రెడ్డి					-
					ఫోడి వివరములు					-
					సూరం శ్రీనివాస్ తం.మల్లయ్య(0.01)					-
					ఎల్లంటి సులోచన భర్త.మోహన్ రెడ్డి(0.04)					4.వేప
41	632	పట్టా	ఖుష్కి	1.31	**పట్టాదారులు & అనుభవదారులు**	619	940	634	610	-
					సూరం రాజయ్య తం.మల్లయ్య					-
					సూరం శ్రీనివాస్ తం.మల్లయ్య					-
					సూరం మల్లయ్య తం.మల్లయ్య					-
					ఫోడి వివరములు					-
					సూరం మల్లయ్య తం.మల్లయ్య(0.31)					1.బావి, 8.వేప, 2.ఇప్ప, 1.చింత, 1.రామ సీతాఫల్, 1.కుంకుడు, 3.జరటి, 20.సీతాఫల్
					సూరం రాజయ్య తం.మల్లయ్య(0.15)					1.చింత, 3.వేప, 1.ఇప్ప, 1.దుర్సెన్
					సూరం శ్రీనివాస్ తం.మల్లయ్య(0.25)					8.వేప, 1.సరింగ్, 1.తుమ్మ
	మొత్తము			46.25 1/4						

ఇట్టి ప్రకటన భూ సేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం-2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన భూ సేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) (కేంద్ర చట్టం నెం.30/2013) ప్రకారము సంబంధం కలిగిన వ్యక్తులు అందరికి తెలియజేయుటకు గాను ఈ నోటిఫికేషన్ జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సిద్దిపేట మరియు అధీకృత అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ డివిజన్, సిద్దిపేట జిల్లా వారి కార్యాలయములో ఉంచడమైనది. సంబంధిత వ్యక్తులు పనిదినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ/జిల్లా కలెక్టర్ సిద్దిపేట గారు రెవెన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ డివిజన్, సిద్దిపేట జిల్లా గారిని మరియు వారి సిబ్బంది ఇట్టి భూ సేకరణకు సంబంధించిన సెక్షన్-12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూ కమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూ స్వరూపము తెలుపు బోర్ వేయుటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించడమైనది.


సెక్షన్ 11(4) ప్రకారం భూ సేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఈ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తాకట్టుకు సంబంధించిన చర్యలు చేపట్టరాదు.

సెక్షన్(15) ప్రకారం ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపించిన భూములలో ఏలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూ సేకరణ పై అభ్యంతరములు ఉన్నచో సహపరిహారము సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకొనుటకు ఆసక్తిగల వారు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో జిల్లా కలెక్టర్, సిద్దిపేట/అధీకృత అధికారి/ రెవెన్యూ డివిజనల్ అధికారి గారి ముందు వారి అభ్యంతరములు వ్రాతపూర్వకముగా తెలియజేయవచ్చును.

సం/-	సం/-	సం/-	సం/-
తహసీల్దారు బెజ్జంకి మండలము	అధీకృత అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, హుస్నాబాద్ డివిజన్, సిద్దిపేట జిల్లా	సంయుక్త కలెక్టర్, సిద్దిపేట జిల్లా	జిల్లా కలెక్టర్, సిద్దిపేట జిల్లా

జీవిత ఖైదు సబబే

● దిగువ కోర్టు తీర్పును సమర్ధించిన హైకోర్టు



హైదరాబాద్,ఆంధ్రప్రభ : ఒక వివాహిత మహిళను తమ ఇంటికి తీసుకెళ్లి హత్య చేసిన కేసులో ఇద్దరికి జీవితకారాగార శిక్ష విధిస్తూ చిత్తూరు జిల్లా, మదనపల్లి 7వ అదనపు జిల్లా జడ్జీ 2011 ఫిబ్రవరిలో వెలువరించిన తీర్పును ఉమ్మడి హైకోర్టు సమర్థించింది. ఎం.మంజుల అలియాస్ విజయ, మంజునాథ అనే వీరివురు నేరానికి పాల్పడ్డారని , పోలీసులు తగిన సాక్ష్యాధారాలతో రుజువు చేశారని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ ఇద్దరు దోషులు దాఖలు చేసిన అప్పీల్‌ను హైకోర్టు కొట్టివేసింది. దిగువ కోర్టులో సాక్షులు ఇచ్చిన వాంగ్మూలాలు అందుకు బలాన్ని చేకూర్చాయని పేర్కొంది. న్యాయాధికారాలు లేని వీఆర్వో ముందు నిందితులు అంగీకరించిన నేరాంగీకార ఒప్పుదలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అలాంటి సాక్ష్యం చట్ట ప్రకారం ఆమోద యోగ్యమేనని స్పష్టం చేసింది. కోర్టు ఇచ్చిన వాంగ్మూలాలు అందుకు బలాన్ని చేకూర్చాయన్నారు. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.వి.సంజయ్ కుమార్, జస్టిస్ షమీమ్ అక్తర్ తో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల ఈ మేరకు తీర్పును వెలువరించింది. వివాహిత అయిన మన సోదరి నాగమ్మను మేలు పట్ల గ్రామంలో తాత్కాలికంగా నివాసం ఉంటున్న కర్ణాటకకు చెందిన మంజుల, మంజునాథ అనే ఇద్దరు హత్య చేసి , ఆభరణాలు దోచుకున్నారని పేర్కొంటూ మృతురాలి సోదరుడు చంద్రశేఖర్ మంగనీరు నంగనూరు ఠాణాలో 2009లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరిపి తగిన ఆధారాలతో కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. ఈకేసుపై విచారణ జరిపిన మదనపల్లి 7వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు వారిద్దరిని దోషులుగా పేర్కొంటూ జీవిత కారాగార శిక్ష విధిస్తూ 2011 ఫిబ్రవరిలో తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాలు చేస్తూ మంజుల, మంజునాథ అప్పట్లో హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం నిందితులు దాఖలు చేసిన అప్పీల్‌ను ఇటీవల కొట్టివేసింది.

బీసీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

హైదరాబాద్,ఆంధ్రప్రభ: టీఎస్‌పీఎస్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్, సెలక్షన్ ఆఫీసర్స్, రెంజ్ ఆఫీసర్స్ ఉద్యోగాల పరీక్షలకు ప్రిపేరయ్యే బీసీ విద్యార్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఆ శాఖ కమిషనర్ తెలిపారు. ఈ నెల 21 నుంచి 31 వరకు అర్హులైన అభ్యర్థులు (tsbcstudycircles.cgg.gov.in) ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ అభ్యర్థులు రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంత అభ్యర్థులు రూ. 2 లక్షల లోపు వార్షికాదాయం ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్, అదిలాబాద్, నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం, సంగారెడ్డి, సిద్దిపేటలలో ఉచితంగా సెంటర్లు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.

రాచకొండ కమిషనరేట్‌కు భూమి

హైదరాబాద్,ఆంధ్రప్రభ : రాచకొండ పోలీస్ కమిషనరేట్ హెడ్‌క్వాటర్స్ నిర్మాణానికి 10 ఎకరాల భూమిని పదకొండేళ్లపాటు లీజ్‌కు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎస్సీ అభివృద్ధి శాఖ డైరెక్టర్ పి. కరుణాకర్ శుక్రవారం జీఓ జారీ చేశారు. రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్‌లో గల భూమిని కేటాయించినట్లు తెలిపారు.

22న బ్యాంకు ఉద్యోగుల సమ్మె

అమరావతి, ఆంధ్రప్రభ: ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిరక్షణ కోసం బ్యాంకు అధికారులు, ఉద్యోగులు ఐక్యంగా ఈనెల 22వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్‌శుక్రవారం తెలియజేశారు. ప్రభుత్వానికి రావాల్సిన బాకీల్లో కార్పొరేట్ సంస్థల వాటా 88.4 శాతంగా ఉందని, దీనితో రాని బాకీల భారం ప్రభుత్వ రంగ బ్యాంకులపై పడుతోందన్నారు. దేశాభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్న బ్యాంకులు తమ నష్టాలను ఖాతాదారులకు బదలాయించే పరిస్థితి వచ్చిందని, ఎన్‌డీఏ ప్రభుత్వ పెద్దలు కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తుండటంతో ఇటువంటి పరిస్థితులు తలెత్తాయని తెలిపారు. వందల కోట్ల రూపాయల కార్పొరేట్ సంస్థల బకాయిలను రద్దు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కేవలం 8 శాతంగా ఉన్నటువంటి వ్యవసాయ రుణాలను మాఫీ చేయమంటే సాకులు చెప్పడం దారుణమన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాలకు, ప్రైవేటీకరణకు, ఉద్యోగుల తొలగింపులకు మోడీ ప్రభుత్వం ఆగష్టు 10న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ బిల్లును తక్షణమే ఉపసంహరించాలన్నారు. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో జరగనున్న సమ్మెకు సీఐటీయూ మద్దతు తెలియజేస్తోందన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశంఖం

● సీఐటీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హేమలత



హైదరాబాద్ (నల్లకుంట), కెఎన్ఎన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సమరశంకం పూరించాలని సిఐటియు అఖిల భారత అధ్యక్షురాలు డాక్టర్ హేమలత పిలుపునిచ్చారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 8వ జాతీయ మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం కన్నా నరేంద్రమోడీ నాయకత్వంలోని భాజపా ప్రభుత్వం ఎక్కువగా కార్మిక వ్యతిరేక చర్యలు పూనుకోంటుందని, కార్మిక వ్యతిరేక సంస్కరణలను తీసుకువస్తుందని విమర్శించారు. ఇప్పటికే రక్షణ, రైల్వే రంగాలలో ఎఫ్‌డిఐలను వంద శాతం అమలు చేయడం ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేపట్టారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలలో వాటాల అమ్మకాన్ని ఇష్టానుసారంగా చేపడుతున్నారని, కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేశాయని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వారి విధానాలను వ్యతిరేకించిన భాజపా అధికారంలోకి రాగానే కాంగ్రెస్ కంటే ఎక్కువ కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి రాగానే దానిని విస్మరించారని ఆరోపించారు. మతం పేరిట ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలపై దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, కార్మికులు ఏకమై తమ హక్కుల సాధనకు నిర్మాణాత్మక పోరాటం చేపట్టాలన్నారు. మాజీ ఎంఎల్సీ చుక్కా రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికవర్గ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తోందని ఆరోపించారు. ఏళ్ళ తరబడి పనిచేస్తోన్న కార్మికులకు కనీస వేతనాలు అమలుకావడంలేదన్నారు. ప్రజా కార్మిక సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు మనగడ సాగించలేవన్నారు. సదస్సులో సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి సాయిబాబ, నాయకులు ఆర్. సుధా భాస్కర్. వరలక్ష్మీ, ఎస్. రమ, దేవరాయ్, సంఘం రాష్ట్ర అధ్యక్షులు హబీబ్, ప్రధాన కార్యదర్శి పి.ఎన్. చౌదరి పాల్గొన్నారు.

Andhraprabha business 2017

బిజినెస్


BUSINESS

84 విమానాలు రద్దు

సాంకేతిక సమస్యలతో ఇండిగో నిర్ణయం



ముంబయి: ఇంజిన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ప్రముఖ బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగో దాదాపు 80కి పైగా విమానాలను రద్దు చేసింది. వాటిలో 13 ఏ320 నియో (న్యూ ఇంజిన్ ఆప్షన్) విమానాలు ఉన్నాయి. వీటిని మరమ్మతులకు తరలించారు. ఏ320 ఇంజన్లను యునైటెడ్ టెక్నాలజీస్ సంస్థ తయారుచేసింది. ఏరోస్పేస్ కంపెనీ ప్రాట్, విట్నీకి చెందిన ఇంజిన్లలో లోపం తలెత్తడంతో దాదాపు 84 విమాన సర్వీసులను రద్దు చేశారు. జూన్ 21 నుంచి జులై 3 మధ్యలో ఇండిగోకు చెందిన 667 విమాన సర్వీసులను రద్దు చేయగా.. జూన్ 27న ఒక్కరోజే 61 విమానాలు రద్దయ్యాయి. దీనిపై ఇండిగో స్పందించింది. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపింది. విమాన సర్వీసుల రద్దుపై నివేదిక సమర్పించాల్సిందిగా డీజీసీఏ ఇండిగోను ఆదేశించింది. విమానాల రద్దుపై అసంతృప్తిగా ఉన్నట్లు ఇండిగో అధ్యక్షుడు ఆదిత్య ఘోష్ తెలిపారు. ఈ నెల ప్రారంభంలో కూడా ఇండిగో విమానాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ఈ క్రమంలో ఇంజిన్లను తయారుచేసిన సంస్థ ఆయా విమానయాన సంస్థలకు పరిహారం చెల్లించింది.



చైనా ఉత్పత్తులకు ని'బంధనాలు'


- టెలికం, విద్యుత్ రంగాల్లో నిబంధనలు కఠినతరం
- డ్రాగన్ దూకుడుకు చెక్ పెట్టేందుకు భారత్ వ్యూహం
- భద్రతా ప్రమాణాలపై వివరాలివ్వాలని ఆదేశం

న్యూఢిల్లీ: భారత్‌లో చైనా వస్తువుల వినియోగాన్ని నిషేధించాలని డిమాండ్లు వినిపిస్తున్న నేపథ్యంలో సున్నితమైన వ్యాపార రంగాల్లో చైనా పురోగతిపై భారత్ దృష్టి సారించింది. ఇందులో భాగంగానే విద్యుత్, టెలికం రంగంలో చైనా పెట్టుబడులు తగ్గించేందుకు నిబంధనలను కఠినతరం చేస్తోంది. చైనాకు చెందిన హార్బిన్ ఎలక్ట్రిక్స్, డాంగ్‌ఫాంగ్ ఎలక్ట్రానిక్స్, షాంఘై ఎలక్ట్రానిక్, సైఫాంగ్ అటోమేషన్ కంపెనీలు భారత్‌లోని 18 నగరాల్లో విద్యుత్ పరికరాలను సరఫరా చేస్తున్నాయి. విద్యుత్ రంగంలో చైనా ఉత్పత్తులను వాడటం వల్ల భద్రతా పరమైన సమస్యలను తలెత్తే అవకాశం ఉందని.. అందువల్ల వాటి వాడకం పట్ల నిబంధనలు కఠినతరం చేయాలని స్థానిక వ్యాపారులు కోరుతున్నారు. ఇందుకు సంబంధించి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ(సీఈఏ) కొత్త నిబంధనలను పొందుపరుస్తూ రూపొందించిన నివేదికను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. బీజింగ్ నుంచి వస్తున్న ఎలక్ట్రానిక్ ముడిపదార్థాల సరఫరా విషయంలో నిబంధనలను కఠినతరం చేయడంతో వాటి రవాణాను కొంతమేర అడ్డుకోవచ్చని స్థానిక వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. విద్యుత్ రంగంలో వేరే దేశాల పరికరాలను ఉపయోగించడం వల్ల భారత విద్యుత్ వ్యవస్థపై సైబర్ దాడి జరిగే అవకాశం ఉందని సీఈఏ చైర్మన్ ఆర్కే.వర్మ అభిప్రాయపడ్డారు. 'ఇప్పటికే డోక్లామ్ వివాదం విషయంలో భారత్-చైనా మధ్య ఉద్రిక్త వాతావరణం రోజురోజుకీ తారాస్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో భారత్-చైనా మధ్య ఉన్న విద్యుత్ పెట్టుబడుల సహకారంపై నిషేధం విధించడం అవాస్తవికం. అదే జరిగితే అందుకు భారత్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది' అని బీజింగ్ అధికారిక మీడియా గ్లోబల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. భారత్ ప్రవేశపెట్టిన కొత్త నిబంధనలపై ఇప్పటివరకు చైనా ఎలక్ట్రానిక్ కంపెనీలు స్పందించలేదు. గత వారం మొబైల్ కంపెనీలు భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నామంటూ సమ్మతి పత్రాన్ని సమర్పించాల్సిందిగా భారత ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో చైనీస్ కంపెనీలు షియోమీ, లెనోవో, ఒప్పో, వివో, జియోనీలకే 50 శాతానికిపైగా షేర్ ఉంది.

రూ.50 కొత్త నోటు

- ముద్రణ పూర్తి.. త్వరలో విపణిలోకి: ఆర్బీఐ
- రూ.500 నమూనాలో కొత్తనోటు రూపకల్పన
- నోటుకు ముందు భాగంలో మాహాత్మాగాంధీ, వెనుకవైపు హంపీ రథం చిత్రాలు





ముంబై: పెద్ద నోట్ల రద్దు అనంతరం కొత్త రూ.500, రూ.2000 నోట్లను ప్రవేశపెట్టిన రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ), త్వరలో రూ.50 కొత్తనోటును విడుదల చేయనున్నట్లు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో వెల్లడించింది. కాగా, కొత్త రూ.50 నోటుకు సంబంధించిన చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్‌చేస్తున్నాయి. ప్రస్తుతం చలామణీలో ఉన్న నోట్లతో పోలిస్తే వీటి రంగులో పూర్తి వ్యత్యాసం కనిపిస్తోంది. అచ్చం కొత్త రూ.500 నోటు లాగానే ఉండే ఈ నోటు వెనక భాగంలో మాత్రం దేశ సాంస్కృతిక వారసత్వం ఉట్టిపడేలా... హంపీ రథాన్ని చేర్చింది. కొత్త రూ. 500 నోటు వెనక భాగంలో ఎర్ర కోట ఉంటే రూ. 50 నోటు పై హంపీ రథాన్ని ముద్రించింది. లైట్ బ్లూ కలర్‌లో ఈ నోట్లు ఉండనున్నాయి.

దేశ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ నోటు ఉన్నట్లు తెలుస్తోంది. మహాత్మాగాంధీ(కొత్త) సిరీస్‌లో వీటిని ఆర్బీఐ విడుదల చేయబోతున్నట్టు పేర్కొంది. ఈ నోట్లపై ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ సంతకం ఉంటుందని, నోట్లపై ఒకవైపు గాంధీ బొమ్మ, మరోవైపు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా హంపీ రథోత్సవం బొమ్మ ఉంటుంది. ఈ నోట్ల బేస్ కలర్ ఫ్లోరసెంట్ బ్లూ. ఈ బ్యాంకు నోటు పరిణామం 66 ఎంఎం, 135 ఎంఎం ఉంటుంది. పెద్దనోట్ల రద్దు సమయంలోనే కొత్త 50, 20 నోట్ల విడుదలపై ఆర్బీఐ గత డిసెంబర్‌లోనే ప్రకటన చేసినవిషయం తెలిసిందే.

ఇప్పటికే వీటి ప్రింటింగ్ కూడా అయిపోయినట్లు సమాచారం. అయితే.. రూ. 50 కొత్త నోటును ఆర్బీఐ ఎప్పుడు రిలీజ్ చేస్తుందనే విషయాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. కొత్త రూ. 50 నోట్లు చలామణిలోకి వచ్చినప్పటికీ.. పాత రూ. 50 నోట్లు రద్దవ్వవని.. పాతవి కూడా చలామణిలో ఉంటాయని ఆర్బీఐ పేర్కొన్నది. పెద్ద నోట్ల రద్దు తర్వాత మార్కెట్‌లో ఏర్పడిన చిల్లర నోట్ల సమస్యతో ఆర్బీఐ తక్కువ విలువ కలిగిన నోట్లను ప్రవేశపెడుతోంది. త్వరలోనే రూ.200నోట్లు కూడా మార్కెట్‌లోకి రాబోతున్నాయన్న ప్రచారం జరుగుతోంది.

కొత్తనోటు ఫీచర్లు..

ముఖభాగం:

1) కుడివైపు 50 అంకె డినామినేషన్ ప్రముఖంగా కనిపిస్తుంది.
2) ఎడమవైపున దేవనాగరి లిపిలో 50 సంఖ్య ముద్రితమైంది.
3) నోటు మధ్యభాగంలో మహాత్మాగాంధీ ముఖచిత్రం ప్రముఖంగా కనిపిస్తుంది
4) ఆర్‌బీఐ, భారత్, ఇండియ మరియు 50 అంకె సూక్ష్మ అక్షరాలతో లిఖించబడ్డాయి.
5) భద్రత దారంపై దేవనాగరి లిపిలో భారత్, ఆర్‌బీఐ అని సూక్ష్మ అక్షరాలు ఉన్నాయి.
6) మహాత్మాగాంధీ చిత్రానికి కుడివైపున హామీ నిబంధనతో గవర్నర్ సంతకం, దానికింద ఆర్‌బీఐ చిహ్నం ఉన్నాయి.
7) నోటుకు కుడిపక్కన అశోక పిల్లర్ చిహ్నం ఉంది.
8) గాంధీ చిత్రం, 50 అంకె ఎలక్ట్రోటైప్ వాటర్ మార్క్‌లో ఉన్నాయి.
9) నంబర్ ప్యానల్‌లో అంకెలు చిన్న సైజు నుంచి పెద్ద సైజు క్రమంలో అమర్చారు. ఈ నంబర్లు నోటుకు పైభాగంలో ఎడమ వైపున, కిందిభాగంలో కుడివైపున ఉంటాయి.

వెనుకభాగం:

1) నోటుకు ఎడమ భాగంలో ముద్రిత సంవత్సరం ఉంటుంది.
2) స్లోగన్‌తో కూడిన స్వచ్ఛ్‌భారత్ లోగో
3) భాషా ప్యానెల్
3) హంపీ రథం చిత్రం
4) 50 నోటు దేవనాగరి లిపిలో..



ఇన్ఫీ షేర్లు ఢమాల్..!

- రూ.30వేల కోట్ల మదుపర్ల సంపద మటాష్

ముంబయి: దేశీయ రెండో అతిపెద్ద టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ షేర్లు భారీగా నష్టపోయాయి. సంస్థ సీఈవో, ఎండీ బాధ్యతల నుంచి విశాల్ సిక్కా తప్పుకోవడంతో ఆ కంపెనీ షేర్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. స్టాక్‌మార్కెట్‌లో కంపెనీ షేర్లు దాదాపు 10 శాతం మేర పడిపోయాయి. అదే సమయంలో ప్రత్యర్థి కంపెనీ టీసీఎస్ లాభపడింది. ఇన్ఫీ కుదుపుతో రూ.30వేల కోట్ల మేర ఇన్ఫోసిస్ మదుపర్ల సంపద ఆవిరైంది. విశాల్ సిక్కా రాజీనామాకు బోర్డు డైరెక్టర్లు ఆమోదం తెలపగానే ఇన్ఫోసిస్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీలో ఒకానొక దశలో 13 శాతం మేర పతనమై షేరు విలువ రూ.884కు చేరగా.. చివరలో స్వల్పంగా కోలుకుని 9.56 శాతం నష్టంతో రూ.923వద్ద ముగిసింది. అదే సమయంలో టీసీఎస్ షేరు విలువ 1.13 శాతం మేర లాభపడింది. ఒకానొక దశలో షేరు విలువ రూ. 2549కు చేరుకోగా..లాభాల స్వీకరణతో చివరికి రూ.2,513కి చేరింది.


మూర్తికి రూ.వెయ్యికోట్లు నష్టం

ఇన్ఫీషేర్ల పతనంతో కంపెనీ మదుపర్ల సంపద దాదాపు రూ.30వేల కోట్లు ఆవిరైంది. కంపెనీ మార్కెట్ విలువ రూ.2.34 లక్షల కోట్ల నుంచి రూ.2.04 లక్షల కోట్లకు పడిపోయింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తికి కంపెనీ షేర్లలో వాటా ఉండడంతో ఆయనకు ఈ ఒక్కరోజే దాదాపు రూ.వెయ్యికోట్ల నష్టం వచ్చింది. కంపెనీలో నారాయణమూర్తికి (0.38), ఆయన భార్య సుధా మూర్తి (0.79), ఆయన కుమార్తె (0.89), రోహన్ మూర్తి (1.38)కి కలిపి 3.44 శాతం వాటా ఉంది. వాటి విలువ రూ.8068 నుంచి 7040కు పడిపోయింది.

కాల్ డ్రాప్స్‌కు భారీ జరిమానా

- గరిష్టంగా రూ. 10లక్షల వరకు పెనాల్టీ
- టెలికం సేవల్లో నాణ్యతపై ట్రాయ్ దృష్టి
- నిబంధనలు మరింత కఠినతరం చేస్తూ ఆదేశాలు

న్యూఢిల్లీ: సేవల విభాగంలో టెలికం సంస్థల వైఫల్యంపై ట్రాయ్ ఆగ్రహం వ్యక్తంచేసింది. మార్కెట్ విస్తరణకు అర్రులు చాస్తున్న సంస్థలు, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో విఫలం అవుతున్నాయని ఆరోపించింది. ముఖ్యంగా కాల్ అంతరాయాలపై ట్రాయ్ దృష్టిసారించింది. ఇకపై ఇలాంటి సేవాలోపాలపై గరిష్టంగా 10 లక్షల రూపాయల వరకు జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు కొత్త నిబంధనలు విడుదల చేసింది. 'నెట్‌వర్క్ పనితీరును బట్టి పెనాల్టీలో ఆర్థిక వ్యత్యాసాలను రూ. 1-5 లక్షలుగా నిర్ధారించింది. గ్రేడ్‌ల వారీగా ఈ పెనాల్టీ విధిస్తారని ట్రాయ్ చెర్మన్ ఆర్ఎస్ శర్మ చెప్పారు. వరుస త్రైమాసికాల్లో సదరు టెలికం ఆపరేటర్ కాల్‌డ్రాప్ బెంచ్‌మార్క్‌ను నిలబెట్టుకోవడంలో విఫలమైతే పెనాల్టీని రూ. 1-5 లక్షల స్థాయిలో విధించడం జరుగుతుంది. మూడో త్రైమాసికంలోనూ కాల్‌డ్రాప్‌లకు కారణమైతే పెనాల్టీని డబుల్ చేస్తారు. గరిష్టంగా 10 లక్షల వరకు జరిమానా ఉంటుందని ట్రాయ్ ఇన్‌చార్జి కార్యదర్శి ఎస్ కె గుప్తా వెల్లడించారు. ఇదివరకు ఈ పెనాల్టీ నిబంధనలు లక్ష నుంచి రెండు లక్షల రూపాయలకే పరిమితంగా ఉండేది. అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. పనిచేయని మొబైల్ టవర్లు, నెట్‌వర్క్ భౌగోళికసమస్యలపై ట్రాయ్ స్పందించలేదు. సర్కిల్ స్థాయిలో సగటు ప్రమాణాలపై ఆయా సంస్థలు చాలామటుకు గోప్యతను పాటిస్తున్నాయి. తాత్కాలిక ప్రాదేశిక సమస్యలపై జాగ్రత్తలు తీసుకోవడం లేదు. అందుకే 90 శాతం బేస్ ట్రాన్సీవర్ స్టేషన్ కచ్చితంగా రెండు శాతం కాల్‌డ్రాప్ బెంచ్‌మార్క్‌కే (త్రైమాసికానికి) పరిమితం కావాలని నిబంధలు రూపొంచామని ట్రాయ్ వెల్లడించింది. టెలికాం సర్కిల్ పరిధిలో పీక్ అవర్స్‌లో 97శాతం కాల్‌డ్రాప్‌లు 3 శాతానికి మించడానికి వీల్లేదని తెలిపింది.



చిన్న పరిశ్రమల పునరుద్ధరణ

- 4వేల ఖాయిలా సంస్థలపై కేటీఆర్ దృష్టి
- పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ
- టిసిసిఐ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని, పెట్టుబడులకు కేంద్రంగా మారుతుందని తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య (టిసిసిఐ) అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. పరిశ్రమల మంత్రి కేటీ రామారావు కృషితో రాష్ట్రానికి పారిశ్రామిక పెట్టుబడులు పెద్దఎత్తున వస్తున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) దాదాపు 4వేలు ఖాయిలా పడ్డాయని చెప్పారు. వీటిని పునరుద్ధరించేందుకు కేటీఆర్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికే రూ.100 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. శుక్రవారం నిర్వహించిన గ్లోబల్ ఇండియన్ రియాల్టీ సమ్మిట్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినపుడు రెండేళ్ళ క్రితం 13వ స్థానంలో ఉండగా, ఇప్పుడు మొదటి స్థానానికి చేరిందన్నారు. ఎంఎస్ఎంఈల పునరుద్ధరణకు తమ సమాఖ్య కూడా ఎంతో కృషి చేస్తోందని, తమ దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వానికి వివరించి వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. వీటికి సంబంధించి రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని వెంకటేశ్వర్లు విచారం వ్యక్తంచేశారు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో కూడా ఎంతో పురోగతి సాధిస్తుందన్నారు. ఈ రంగంలో మంచి మార్కెట్ అవకాశాలు ఉన్నాయని, రెసిడెన్షియల్ ఫ్లాంట్స్ ధరలు కూడా అందుబాటులో ఉన్నాయని వెంకటేశ్వర్లు అన్నారు. హైదరాబాద్‌ను సోలార్ నగరంగా తీర్చిదిద్దుతున్నారని, ఇందుకోసం గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కూడా కుదుర్చుకున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో సోలార్ వ్యవస్థ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారని, 300 మెగావాట్ల యూనిట్‌ను పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టారని ఆయన చెప్పారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ అనేక రంగాల్లో అభివృద్ధివైపు దూసుకుపోతోందని వెంకటేశ్వర్లు అన్నారు. దేశంలో రియల్ ఎస్టేట్ రంగం ఒడిదుడుకులకు లోనవుతున్నప్పటికీ రెసిడెన్షియల్ ఫ్లాట్లకు డిమాండ్ స్థిరంగానే ఉందని ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. అయితే ముంబైలో డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పటికీ నొయిడా, గుర్గావ్ పట్టణాల్లో మార్కెట్ తగ్గుముఖం పట్టిందని చెప్పారు. కొత్త రెసిడెన్షియల్ ప్రాజెక్టులు ఆవిష్కరించే పరిస్థితి లేదని, ఇప్పటికే నిర్మాణం ప్రారంభించిన వాటిని విక్రయించ డంలోనే బిల్డర్లు నిమగ్నమయ్యారని అన్నారు. ఇప్పటికే అమ్మకానికి ఒప్పందం చేసుకున్న ఫ్లాట్స్‌పై జిఎస్‌టి భారం పడుతోందని, ఇది బిల్డర్లు, వినియోగ దారుల మధ్య వివాదం సృష్టించే పరిస్థితి ఏర్పడిందని వారు చెప్పారు. ఈ నెల నుంచి ఒప్పందాలు కుదుర్చుకునే ఫ్లాట్స్‌కు జిఎస్‌టి సమస్య తలెత్తదని స్పష్టంచేశారు.

ఆరేళ్లలో 21 విదేశీ ట్రిప్‌లు...

- ఐటీ అధికారి వివేక్ బాత్రా విలాసాలు

ముంబయి : ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న ఐటీ అధికారి వివేక్ బాత్రా విలాసవంత జీవితం విస్తుగొలుపుతుంది. ఆరేళ్లలో ఆయన తనే భార్యతో కలిసి 21 సార్లు విదేశాలను చుట్టివచ్చారు. వీరు కేవలం ఆరు నెలల వ్యవధిలో ఎనిమిది సార్లు అమెరికాను సందర్శించారు. ఐటీ అధికారి వివేక్ బాత్రా అక్రమంగా ఆర్జించిన సొమ్మును స్టాక్ మార్కెట్లలో లిస్టయిన డొల్ల కంపెనీలకు తరలించేవారని సీబీఐ వెల్లడించింది. బాత్రా దంపతుల విలాసవంత లైఫ్‌స్టైల్ పైనా సీబీఐ దృష్టి సారించింది. మహాలక్ష్మి రేస్‌కోర్సులో జరిగిన ఓ చిన్న పార్టీలో కేవలం డ్రింక్స్ కోసమే వీరు రూ 50,000 వెచ్చించారని తెలిసింది. దంపతులిద్దరూ తరచూ నగరంలోని సెలబ్రిటీ పార్టీల్లో దర్శనమిస్తుంటారు. ముంబయిలో ఆదాయపన్ను అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్న బాత్రాపై గతనెలలో సీబీఐ ఆదాయాన్ని మించి ఆస్తులు కలిగిఉన్నారని కేసు నమోదు చేసింది. బాత్రా దంపతులు 2008 నుంచి 2017 మధ్య రూ 6.79 కోట్ల విలువైన ఆస్తులను అక్రమంగా కూడబెట్టారని సీబీఐ ఆరోపిస్తోంది. ఈ కేసులో బాత్రా సీఏ, రెండు కంపెనీల టాప్ ఎగ్జిక్యూటివ్‌లపైనా కేసులు నమోదయ్యాయి. 2005లోనూ బాత్రాపై సీబీఐ అభియోగాలు మోపింది. అప్పట్లో సీబీఐ ఆరోపణలను ఆయన న్యాయస్థానాల్లో సవాల్ చేశారు.


ఐపీవోకు అపెక్స్ ఫుడ్స్

- ఈనెల 22 నుంచి 24 వరకు ఆన్‌లైన్‌లో షేర్ల కొనుగోళ్ళు
- ఈ ఏడాది 90 కోట్లతో ప్రాసెసింగ్ ప్లాంట్ల విస్తరణ
- అమెరికా, కెనడా, జపాన్ దేశాల్లో ప్రజల అభిరుచులకు అనుగుణంగా సీ ఫుడ్స్ ఎగుమతి
- త్వరలో దక్షిణాషియా దేశాలకు వ్యాపార విస్తరణ
- సంస్థ చైర్మన్ సత్యనారాయణ మూర్తి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కార్పొరేట్ స్థాయికి ఎదిగి తమ వ్యాపారాలను విస్తరించే దిశగా అపెక్స్ ప్రొజెన్‌ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా 87 లక్షల షేర్ల లక్ష్యంతో పబ్లిక్ ఇష్యూను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ మూర్తి శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 22 నుంచి 24వ తేదీవరకు ఆన్‌లైన్‌లో తమ సంస్థ షేర్ల క్రయ విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతియేటా 72 నుంచి 75 మిలియన్ మెట్రిక్ టన్నుల ఆహార ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేస్తున్న అపెక్స్ ఫుడ్స్ దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరింపజేయాలని నిర్ణయించిందని, అందులో భాగంగానే సంస్థ షేర్లను పబ్లిక్ ఇష్యూ చేసి విక్రయిస్తున్నామని తెలిపారు.

నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ (ఎన్ఎస్ఈ), బాంబే స్టాక్ ఎక్చేంజ్ (బిఎస్ఈ) ద్వారా పబ్లిక్ ఇష్యూను ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రధానంగా ఇప్పటి వరకు సీ ఫుడ్స్‌ను ప్రాసెసింగ్ చేసి అమెరికా, కెనడా, జపాన్ తదితర దేశాలకు ఎగుమతి చేస్తున్న తమ సంస్థ ఇకనుంచి మిగతా ఉత్పత్తుల ప్రాసెసింగ్‌లకు కూడా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

కస్టమర్ల డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తులను తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేయడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. కాకినాడ కేంద్రంగా ప్రతియేటా 9,240 మెట్రిక్ టన్నుల సీ ఫుడ్స్‌ను ప్రాసెసింగ్ చేస్తున్నామన్నారు. 2020 నాటికి 50శాతం ఎగుమతులను పెంచడమే లక్ష్యంగా



ముందడుగు వేస్తున్నామన్నారు. 1975లో నెలకొల్పిన అపెక్స్ ప్రాజెన్ ఫుడ్స్ లిమిటెడ్ 2004లో కంపెనీ సొంతంగా ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పిందన్నారు. కాకినాడ, విశాఖపట్నంలలో 100 వాహనాల చొప్పున ప్రాసెసిండ్ ఫుడ్స్‌ను రవాణా చేస్తున్నామన్నారు. ప్రారంభంలో 33 లొకేషన్లలో 1,337 ఎకరాల్లో వివిధ ప్రాంతాల్లో విస్తరించి ఉన్న ప్రాసెసింగ్ యూనిట్లు ప్రస్తుతం 2,013 ఎకరాలకు పెంచామన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ పరిధిలోని పశు సంవర్ధక విభాగం సహకారంతో సీ ఫుడ్స్‌ను వైరస్ లేకుండా ప్రాసెసింగ్ చేసి వ్యాధిరహిత పదార్థాలను విదేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. బయో సెక్యూరిటీ దిశగా ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నా మన్నారు.

ఈ ఏడాది రూ.90 కోట్లతో ప్రాసెసింగ్ ప్లాంట్లను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్న అపెక్స్ ఫుడ్స్ ఇప్పటి వరకు రూ.10 కోట్లు ఖర్చు చేసిందన్నారు. 2014లో సీ ఫుడ్స్ ధరలు భారీగా పెరిగాయని సత్యనారాయణ మూర్తి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. గడిచిన రెండు, మూడు సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయన్నారు.

పబ్లిక్ ఇష్యూ పూర్తయిన తర్వాత అమెరికా, కెనడా, జపాన్ మార్కెట్లలో రెడీ టు కుక్, రెడీ టు ఈట్ కేటగిరిలో ఉత్పత్తులను ఆవిష్కరిస్తామన్నారు. దక్షిణాషియా దేశాల్లో తమ సంస్థ వ్యాపార కార్యకలాపాలను పెద్దఎత్తున విస్తరింపజేసేందుకు త్వరలోనే ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.


తాండూరుకు నాపరాయి పారిశ్రామికవాడ



- 300 ఎకరాలలో ఏర్పాటుకు ప్రయత్నాలు
- త్వరలో ఖరారు చేస్తామన్న పరిశ్రమల మంత్రి కేటీఆర్
- నాపరాయి వ్యాపారులతో ప్రత్యేక భేటీ
- సమస్యల సత్వర పరిష్కారానికి హామీ

తాండూరు, కెఎన్ఎన్ : ప్రతి జిల్లాలో ఒక పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తున్నామని.. వికారాబాద్ జిల్లాకు సంబంధించి తాండూరులో నాపరాయి పారిశ్రామికవాడ ఏర్పాటుపై ముమ్మర కసరత్తు జరుగుతోందని పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. 300 ఎకరాల విస్తీర్ణంలో నాపరాయి పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనిపై త్వరలోనే ప్రకటన చేస్తామని సైతం మంత్రి పేర్కొన్నారు. తాండూరుకు చెందిన నాపరాయి ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ గురువారం ప్రగతిభవన్‌లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో ఈ భేటీ జరిగింది. ఈ భేటీలో నాపరాయి పరిశ్రమకు చెందిన ప్రతినిధులు అబ్దుల్ రవూఫ్, అన్వర్‌ఖాన్, చంద్రశేఖర్, కుంచం మురళీ, అన్వర్‌లతో పాటు మైన్స్ శాఖ డైరెక్టర్ సుశీల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

తాండూరు నాపరాయి పరిశ్రమ ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సమావేశంలో చర్చ జరిగింది. రెవెన్యూ శాఖ నుంచి జారీ కావాల్సిన నిరభ్యంతర ప త్రాలు(ఎన్ఏ), పర్యావరణ శాఖ నుంచి జారీ కావాల్సిన పర్యావరణ నిరభ్యంతర పత్రాలు(ఈసీ), జీయో ట్యాగింగ్‌లో జరుగుతున్న ఆలస్యంపై సమావేశంలో చర్చ జరిగింది. నాపరాయిపై పన్నును 5 శాతం నుంచి 28 శాతంకు పెంచడంపై కూడా ప్రస్తావనకు వచ్చింది. తాండూరు నాపరాయి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. చాలా తక్కువ ధరలకు తాండూరు నాపరాయిని విక్రయిస్తున్నారని.. అక్కడి వ్యాపారులు కోట్ల రూపాయలు సంపాదించడం లేదని కాబట్టి వారి సమస్యలను పరిష్కరిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. వచ్చే నవంబర్ నాటికి ప్రతి వ్యాపారి ఎండిఎల్(మినరల్ డీలర్ లైసెన్స్) పొందాలని లేదంటే రాష్ట్రప్రభుత్వంతో పాటు తాను కూడా రక్షించే పరిస్థితి లేదని మంత్రి స్పష్టం చేశారు. నాపరాయి పరిశ్రమ వర్గాలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే తన వ్యక్తిగత కార్యదర్శికి(పిఏ) తెలియజేయాలని సూచించారు. వచ్చే నవంబర్ తరువాత పరిశ్రమకు సంబంధించి అన్ని సమస్యలు పరిష్కారం కావాల్సిందే అని.. ఆతరువాత సమస్యల పేరుతో కాకుండా సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పడానికి తన వద్దకు రావాలని పరిశ్రమ ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. భేటీ తరువాత తాండూరు నాపరాయి పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ.. అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఉన్న నాపరాయి పరిశ్రమను కాపాడేందుకు మంత్రి మహేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవ ప్రదర్శించి పరిశ్రమ శాఖ మంత్రి కేటీఆర్‌తో సమావేశం ఏర్పాటు చేయించడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు.



ఇన్ఫీకి సిక్కా చిక్కు

భారత్ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో కార్పొరేట్ కార్చిచ్చు రగులుకుంది. కంపెనీ సహ వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ నారాయణ మూర్తి, సీఈఓ ఎండీ విశాల్ సిక్కాల మధ్య వార్ తారాస్థాయికి చేరింది. దీంతో ఇక భరించలేనంటూ.. సిక్కా రాజీనామా చేసారు. సీఈఓ, ఎండీ పదవులను వదులుకుని కంపెనీ వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. దీంతో కంపెనీ షేరు విలువ ఏడు శాతం పడిపోయింది. మొత్తం ఇన్వెస్టర్ల సంపద రూ. 30,000 కోట్ల మేరకు తరిగిపోయింది. కేవలం నారాయణ మూర్తికే రూ. 1000 కోట్లు నష్టమని అంచనా. అయితే.. భారత్‌కు కార్పొరేట్ పాఠాలు నేర్పిన కంపెనీ యథావిధిగా కొనసాగింది. తాత్కాలిక సీఈఓగా యూబీ ప్రవీణ్‌రావును నియమించేసింది.

- సీఈఓ రాజీనామా
- వైఎస్ చైర్మన్‌గా కొనసాగింపు
- 2018 మార్చి దాకా సంస్థలోనే
- పాలక మండలి కూడా సిక్కాతోనే
- నారాయణమూర్తిపై నిప్పులు

న్యూఢిల్లీ/బెంగళూరు: ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ సీఈఓ, ఎండీగా విశాల్ సిక్కా రాజీనామా చేసారు. శుక్రవారం ఇన్ఫోసిస్ బోర్డు జారీ చేసిన ఒక ప్రకటనలో సిక్కా రాజీనామాతో పాటు అందుకు కారణంగా సంస్థ వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ నారాయణ మూర్తిని పేర్కొన్నారు. ఆయన నిరంతరం సిక్కాపై విరుచుకుపడడమే సీఈఓగా, ఎండీగా రాజీనామాకు కారణమైందని ఇన్ఫోసిస్ పాలకమండలి కూడా ప్రకటించింది. దీంతో కంపెనీ బోర్డు కూడా సిక్కాకు అనుకూలంగా నారాయణ మూర్తిపై నెపం నెట్టింది. ఏకంగా తమ కంపెనీ వ్యవస్థాపకుడిపైనే యుద్ధం ప్రకటించింది. అసత్యాలు ప్రచారం చేయొద్దంటూ ఏకంగా మాజీ చైర్మన్‌నే బోర్డు హెచ్చరించింది. దీంతో నారాయణ మూర్తి కూడా స్పందించక తప్పలేదు. తన మీద ఆరోపణలకు తీవ్రంగా బాధపడుతున్నానని, 2014లోనే తాను పాలకమండలి నుంచి స్వచ్ఛందంగా బయటకువచ్చానని గుర్తు చేసారు. తనకు కొత్తగా డబ్బు, పదవి, అధికార అక్కర్లేదని చెబుతూ.. తన బాధంతా కంపెనీలో పరిపాలన నాణ్యత పడిపోతోందనేనని చెప్పారు. ఇంతకంటే తానేమీ స్పందించలేన్న ఆయన, స్పందిస్తే తన స్థాయి తగ్గించుకున్నట్లేనని అభిప్రాయబడ్డారు. అయితే.. తన మీది ఆరోపణలకు సరైన సమయంలో, సరైన వేదిక మీద, సరైన విధంగా ఇస్తానని స్పష్టం చేసారు.

♦ రాజీనామా? కార్పొరేట్ యుద్ధమా?

అయితే.. ఇది తాత్కాలికమేనని, ఇన్ఫోసిస్ కంపెనీకి భవిష్యత్‌లో నాయకత్వం కోసమే సిక్కా రాజీనామా అని విశ్లేషకులు చెబుతున్నారు. సీఈఓ, ఎండీగా ఆయన రాజీనామా చేసినా, వైస్ చైర్మన్ గా కొనసాగుతారు. ఆయన స్థానంలో తాత్కాలిక సీఈఓగా నియమితులైన ప్రవీణ్ రావు, వైస్ చైర్మన్ సిక్కా దగ్గరే పని చేయాలి. తాను మార్చి 2018 వరకూ లేదా సరైన నాయకత్వం వచ్చే వరకూ పని చేస్తానని సిక్కా చెప్పడం భవిష్యత్ కంపెనీ నాయకత్వ వ్యూహాన్నే సూచిస్తుందని చెబుతున్నారు. రాజీనామా తరువాత కూడా కంపెనీ పగ్గాలు ఇంకా సిక్కా చేతుల్లోనే ఉన్నాయి. శేషసాయి కంపెనీకి చైర్మన్ అయినా, ఆయన నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఉండడం వల్ల, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా సిక్కా ఉన్నందున, బోర్డులో మెజారిటీ సభ్యులు ఆయనకే అనుకూలంగా ఉన్నందున కంపెనీ పగ్గాలు ఇంకా సిక్కా చేతుల్లోనే ఉన్నట్లు భావించాలి. అయితే.. భవిష్యత్‌లో కంపెనీ చైర్మన్, ఎండీ, సీఈఓ పదవుల భర్తీ అనేది సిక్కా, నారాయణ మూర్తి మధ్య జరుగుతున్న యుద్ధంలో ఎవరిది గెలుపో నిర్ణయిస్తుంది. దీర్ఘకాల యుద్ధంలో గెలుపు కోసం తాత్కాలికంగా సిక్కా వెనక్కు తగ్గినట్లు ఇన్ఫోసిస్ పరిణామాలపై విశ్లేషకుల అంచనాగా ఉంది.

♦ మరి ఎందుకు రాజీనామా?

ఇన్ఫోసిస్ పాలక మండలిలో మెజారిటీ సభ్యులు సిక్కాకే మద్దతుగా ఉన్నా, మిగులు నిధులను ఉపయోగించే విషయమై కూడా నారాయణ మూర్తి అభిప్రాయాలతో ఆడిట్ సంస్థలు ఏకీభవించినట్లు సమాచారం. సంస్థలో ఉన్నతోద్యోగంలో పని చేసిన వారు పాలక మండలి సభ్యులతో ఉన్న పరిచయాలతో తమ పదవీ కాలం పూర్తయిన తరువాత జీతంతో పాటు భారీ ప్యాకేజీలను ఉత్తపుణ్యానికి తీసుకుపోయినట్లు నారాయణ మూర్తి ఆరోపణ. ఆ ఒప్పందా ల వెనక ఎవరున్నారో తెలియలన్నది నారాయణ మూర్తి డిమాండ్ చేస్తున్నారు.

ప్రవీణ్ రావు ఎవరు?



ఇప్పటి వరకూ ప్రవీణ్‌రావు కంపెనీ బీపీఓ వింగ్ అయిన ఇన్ఫోసిస్ బీపీఓకు చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఈయనకు ఇన్ఫోసిస్‌లో 30 ఏళ్ల అనుభవం ఉంది. 1986లో కంపెనీలో చేరిన ప్రవీణ్‌రావు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేసారు. మౌలిక సదుపాయాల కల్పన, యూరోప్‌లో డెలివరీ హెడ్‌గా కూడా పని చేసారు. సంస్థ లాజిస్టిక్స్ ఈ రూపంలో ఉండడానికి కారణమూ ఈయనే. కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ) జాతీయ మండలిలో ఈయన సభ్యుడు కావడమే కాక, నాస్కాం కార్యవర్గ మండలి సభ్యుడు కూడా.

♦ అసలెందుకు గొడవ?

విశాల్ సిక్కా సీఈఓగా పని చేసిన మూడేళ్లలో తొలి నాళ్లలో కాకున్నా, ఏడాదిన్నర తరువాత నుంచి నారాయణ మూర్తి నుంచి సిక్కా విమర్శలు ఎదురొంటూనే ఉన్నారు. తాజాగా ఈ నెల తొమ్మదిన సిక్కా నాయకత్వ లక్షణాలనే నారాయణ మూర్తి శంకించారు. కంపెనీలో పరిపాలన బాగొలేదన్న (కార్పొరేట్ గవర్నెన్స్) నారాయణ మూర్తి విమర్శలను పాలకమండలి తిరస్కరిం చింది. క్లయింట్లను కలవడానికి చార్టర్డ్ ఫ్లైట్లలో వెళ్లడాన్ని నారాయణమూర్తి తప్పుబట్టారు. సిక్కాకు ఇచ్చిన ఇంక్రిమెంట్ కూడా



పదవీ కాలం పూర్తవుతుంది. ఆ తరువాత ఏం చేయాలో ఇంకా నిర్ణయించుకోలేదని డాక్టర్ విశాల్ సిక్కా చెప్పారు. అప్పటి వరకూ ఆయన ఇన్ఫోసిస్‌కు కార్యనిర్వాహక వైస్ చైర్మన్‌గా ఉంటారు. కొత్త నాయకత్వం పగ్గాలు తీసుకునేలా చేస్తానని రాజీనామా సందర్భంగా సిక్కా వ్యాఖ్యానించారు. ఆయనకు సర్ఫింగ్ అంటే ఇష్టం. తాను తన పదవీ కాలం పూర్తయిన తరువాత సర్ఫింగ్ చేస్తానేమోనని ట్వీట్ చేసారు. రాజీనామా చేసిన వెంటనే ట్విటర్‌లో స్టేటస్‌ను ఇన్ఫోసిస్ మాజీ సీఈఓగా మార్చేసుకున్నారు. కాలిఫోర్నియాలో పుట్టిపెరిగిన సిక్కా, అక్కడ జర్మన్ కంపెనీ ఎస్‌ఏపీ నుంచి ఇన్ఫోసిస్‌కు వచ్చారు. తదుపరి నాయకత్వం పగ్గాలు చేపట్టేవరకూ కొనసాగుతానని సిక్కా అన్నారు.

కార్పొరేట్ కార్చిచ్చు

తగ్గిన షేరు విలువ...రూ.30వేల కోట్ల నష్టం



అయితే.. ఈ రాజీనామాతో నారాయణమూర్తికి నష్టం లేదా అంటే.. ఉంది. సిక్కా చేసిన పనికి ఇన్ఫోసిస్ షేర్ విలువ రూ. 1021.4 నుంచి రూ. 923.15 కు పడిపోయింది దీంతో మొత్తం 229 కోట్లపైచిలుకు షేర్లు కలిగిన వారందరి నష్టం కలిపితే రూ. 30,000 కోట్లు ఉంటుంది. ఇందులో ప్రమోటర్లలో ఒకరైన నారాయణమూర్తి కుటుంబం, సహచరుల వద్దే 29 కోట్ల పై చిలుకు షేర్లు ఉండడంతో ఆయన ఒక్కరికే నష్టం రూ. 1000 కోట్లు ఉంటుందని అంచనా. షేర్ మార్కెట్లో ఇన్ఫోసిస్ ఏడు శాతం నష్టపోయింది.


నష్టపోయిన కంపెనీలు

31524.68 — 18 ఆగస్టు

923.10	Infosys	-9.60%
470.00	Sun Pharma	-3.81%
173.30	NTPC	-2.01%
1730.00	HDFC	-1.60%
243.30	Coal India	-1.52%
940.75	Lupin	-1.40%
1982.90	Dr Reddys	-1.35%
565.70	Cipla	-1.33%
490.70	Axis Bank	-1.23%
380.70	Tata Motors	-1.13%

POINTS — BSE SENSEX — %

-270.78



కేవలం నారాయణ మూర్తి నిరంతర విమర్శల వల్లే సిక్కా రాజీనామా చేసారని బోర్డు జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు తార్కాణంగా నారాయణ మూర్తి నుంచి కొందరు విలేకరులకు అందిన ఈమెయిల్‌ను తార్కాణంగా చూపుతున్నారు. అందులో సిక్కా సీఈఓగా తగడని, ఆయనలో కేవలం చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా ఉండే సామర్థ్యం మాత్రమే ఉందని నారాయణ మూర్తి పేర్కొన్నారు. సంస్థ పాలక మండలిలో ముగ్గురు డైరక్టర్లు తనతో సిక్కా పనితనం గురించి ఈ విధంగా చెప్పినట్లు నారాయణ మూర్తి తన సలహాదారులకు పంపిన ఈ మెయిల్‌లో పేర్కొన్నారు. సిక్కాతో పాటు ఇన్ఫోసిస్ బోర్డు కూడా వ్యవస్థాపకు డు నారాయణ మూర్తి పైనే నెపం వేస్తోంది. అవకాశం దొరికినప్పుడల్లా సిక్కాపై ఆయన విరుచుపడడం వల్లే సీఈఓ రాజీనామా చేసారని ఇన్ఫోసిస్ పాలక మండలి కూడా భావిస్తోంది. ఇన్ఫోసిస్ మిగులు నిధులను సీఈఓ, ఎండీ విశాల్ సిక్కాతో పాటు పాలకమండలిలో సీనియర్ సభ్యులు తమకు తామే కేటాయించుకోవడంతో నారాయణ మూర్తి దాడి ప్రారంభం కావడం తెలిసిందే. ఆ నిధులను ఉన్నతోద్యోగులు తీసేసుకోవడం న్యాయం కాదంటూ ఆయన సిక్కాను విమర్శించడం ప్రారంభించారు. ఆయన విమర్శలకు జవాబుగా పలుమార్లు విశాల్ సిక్కా కూడా ఇన్ఫోసిస్ భవిష్యత్ గురించి ఆందోళన వద్దని, సంస్థ సమర్థుల చేతుల్లో భద్రంగా ఉందని చెబుతూ వచ్చారు. అయితే.. నారాయణ మూర్తి మాత్రం సిక్కాకు అంత జీతం ఇవ్వడం సమంజసం కాదంటూనే వచ్చారు. తాజాగా ఈ నెల మూడో తేదీన నారాయణ మూర్తి తనకు నచ్చని పరిణామాలను ఏకరువు పెట్టారు. సంస్థ సీఎఫ్ఓగా పని చేసి మానేసిన రాజీవ్ బన్సల్‌కు 2015లో పాలకమండలి జీతంతో పాటు అదనంగా రూ. 23.02 కోట్లను ఆయనను సాగనంపుతున్నందుకు ప్రతిఫలంగా ఇచ్చింది. ఈ నిర్ణయాన్ని నారాయణమూర్తి, ఆయన తోటి ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులతో పాటు పలు ఆర్థిక సంస్థలు కూడా తప్పు పట్టాయి. అలాగే సిరిల్ అమర్‌చంద్ మంగళదాస్ అనే న్యాయ సలహా కంపెనీని ఇన్ఫోసిస్‌లో పరిపాలనా పద్ధతులను అంచనా వేసేందుకు నియమించారు. అయితే.. ఈ సంస్థ ఇచ్చిన నివేదికను మాత్రం బయటపెట్టలేదు. పాలకమండలి చేస్తున్న ఖర్చులపై ప్రమోటర్లు ఈ సంస్థ దగ్గర తీవ్రంగా విమర్శించారు. సంస్థ కూడా వారి అభిప్రాయాలకు విలువనిచ్చి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. అయితే.. ఆ సంస్థ నివేదికను బయట పెట్టాలని నారాయణ మూర్తితో పాటు సహ ప్రమోటర్లు డిమాండ్ చేస్తున్నారు. దీంతో దాని మీద నుంచి దృష్టి మళ్లించడానికే సిక్కా రాజీనామా అని అనే వారూ లేకపోలేదు.

♦ పైకి కనబడే గొడవే కారణమా? ఇంకేమన్నా నా?

ఇప్పటికీ బయటికి రాని నివేదికల్లో సిక్కా పనితీరును, పాలకమండలి చేసిన ఖర్చులను విమర్శించినట్లు తెలుస్తోంది. తక్కువ ఖర్చుతో అయిపోయే పనికి భారీగా ఖర్చులు పెట్టేస్తూ పాలకమండలి పగ్గాలు లేకుండా వ్యవహరించిందని ఆయా న్యాయసంస్థలు పేర్కొన్నట్లు తెలుస్తోంది. క్లయింట్లను కలవడానికి విమానాల్లో వెళ్లొచ్చు కానీ, ఏకంగా చార్టర్డ్ ఫ్లైట్ ఏర్పాటు

♦ కొత్త సీఈఓ కోసం కంపెనీ ఏం చేస్తుంది?

కంపెనీకి కొత్త సీఈఓ నియామకం కోసం కంపెనీలోనూ, బయట కూడా గాలిస్తారు. దేశంలోనూ, విదేశాల్లోనూ సరైన వ్యక్తి కోసం వెదుకుతారు. సిక్కాను కూ డా జర్మనీ లోని ఎస్‌ఏపీ కంపెనీ నుంచి ఇన్ఫోసిస్‌లోకి తీసుకువచ్చారు. చేసుకోవడం ఎంత వరకూ సబబని నారాయణ మూర్తి కూడా ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి ఖర్చులను ఆడిట్ సంస్థలు తప్పుబట్టినట్లు సమాచారం. అలాగే కంపెనీ

నారాయణ మూర్తి కోపానికి కారణమైంది. నిరుడు ఫిబ్రవరిలో సిక్కాకు 55శాతం జీతం పెంపు ఇచ్చారు. దీంతో ఆయన జీతం 11 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 66కోట్లు)అయింది. ఇది నారాయణ మూర్తికి ఏ మాత్రమూ నచ్చలేదు. అసలు 2016లో ఆయనను తిరిగి సీఈఓగా నియమించడానికి జరిపిన ఓటింగ్‌లో ప్రమోటర్లలో కేవలం 23.5 శాతం మందే అంగీకరించారు. మెజారిటీ ప్రమోటర్లు అంగీకరించనే లేదు. రాజీవ్ బన్సల్‌కు ఇచ్చిన పరిహారాన్ని నారాయణమూర్తి తప్పుబట్టగా, కంపెనీతో ఆయనకు ఇతర ఉన్నతోద్యోగులకు ఉన్న ఒప్పందాలను పాలకమండలి ప్రస్తావించింది. అయితే.. అలాంటి ఒప్పందాలనే నారాయణ మూర్తి వ్యతిరేకిస్తున్నారు. వేలాది మంది ఉద్యోగులున్న కంపెనీలో కేవలం 20 మంది మాత్రమే భారీగా జీతాలు పెంచేసుకుంటూ, కార్పొరేట్ గవర్నెన్స్‌ను నవ్వుల పాటు చేస్తున్నారని మూర్తితో పాటు సహ ప్రమోటర్లు, సహ వ్యవస్థాపకులు భావిస్తున్నారు. ఒక ప్రముఖ వాణిజ్య వార్తా పత్రికలో వచిన వార్తలో సిక్కాను సీఈఓ స్థాయి లక్షణాలు లేవని, కేవలం కంపెనీకి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా (సీటీఓ మెటీరియల్) మాత్రమే పనికొస్తాడని మూర్తి అన్నారు. దీంతో పాటు పనాయా అనే ఇజ్రాయెల్ కంపెనీని ఇన్ఫోసిస్ కొనడమూ నారాయణ మూర్తికి నచ్చలేదు. ఆ కంపెనీ కోసం 200 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 1200 కోట్లు) ఇన్ఫోసిస్ వెచ్చించింది. దీంతో పాలకమండలిలో డాక్టర్ పునీతా కుమార్ సిన్హా, డాక్టర్ డీఎన్ ప్రహ్లాద్, డి సుందరం మినహా, బోర్డుకు నేతృత్వం వహిస్తున్న సిక్కాను, ఆడిట్ కమిటీని, పరిహారాల కమిటీని, సంస్థకు న్యాయ సేవలు అందించిన సంస్థలను నారాయణ మూర్తి శంకించారు. వారి నివేదికలను బయటపెట్టాలని కోరారు. దీంతో రాజీవ్ బన్సల్‌తో పాటు పనాయా కొనుగోలుపై న్యాయ సంస్థలు దర్యాప్తు జరిపాయి. ఆ వివరాలు బయటపెట్టాలని నారాయణ మూర్తి కోరుతుండగా, పాలక మండలి బయటపెట్టడం లేదు. దీంతో కంపెనీ మిగులు నిధులను పాలకమండలి ఇష్టారాజ్యంగా వాడేస్తోందని, సామాన్య ఉద్యోగులకు పెద్దగా లాభం లేకుండా కేవలం 15 లేదా 20 మంది ఉన్నతోద్యోగులు మాత్రమే లబ్ధి పొందుతున్నారని నారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

♦ రాజీనామా తరువాత సిక్కా ఏం చేస్తారు?

వచ్చే ఏడాది మార్చి 31 వరకూ అంటే ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకూ సిక్కా ఇన్ఫోసిస్‌లో పని చేస్తారు. అప ్పటితో ఆయన



♦ కింకర్తవ్యం?



ఇన్ఫోసిస్ చైర్మన్‌గా నందన్ నీలేకనిని తీసుకొస్తారేమో నని కొన్ని కన్సల్టెన్సీ సంస్థలు అంచనా వేస్తున్నాయి. తమను అడిగితే అదే సలహా ఇస్తామని కూడా చెబుతున్నా యి. నారాయణ మూర్తితో పాటు నీలేకని కూడా ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుల్లో ఒకరు. ఆయనను నాన్ ఎగ్జిక్యూ టివ్ చైర్మన్‌గా తేవాలని సంస్థాగత పెట్టుబడుల సలహా సంస్థ (ఐఐఏఎస్) ఉచిత సలహా పారేసింది. ఇన్ఫోసిస్ బోర్డు తన సీఈఓను కాపాడుకోలేక వ్యవస్థాపకు లను తిడుతోందని ఐఐఏఎస్ వ్యాఖ్యా నించింది. ఇన్ఫోసిస్‌కు ఉన్న ఏడుగురు వ్యవస్థాపకుల్లో నీలేకని కూ డా ఒకరు.

♦ ఇన్ఫోసిస్.. ఎప్పుడు, ఏమిటి ఎలా?

భారత్ గర్వించదగ్గ ఐటీ దిగ్గజంగా ఎదిగిన ఇన్ఫోసిస్‌ను 1981లో ఎన్ఆర్ నారాయణ మూర్తి, నందన్ నీలేకని, ఎస్ గోపాలకృష్ణన్, ఎస్డీ షిబులాల్, కే దినేశ్, ఎన్ఎస్ రాఘవన్, అశోక్ ఆరోరా స్థాపించారు. బెంగళూరు ప్రధాన కార్యాలయంగా సంస్థ పని చేస్తుంది. ఈ సంస్థ ప్రధానంగా సాఫ్ట్వేర్ డెవలెప్మెంట్‌కు ప్రసిద్ధి. కాలక్రమేణా బీపీఓ, కేపీఓ వంటి ఇతర సర్వీసులను కూడా తన ఖాతాలో వేసుకుంది. తాజాగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్స్‌తోపాటు, ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫార్మ్ (సాఫ్ట్‌వేర్), బ్యాంకింగ్ సర్వీసులు, సాఫ్ట్ వేర్లు, క్లౌడ్ మ్యానేజ్‌మెంట్ వంటి సర్వీసులు ఉత్పత్తులు అందజేస్తోంది. సంస్థలో 2016 జనవరి నాటికి 1,93,383 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 35 శాతం మంది మహిళలు, సంస్థ 32 దేశాల్లో పని చేస్తుండగా, 122 దేశాలకు చెందిన వారు కంపెనీలో పని చేస్తున్నారు. కార్పొరేట్ రంగంలో ఎదుగుతుండగా, ప్రపంచంలోనే అతి పెద్ద కార్పొరేట్ యూనివర్సిటీ అనదగ్గ ఇన్ఫోసిస్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను 337 ఎకరాలలో మైసూరులో స్థాపించారు. ఇది ఏకకాలంలో 14,000 మంది ఉద్యోగులకు శిక్షణ ఇవ్వగలదు.

అటవీ రక్షణకు పటిష్ట చర్యలు

అటవీ అధికారి పీకే ఝా



హైదరాబాద్, ఆంధ్రప్రభ : అటవీ సంపద రక్షణ, వేట నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాన అటవీ సంరక్షణాధికారి పి.కె. ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పెట్టిన కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వేటగాళ్లను నియంత్రించి, వేట అరికట్టేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. మూడవ దశ హరితహారం పురోగతిపైన సంబంధిత అధికారులతో శుక్రవారం సచివాలయం నుండి పి.కె. ఝా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖకు సంభంధించిన విషయాలపై కూడా జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అవసరమైన అటవీ భూముల అంశం పైన 26న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణలోని 215 రోడ్ల నిర్మాణం కోసం అవసరమైన అటవీ అనుమతుల పై ప్రత్యేక సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. అర్బన్ ఫారెస్టు పార్కులను వీలున్నన్ని పట్టణ ప్రాంతాల్లో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. హరితహారంలో ఇప్పటి వరకు నాటిన మొక్కలను పరిరక్షించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చే ఏడాది హరితహారం కోసం ఇప్పటి నుండే నర్సరీలను సిద్ధం చేయాలన్నారు. ఇక మీదట మొక్కలను బయట కొనవద్దని, గుర్తించిన నర్సరీలలోనే అవసరమైన మేరకు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్‌లపై తగిన జాగ్రత్తలు పాటించవలసి ఉందన్నారు. నాటిన మొక్కలకు ఫెన్సింగ్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీన్ బ్రిగేడ్‌ల ఏర్పాటును కొనసాగించాలన్నారు. రోడ్ల వెంట రావి, మర్రి, గుల్‌మొహర్, పెల్టా ఫామ్ చెట్లను నాటాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాన అటవీ సంరక్షణాధికారి (వైల్డ్ లైఫ్) మనోరంజన్ భాంజా, అదనపు అటవీ సంరక్షణ అధికారులు, అన్ని జిల్లాల అటవీ అధికారులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్లలో దుకాణాలపై దాడి

యజమానులకు రూ.16.5 లక్షల జరిమానా

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రైల్వేస్టేషన్‌లలోని తినుబండారాల దుకాణాల పైన అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి ప్రమాణాల మేరకు ఆహార పదార్థాలను విక్రయించని దుకాణదారులపైన రూ. 16.5 లక్షల మేరకు జరిమానా విధించారు. నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇస్తూ రైల్వే అధికారులు పలు రైల్వే స్టేషన్‌లలోని తినుబండారాల దుకాణాల పైన ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ ప్రత్యేక క్యాటరింగ్ పరీక్షలు జూలై 26 నుండి ఆగస్టు 16 వరకు ఈ ఆకస్మిక దాడులు జరిపారు. ఆకస్మిక దాడుల్లో సుమారు 397 దుకాణాలలోని తినుబండారాలను పరిశీలించారు. నిబంధనల మేరకు దుకాణాలు నడపని వారిపైన రూ. 5.21 లక్షల జరిమానా విధించారు. దానికి తోడు 199 పెంట్రీ కార్లను తనిఖీ చేసి రూ. 3.83 లక్షల జరిమానా విధించారు. ఈ సందర్భంగా 934 కేసులు నమోదు చేశారు. హాకర్లు, వెండర్ల పై కూడా జరిమానా విధించారు.

చెరువు పనుల్లో అక్రమాలు

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : అదిలాబాద్ జిల్లా లింగాలవాగు, వరంగల్ జిల్లా ధర్మసాగర్ చెరువు పనుల నిర్మాణంలో అక్రమాలు జరిగాయని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) నిగ్గు తేల్చింది. ఈ చెరువుల పనుల్లో కాంట్రాక్టర్లకు ప్రయోజనం కలిగించేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని తప్పుబట్టింది. శుక్రవారం పీఏసీ చైర్మన్ డాక్టర్ జె గీతారెడ్డి అధ్యక్షతన శాసనసభ కమిటీ హాలులో పీఏసీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీఎల్పీ ఉప నాయకుడు టీ జీవన్ రెడ్డి, బీజేపీ పక్ష నాయకుడు డాక్టర్ కె లక్ష్మణ్, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, హన్మంత్ షిండే, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి, ఈఎన్‌సి మురళీధర్‌రావుఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2005 లో శ్రీపాదసాగర్ ఫేజ్ -2పనుల్లోకాంట్రాక్టర్ సమర్పించాల్సిన పర్ఫార్మెన్స్ గ్యారంటీ శాతాన్ని బాగా తగ్గించారని, 10 నుంచి 7.5 శాతం మేర తగ్గించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.150 కోట్ల మేర నష్టం వచ్చిందని కమిటీ తేల్చింది.అదే సంవత్సరం లింగాలవాగు పనుల్లో 8.5 కోట్లు విలువ చేసే పనులను 33 శాతం తక్కువగా కాంట్రాక్టర్‌కు అప్పగించడం వల్ల ప్రభుత్వానికి కోట్లల్లో నష్టం వచ్చిందని అభిప్రాయపడింది. అదే విధంగా ధర్మసాగర్ రిజర్వాయర్ పనుల విషయంలో రూ. 4 కోట్లు అదనంగా కాంట్రాక్టర్‌కు చెల్లించారని తప్పుబట్టింది. ఈ మొత్తాన్ని రికవరీ చేసినప్పటికీ సంవత్సరం వడ్డీని వసూలు చేయాలని పీఏసీ అధికారులను ఆదేశించింది.

పబ్‌లపై నిఘా..

హైదరాబాద్, ఆంధ్రప్రభ : భాగ్యనగరంలో పలు పబ్‌లపై పోలీసు నిఘా కొనసాగుతోంది. మరోవైపు డ్రగ్స్ పెడ్లర్స్ కోసం పోలీసుల అన్వేషణ సాగుతోంది. డ్రగ్స్ పెడ్లర్స్‌లో ఎక్కువమంది నైజీరియన్లే ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. స్టూడెంట్ వీసాలపై పలువురు నైజీ రియన్లు భాగ్యనగరానికి తరలివస్తున్నారు. వీసా గడువు పూర్తయిన ఇక్కడే తిష్టవేసి డ్రగ్స్ పెడ్లర్స్‌గా అవతారమెత్తుతున్నారని, పలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్ప డుతున్నారని పోలీసులు గుర్తించారు. మాదాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో 16 ప్రధాన పబ్‌లతో పాటు నగరంలోని మొత్తం పబ్‌ల వద్ద కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాల ద్వారా పోలీసులు మానిటరింగ్ చేస్తున్నారు రెస్టారెంట్లు, హోటళ్లకు సైతం రాత్రి 12 గంట ల వరకే అనుమతి ఉంది. ఇటీవల పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ మాఫియా ముఠాలలో ప్రధాన నిందితులు కాల్విన్, మైక్ కమింగా, గాబ్రియేల్, లేడీ డాన్ సంగీతలు పోలీసు కస్టడీలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడిచేశారు. వీసా గడువు ముగిసినా నగరంలో ఉన్న విదేశీయులపై అందునా నైజీరియన్ల ఆచూకీ కోసం పోలీసులు, ఇమ్మిగ్రేషన్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పది మంది నైజీరియన్లు పోలీసులకు చిక్కారు. అయితే నైజీరియన్లనుంచి సమాచారం రాబట్టడమన్నది అంత తేలికైన వ్యవహారం కాదని తెలుస్తోంది. మరోవైపు విదేశీయులెవరికి నగరంలో ఇళ్లు అద్దెకు ఇవ్వొద్దని త్రై కమిషనరేట్ పోలీసు బాస్‌లు మహేందర్‌రెడ్డి, మహేష్ భగవత్, సందీప్‌శాండిల్యాలు విజ్ఞప్తి చేశారు. కొందరు నైజీరియన్లు ఇప్పటికీ ఈ డ్రగ్స్ దందాను చాలా తెలివిగా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. డ్రగ్స్ దందా నడపడం నైజీరియన్లకు అందెవేసిన చేయి అని పోలీసు విచారణలో సుస్పష్టమైంది. డ్రగ్స్ దందాలో ఎంతటి పెద్దవారున్నా విడిచిపెట్టవద్దని ప్రభుత్వం మరోమారు స్పష్టం చేసిన దరిమిలా ఎక్సైజ్, పోలీసులు చర్యలు మరింత వేగవంతమయ్యాయి.

నైజీరియన్ అరెస్టు : 20 గ్రాముల కొకైన్ స్వాధీనం

ఎక్సైజ్, పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు సైతం రంగ ప్రవేశం చేసి డ్రగ్స్ దందాను పూర్తిస్థాయిలో నియంత్రించే దిశగా చర్యలను వేగవంతం చేశారు. గోల్కొండ పీఎస్ పరిధిలో ఓ నైజీరియన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి 20 గ్రాముల కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సదరు నైజీరియన్‌ను డ్రగ్స్ పెడ్లర్‌గా పోలీసులు గుర్తించారు.

ఈ సారి పక్కాగా...

ఓ వైపు అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్న ఎక్సైజ్‌సిట్ మరోవైపు సెప్టెంబర్‌లో సెకండ్ లిస్టు విడుదల చేయనుందని తెలిసింది. ఈ లిస్టులో పలువురు సినీ ప్రముఖులు, రాజకీయనేతల పేర్లు ఉండవచ్చన్న ఊహాగానాలు వినవస్తున్నాయి. నగరంలో పబ్‌లు, రెస్టారెంట్లకు చాలా వరకూ సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు స్లీపింగ్ పార్టనర్స్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. మునుపటి కంటే బిన్నంగా ఈ సారి ఎక్సైజ్ సిట్ దూకుడు కొనసాగిస్తోంది.

బాధితులా? నిందితులా? ఇప్పుడే చెప్పలేం.. అకున్ సబర్వాల్

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన డ్రగ్స్ కేసులో దర్యాప్తు చురుగ్గా కొనసాగుతోందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ శుక్రవారం వెల్లడించారు. ఎన్‌సీబీ అధికారులు,న్యాయనిపుణులతో చర్చించి ఆధారాలు సేకరిస్తున్నామని తెలిపారు.డ్రగ్స్ కేసులో ఇప్పటికే విచారించిన సినీ ప్రముఖులు బాధితులా? నిందితులా? అనేది ఇప్పుడే చెప్పలేమని, వారి విషయంలో చట్ట ప్రకారమే వ్యవహరిస్తున్నామని అకున్ సబర్వాల్ స్పష్టం చేశారు. డిసెంబర్ చివరి నాటికి కోర్టులో చార్జిషీట్‌లు దాఖలు చేస్తామని అకున్ సబర్వాల్ తెలిపారు. ఫోరెన్సిక్ నివేదికల కోసం ఎదురుచూస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతామని, సిట్ చేస్తున్న దర్యాప్తుకు ప్రభుత్వం పూర్తిగా మద్దతునిస్తోందని అకున్ సబర్వాల్ తెలిపారు. డ్రగ్స్‌పై అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థలు కూడా ముందుకు వస్తున్నాయని.. ఇది శుభపరిణామమన్నారు.

కార్పొరేషన్ పెత్తనానికి కత్తెర

- కరీంనగర్‌లో వందకోట్ల పంచాయితీ
- కార్పొరేషన్ పనులు ఇతర శాఖలకు అప్పగింత
- అధికారులు వర్సెస్ ప్రజాప్రతినిధులు

కరీంనగర్, కెఎన్ఎన్ బ్యూరో : కరీంనగర్ నగరపాలక సంస్థలో అధికార పార్టీ ప్రతినిధుల మధ్య నడుస్తున్న కోల్డ్ వార్ వందకోట్ల పనులకు సంబంధించిన టెండర్ల వ్యవహారంతో బహిర్గతమైంది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వందకోట్ల రూపాయల పనులను కరీంనగర్ నగరపాలక సంస్థకు కాకుండా ఇతర శాఖలకు అప్పగించాలని మున్సిపల్ కార్యదర్శి నవీన్‌మిట్టల్ తాజాగా జారీచేసిన మెమోతో బల్దియా నేతలు కంగుతిన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు పూర్తి అధికారాలు ఇస్తూ కరీంనగర్ నగరపాలక సంస్థకు కాకుండా ఇతర శాఖలకు వందకోట్లకు సంబంధించిన పనులను అప్పగించాలంటూ మెమో నంబర్ 10479/బీ1/2017 ద్వారా మెమో జారీ చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి మేరకు, ప్రభుత్వ ఆదేశం ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెమోలో స్పష్టం చేశారు. అయితే ఈ పనులను ప్రజారోగ్యశాఖ, ఆర్అండ్‌బీ లకు కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికి 20 కోట్ల రూపాయల పనుల టెండర్లు పూర్తయినాయి. తాజా నిర్ణయంతో తిరిగి వంద కోట్ల పనులకు టెండర్లను పిలిచే అవకాశం ఉంది. మూడు సంవత్సరాలుగా నగరపాలక సంస్థ పరంగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు లేకపోవడం, తాజాగా వందకోట్లు విడుదల కావడంతో తమ కాలనీలలో పనులకు మోక్షం లభిస్తుందని, తమ ఆధీనంలో పనులు నడుస్తాయని సంబరపడ్డ బల్దియా నేతలకు షాక్ తగిలింది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి ప్రతి మున్సిపల్ కార్పొరేషన్‌కు వందకోట్లను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులకు సంబంధించి ఈ సంవత్సరం మార్చి 14న వంద కోట్లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 99.46 కోట్లకు ఉత్తర్వులు రాగా ఇందులో గల్లీ రోడ్లు కాకుండా ప్రధాన రోడ్లను కలిపే రోడ్లను, వివిధ కాలనీలను కలిపే ప్రధాన రహదారులు మొత్తం 53 రోడ్లకు 63.75 కోట్లు కేటాయించారు. మిగితావి పార్కుల అభివృద్ధి, కళాభారతి నిర్మాణం ఇతర పనులకు కేటాయించారు. టెండర్ల విషయంలో స్పష్టత రాకపోవడం , పనులు ప్రారంభం కాకపోవడంతో రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ జులై 4న హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మేయర్లు, కమిషనర్లు, కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో కరీంనగర్ నగరపాలక సంస్థ పనితీరుపై మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే నగరపాలక సంస్థ పనితీరుపై సదాభిప్రాయం లేకపోవడంతో తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. నిజానికి నగరపాలక సంస్థలో ఒక ఎస్ఈ, నలుగురు ఈఈలు, ఆరుగురు డీఈఈలు, 12 మంది ఏఈలు ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నారు. నగరపాలక సంస్థ కమీషన్ శశాంక్ కూడ ఐఏఎస్ అధికారే. నిజానికి ప్రజారోగ్యశాఖ, ఆర్అండ్‌బీలలో ఉద్యోగుల కొరత ఉంది. అయితే ఇటీవల జరిగిన పరిణామాలు, పలు పనులు భారీగా లెస్‌కు టెండర్లు దాఖలు కావడం, పనుల జాప్యంగా జరుతాయనే అపవాదు ఉండటంతో కరీంనగర్ ఎమ్మెల్యే ప్రభుత్వానికి లేఖ వ్రాశారు, ఈ లేఖ ఆదారంగా తాజా ఉత్తర్వులు వెలువడ్డాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ టీ.సంతోష్‌కుమార్ శుక్రవారం ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి కేటీఆర్‌కు బహిరంగ లేఖ విడుదల చేశారు. ఖమ్మం నగరపాలకసంస్థ అభివృద్ధి పనులు నగరపాలకసంస్థద్వారా


GOVERNMENT OF TELANGANA
MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT DEPARTMENT
Dated.16.08.2017.
NAVIN MITTAL
SECRETARY TO GOVERNMENT
//FORWARDED :: BY ORDER//
SECTION OFFICER

జరుగుతున్నాయని, ఇక్కడ ఇతర సంస్థలకు కేటాయించడం వల్ల ప్రభుత్వానికి ప్రజాప్రతినిధుల పట్ల నమ్మకం, విశ్వాసం లేనట్లు అగుపిస్తుందని, ఇతర శాఖలకు అప్పగించడం వల్ల నిధులు దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉన్నందున పనుల నిర్వహణ బాధ్యను నగరపాలక సంస్థకు అప్పగించాలని లేఖలో పేర్కొన్నారు. బీజేపీకి చెందిన కార్పోరేటర్, ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్‌కుమార్ తాజా నిర్ణయాన్ని వ్యతిరేకించారు. రాష్ట్రప్రభుత్వం స్థానిక సంస్థల అధికారాలను కాలరాస్తుందని, ఈ విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ప్రకటించారు. మొత్తానికి ఈ వంద కోట్ల పంచాయతీ అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. కాంగ్రెస్ కార్పొరేటర్లు నగరపాలక సంస్థ ఎదుట ఆందోళనకు సిద్ధమవుతున్నారు.

రెడ్ల సంక్షేమానికి సీఎం చర్యలు

ప్రభుత్వ చీఫ్‌విప్ సుధాకర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రెడ్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్రశాసనమండలి చీఫ్‌విప్ పాతూరి సుధాకర్ రెడ్డి శుక్రవారం అన్నారు. గతంలో రెడ్లు సిఎంగా పనిచేసిన సమయంలోనూ కెసిఆర్ తరహాలో ఎవరూ పట్టించుకోలేదన్నారు. 22న బుద్వేల్‌లో రెడ్డి హాస్టల్ భవనానికి సిఎం కెసిఆర్ శంఖుస్థాపన చేస్తున్నారన్నారు.

హైదరాబాద్‌కు నేపాల్ ప్రధాని

హైదరాబాద్, ఆంధ్రప్రభ : నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ ధూబా కొత్త రాష్ట్రం తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ నెల 24, 25 తేదీల్లో ఆయన హైదరాబాద్ పర్యటన ఖరారైంది. ఈనెల 23నుంచి ఐదు రోజుల భారత పర్యటనలో భాగంగా ఆయన హైదరాబాద్‌లో రెండు రోజులపాటు పర్య టించనున్నారు. ఈనెల 24న తిరుమలకు చేరుకొని శ్రీవారిని దర్శించుకున్న అనంతరం హైదరాబాద్‌కు చేరు కుంటారు. రాజ్ భవన్‌లో గవర్నర్ నర్సింహన్ నేపాల్ ప్రధాని దంపతులకు గౌరవార్థంగా విందు ఇవ్వనున్నారు.

జర్నలిస్టుల సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్

- సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఇళ్ళస్థలాలపై నిర్ణయం
- టీయూడబ్ల్యుజే కార్యాలయ ప్రారంభోత్సవ సభలో మంత్రి హరీష్ రావు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : జర్నలిస్టుల సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా నిలిపారని, రూ.100కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటుచేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని రాష్ట్ర భారీనీటిపారుదల శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకపోతున్నదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే జర్నలిస్టుల ఇళ్ళస్థలాలపై నిర్ణయం తీసుకుంటామన్నారు. సమాజం కొరకు అహర్నిశలు పాటుపడుతున్న జర్నలిస్టుల సంక్షేమం విషయం తెలంగాణ ప్రభుత్వం ముందుందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. త్వరలోనే అన్ని జిల్లాకేంద్రాల్లో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటుచేస్తామన్నారు. ప్రతీ వర్గానికి ఫలాలు అదుతున్నాయన్నారు. ఎన్నో ఏళ్ళుగా పట్టిపీడిస్తున్న సమస్యలను



ప్రభుత్వం నిర్మూలిస్తున్నదన్నారు. జర్నలిస్టులకు ఉద్యోగులతో సమానంగా హెల్త్‌కార్డులివ్వడం దేశంలోనే అరుదన్నారు. సమాజంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. రాష్ట్ర మీడియాఅకాడమీ ఛైర్మన్ అల్లంనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులు మంజూరుచేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనన్నారు. జర్నలిస్ట్ ఫండ్ కింద ఇప్పటికే రూ.60కోట్ల నిధులను ఇప్పటికే ప్రభుత్వం మంజూరుచేసిందన్నారు. 101మందికి ఒక్కొక్కరికి లక్షరూపాయల చొప్పున ఆర్థికసహాయాన్ని అందించామన్నారు. నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కూడా త్వరలోనే హెల్త్‌కార్డులు మంజూరుచేస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ద చూపిస్తున్న సిఎం కెసిఆర్‌కు, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

డ్రైవింగ్ టెస్టుకు ఆలస్యం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఆర్టీఏలో అన్ని పౌరసేవలను ఆన్‌లైన్ చేసినప్పటికీ దరఖాస్తుదారులకు డ్రైవింగ్ టెస్టు నిర్వహించడంలో తీవ్రమైన జాప్యం జరుగుతుంది. ప్రతి ఆర్టీఏ కార్యాలయానికి అనుబంధంగా ఒక డ్రైవింగ్ టెస్టు ట్రాక్ ఉండాలి. కాని, హైదరాబాద్ పరిధిలోని 11 ఆర్టీఏ కార్యాలయాలకు కేవలం 5 ట్రాక్‌లు మాత్రమే ఉన్నాయి, గ్రేటర్ పరిధిలో స్థలాలు దొరకని కారణంగా అవసరమైన మేరకు డ్రైవింగ్ టెస్టు నిర్వహించడానికి ట్రాక్‌లను ఏర్పాటు చేయలేకపోతున్నామని అధికారులు తెలిపారు. కొండాపూర్, నాగోల్ డ్రైవింగ్ టెస్టుకు వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఉప్పల్, ఇబ్రహీంపట్టణం, మేడ్చల్‌లో కూడా డ్రైవింగ్ టెస్టులు నిర్వహించి దరఖాస్తుదారులకు డ్రైవింగ్ లైసెన్స్‌లను జారీ చేస్తున్నారు. హైదరాబాద్‌లో అవసరమైన మేరకు టెస్టింగ్ ట్రాక్‌లు లేకపోవడం, వారం పది రోజుల పాటు టెస్టింగ్ కోసం వేచి ఉండాల్సి రావడంతో దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతున్నారు.ప్రతి రోజు వందలాది మందికి డ్రైవింగ్ టెస్టులు నిర్వహించవలసి రావడంతో అధికారులు కూడా అలసటకు గురవుతున్నారు. డ్రైవింగ్ టెస్టుకు హాజరుకావడానికి దరఖాస్తుదారులు వారాల తరబడి వేచి ఉండవలసి వస్తుంది.డ్రైవింగ్ టెస్టు నిర్వహించడాని సరిపడా టెస్టింగ్ ట్రాక్‌లు లేకపోవడంతో సామాన్యులకు ఇబ్బందులు తప్పడం లేదు. జీహెచ్ఎంసీ పరిధిలో 11 ఆర్టీఏ కార్యాలయాలు ఉండగా వాటి పరిధిలో కేవలం 5 డ్రైవింగ్ టెస్టు నిర్వహించే ట్రాకులు మాత్రమే ఉన్నాయి. ఖైరతాబాద్, మెహిందీపట్టణం ఆర్టీఏలో దరఖాస్తు చేసుకున్న వారంతా డ్రైవింగ్ టెస్టు కోసం బలవంతంగా కొండాపూర్ ట్రాక్‌కు వెళ్ళవలసి వస్తుంది. మిగతా ఆర్టీఏల పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఉప్పల్, ఇబ్రహీంపట్టణం, మేడ్చల్, నాగోల్ టెస్టింగ్ ట్రాక్‌ల వద్ద తమ వంత వచ్చేంత వరకు వేచి ఉండటం తప్పని పరిస్థితిగా మారింది.



సాక్షిపై ఈసీకి టీడీపీ ఫిర్యాదు

పెయిడ్ ఆర్టికల్స్‌గా పరిగణించండి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : నంద్యాల శాసనసభ ఉపఎన్నికలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అనుకూలంగా సాక్షి దినపత్రిక వార్తలు ప్రచురిస్తోందని, అలాగే సాక్షి న్యూస్ ఛానల్‌లో వార్తలు ప్రసారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేసింది. ఇదే విషయమై బుధవారం కూడా మీ దృష్టికి తెచ్చామని, ఈ వార్తలను పెయిడ్ ఆర్టికల్‌గా పరిగణించి వైకాపా అభ్యర్థి ఖర్చు కింద జమ చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యుడు కొనకళ్ళ నారాయణ, కేశినేని శ్రీనివాస్ (నాని) ఈ మేరకు శుక్రవారం ఒక వినతిపత్రం సమర్పించారు. అలాగే ఇతర రాజకీయ పార్టీల అభ్యర్థులపై ఈ పత్రిక, ఛానల్‌లో తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నాయని, ఈ నేపథ్యంలో వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని తెదేపా ఎంపీలు ఎన్నికల ప్రధానాధికారిని కోరారు.

సర్వేలపై నిషేధం ఎత్తివేయండి

ఎన్నికల ప్రధానాధికారికి తెదేపా ఎంపీల వినతి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: నంద్యాలశాసనసభ ఎన్నికలపై ఎలాంటి పోల్ సర్వే నిర్వహించకూడదంటూ జిల్లా రిటర్నింగ్ అధికారి ఇచ్చిన ఉత్తర్వులను విరమించుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కోరింది. ఎన్నికలపై ప్రజాభిప్రాయ సేకరణ చేయవద్దంటూ ఆదేశించే అధికారాలు ఎన్నికల సంఘానికి లేవని, అలాగే పోల్ సర్వే నిర్వహించవద్దని నిర్ణయం కూడా తీసుకోలేదని స్పష్టంచేసింది. నంద్యాల ఉపఎన్నికలో విద్యార్థులుగానీ, ఎన్జీవోలు, ప్రభుత్వ ఉద్యోగులు ఎలాంటి సర్వేలు నిర్వహించవద్దంటూ జిల్లా రిటర్నింగ్ అధికారి ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ ఎంపీలు కొనకళ్ళ నారాయణ, కేశినేని శ్రీనివాస్ (నాని) శుక్రవారం ఈ మేరకు ఒక వినతిపత్రం సమర్పించారు.

23న పే హాలిడే

ఏపీ సర్కార్ ఉత్తర్వులు

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : నంద్యాల శాసనసభకు ఉప ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఈ నెల 23 న ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు దినంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. కర్నూలు జిల్లా నంద్యాల నియోజకవర్గంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

బడుగు జనానికి వైఎస్ బాసట

- పేదల ఆరోగ్యంపై చంద్రబాబు చెలగాటం
- నాన్న పథకాలకు బాబుకు పోలికేదీ?
- నంద్యాల రోడ్‌షోలో జగన్

నంద్యాల , కెఎన్ఎన్ : డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన జనరంజకంగా సాగిందని, అప్పటి పథకాలను గుర్తుకు తెచ్చుకుంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ మాత్రం సరి తూగరని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. పేదవాడి గుండెల్లో చిరకాలం నిలిచిపోయేలా రాజశేఖర్‌రెడ్డి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారని, వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు తృణీకరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నంద్యాలలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ పాలనపై విరుచుకుపడ్డారు. పేదలంటే చంద్రబాబుకు గిట్టదని, బాబు పాలనలో బడుగు జనం ఆస్తులు తెగనమ్మి పిల్లలను చదివించుకుంటున్నారని, ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలవుతున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రజలు భయపడవద్దని కోరారు. పేదల ఆరోగ్యాలతో చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. నంద్యాల ఉప ఎన్నికలు రావడంతో ప్రజలు గుర్తుకు వచ్చి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు మరోసారి అరిగిపోయిన టేప్‌రికార్డ్‌ను ఆన్ చేశారన్నారు.నా సొంత నియోజకవర్గం పులివెందుల తరహాలో అభివృద్ధి చేసే బాద్యత తనదన్నారు. ఇచ్చిన మాట మీద నిలబడతానని, తప్పితే కాలర్ పట్టుకోండని అన్నారు. వైఎస్సార్ పాలనలో సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలు మూడున్నర ఏళ్ల చంద్రబాబు పనితీరు, మోసాలు, అవినీతి దుర్మార్గాలు చూశారని, ఎన్నికలప్పుడు ఏం చెప్పారు. ఇప్పుడు ఏం చేస్తున్నారు అన్నది ప్రజలు తెలుసుకోవాలని కోరారు. పేదలకు ఒక్క ఇళ్ళు అయినా కట్టించారా అని ప్రశ్నిస్తూ పేదలకు భూములను పంచుతానన్నారని గుర్తు చేశారు. బెల్ట్ షాపులు తగ్గక పోగా మద్యం ఆదాయం పెరిగిందన్నారు. మెసేజ్ చేస్తే డోర్ డెలవరీ స్థాయి చేరుకుందన్నారు. బ్యాంక్‌ల నుంచి బంగారం ఇంటికి రావలంటే బాబు గెలవాలన్నారు. బాబు గెలిచి మూడున్నర ఏళ్ళు అయినా ఎవరికైనా బంగారం ఇంటికి వచ్చిందా అని ప్రజలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. పేదవాడు సంపూర్ణ ఆరోగ్యవంతుడుగా ఉండటం కోసం ఆరోగ్య శ్రీ పథకం తీసుకొని వచ్చారని, ఇప్పుడు పేదవాడు వైద్యం కోసం అరువులు చాస్తున్నారన్నారు. 108 వాహనంతో వైద్యం చేయించి పేదవాడిని చిరునవ్వుతో ఇంటికి పంపేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఫోన్ చేస్తే డీజల్‌కు డబ్బులు లేవంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూగ, చెవుడు, ఆపరేషన్ చేయించాలంటే రూ. 6 లక్షలు ఖర్చు అవుతుందని, వైఎస్సార్ ఆ పిల్లలకు ఉచితంగా వైద్యం చేయించారన్నారు. కానీ చంద్రబాబు మాత్రం ఏడాది



తర్వాత ఆపరేషన్ చేయిస్తామని చెబుతున్నారన్నారు. ప్రజలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. నంద్యాల అభివృద్ధి ఆగిపోతుందని ప్రచారం చేస్తున్నారని తెలిపారు. నంద్యాల అభివృద్ధి తనదని, ప్రతి పేదవాడికి ఉచితంగా ఇళ్లు ఇస్తామన్నారు. దివంగత నేత ఇచ్చిన పెద్ద కుటుంబమే నా ఆస్తి అన్నారు. ప్రజల దయ, ఆశీస్సులు కావాలన్నారు. ధర్మాన్ని బ్రతికించి వైసీపీని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఇప్పుడు నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలను కొనాలనుకుంటున్నారని విమర్శించారు. ధర్మానికి ఓటు వేసి దయ్యాన్ని పారద్రోలాలని కోరారు. ఆయన వెంట శిల్పా మోహన్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, చంద్రమోహన్, రహమాన్, మున్సిపల్ చైర్మెన్ దేశం సులోచన పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ అరాచకాలను అడ్డుకోండి

ఈసీకి వైకాపా ఫిర్యాదు

నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించకుండా అక్రమాలు అరాచకాలకు పాల్పడుతోందని వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ ఆరోపించింది. నంద్యాలలో రాష్ట్రమంత్రులు తిష్టవేసి యధేశ్చగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని , మంత్రులను కట్టడి చేయకపోతే ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగవని తెలిపింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలంటూ కార్యకర్తల ద్వారా డబ్బు , మద్యం సీసాలు పంపిణీ చేయుస్తున్నారని ఆరోపించింది. ఎమ్మెల్యే బాలకృష్ణ బహిరంగంగానే డబ్బులు పంచారని ఆరోపించింది. టీడీపీ అభ్యర్థికి ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు కట్ చేస్తామని ఓటర్లను బెదిరిస్తున్నట్టు ఆరోపించింది. నంద్యాల డీఎస్పీని ఎన్నికల విధులనుంచి తప్పించటంతోపాటు, ఎన్నికల పరిశీలకుడిగా ప్రత్యేక అధికారిని నియమించాలని , ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటింపచేస్తూ ప్రజాస్వామ్యాన్ని ,ఎన్నికల చట్టాలను కాపాడాలని కోరతూ వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి శివకుమార్ ఈ మేరకు ఎన్నికల కమీషన్ ప్రధానాధికారి అనూప్‌సింగ్‌కు సమర్పించిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

గెలుపు ఊపులో తెలుగుదేశం

చంద్రబాబు పథకాలే ప్రచారాస్త్రాలు


నంద్యాల , ఆంధ్రప్రభ : ఎన్నికల ప్రచార కీలక దశకు చేరుకున్న దశలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండు రోజులపాటు నంద్యాలలో పర్యటిస్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే నంద్యాల టౌన్‌తో పాటు గోస్పాడు, నంద్యాల రూరల్ పరి ధిలో వ్యూహాత్మకంగా ప్రచారం నిర్వహించిన టీడీపీ శ్రేణులు గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి పర్యటనతో గెలుపు ఖాయమనే ధీమాతో వున్నాయి. పకడ్బందీ ప్రణాళికతో తన పర్యటనతో పార్టీ విజయం సాధించేలా చంద్రబాబు నాయుడు కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 19న శనివారం నంద్యాలలో రోడ్‌షో నిర్వహించనున్న చంద్రబాబు మరుసటి రోజు 20న ఆదివారం వివిధ సామాజిక వర్గాలతో ప్రత్యేకంగా సమావేశమవుతారు.

సామాజికవర్గాలే టార్గెట్

నంద్యాలలో కీలకసామాజికవర్గంగా వున్న కాపు బలిజలపై ముఖ్యమంత్రి ఫోకస్ పెట్టారు. సామాజికవర్గాలకన్నా భిన్నంగా పోలిస్తే బలిజలలో 80 శాతం టీడీపీకి మద్దతు ఇస్తున్నారనే సమాచారం ముఖ్యమంత్రి వద్ద వుంది. కానీ నూరు శాతం బలిజల ఓట్లు టీడీపీకే పోల్ కావాలనేది ముఖ్యమంత్రి వ్యూహంగా కనిపిస్తోంది. రామచంద్రాపురం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ఈ మేరకు బలిజలతో మాట్లాడి టీడీపీ వైపు మొగ్గు చూపేలా చొరవ తీసుకున్నారు. నంద్యాలలోనే మకాం వేసిన తోట త్రిమూర్తులు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతూ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారు.

మైనారిటీలతో .. . . .

మరోవైపు నంద్యాల పట్టణానికి చెందిన మైనారిటీలతోనూ ముఖ్యమంత్రి ఆదివారం భేటీ



కానున్నారు. మెజారిటీ మైనారిటీల ఓట్లు పడేలా ఇప్పటికే ప్రారంభించిన టీడీపీకి ముఖ్యమంత్రి భేటీతో స్పష్టత వస్తుందనే ధీమా పార్టీ వర్గాలలో వుంది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పలువురు మంత్రులు ఇప్పటికే నంద్యాలకు చేరుకున్నారు. . ఇప్పటికే మంత్రులు నంద్యాలలోనే మకాం వేసి ఎన్ని కలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. పార్టీలో చేరిన మాజీ ఎం.పి గంగుల ప్రతాపరెడ్డికూడా నంద్యాలకు చేరుకున్నవారిలో వున్నారు.సీనియర్‌పార్టీ నేత పయ్యావుల కేశవ్ వంటి నేతలు నంద్యాలకుచేరుకున్నారు.

నేడో రేపో అన్నాడీఎంకే వర్గాల విలీనం

చెన్నై: అన్నాడిఎంకెలో మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం నేతృత్వంలోని వర్గం ఏ క్షణంలోనైనా విలీనం కావచ్చునని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. పన్నీర్ సెల్వం డిమాండ్లన్నింటినీ ముఖ్యమంత్రి పళనిస్వామి ఆమోదించడంతో రెండువర్గాల విలీనానికి మార్గం సుగమం అయింది. దివంగత ముఖ్యమంత్రి జయలలిత మృతిపై రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలో న్యాయవిచారణ జరిపించాలనీ, జయలలిత నివాసమైన పోయెస్ గార్డన్‌లోని వేదనిలయాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని పన్నీర్ సెల్వం చాలా కాలంగా కోరుతున్నారు. ఆయన డిమాండ్లన్నింటినీ ముఖ్య మంత్రి పళని స్వామి అంగీకరించడమే కాకుండా తదుపరి చర్యలు కూడాతీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం నుంచి రెండు వర్గాల నాయకులు విడివిడిగా సమావేశమై ఎడతెరిపి లేకుండా మంతనాలు జరిపారు.రెండు వర్గాల విలీనానికి సంబంధించిన విధివిధానాల గురించి చర్చించారు.



(ఫైల్ ఫోటో)

జయస్మారక చిహ్నంపై పుష్పగుచ్ఛాలు

అన్నా డిఎంకె వర్గాలుఈరోజు ఉదయం జయలలిత స్మారక చిహ్నంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.ఆ ప్రాంతం అంతా పూలదండలతో అలంకరించారు. పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయకు నివాళు లర్పించారు.జయలలిత పార్టీ వర్గాలన్నీ తిరిగి ఏకమవు తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.కొందరు ఆనందంతో కేరింతలు,నృత్యాలు కూడా చేశారు.

శశికళతో దినకరన్ మంతనాలు

ఒక వంక పళని,పన్నీర్ సెల్వం వర్గాలు విలీనంపై ఈ ఉదయం నుంచి వరుసగా సమావేశాలు నిర్వహిస్తుండగా, మరోవంక దినకరన్ శశికళను కలిసి చర్చలు జరిపారు. పళని,పన్నీర్ వర్గాల విలీనం యత్నాలకు దినకరన్ పెద్దగా ప్రాధాన్యం ఇవ్వడం లేదు.

న్యాయవిచారణ నిర్ణయం పట్ల హర్షం

జయలలిత మృతిపై న్యాయవిచారణ జరిపించాలని ముఖ్యమంత్రి పళనిస్వామి నిర్ణయించడం పట్ల దినకరన్ హర్షం వ్యక్తం చేశారు.జయలలిత మృతి కేసులో శశికళను ఇరికించాలని చూస్తున్నారనీ, న్యాయ విచారణ జరిగితే ఆమె నిర్దోషి అని తెలుతుందని దినకరన్ అన్నారు.అన్నాడిఎంకెకి తాను డిప్యూటీ జనరల్ శక్రటరీనని ఆయన చెప్పారు. పళని స్వామి,పన్నీర్ సెల్వం స్వార్ధ ప్రయోజనాల కోసం విలీనం నాటకానికి తెరలేపారనీ, ఓటర్లను మభ్య పెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. అందులో భాగంగానే జయలలిత నివాసాన్ని స్మారక చిహ్నం చేయాలని చూస్తున్నారని కూడా ఆయన ఆరోపించారు. కాగా, దినకరన్ ఏర్పాటు చేసిన సమావేశానికి ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారు.

వేదనిలయం మాదే

జయ నివాసమైన వేదనిలయం తమదేనని ఆమె మేనల్లుడు దీపక్,మేనకోడలుదీపా రాజ్‌కుమార్‌లు ప్రకటించారు.జయ ఆస్తులకు అసలైన వారసులం తామేనని దీపక్ అన్నారు.తమకు చట్టబద్ధమైన హక్కుఉందనీ, సమయం వచ్చినప్పుడు ఆధారాలన్నీ బయటపెడతామని దీపా రాజ్‌కుమార్ అన్నారు. జయనివాసాన్ని స్మారక చిహ్నంగా మారిస్తే ప్రభుత్వంపై దావా వేస్తామని ఆమె హెచ్చరించారు.


దర్యాప్తు అవసరమే

జయలలితకు ఆస్పత్రిలో జరిగినచికిత్స అంతా రహస్యంగానే ఉంచిన దృష్ట్యా న్యాయవిచారణ జరిపించడం అవసరమేనని బీజేపీ పేర్కొంది.ఆ పార్టీ అధికార ప్రతినిధి ఎస్ ప్రకాశ్ విలేఖరులతో మాట్లాడుతూ జయలలిత ఆస్పత్రిలో ఉన్నంత కాలం ఆమె వద్దకు శశికళ ఎవరినీ రానివ్వలేదనీ, దాంతో అనుమానాలు పెరిగాయనీ, అవన్నీ తొలగాలంటే న్యాయవిచారణ జరిపించాల్సిందేనని అన్నారు. అంతేకాక, జయలలితకు వైద్యం,మరణంపై సమగ్ర విచారణ కోసం అన్నా డిఎంకె పార్టీ కార్యకర్తలూ, నాయకులూ ఎంతో కాలంగా కోరుతున్నారని ఆయన అన్నారు. అయితే, న్యాయ విచారణ వల్ల లాభం లేదనీ,సీబీఐవిచారణ జరిపించా లని జయలలిత మేనకోడలు దీపా రాజ్‌కుమార్ డిమాండ్ చేస్తున్నారు. కాగా,జయలలితకు వైద్యం అందించిన అపోలో ఆస్పత్రి యాజమాన్యం కూడా న్యాయవిచారణ నిర్ణయాన్ని సమర్ధించింది.

పళని కొనసాగుతారు

ముఖ్యమంత్రిగా పళనిస్వామి 2018 వరకూ కొనసాగుతారనీ, పన్నీర్ సెల్వం పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిని చేపడతారని అన్నా డిఎంకె వర్గాలు తెలిపాయి. ఏడుగురు సభ్యులతో పార్టీ కమిటీని పన్నీర్ సెల్వం ఏర్పాటు చేస్తారనీ, ప్రభుత్వానికి ఆ కమిటీయే దిశానిర్దేశం చేస్తుందని ఆ వర్గాలు వివరించాయి.

ఆదాయం పెరిగితే అప్పులెందుకు?: రావుల



హైదరాబాద్, ఆంధ్రప్రభ : టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయం పెద్ద ఎత్తున పెరిగిందని, రాష్ట్ర స్థూల ఆదాయం (జీడీపీ) రెట్టింపైందంటూ గొప్పలు చెబుకుంటున్న ప్రభుత్వం అప్పులు ఎందుకు తెస్తున్నారని తెలుగుదేశం పార్టీ తెలంగాణ పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖరరెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర సంపద పెరిగితే అది ఎక్కడికి పోయిందనీ, అప్పులు ఎందుకు తెస్తున్నారని శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి ప్రచారం ఆకాశమంతా ఉండగా, పనులు మాత్రం పాతాళంలో ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్ర జీడీపీ పెరిగితే రైతుల ఆత్మహత్యలు ఎందుకు పెరుగుతున్నాయని ఆయన నిలదీశారు. రైతు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర కూడా ఎందుకు కల్పించలేకపోతున్నారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. గిట్టుబాటు ధరల కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళన ఎందుకు చేయాల్సి వస్తుందని, మార్కెట్ ధరల స్థిరీకరణ పథకం ఏమైందని రావుల ప్రశ్నించారు. నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవని, కనీసం కూరగాయలు కూడా కొనుక్కునే పరిస్థితిలో లేరని రావుల విచారం వ్యక్తంచేశారు. పెరిగిన సంపద సామాన్యులకు చేరడం లేదని, పేదరికం పెరిగిపోయిందని, ప్రభుత్వం చేయించిన సామాజిక, ఆర్థిక సర్వేలే చెబుతున్నాయని ఆయన అన్నారు. సంపద పెరిగితే దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇవ్వడం లేదని రావుల ప్రశ్నించారు. మరోవైపు రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు వేలాది ఎకరాల భూమి అందుబాటులో ఉందని చెబుతున్న ప్రభుత్వం దళితులకు పంచేందుకు ఎందుకు ముందుకు రావడం లేదని ఆయన అడిగారు. రాష్ట్రంలో 8వేలకుపైగా చిన్నతరహా కంపెనీలు మూతపడి లక్షలాది మంది ఉపాధి కోల్పోయారని రావుల ఆరోపించారు.

ఆమనగల్లులో అగ్ని ప్రమాదం

● విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం ● రూ. 22 లక్షల ఆస్తి నష్టం



ఎగిసిపడుతున్న మంటలు. బాధిత కుటుంబాన్ని వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ఆమనగల్లు, కెఎన్ఎన్ : రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు పట్టణంలోని శాంతినగర్ కాలనీలో శివాజి పార్కుకు ఎదురుగా ఉన్న పోలిశెట్టి లక్ష్మయ్య ఇంట్లో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా మంటలు చెలరేగి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమై సుమారు 22 లక్షల ఆస్తి అగ్నికి ఆహుతి అయినట్లు బాధితుడు తెలిపారు. ప్రమాదంలో ఇంట్లో ఉన్న 40 తులాల బంగారం, కిలోన్నర వెండి, లక్ష రూపాయల నగదు, విలువైన పట్టు చీరలు, వస్తువులు, ఫర్నీచర్, ఫ్రీజులు పూర్తిగా దగ్ధమయ్యాయి. విద్యుదాఘాతమే ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది. ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లో ఉన్న బాధితుని కోడలు ఇంటికి ఆనుకున్న దుకాణంలో మామ లక్ష్మయ్యకు విషయం తెలుపగా అప్పటికే మంటలు ఇల్లు మొత్తం వ్యాపించాయి. క్షణాల్లో మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో మామ, కోడలు ఇంటి నుండి బయటికి పరుగులు తీసి ప్రాణాలు రక్షించుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంట్లో వ్యాపించిన మంటలు ఇంటికి ఆనుకున్న కిరాణం షాపుకు వ్యాపించడంతో దుకాణంలో సామానులు సైతం పూర్తిగా కాలిపోయి నష్టం వాటిల్లింది. ఇంట్లో ఉన్న రెండు సిలిండర్లలో ఒక సిలిండర్ మంటలకు పేలిపోవడంతో మంటలు వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐలు రామలింగారెడ్డి పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ప్రమాద స్థలానికి చేరుకుని మరో సిలిండరును మంటల నుంచి బయటకు తేవడంతో పెను ప్రమాదం తప్పింది. చెలరేగిన మంటలను ఆర్పేందుకు స్థానికులు, యువకులు నీళ్ళు పోసి ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో ఫైర్ ఇంజన్ ను రప్పించారు. ఫైర్ ఇంజన్ కొద్దిసేపు మంటలను ఆర్పినా అందులో నీరు అయిపోవడంతో స్థానిక యువకులు బిందెలతో, డబ్బాలతో నీళ్ళు పోసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సంఘటనను తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీ చందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి, జెడ్పీటీసీ కండె హరిప్రసాద్, ఎంపిడివో వెంకట్ రాములు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎస్ఐలు సురేష్ యాదవ్, కడ్తాల్ ఎస్ఐ శ్రీకాంత్ పరిస్థితిని సమీక్షించారు.

పాలమూరుకు మొదటి శత్రువు మంత్రి జూపల్లి

● డిండికి నీటి తరలింపుపై జీవో మార్చలేదా?: వంశీచంద్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : పూర్వ పాలమూరు జిల్లా అభివృద్ధికి మొదటి శతృవు మంత్రి జూపల్లి కృష్ణారావేనని కాంగ్రెస్ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి ఆరోపించారు. డిండికి నీటి తరలింపుపై జీవోలో మార్పుల్లేవని చెబుతున్న మంత్రి జూపల్లి ఆ విషయమై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. శుక్రవారం శాసనసభ మీడియా పాయింట్‌లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల మధ్య తగాదా పెడుతోందని ఆరోపించారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుసంధానం చేయకుండా డిండి రిజర్వాయర్‌కు నీటిని తరలిస్తే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుండడంతో వారి మధ్య చిచ్చుపెట్టి లాభ పడడానికే ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అందులో భాగంగానే పాలమూరు ఎత్తిపోతల నుంచి డిండికి నీటి తరలింపు అని ఆరోపించారు. గతంలో పాలమూరు నుంచి నీటి తరలింపును వ్యతిరేకిస్తూ సీఎం కేసీఆర్‌కు జూపల్లి లేఖ రాశారని, ఇప్పుడెందుకు మాట మార్చారో చెప్పాలని వంశీచంద్ రెడ్డి ప్రశ్నించారు. జీఓ మార్చలేదని చెప్పిన మంత్రి తనతో బహిరంగ చర్చకు రావాలని, తేదీ, వేదిక ఎప్పుడో ఎక్కడో కూడా ఆయన తెలియజేయాలని సవాల్ చేశారు. తప్పు నాదయితే ముక్కునేలకు రాస్తానని, లేకపోతే జూపల్లిదైతే ఆయన ముక్కు నేలకు రాయాలని ఛాలెంజ్ చేశారు. ఈ నెల 21వరకు హైదరాబాద్‌లో ఉంటానని, ఈ లోగా చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

చిట్టెంతో రాజీనామా చేయిస్తారా ?

కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ తగ్గుతున్నందువల్లే ప్రభుత్వంపై విమర్శలు చేస్తోందని రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ ఛైర్మన్ జి నిరంజన్ రెడ్డి ఆరోపించడాన్ని వంశీచంద్ రెడ్డి ఖండించారు. కాంగ్రెస్‌కు ఆదరణ ఉందా ? టీఆర్ఎస్‌కు తగ్గుతుందా అనే విషయం తేల్చేందుకు కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లోకి పార్టీ ఫిరాయించిన మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళదామని సవాల్ చేశారు. ఎన్నికల్లో ఎవరి సత్తా ఏంటో తేల్చుకుందామన్నారు.

భారీ వర్షంతో ఏజెన్సీ అతలాకుతలం

● నిలిచిన రాకపోకలు... అప్రమత్తమైన అధికార యంత్రాంగం



వరదను పరిశీలిస్తున్న ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ

వరంగల్, కెఎన్ఎన్ బ్యూరో : భారీ వర్షానికి ఏజెన్సీ ప్రాంతం అతలాకుతలమైంది.. పలు చోట్ల వరదనీరు ప్రవహించడంతో రాకపోకలు స్తంభించాయి.. అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.. శుక్రవారం వరంగల్ ఉమ్మడి జిల్లాలో భారీ వర్షం నమోదైంది.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కురిసిన వర్షానికి మారుమూలగ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. అడవుల్లో వాగులు, వంకలు ప్రవహించడంతో ఏటూర్‌నాగారం,మంగపేట, కన్నాయిగూడెం, తాడ్వాయి మండలాల్లోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యాలు నిలిచిపోయాయి. ఏజెన్సీలోకురిసిన భారీ వర్షానికి కల్వర్టులపై నీరు ప్రవహించడంతోవాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.. కన్నాయిగూడెం మండలంలోని కాంతనపల్లి వాగునీరు అడవుల గుండా రోడ్‌పై చేరడంతో తుపాకులగూడెం వైపు వెళ్లేరోడ్ పలు గ్రామాలకు రాకపోకలకు స్థంభించాయి.

ఏటూర్‌నాగారం మండలంలోని రొయ్యూరు, ఏటూర్ తదితర గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు వర్షపునీటికి ప్రవహించడంతో ఆయా గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు పూర్తిగా నిలిచిపోయాయి. సమాచారం తెలిసిన వెంటనే ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. పోలీసులు, ఐటీడీఏ అధికారులు కల్వర్టుల వద్ద ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శుక్రవారం ఒక్కరోజే 20.07 మి.మీ. వర్షపాతం నమోదైంది.. మంగపేట మండలంలో అత్యధికంగా 26.06 మి.మీట వర్షం కురిసింది. వాజేడులో 24 మి.మీ మహాముత్తారం మండలంలో 17, కాటారం మండలంలో 14, భూపాలపల్లి మండలంలోలో 15, ఏటూర్ నాగారం మండలంలో 13.06, గోవిందరావుపేట మండలంలో 12, తాడ్వాయి మండలంలో 11. మి.మీటర్ల వర్షం కురిసింది. ఉదయం 8 గంటలకుమొదలైన వర్షం సాయంత్రం నాలుగు గంటల వరకు కుంటపోతగా కురిసింది. ఈయేడాది అత్యధిక వర్షపాతం శుక్రవారం నాడు నమోదైనట్లు జయశంకర్ జిల్లా అధికార యంత్రాంగం వెల్లడించింది.

వరంగల్ అర్బన్ జిల్లాలో ఒక మోస్తారు నుంచి భారీ వర్షం నమోదైంది. నగరంలోని లోతట్టు ప్రాంతాల్ని జలమయమయ్యాయి. వరంగల్ మండలంలో 5.6, హన్మకొండ మండలంలో 5.2 మి.మీటర్ల వర్షపాతం కురిసింది. నాలుగు గంటల పాటు కురిసిన వర్షానికి నాలాలు పొంగి ప్రవహించి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడింది. మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు, వరంగల్ రూరల్ జిల్లాలోని ఖానాపురం, నెక్కొండ, జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌ఘడ్ మండలాల్లో భారీ వర్షం నమోదైంది.

సమరయోధులను గౌరవిస్తాం

● కేంద్ర మంత్రి హన్స్‌రాజ్ ● ప్రజల ఆత్మగౌరవం తాకట్టు:లక్ష్మణ్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : నిజాం ప్రభుత్వం నుంచి తెలంగాణ విముక్తి కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను తమ పార్టీ గౌరవిస్తుందని కేంద్ర మంత్రి హన్స్‌రాజ్ గంగారామ్ తెలిపారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఎందుకు నిర్వహించడంలేదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశభక్తులమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ నేతలు.. త్యాగాలు చేసిన వారిని విస్మరించారని ఆయన విమర్శించారు. సెప్టెంబర్ 17న నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరతూ బీజేవైం ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి మంత్రి హన్స్‌రాజ్ జెండా ఊపారు. అంతకు ముందు జింఖానా గ్రౌండ్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపానికి మంత్రితో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ఆ పార్టీ నేతలు నివాళులు అర్పించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ మజ్లిస్ పార్టీకి తలొగ్గిన సీఎం చంద్రశేఖర్‌రావు తెలంగాణ ప్రజల త్యాగాలను ఓవైసీలకు తాకట్టుపెట్టారని విమర్శించారు. మతపరమైన రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్నారు.

బీజేపీలో చేరిన కాంగ్రెస్, టీఆర్ఎస్ కార్యకర్తలు

భద్రాచలం జిల్లాకు చెందిన టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నేతలు , కార్యకర్తలు శుక్రవారం బీజేపీలో చేరారు. బీజేపీలో చేరిన వారికి హన్స్‌రాజు, లక్ష్మణ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీజేపీలో చేరేందుకు వివిధ పార్టీల ప్రస్తుత ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని మీడియా ప్రశ్నకు లక్ష్మణ్ సమాధానమిచ్చారు. పార్టీలో చేరికలు నిరంతర ప్రక్రియ అన్నారు.


ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ అరాచకం



ప్రొద్దుటూరు క్రైం, కెఎన్ఎన్: ప్రభుత్వాసుపత్రిలో పని చేస్తున్న ఓ వైద్యుడు అరాచకానికి తలపడ్డాడు. డేవిడ్‌రాజ్ అనే వైద్యుడు సూపరిం టెండెంట్ లక్ష్మీప్రసాద్ మధ్య గత కొంత కాలంగా మనస్పర్థలు వున్నాయి. అవి కాస్తా ముదిరి దాడుల వరకు వచ్చింది. శుక్రవారం సూపరిం టెండెంట్ లక్ష్మీప్రసాద్‌కు హెచ్ఐవి రక్తం ఎక్కించేందుకు డేవిడ్‌రాజ్ యత్నించాడు. ఇది గమనించిన సిబ్బంది అడ్డుకోగా వారిపై సిరంజీతో దాడికి పాల్పడ్డాడు. దీంతో సిబ్బంది భయంతో బయటికి పరుగులు తీశారు.

డాక్టర్‌గా పనిచేస్తున్న డేవిడ్‌రాజ్ విధులకు సక్రమంగా హాజరు కాకుండా రోగులను ఇబ్బందులకు గురిచేస్తుండగా పలుమార్లు సూపరిం టెండెంట్‌కు ఫిర్యాదు చేయగా మందలించారు. ఇది మనస్సులో పెట్టుకొని హెచ్ఐవి రక్తం ఎక్కించడానికి ప్రయత్నించారు. డేవిడ్‌రాజ్‌ను విధుల నుండి తొలగించాలని శానిటరీ, సెక్యూరిటీ, ఎంఎన్‌వో సిబ్బంది శుక్రవారం ధర్నా చేశారు. గతంలో ఈయన పైపలుమార్లు ఆరోపణలు వచ్చాయని, దీంతో ఆయనను నంద్యాల నుండి ప్రొద్దుటూరుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ కూడా ఆయన ఇదే పంథాను కొనసాగించడంతో వైద్యులు, ఉద్యోగులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈయనను వెంటనే విధుల నుండి తొలగించాలని, కేసు నమోదు చేయాలని బహుజన ఉద్యోగ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటి శివకృష్ణ ఆసుపత్రి ఆవరణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 మంది రోగులకు వైద్యం అందించడంలో వైద్యం వృత్తి ప్రధానమైనదని, వైద్య వృత్తికి మచ్చ తెచ్చినటువంటి డాక్టర్ డేవిడ్‌రాజ్‌ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఆసుపత్రి సీ గ్రేడ్‌లో వున్న ఆసుపత్రిని ఏ గ్రేడ్‌లోకి తెచ్చిన లక్ష్మీప్రసాద్‌పై దాడి చేయడం బాధాకరమని పేర్కొన్నారు. కాగా ఈ విషయమై డిసిహెచ్ఎస్ జయరాజన్ డేవిడ్‌రాజ్‌ను విచారించగా ల్యాబ్‌లో రక్తపరీక్షల రిపోర్టులు సక్రమంగా లేవని, హెచ్ఐవి వున్న వారికి లేదనే రిపోర్ట్ ఇస్తున్నారని, దీని వలన ఆపరేషన్ నిర్వహించే సమయంలో డాక్టర్లకు హెచ్ఐవి సోకే ప్రమాదం వుందని, సూపరింటెండెంట్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని, దాడి చేయ లేదు కానీ బెదిరించానని డిసిహెచ్‌కు తెలిపినట్లు వివరించారు. డేవిడ్‌రాజ్‌ను సెలవుపై పంపినట్లు తెలిపారు.

తెలంగాణ విమోచన దినోత్సవంపై సెంటిమెంట్ రగిల్చేందుకు బీజేపీ వ్యూహం



హైదరాబాద్,ఆంధ్రప్రభ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని వచ్చే ఎన్నికల్లో తెలంగాణ బీజేపీ ఆయుధంగా వాడుకోవాలని భావిస్తోంది. విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న డిమాండ్‌తో సెప్టెంబర్ 17న నగరంలో పెద్ద బహిరంగ సభను నిర్వహించేందుకు కమలం పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ సభకు బీజేపీ జాతీయ నాయకత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే కాకుండా.. కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, పార్టీ అగ్రనేతలు హాజరువుతుండటంతో మరింత ప్రాదాన్యత సంతరించుకున్నది. నాలుగు నెలల క్రితం బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు.. రజాకార్ల చేతిలో అసువులుబాసిన గుండ్రాంపల్లికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబాలను సన్మానించిన విషయం తెలిసిందే. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిని తెలంగాణ ప్రభుత్వం విస్మరించిందని అమిత్‌షా ఘాటుగానే స్పందించారు. కాగా ముల్లును ముల్లుతోనే తీయాలనే విధంగా గతంలో టీఆర్ఎస్ ప్రదాన అస్త్రంగా వాడుకున్న నినాదాన్ని.. ఇప్పుడు బీజేపీ కూడా ప్రత్యేక ఎజెండగా తీసుకొని ప్రజల్లోకి వెళ్లాలనే యోచనలో ఆ పార్టీ నేతలు ఉన్నారు. ఇదిలా ఉంటే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం సమయంలో తెలంగాణ వాదంతో పాటు.. సెప్టెంబర్ 17న నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని టీఆర్ఎస్ పార్టీ ప్రదాన అస్త్రంగా ఉపయోగించుకున్న విషయం తెలిసిందే. ఉమ్మడి రాష్ట్రంలో సీమాంధ్ర పాలకులు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విస్మరించారని టీఆర్ఎస్ అధినేత, సీఎం చంద్రశేఖర్‌రావు పదునైన విమర్శలు చేస్తూ తెలంగాణ ప్రజలను ఆకట్టుకున్నారు. రాష్ట్రం ఏర్పాటై.. ఉద్యమ పార్టీనే అధికారంలోకి వచ్చినా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంలేదని విపక్ష పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. ఈ విషయంపై బీజేపీ ఒక అడుగు ముందుకేసి అధికార టీఆర్ఎస్‌పై మరింత దూకుడు పెంచుతున్నది. మజ్లిస్ పార్టీతో కుమ్మక్కై తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సీఎం కేసీఆర్ పట్టించుకోవడంలేదని, రాయల తెలంగాణకు జై కొట్టిన మజ్లిస్ పార్టీకి భయపడి తెలంగాణ స్వాతంత్ర్య సమరయోదులను పట్టించుకోవడం లేదంటున్నారు. అయితే తెలంగాణ ఉద్యమం సమయంలో టీఆర్ఎస్ ప్రదాన అస్త్రంగా వాడుకున్న నినాదమే.. ఇప్పుడు బీజేపీ ఎత్తుకుంటున్నది. నిజాం కాలంలో రాజకార్లుగా అరాచకాలు, అకృత్యాలపై ప్రజల్లో ఉన్న తెలంగాణ విమోచన సెంటిమెంట్‌ను ప్రజలకు వరించి వచ్చే ఎన్నికల్లో లబ్దిపొందాలనే ఆలోచనతో బీజేపీ నేతలు ఉన్నారు. ఒకవైపు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తూనే మరోవైపు పార్టీ ఆధ్వర్యంలో సభను నిర్వహించడం ద్వారా ప్రజలకు చెరువయ్యే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం సమయంలో టీఆర్ఎస్ చెప్పిన వాగ్దానాలను గ్రామాల్లో వివరించి.. తెలంగాణ వాదులను తమతిప్పుకునే అవకాశం ఉంటుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీంతో తటస్థులైన తెలంగాణ వాదులు కమలం వైపు చూసే అవకాశాలు ఉంటాయని బీజేపీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

అగ్రి బాధితులకిచ్చిన

హామీలను అమలు చేయాలి

● సీపీఎం నేత మధు డిమాండ్



అమరావతి, ఆంధ్రప్రభ: అగ్రిగోల్డ్ యాజమాన్యాల మోసానికి సర్వస్వం కోల్పోయిన బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విజయ వాడలోని సీపీఎం రాష్ట్ర కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. 15 మంది డైరెక్టర్లతో కూడిన అగ్రిగోల్డ్ సంస్థ 2014 డిసెంబరులో బోర్డు తిప్పేసి దారుణంగా ప్రజలను మోసం చేసిందన్నారు. మార్చిలో బాధితులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు దిగారని, ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాల సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మహత్యలు చేసుకున్న బాధితులకు రూ.5 లక్షలు నష్టపరిహారం ఇవ్వడంతో పాటు 120 రోజుల్లో డిపాజిట్ దారులకు సొమ్మును తిరిగి ఇప్పించే చర్యలు చేపడతామని, అగ్రిగోల్డ్ ఆస్తుల వేలాన్ని వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు హామీలు అమలుకాలేదన్నారు. ఈ నేపథ్యంలో హామీల అమలుకై అగ్రిగోల్డ్ బాధితుల సంఘం శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు చైతన్యయాత్రలను చేపడుతున్నారని తెలిపారు. ఈ నెల 16 నుంచి నెల రోజుల పాటు చేపట్టనున్న ఈ యాత్రలకు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలుపుతోందన్నారు.

స్పెషల్ కాజువల్ లీవ్‌గా సమ్మెకాలం

అమరావతి, ఆంధ్రప్రభ : సమైఖ్యాంధ్ర ఉద్యమ సమయంలో ఉద్యోగం కన్నా రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమనీ జీతాలను సైతం లెక్కచేయకుండా పోరాటంలో పాల్గొన్న ఆర్టీసి ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారు చేసిన సమ్మెకాలాన్నీ స్పెషల్ క్యాజువల్ లీవ్‌గా పరిగణిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఆర్టీసిలో ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆర్టీసి ఉద్యోగులకు సంబంధించి సమైఖ్య సమ్మెకాలాన్ని ప్రత్యేక క్యాజువల్ లీవ్‌గా పరిగణించడంపై ఏపిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు పి. అశోక్‌బాబు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరరెడ్డిలు హర్షం ప్రకటించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దాదాపు 63వేల మంది ఆర్టీసి ఉద్యోగులకు లబ్ధి చేకూరుస్తుందన్నారు. ఆర్టీసి ఉద్యోగులు చేసిన సమ్మెను ప్రత్యేకంగా గుర్తించి వారికి సమ్మెకాలాన్నీ క్యాజువల్ లీవుగా పరిగణించడంపట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.


జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు: శిద్దా

అమరావతి, ఆంధ్రప్రభ : అధికారం కోసం కుట్రలు, కుయుక్తులు పన్నుతున్న ప్రతిపక్షనేత జగన్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా ఎంపీ టిజి వెంకటేష్‌తో కలిసి మంత్రి శిద్దా రాఘవరావు పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బంగారం వర్తకులు ఏర్పాటు చేసిన సభలో మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తొమ్మిది సంవత్సరాల పాటు ప్రతిపక్షనేతగా, పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేశారని, ఆ సమయంలో ఎంతో హుందాగా వ్యవహరించారన్నారు. ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ఎప్పుడూ అసభ్యకర వ్యాఖ్యలు చేసిన దాఖలాలు లేవన్నారు. ఇటీవల వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు అతని నేర ప్రవృత్తికి అద్దం పడుతున్నాయని విమర్శించారు. విజయవాడ, విశాఖపట్నం తరహాలో నంద్యాలను అభివృద్ధని చేసేందుకు సిఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు.



మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలంలో రెండు రోజుల నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తుంది. దీంతో ఇనుగుర్తి గ్రామంలోని బంగారు కత్వా చెరువు ఆలుగు పోయగా మరి కొన్ని చెరువుల నీటి మట్టం స్థాయి పెరిగిపోయాయి. దీంతో రైతులు ఆనందంలో మునిగితేలుతున్నారు. **- కేసముద్రం, కెఎన్ఎన్**

గుండెపోటుతో ఏఎస్సై మృతి



మంగపేట టౌన్, కెఎన్ఎన్ : వరంగల్ జిల్లా, మంగపేట మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న దోబి సారయ్య (57) శుక్రవారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతిచెందాడు. ఎస్సై మహేందర్, స్థానిక పోలీసుల కథనం మేరకు విధులు నిర్వహిస్తున్న సమయంలో సారయ్యకు గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలగా వెంటనే స్పందించిన సిబ్బంది ఏటూరునాగారం మండల కేంద్రంలోని సామాజిక వైద్యకేంద్రానికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఈయన 1984లో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరాడు. అప్పటి నుంచి వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది ఏఎస్సైస్థాయికి ఎదిగాడు. ఆయన స్వస్థలం ములుగు మండలంలోని రాయినిగూడెం. సారయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

వైద్య మంత్రి ఇలాకాలో చికెన్ గున్యా

- హేమాజీపురంలో ప్రతి ఇంటికొకరు బాధితులు
- కన్నెత్తి చూడని అధికారులు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: సాక్షాత్తూ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి ఇలాకాలో చికెన్ గున్యాతో గ్రామం జబ్బుపడింది. మంత్రి నియోజకవర్గమైన బాలానగర్ మండలం హేమాజీపూర్ గ్రామం మొత్తం చికెన్ గున్యాతో బాధపడుతోంది. గ్రామంలో ప్రతి ఇంటిలోనూ ఒకరు చికెన్ గున్యా బారినపడ్డారు. గ్రామంలో 2వేల మంది జనాభా ఉంటారు. మంత్రి నియోజకవర్గంలోని గ్రామంలో చికెన్ గున్యా ఇంతభయంకరంగా ఉన్నప్పటికీ అధికారులు కన్నెత్తి కూడా చూడలేదని గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు. గత వారం రోజులుగా అవస్థలు పడుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. తమకు మెరుగైన చికిత్సను అందించడమే కాకుండా వెంటనే చికెన్గున్యా నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

కుల వృత్తులకు సర్కార్ అండ



హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించినట్లు మంత్రి స్పష్టం చేశారు. మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ తీర్మానం చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. కుమ్మర సంఘం అధ్వర్యంలో కుమ్మర సామాజిక వర్గానికి చెందిన తాడూరి శ్రీనివాస్‌కి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు ధన్యవాదాలు తెలుపుతూ అభినందన సభను శుక్రవారం రవీంద్రభారతిలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జయంత్‌రావు అధ్యక్షత వహించారు. సభలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అశోక్ కుమార్, సీతూరామ్ కిరణ్ అలోక్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్యబట్టు తదితరులు పాల్గొన్నారు. కుమ్మరి ఫెడరేషన్‌లో పెండింగ్‌లో ఉన్న రుణాల బకాయిలను వెంటనే విడుదల చేసేలా చూస్తామన్నారు. ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద కుమ్మరులకు 3 ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. అలాగే గ్రామదేవత పూజారులకు రూ. 2000 ప్రతినెలా ఇచ్చేలా చూడాలన్నారు. కుండల తయారీకి ఉపయోగించేమట్టిని ఉచితంగా అబ్కారీ ప్రాంతం నుంచి తీసుకునే వీలుకల్పించాలన్నారు. ఫ్లోరైడ్ బారినపడ్డ నల్గొండ జిల్లాకు చెందిన కుమ్మరులకు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు.


సింగరేణి కార్మికులకు తెరాస ద్రోహం

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : సాధారణ ఎన్నికల సందర్భంగా సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చకుండా టీఆర్ఎస్ సర్కార్ మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. త్వరలో జరగబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో తమకు ద్రోహం చేసిన సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ది చెబుతారని టీపీసీసీ అధ్యక్షుడు ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి హెచ్చరించారు. వినాయక నిమజ్జనం తర్వాత సింగరేణి ప్రాంతాల్లో యాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. శుక్రవారం గాంధీభవన్‌లో టీపీసీసీ సింగరేణి సబ్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదల కానున్నందున తమ అనుబంధ సంఘాన్ని సంసిద్ధం చేసేందుకు గానూ ప్రత్యేకంగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సబ్



కమిటీ చైర్మన్ గండ్ర వెంకటరమణారెడ్డి, కన్వీనర్ జనక్ ప్రసాద్, కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్, టీపీసీసీ ఉపాధ్యక్షులు నాగయ్య, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్ , రేగ కాంతారావు, అధికార ప్రతినిధి గోసుల శ్రీనివాస్, ఇతర నాయకులు ఘంట సత్యనారాయణ రెడ్డి, ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ, టీఆర్ఎస్ వారసత్వ ఉద్యోగాల విషయంలో కార్మికుల కుటుంబాలకు ఆశలు కల్పించి, ఆ తర్వాత గందగోళపర్చి చివరకు మోసం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్ల వరకు వారసత్వ ఉద్యోగాల విషయంలో నోరుమెదపని కేసీఆర్ ఆ తర్వాత జీవో ఇచ్చారని, ఆ తర్వాత జాగృతివాళ్ల చేత కోర్టులో కేసు వేయించి కుట్రలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో సైతం ఇదే విధంగా మోసానికి పాల్పడ్డారని విమర్శించారు. ఇళ్లు కట్టిస్తామన్న హామీని సైతం నిలబెట్టుకోకపోవడంతో 55 వేల మంది కార్మికులు బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఉత్తమ్ తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఐఎన్‌టియూసీ విజయం సాధించేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

వెంకయ్య ప్రసంగాలు యువతకు దిక్సూచి



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగాలు, ఆయన రాజకీయ నేపథ్యం నేటి తరం యువతకు దిక్సూచి అని కేంద్ర మంత్రులు రాజీవ్ ప్రతాప్ రూఢి, ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ అన్నారు. ''అలుపెరగని గళం రామమెరుగని ప్రయాణం'' పేరుతో వెంకయ్య నాయుడి ప్రసంగాలు, ఆయన రాసిన వ్యాసాలను సంకలనం చేసి ఒక పుస్తకం రూపంలో విడుదల చేశారు. ఈ పుస్తకం మొదటి వాల్యూమ్‌ను కొద్ది రోజుల క్రితం ప్రధాని నరేంద్ర మోడీ ఆవిష్కరించగా, తాజాగా 2, 3వ వాల్యూమ్‌లను కేంద్ర మంత్రులిద్దరూ ఆవిష్కరించారు. ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తక సహ రచయితలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ మేరకు సంకలనాలపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ప్రతి అంశంపై స్పష్టత, సాధికారతతో పాటు అనర్గళంగా మాట్లాడుతూ, సహచరులపై భారం లేకుండా చేసేవారని వెంకయ్య నాయుడు గురించి గుర్తు చేసుకున్నారు. ఎమర్జెన్సీని నిరసిస్తూ క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చిన వెంకయ్య, ఉప రాష్ట్రపతి అయ్యేంత వరకు సాగిన ప్రయాణం దేశరాజకీయ చరిత్రకు సాక్షిగా నిలిచిందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బీజేపీకి తక్కువ ఆదరణ కలిగిన జమ్మూ-కాశ్మీర్లోనూ ఆయన స్వయంగా పాల్గొని కార్యకర్తల్ని ఉత్తేజపరిచారని రాజీవ్ ప్రతాప్ రూఢి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీజేపీ అధ్యక్షుడు, ఎంపీ కంభంపాటి హరిబాబు కూడా పాల్గొన్నారు.

దత్తన్నకు ప్రమోషన్?!

(మొదటిపేజీ తరువాయి)

కొత్త కేబినెట్ కూర్పుపై కసరత్తు వేగవంతం చేశారని తెలుస్తోంది. కొత్త మంత్రివర్గం కూర్పుతో పాటు పార్టీలోనూ భారీగానే మార్పులు చేర్పులకు అవకాశముంది. అలాగే ఖాళీగా ఉన్న గవర్నర్ పోస్టుల భర్తీ సైతం ఈ రెండింటితో ముడిపడి ఉంది. 2019 ఎన్నికల కోసం సమర శంఖం పూరించే సైన్యాన్ని సిద్ధం చేస్తున్న వాతావరణం కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఎన్నికల సైన్యంలో ఎవరెవరికి చోటు లభిస్తుందన్న విషయంపై జోరుగా ఊహాగానాలు చెలరేగుతున్నాయి.

ఎన్నికలే లక్ష్యంగా మార్పులు చేర్పులు

తాజాగా వివిధ ప్రైవేటు సంస్థలు నిర్వహించిన సర్వేల్లో ప్రధాని మోడీపై జనంలో ఉన్న క్రేజ్ మరింత పెరిగినప్పటికీ, ఎన్నికల్లో అదొక్కటే గెలిపిస్తుందని మాత్రం పార్టీ అధిష్టానం భావించడం లేదు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లడం, వాటి ద్వారా వీలైనంత ఎక్కువ మందికి ప్రయోజనం కల్పించడం మీద దృష్టి సారించింది. ఇదంతా లోపరహితంగా జరగాలంటే సంబంధిత శాఖాధిపతులు సమర్థవంతంగా, క్రియాశీలంగా ఉండాలి. అందుకే ఈసారి మంత్రివర్గం కూర్పుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో కొందరిని ప్రభుత్వం నుంచి పార్టీకి, పార్టీ నుంచి ప్రభుత్వానికి మార్చనున్నారు.

కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో దాదాపు 20 శాఖల్లో మార్పులు, చేర్పులు జరుగుతాయని తెలుస్తోంది. రక్షణశాఖకు ఫుల్ టైం మంత్రిగా ప్రకాష్ జవదేకర్ పేరు వినిపిస్తోంది. క్రితం సారి జరిగిన కేబినెట్ విస్తరణలో ఆయన కు పదోన్నతి కల్పించి కీలకమైన మానవ వనరుల అభివృద్ధి శాఖను అప్పగించగా, ఈసారి మరింత కీలకమైన రక్షణశాఖ అప్పగించేఅవకాశాలున్నాయని తెలుస్తోంది. ఈ విషయంలో సంఘ్ ఆమోదముద్ర తప్పనిసరి అని చెప్పుకుంటున్నారు.

2014లో ప్రభుత్వం ఏర్పడినప్పుడు రైల్వే శాఖ నుంచి మొదలైన సదానంద గౌడ ప్రయాణం తర్వాత న్యాయశాఖ మీదుగా ఏమాత్రం ప్రాధాన్యత లేని గణాంకాల శాఖకు చేరుకున్న విషయం తెలిసిందే. ఈసారి మాత్రం ఆయనకు కాస్త మెరుగైన శాఖనే కేటాయిస్తారని తెలుస్తోంది. ఈ క్రమంలో పట్టణాభివృద్ధి శాఖ లేదా జౌళి శాఖను అప్పగించే అవకాశముందని చర్చ జరుగుతోంది. జౌళిశాఖ మంత్రిగా ఉన్న స్మృతి ఇరానీ, సమాచార ప్రసారాల శాఖ బాధ్యత కూడా చేపట్టిన విషయం తెలిసిందే. ఆమెను ఫుల్ టైం సమాచార మంత్రి కొనసాగించడం ఖాయంగా కనిపిస్తోంది.

కేంద్ర మంత్రిగా ఉన్న నిర్మలా సీతారామన్‌కు పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆమెను పార్టీ ప్రధాన కార్యదర్శిగా తీసుకుని మీడియా వ్యవహారాలు అప్పగించనున్నారని ప్రచారం జరుగుతోంది. త్వరలో జరిగే హిమాచల్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, నడ్డాను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా పంపే అవకాశముంది.

కొత్తగా ఎవరికి చోటు?

బీజేపీకి బలం లేని రాష్ట్రాల్లో పట్టు పెంచుకోవాలంటే పార్టీ చేపట్టే వ్యూహాత్మక కార్యక్రమాలకు తోడు ఆయా రాష్ట్రాల నుంచి కనీసం ఒకరిద్దరైనా కేంద్ర మంత్రులుంటే ఉపయోగకరంగా ఉంటుందని మోడీ, అమిత్ షా భావిస్తున్నారు. ఆ క్రమంలో బీజేపీకి అసలు ప్రాతినిధ్యం లేని కేరళ నుంచి ఒకరిని కేంద్ర మంత్రిగా తీసుకోవాలని భావిస్తున్నారు. ఆ రాష్ట్రం నుంచి అటు లోక్‌సభకు, ఇటు రాజ్యసభకు బీజేపీ నుంచి ఎవరూ లేకపోవడంతో, ఆ రాష్ట్రానికి చెందిన నామినేటెడ్ ఎంపీ సురేష్‌గోపికు అవకాశం దక్కనుంది. నామినేటెడ్ సభ్యుడిగా రాజ్యసభలో ఉన్న బీజేపీ




ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి మంత్రి పదవిని ఆశిస్తున్నారు. బీజేపీకి అసలు పట్టు లేని తమిళనాడులో మిత్రపక్షంగా అన్నా డీఎంకే నుంచి ఇద్దరిని కేంద్రంలోకి తీసుకోవాలని భావిస్తుండగా, లోక్‌సభ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న తంబిదురై కేబినెట్ మంత్రిగా, మైత్రేయన్ ఇండిపెండెంట్ చార్జితో సహాయ మంత్రి పదవి దక్కవచ్చని తెలుస్తోంది.

గవర్నర్ పోస్టుల భర్తీ

కేంద్ర ప్రభుత్వంలో పలు మంత్రి పదవులతో పాటు, 6 రాష్ట్రాల్లో గవర్నర్ పదవులు ఖాళీగా ఉన్నాయి. గవర్నర్ల పదవులకు, కేంద్ర మంత్రుల పదవులకు ఒకదానితో ఒకటి సంబంధం ఉండడం వల్ల ఈ రెండింటినీ కలిపి ఒకేసారి భర్తీ చేసేందుకు ప్రధాని మోడీ కసరత్తు చేస్తున్నారు. పార్టీ కోసం కష్టపడ్డ స్మృతి ఇరానీ, నిర్మలా సీతారామన్ వంటి నేతలకు రాజ్యసభ నుంచి ఎంపీ పదవులిచ్చి మరీ కేంద్ర మంత్రులుగా తీసుకున్నారు. అలా పార్టీ నుంచి ఎక్కువ లబ్ధి పొందిన వారిని గుర్తించి, వారికి మరోసారి పార్టీ బాధ్యతలు అప్పగిస్తారన్న ప్రచారం జరుగుతోంది. అంటే పార్టీ మీకెంతో ఇచ్చింది, మీరు పార్టీకి తిరిగి ఇవ్వాల్సిన సమయం వచ్చింది అన్నట్టుగా పార్టీ అధిష్టానం వ్యవహరించనుంది. ఈ క్రమంలో నిర్మలా సీతారామన్‌కి పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం కనిపిస్తోంది. ఆమెను పార్టీ ప్రధాన కార్యదర్శిని చేసి మీడియా వ్యవహారాల బాధ్యతలు అప్పగిస్తారని వినికిడి. కొందరు రాజ్యసభ నుంచి మంత్రులై వచ్చిన నేతలకు లోక్‌సభ క్షేత్రాలు ఎంచుకుని, అక్కడ గెలుపొందడానికి ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేయాలని సూచించినట్టు తెలుస్తోంది.

ఇదిలా ఉంటే ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో రెండేసి పదవులు కలిగిన నేతలను ఏదో ఒక పదవికే పరిమితం చేయనున్నారు. ప్రస్తుతం పార్టీ జాతీయ ఉపాధ్యక్ష పదవుల్లో ఉన్న దత్తాత్రేయ, ముక్తార్ అబ్బాస్ నఖ్వీలు కేంద్ర మంత్రులుగా, దినేశ్ శర్మ యూపీ ఉప ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఉన్న జేపీ నడ్డా, రాజీవ్ ప్రతాప్ రూఢీ కేంద్ర మంత్రులుగానూ ఉన్నారు. జాతీయ కార్యదర్శులుగా పనిచేస్తున్న శ్రీకాంత్ శర్మ, సిద్ధార్థనాథ్ సింగ్ యూపీలో రాష్ట్ర మంత్రులుగా వెళ్లారు. ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దారాసింగ్ చవాన్ యూపీ సర్కారులో చేరారు. ఇలాంటి నేతలను అటు పూర్తిగా ప్రభుత్వానికి లేదంటే పూర్తిగా పార్టీకే పరిమితం చేసే అవకాశాలున్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో ఎవరెటు?



రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మీద ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో దేశ రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్న రాం మాధవ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. నేరుగా సంఘ్ నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శిగా వచ్చిన రాం మాధవ్, పార్టీ అప్పగించిన బాధ్యతల్ని సమర్థవంతంగా నిర్వహించారన్న పేరుంది. సొంత రాష్ట్రం ఏపీలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి మంత్రి పదవి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఒకవేళ ఆయన నిరాకరించిన పక్షంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ కంభంపాటి హరిబాబుకు చోటు దక్కవచ్చని తెలుస్తోంది. ఎలాగూ రాష్ట్రంలో పార్టీ అధ్యక్ష పదవిని మరొకరికి కట్టబెట్టే యోచనలో ఉన్నందున, హరిబాబుకు కేంద్ర సహాయ మంత్రి పదవి ఇవ్వనున్నారని ఏపీ బీజేపీ నేతలు భావిస్తున్నారు. పునర్వ్యవస్థీకరణలో తమకు అదనంగా మరో మంత్రి పదవి దక్కుతుందన్న ఆశలో తెలుగుదేశం పార్టీ నేతలున్నారు. ఇక తెలంగాణ విషయానికొస్తే, బండారు దత్తాత్రేయ ఏకైక ప్రతినిధిగా ఉన్నారు. ఆయన నిర్వహిస్తున్న కార్మిక శాఖను ఇండిపెండెంట్ చార్జి నుంచి కేబినెట్ హోదాకు పెంచనున్నట్టు తెలుస్తోంది. మొదట్లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న మురళీధర్ రావును ప్రభుత్వంలోకి తీసుకుంటారన్న ప్రచారం జరిగింది. కానీ తాజాగా ఆ ఊసేమీ లేదు.



నిర్ణీత వ్యవధిలో పరిశ్రమల స్థాపన

- తెలంగాణ సర్కార్ కార్యాచరణ
- గడువు పొడగింపు, పాట్ల సబ్‌డివిజన్‌కు 15 శాతం వరకు ఫెనాల్టీ
- జీహెచ్ఎంసీ పరిధిలో 24 ఐలాలకు ప్రత్యేక అధికారాలు
- టీఎస్– ఐఐసి పాలక మండలి నిర్ణయం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పరిశ్రమ లకు కేటాయించిన భూముల ను నిర్ణీత కాలపరిమితిలోగా వినియోగం లోకి తెచ్చేందుకు టిఎస్- ఐఐసి కొత్త కార్యా చరణ ప్రణాళికను రూపొంచింది. భూ కేటాయింపు నిబంధనలను ఉల్లఘించే పారిశ్రామికవేత్తలపై కఠిన వైఖరి అవలంబించాలని ఈ సంస్థ ప్రతిపాదించింది. ఉల్లంఘించిన వారిపై మూడు రకాల పద్ధతుల్లో జరిమానా విధించ డంతో పాటు పరిశ్రమలకు కేటాయించిన భూముల విభజనకు, పరిశ్రమల స్థాపనకు గడువు పొడిగింపునకు అనుమ తి ఇస్తూ టిఎస్-ఐఐసి పాలకవర్గం ఈ మేరకు తీర్మానించింది. టిఎస్-ఐఐసి 13వ పాలకమండలి సమావేశం సంస్థ చైర్మన్ గ్యాదరి బాలమల్లు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి సభ్యుల హోదాలో పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ మిశ్రా, పరిశ్రమల శాఖ కమిషనర్ నదీమ్ అహ్మద్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, టిఎస్-ఐఐసి ఎండి ఇ.వెంకట నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా పరిశ్రమలు స్థాపించకుండా ప్రాజెక్టులను అమలు పరిచేందుకు అదనపు గడువు పొడిగించాలని, ప్లాట్ల విభజనకు ప్రత్యేకంగా రూపొందించిన మార్గదర్శకాలను ప్రతిపాదించారు. నిర్ణీత గడువులోగా పరిశ్రమలు స్థాపించ కుండా గడువు పొడిగింపునకు, ప్లాట్ల సబ్‌డివిజన్ కోసం దాఖలైన దరఖాస్తులపై 5 నుంచి 15శాతం పెనాల్టీ విధించాలని ప్రతిపాదించారు.జిహెచ్ఎంసి పరిధిలో విలీనమైన గ్రామ పంచాయితీల పరిధిలోని 24 ఐలాలకు ఆర్టికల్ 243-క్యూ ప్రకారం మునిసిపల్ కార్పొరేషన్ అధికారాలు బదిలీ చేసేందుకు ఐఐసి పాలక మండలి ఆమోదం తెలిపింది.

ఎస్సీ, ఎస్టీ ఔత్సాహికులకు భూముల కేటాయింపు, దీర్ఘకాలిక లీజు, ఇతర రాయితీల అమలుకు ఆమోదం తెలుపుతూ ప్రభుత్వానికి నివేదికపంపాలని ఈ సమావేశం తీర్మానించింది. ఇండ స్ట్రియల్ పార్కులు, సెజ్‌ల పరిధిలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, పెట్రోల్ అండ్ గ్యాస్ ఔట్‌లెట్స్ ఏర్పాటు చేసేందుకు ఆమోదించింది. ఇందుకోసం మార్గ దర్శకాలు రూపొందించే బాధ్యత సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌కు ఈ సమావేశం అప్పగించింది.

ఆన్‌లైన్‌లో ఆస్తిపన్ను

ఈ యాప్ ద్వారా పారిశ్రామికవేత్తలు ఆన్‌లైన్ ద్వారా ఎక్కడి నుంచైనా ఆస్తిపన్ను చెల్లించే వెసులుబాటు కల్పించారు. ఆన్‌లైన్ చెల్లింపు ప్రక్రియ ద్వారా ఆస్తిపన్ను వసూళ్ళలో అక్రమాలను అరికట్టవచ్చునని చైర్మన్ అభిప్రాయపడ్డారు.



సమగ్ర భూ సర్వే విప్లవాత్మకం

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహారం సక్రమంగా జరుగుతుందని ఆశిస్తున్నాం. పెద్దఎత్తున చేపట్టే ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం తరపున సహకారం కావాలి. తెలంగాణ రాష్ట్రంలో ఈ కార్యక్రమం జరిగాక, దేశవ్యాప్తంగా కూడా నిర్వహించడానికి ఇక్కడి అనుభవం పనికొస్తుంది. త్వరలోనే పూర్తిస్థాయిలో ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసి కేంద్రానికి పంపుతామని కేసీఆర్ చెప్పారు.

దీనికి హుకుమ్ సింగ్ బదులిస్తూ, దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతవల్ల ఇప్పుడు తెలంగాణలో ఈ సర్వే జరగడం సంతోషకరమన్నారు. సమగ్ర భూసర్వే ఓ విప్లవమని, మిగతా రాష్ట్రాలకు ఆదర్శమని హుకుమ్ సింగ్ అన్నారు. ఈ పథకానికి కావలసిన ఆర్థిక, సాంకేతిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రాజెక్టు రిపోర్టు రాగానే కేంద్రం తరపున అందించగలిగే ప్రతీ సహాయం అందిస్తామన్నారు. రాజకీయ సంకల్పంతో ప్రజలు, రైతుల భాగస్వామ్యం కూడా ఉన్నందున తెలంగాణలో ఈ కార్యక్రమం నూటికి నూరుశాతం విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణ భౌగోళిక పరిస్థితులకు అనుగుణమైన సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ఈ విషయంలో కూడా తమ సహకారం ఉంటుందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన 25 ఏజెన్సీలు కూడా సర్వే నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాయని, వాటి సహకారం కూడా తీసుకోవచ్చని సూచించారు.

20న భూ సర్వేపై సమావేశం

ఈనెల 20న ప్రగతి భవన్‌లో సమగ్ర భూ సర్వేపై విస్తృతస్థాయి సమావేశం నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో సమగ్ర భూ సర్వే నిర్వహణకు సంబంధించిన కార్యాచరణపై చర్చ జరుగుతుంది. ఇప్పటికే కొందరు కలెక్టర్లు, సీనియర్ రెవెన్యూ అధికారులతో కూడిన బృందం సర్వే సందర్భంగా చేయాల్సిన పనులకు సంబంధించిన అధ్యయనం చేస్తున్నారు. వారిచ్చే నివేదికపై కూడా చర్చిస్తారు. కేంద్ర బృందం అధికారులతో ప్రగతి భవన్‌లో జరిగిన సమావేశంలో ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీఆర్ మీనా, సీఎంవో ముఖ్య కార్యదర్శి ఎన్.నర్సింగ్‌రావు, కార్యదర్శి స్మితా సబర్వాల్, కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి భూ వనరుల విభాగం టెక్నికల్ డైరెక్టర్లు గౌతమ్ పోత్రు, దినేష్ కుమార్, డిఎస్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి బొనాంజ

(మొదటిపేజీ తరువాయి)

సంస్థ శుక్రవారం సవరించి వేతనాలపై ఉత్తర్వులు జారీ చేసింది. పెరి గిన కనీ స వేతనాలును జన వరి 19,2017నుండి అమలు జరపాలని నిర్ణయించి నట్లు సంస్థ చైర్మన్ శ్రీధర్ ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల 14,921 మంది కార్మికులకు లబ్ది జరుగుతుందని పేర్కొన్నారు. సింగరేణిలో సివిల్, హౌజ్ కీపింగ్, గెస్ట్‌హౌజ్ లు, ఫారెస్ట్రీ, సెక్యూ రిటీ, మైనింగ్ సంబంధిత ఔట్‌సోర్సింగ్ విభాగాలలో కాంట్రాక్టర్ల ద్వారా పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇప్పటివరకు రాష్ట్ర స్థాయి కనీస వేతనాలు అమలుజరుపుతోంది. కేంద్రం ఈ రేట్లను సవరించి, తాజాగా ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో పెంపుకు సంబంధించియాజమాన్యం కూడా నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.313. 25కనీస వేతనం చెల్లిస్తుండగా, కొత్త వేతనాల ప్రకారం ఇది రూ.350కు పెరగ నుంది. అలాగే ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు పాత వేతనాల ప్రకారం రూ.330. 64 చెల్లిస్తుండగా, కొత్త వేతనాల ప్రకారం రూ.494చెల్లించనున్నారు. ఈ పెంపు నిర్ణయం వల్ల సంస్థపై ప్రతినెలా రూ.2.07కోట్ల భారం పడనుండగా, ఏడాదికి రూ.25కోట్ల అదనపు వ్యయం అవుతుందని లెక్కగట్టారు. కేంద్రప్రభుత్వ కనీస వేతనాల అమలుకు యాజమాన్యం నిర్ణయం తీసుకోవడం పట్ల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. పలు ఏరియాలలో సంబురాలు చేసుకున్నారు.

చేనేతకు రాయితీలు

(మొదటిపేజీ తరువాయి)

చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం భారీ రాయితీలు ఇవ్వాలని నిర్ణయించింది.

ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్ళిన చేనేత కార్మికులను రాష్ట్రానికి రప్పించి ఈ యూనిట్లను ఏర్పాటు చేసేవిధంగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ ఎస్ఐటిపి మార్గదర్శకాల మేరకు చేనేత గ్రూపులతో టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేయనుంది. ఈ పార్కులో ఏర్పాటుచేసే యూనిట్లకు అవసరమయ్యే పెట్టుబడిలో రాష్ట్ర ప్రభుత్వం 50శాతం సమకూర్చనున్నట్లు పరిశ్రమల శాఖ విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందులో ఎంఎస్ఎంఈ క్లస్టర్ డెవలప్‌మెంట్ ఇన్సెంటివ్ మాదిరిగానే రాయితీలు ఇవ్వనున్నట్లు పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలసవెళ్ళి తిరిగివచ్చే చేనేత కార్మికుల గ్రూపులకు కనీసం 60శాతం సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఈ గ్రూపులకు పెట్టుబడిపై రూ.2 కోట్లు రాయితీగానీ, 50శాతం మేరకుగానీ (ఏది తక్కువగా ఉంటే అది) ఇవ్వనున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వులో స్పష్టంచేసింది.

రాష్ట్రంలో దిగుబడి అయ్యే పత్తి ఎంతో నాణ్యమైనందున వీటిని గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈ పత్తిని ఇక్కడే వస్త్ర ఉత్పత్తులకు వినియోగించేలా ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్పిన్నింగ్, వీవింగ్, నిట్టింగ్, ప్రాసెసింగ్ చేసి వస్త్రాల ఉత్పత్తి చేసేందుకు టెక్స్‌టైల్ క్లస్టర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం కొత్త క్లస్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం కార్యకలాపాల మార్గదర్శకాలను రూపొందించింది. కొత్త ఎంటర్‌ప్రైజెస్, ప్రస్తుతం ఉన్న యూనిట్లు, వాటి ఆధునీకరణ, స్థిర మూలధనం పెట్టుబడి, టెక్నికల్ టెక్స్‌టైల్స్‌గా ప్రతిపాదించింది. ఇందులో ఐదు ప్రధాన ఖాతాల కింద రాయితీలను ఇవ్వనుంది. పెట్టుబడి, నిర్వహణ సహాయం, మౌలిక సదుపాయాల కల్పన, కెపాసిటి బిల్డింగ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్, ముడినూలుపై రాయితీలు ఇవ్వనున్నట్లు ఆ ఉత్తర్వులో ప్రభుత్వం స్పష్టం చేసింది. పెట్టుబడులు, ఉపాధి కల్పనను బట్టి రాయితీలు ఇచ్చేందుకు ఐదు కేటగిరిలు విభజించింది. ఇందులో 10 కోట్ల నుంచి 200కోట్లకుపైబడిన పెట్టుబడులు, 50 నుంచి 1000 మందికి ఉపాధి కల్పించే యూనిట్లుగా ఉంటాయి. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగ ఔత్సాహికులకు అదనంగా మరో 5శాతం సబ్సిడీని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే నెలకొల్పిన యూనిట్లకు ప్లాంట్, మిషనరీలో రూ.5 కోట్ల పెట్టుబడిపై 20శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. విద్యుత్, నీరు, మౌలికసదుపాయాల కల్పనలో ప్రభుత్వం భాగస్వామ్య అవుతోంది. అలాగే స్థానిక సంస్థలు వసూలుచేసే ఆస్తిపన్ను, ఐలా లెవీపై సబ్సిడీలు ఇస్తారు. యంత్రపరికరాలపై 40శాతంగానీ, గరిష్టంగా రూ.50 లక్షల సహాయం అందిస్తుంది. పెట్టుబడిపై వడ్డీ రాయితీలు ఎనిమిదేళ్ళపాటు ఇవ్వనున్నారు. జిన్నింగ్ అండ్ ప్రాసెసింగ్ మిల్లుకు విద్యుత్ ఛార్జీల్లో యూనిట్‌కు రూపాయి రాయితీని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యుత్ రాయితీల్లో కూడా ఐదు కేటగిరిలుగా విభజించి రూపాయి నుంచి రూ.2 వరకు రాయితీ ఇవ్వనుంది. వ్యాట్ సిఎస్‌టి, జిఎస్‌టిలో కూడా ఏడేళ్ళ పాటు రాయితీలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. టెక్స్‌టైల్స్ యూనిట్లు ఏర్పాటు చేసేవారికి టిఎస్-ఐఐసి ఇండస్ట్రియల్ పార్కుల్లో ప్లాట్లు అభివృద్ధి చేసి ఇవ్వనుంది. ప్రతి టెక్స్‌టైల్, అపెరల్ పార్కులో ప్రభుత్వం నిర్మించిన భవనాల్లో ఎంఎస్ఎంఈ యూనిట్లకు ఐదేళ్ళపాటు అద్దెలో 25శాతం సబ్సిడీ ఇస్తారు. సమీపంలో అందుబాటులో ఉన్న నీటిలో 10శాతం మేరకు పారిశ్రామికవాడలకు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్కిల్ డెవలప్‌మెంట్‌కు యూనిట్లు చేసే ఖర్చుపై ప్రతి ఉద్యోగికి రూ.3వేల వరకు ఒకసారి ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుంది. అలాగే వెయ్యి మందికిపైగా నియమించేవారికి శిక్షణ కోసం ఒక్కొక్కరికి రూ.5వేలు ఇవ్వనున్నట్లు ఆ ఉత్తర్వులో పేర్కొంది.

వీడిన చిక్కుముడి

(మొదటిపేజీ తరువాయి)


శాశ్వత పరిష్కారం చూపేందుకు ఒప్పందం కుదిరింది. ఇదివరకు తలెత్తిన సమస్యల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన షీలాభేడీ కమిటీ మొత్తం 91 సంస్థల్లో ఆస్తులు, ఉద్యోగుల విభజనకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. వాటిని అంగీకరించిన ఇరు ప్రభుత్వాలు ఆ ప్రకారం ఇప్పటివరకు 35 సంస్థల్లో విభజన ప్రక్రియను పూర్తి చేశాయి. ఇదే అంశంపై తుదిగా చర్చించి సంయుక్త ఉత్తర్వులు జారీ చేసేందుకు ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు త్వరలో సమావేశం కాబోతున్నారు. ఇవే విధివిధానాలతో మిగతా 56 ఉమ్మడి సంస్థల్లోనూ విభజనను పూర్తి చేసేందుకు సానుకూల నిర్ణయానికి వచ్చారు. ఊహించని విధంగా పూర్తిస్థాయి సమన్వయంతో కలిసి సమస్యలు పరిష్కరించుకోవాలని ఇరు రాష్ట్రాల ముఖ్య మంత్రులు నిర్ణయించడానికి ఉభయ రాష్ట్రాల గవర్నర్ దౌత్యమే ప్రధాన కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల రాజ్‌భవన్ వేదికగా జరిగిన తేనీటి విందులో ముఖ్య మంత్రులు చంద్రబాబు, కేసీఆర్ పరస్పర భేటీ, గవర్నర్ నరసింహన్ సమక్షంలో జరిగిన కీలక సమావేశం ఫలితంగా సానుకూల వాతావరణం ఏర్పడినట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కొన్ని అంశాలపై స్పష్టత లేని కారణంగా స్థిర, చరాస్తుల పంపకాల్లో ఇరు రాష్ట్రాల మధ్య తలెత్తిన చిక్కుముడిపై ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం స్పందించి పరిష్కార మార్గం చూపింది. 9వ, 10వ షెడ్యూల్‌లో ఉన్న కొన్ని సంస్థలపై స్పష్టత ఇస్తూ ఇటీవల కేంద్ర హోంమంత్రిత్వ శాఖ జారీచేసిన ప్రకటనను రెండు ప్రభుత్వాలు స్వాగతించాయి. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌లతో పాలక మండలి ఉన్న కొన్ని సంస్థల్లో 58, 42 నిష్పత్తిలో ఆస్తులను పంచుకోవాలని కేంద్రం సూచించింది. మిగతా సంస్థలు ఏ భూభాగంలో ఉంటే అక్కడి ప్రభుత్వానికే చెందుతాయని స్పష్టంచేసింది. ఇందుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలకు ప్రత్యేకంగా లేఖలు రాసింది. ఈ లేఖ సారాంశం ప్రకారం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఏపీ ఆగ్రోస్, ఫుడ్ కార్పొరేషన్, పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్యలు మాత్రమే 58, 42 నిష్పత్తిలో పంపిణీ చేయాల్సి ఉంటుంది. భవనాలు, ఆస్తులు, అప్పులు, మానవ వనరులు కూడా ఇదే నిష్పత్తిలో పంచుతారు. ఈ పంపిణీ ప్రక్రియకు ఉభయ రాష్ట్రాల గవర్నర్ నేతృత్వం వహిస్తారు.

పదేళ్ళ పాటు హైదరాబాద్ నగరం ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికి ఇక్కడున్న మెజారిటీ ప్రభుత్వరంగ సంస్థలు తెలంగాణ ప్రభుత్వానికే చెందుతాయన్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తాజా ప్రకటన ద్వారా తేల్చిచెప్పింది. అయితే షీలాబేడీ కమిటీ మార్గదర్శకాల ప్రకారం ఆయా సంస్థల్లో ఆస్తి వాటా మొత్తాన్ని ఏపీకి చెల్లించాల్సి ఉంటుంది. ఇరు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వరంగ సంస్థలు విభజన తర్వాత 58, 42 నిష్పత్తిలో పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ, విభేదాలు తలెత్తిన కొన్ని అంశాలపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ స్పష్టత ఇచ్చింది. ఉమ్మడి ఆస్తుల పంపిణీ విషయంలో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగకుండా త్వరలో జరగనున్న సీఎస్‌ల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా ఉన్నత విద్యామండలి విషయంలో ఇప్పటికే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి పనిచేస్తారు. విభజన చట్టంలోని 53వ అధికరణ ప్రకారం విభజనకు ముందున్న ప్రభుత్వరంగ సంస్థలు, పరిశోధనా కేంద్రాలు, విశ్వవిద్యాలయాలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలన్నీ రెండు రాష్ట్రాలకు జనాభా ప్రాతిపదికన విభజించాల్సి ఉంది. కానీ తాజాగా హోంశాఖ జారీ చేసిన ప్రకటన ప్రకారం పాలక మండళ్ళు ఉన్న సంస్థలను 58:42 నిష్పత్తిలో విభజించడానికి స్పష్టత వచ్చింది.

21న సంపూర్ణ సూర్యగ్రహణం

అమెరికాలో ప్రత్యేక ఏర్పాట్లు



గ్రహణమంటే.. పట్టు స్నానం.. విడుపు స్నానం.. గ్రహణ సమయానికి అరిగిపోవాలని చెబుతూ ముందే అన్నాలు పెట్టేయడం.. ఇళ్ళలో ఊరగాయలు, బియ్యం, పప్పులపై దర్బ గడివేయడం.. చిన్నతనంలో మనం చూసిన సంఘటనలు. పైన చెప్పిన ప్రతీ అంశానికీ శాస్త్రీయ అంశాలను చెప్పేవారు. వాటిని వినేవారం కూడా. సంపూర్ణ సూర్యగ్రహణం సమయంలో అది పగలైన కోళ్ళు.. తెల్లవారు ఝామున్నగా భ్రమించి.. కొక్కొరోకో.. అంటూ క గాయడ మూ చూశాం. ఇప్పుడంటారా.. గ్రహణం అంటే అదో ఖగోళ అద్భుతం. చూసి తీరాల్సిన సంఘటన. గ్రహణం విడిచే సమయంలో సూర్యుడు ఒక డైమండ్ ఉంగరంలా మెరుస్తూ.. కళ్ళకు విందు చేస్తాడు. కళ్ళకు ప్రత్యేకమైన అద్దాలను ధరించి మరీ ఆ దృశ్యాలను తనివితీరా ఆస్వాదిస్తున్నాం. తాజాగా ఈ నెల 21న సంభవించేసంపూర్ణ సూర్యగ్రహణం అమెరికా వాసులకు మాత్రమే కనిపిస్తుంది. సుమారు నాలుగు గంటల పాటు ఇది ఉంటుంది. ఆ అపూర్వ ఘట్టాన్ని చూసేందుకు వారు ఉవ్విళ్ళూరుతున్నారు. నాసా అయితే ఆ దృశ్యాలను లైవ్ వెబ్ కాస్ట్ చేసేందుకు ప్రత్యేకంగా ఒక ర్యాకెట్‌నే ప్రయోగించింది.

ఈ శతాబ్దంలో 224 సూర్య గ్రహణాలు

ఇదంతా ఒక ఎత్తయితే.. అసలు ఈ శతాబ్దం అంటే 21వ శతాబ్దంలో ఎన్ని సూర్య గ్రహణాలొస్తాయి.. సుదీర్ఘమైన గ్రహణమేది అనే అంశాలకు ఆసక్తికర సమాధానాలున్నాయి. ఈ శతాబ్దంలో మొత్తం 224 సూర్య గ్రహణాలు సంభవిస్తాయట. వీటిలో 77 పాక్షికమైనవి, 72 వలయాకార లేదా కంకణ రూపంలోనూ.. 68 సంపూర్ణ గ్రహణాలు, ఏడు గ్రహణాలు కంకణ, సంపూర్ణ గ్రహణాలకు మధ్యస్థంగా ఉండేవి సంభవిస్తాయి. 2011, 2029, 2047, 2065, 2076, 2094 సంవత్సరాలలో నాలుగేసి చొప్పున గ్రహణాలు ఏర్పడతాయని నాసాకు చెందిన స్పేస్ ఫ్లైట్ సెంటర్ ఫ్రెడ్ ఎస్పెనక్ అంచనా వేశారు. 2009 జూలై 22న సుదీర్ఘమైన సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడింది. మొత్తం సూర్యుడు కనిపించకుండా చంద్రుడు 6 నిముషాల పాటు కప్పిఉంచాడు. మే 20, 2050న 12 నిముషాల 29 సెకండ్ల పాటు సంపూర్ణ సూర్య గ్రహణం సంభవించే అవకాశముందని ఫ్రెడ్ అంచనా వేశారు.

సౌర మండలంలో భూమిని పోలిన గ్రహం

వాషింగ్టన్: సౌరమండలంలో భూమిని పోలిన గ్రహం ఒకటి ఉన్నట్టు టెక్సాస్ యూనివర్శిటీకి చెందిన ఖగోళ శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు.ఈ శాస్త్రజ్ఞుల్లో ఒకరు భారత సంతతికి చెందిన వారున్నారు. భూమికి 16 కాంతి సంవత్సరాల దూరంలో ఈ గ్రహం ఉన్నట్టు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఈ శాస్త్రజ్ఞుల్లో టెక్సాస్ యూనివర్శిటీకి చెంది న సుమన్ సత్యాల్ కూడా ఉన్నారు. ఆయన టెక్సాస్ యూనివర్శిటీలో భౌతిక శాస్త్ర విభాగం అధిపతి. కాగా,ఈ కొత్త గ్రహంపై ఇంకా పరిశోధనలు సాగుతున్నాయనీ, ఈ గ్రహంపై జీవజాలం ఉందా లేదా అని పరిశోధనలు జరుపుతున్నామని ఆయన చెప్పారు. ఈ గ్రహంపై మనిషి జీవించేందుకు అనుకూలమైన వాయువులు ఎంత శాతం ఉన్నాయనే దానిపై కూడా పరిశోధన చేస్తున్నారు. గ్రహాంతర వాసులు ఉన్నారా లేదా అనే అంశంపై శాస్త్రజ్ఞులు ఈ పరిశోధనలు సాగిస్తున్నారు.

బ్లూవేల్‌తో తస్మాత్ జాగ్రత్త

న్యూఢిల్లీ: బ్లూవేల్ గేమ్ పట్ల చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్ పేర్కొంది. చిన్న పిల్లలను గేమ్‌కు బానిస కాకుండా ప్రాథమిక దశలోనే చర్యలు తీసుకోవాలని కోరింది. బ్లూవేల్ గేమ్ చాలా ప్రమాదకరమైనదని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఎవరి కంట పడకుండా ఆడుతున్న విద్యార్థులు కూడా ఉన్నారని చెప్పింది. అటువంటి పిల్లలను వారి ప్రవర్తన ఆధారంగా గుర్తించాలని సూచించింది. వారిని కనిపెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపైన ఉందని పేర్కొంది. ఈ మేరకు కమిషన్ ఒక ప్రకటన విడుదల చేసింది. 50 రోజుల పాటు సాగే ఈ గేమ్‌లో ముందుగా సులువైన టాస్క్ ఉండి, తర్వాత కఠినతరంగా ఉండే సవాళ్లు ఎదురవుతున్నాయి. ఎక్కువగా 12- 19 సంవత్సరాల మధ్య పిల్లలే ఈ గేమ్‌కు బాధితులవుతున్నారు.

చీర లాగిన సెక్యూరిటీ మేనేజర్

న్యూఢిల్లీ: మహిళలపై జరిగే అఘాయిత్యాలను ప్రభుత్వం ఎన్ని రకాల కొత్త చట్టాలను తీసుకొచ్చినా ఆగడం లేదు. ఓ ఫైవ్ స్టార్ హోటల్లోని సెక్యూరిటీ మేనేజర్ అదే హోటల్లో సహచర ఉద్యోగిపై అఘాయిత్యానికి ఒడిగట్టిన ప్రయత్నం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 33 ఏళ్ల మహిళా ఉద్యోగి దుస్తులను లాగిన ఘటన చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడున్న వారు ఈ అఘాయిత్యాన్ని అడ్డుకొనలేదు.

జులై 29న పుట్టి నరోజు వేడుకలో ఈఘటన చోటు చేసుకుంది. సెక్యూరిటీ మేనేజర్ తనను లైంగికంగా వేధిస్తున్నాడని సదరు ఉద్యోగిని ఫిర్యాదు చేసింది. అతనిపై పర్సనల్ విభాగానికి ఫిర్యాదు చేసిన పుటికి పట్టించుకోలేదని బాధితురా లు తెలిపింది. జులై 30 న బాధితురా లు పోలీసులకు ఫిర్యాదు చేయడం తో నమోదు చేసి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి నిందితుడిని అదుపులోకి తీసుకొన్నట్లు పోలీసు లు తెలిపారు.

ఉత్తర కొరియా క్షిపణి దాడిని తిప్పికొడతాం

వాషింగ్టన్: ఉత్తరకొరియా క్షిపణిదాడికి బరితెగిస్తే సైనికంగా తమ సత్తా చూపిస్తామని అమెరికా హెచ్చ రించింది. జపాన్ విదేశాంగ మంత్రి తారో కోనో వాషింగ్టన్ పర్యటన సందర్భంగా ఈ ప్రాంతంలో తాజా పరిస్థితిపై ఆయనతో చర్చలు జరిపిన అమెరికా రక్షణ మంత్రి జేమ్స్ మిత్తీస్ విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఉత్తరకొరియా క్షిపణి దాడికి తెగబడు తుందని అనుకోవడం లేదనీ, ఒకవేళ దాడి చేసినా, దానిని సమర్థవం తంగా తిప్పికొట్టగల సామర్థ్యం అమెరి కాకు ఉందని జేమ్స్ మిత్తీస్ అన్నారు. అమెరికా విదేశాంగ మంత్రి టిల్లర్‌సన్ కూడా ఇదే మాటను చెప్పారు. జపాన్ సరిహద్దులపైకి ఉత్తరకొరియా క్షిపణి దాడి చేస్తే దానిని తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

డ్రాగన్‌పై బ్రహ్మోస్త్రం



- చైనాను నిలువరించేందుకు భారత్ సరికొత్త వ్యూహం
- రంగంలోకి బ్రహ్మోస్
- ఓవైపు చైనా వస్తువులపై నియంత్రణ
- మరోవైపు విద్యుత్ పరికరాలపై ఆంక్షలు
- భారత్ దెబ్బకు డ్రాగన్ ఉక్కిరిబిక్కిరి

తాటాకు చప్పుళ్లతో ఎగిరెగిరిపడుతున్న డ్రాగన్‌కు భారత్ ధీటైన జవాబిస్తోంది. పదేపదే యుద్ధ ప్రస్తావన తెస్తూ అగ్నికి ఆజ్యం పోస్తున్న చైనాను నిలువరించేందుకు డ్రాగన్ బద్ధ శత్రువును బరిలోకి దించింది. ఇప్పటికే చైనా వస్తువులపై ఆంక్షలు విధిస్తున్న భారత్ ఆ దేశ ఉత్పత్తులను గణనీయంగా తగ్గించేందుకు కసరత్తు ముమ్మరం చేసింది. భారత్ వేస్తున్న ఎత్తుగడకు చైనా చిత్తవుతోంది.

న్యూఢిల్లీ: దశాబ్దాల కాలంగా చైనాతో ఉన్న సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత్ తన అమ్ములపొదిలోని మరో అస్త్రానికి పనిచెప్పేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. భారత్- రష్యా సంయుక్తంగా రూపొందించిన బ్రహ్మోస్ క్రూయిస్ మిస్సైల్ తో డ్రాగన్‌ను భయపెట్టాలని భావిస్తోంది. . ప్రపంచంలోనే అత్యాధునిక మిస్సైల్ గాపేరున్న బ్రహ్మోస్ ను భారత్.. చైనాకు బద్ధశత్రువైన వియత్నాంకు విక్రయించినట్లు ప్రచారం జరుగుతోంది. బ్రహ్మోస్ విక్రయంపై భారత్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడకపోయినప్పటికీ...చైనా వెన్నులో వణుకు మొదలైంది. దక్షిణ చైనా సముద్రంపై ఆధిపత్యం చలాయిస్తున్న చైనా కొంతకాలంగా..వియత్నాంకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఈనేపథ్యంలోనే వియత్నాం... ధ్వనికంటే వేగంగా ప్రయాణించే బ్రహ్మోస్‌ను భారత్ నుంచి కొనుగోలు చేయాలని భావిస్తోంది. చిన్న దేశమైన వియత్నాంకు శక్తివంతమైన క్షిపణిని అందజేయడం ద్వారా చైనాలో భయం పెరుగుతుందని భారత్ యోచిస్తోంది. బ్రహ్మోస్ విక్రయంపై భారత్ నుంచి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ..వియత్నాం మాత్రం.. తమ దేశ శాంతి, ఆత్మస్థైర్యం కోసం భారత్‌తో మైత్రి సంబంధాలు మరింతగా బలపరుచుకోవాలని భావిస్తోంది.. తమ దేశ భద్రత, శాంతి పరిరక్షణ దృష్ట్యా రక్షణ పరికరాల కొనుగోలు అంశాన్ని పరిశీలిస్తున్నామని వియత్నాం విదేశాంగ శాఖ ప్రతినిధి లీ థి హాంగ్ తెలిపారు.



రక్షణ, శాంతి,స్థిరత్వం వంటి అంశాలపై భారత్- వియత్నాం సమగ్ర వ్యూహంతో కలిసి పనిచేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రహ్మోస్‌పై వియత్నాం అధికారికంగా స్పందిం చడం మొదటిసారే అయినప్పటికీ...ఇరు దేశాల మధ్య క్షిపణి కొనుగోలు వ్యవహారంపై ఎన్నోఏళ్లుగా చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ బ్రహ్మోస్ క్షిపణి వియత్నాంకు చేరితే దక్షిణ సముద్రంపై చైనా తన పెత్తనాన్ని వదులుకునే అవకాశం ఉంటుంది. బ్రహ్మోస్ క్షిపణి మొదటి బ్యాచ్ త్వరలోనే భారత్ నుంచి వియత్నాంకు చేరుకుంటాయని స్థానిక జర్నలిస్టులు సూచనలు చేయడం ప్రచారానికి బలం చేకూరుస్తోంది.

ఇదీ బ్రహ్మోస్ సామర్థ్యం

భారత్- రష్యా పరస్పర సహకారంతో తయారైన బ్రహ్మోస్ ధ్వనికంటే 2.8 రెట్లు ఎక్కువ వేగంతో దూసుకెళ్లగలదు. 300కి.మీ దూరంలో ఉన్న ప్రత్యర్థి ఓడలను కూడా ఛేధించగలదు.ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న నౌక వ్యతిరేక క్షిపణులన్నింటిలో బ్రహ్మోస్ అత్యంత వేగమైంది. నేలమీద నుంచి, ఓడ మీద నుంచి ప్రయోగించగల వెసులుబాటు బ్రహ్మోస్‌లో ఉంది. బ్రహ్మోస్ క్షిపణి ప్రయోగించినప్పు డు చివరి దశలో...లక్ష్యాన్ని ఛేధించేందుకు వివిధ రకాలుగా పనిచేస్తుంది.భారత సైన్యం బ్రహ్మోస్ ను కొండ ప్రాంతాల నుంచి ఖచ్చితంగా లక్ష్యాన్ని ఛేధించేలా రూపొందించారు.

చర్చలే జరిగాయి.. విక్రయించలేదు: భారత్

బ్రహ్మోస్ క్రూయిజ్ మిసైల్‌ను వియత్నాంకు ఇంకా విక్రయించలేదని..చర్చలు మాత్రమే జరిగాయని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రవీష్ కుమార్ తెలిపారు. భారత్- వియత్నాం మధ్య రక్షణ, వ్యూహాత్మక సంబంధాలపై మాత్ర మే చర్చలు జరిగాయన్నారు. భార త్- చైనా మధ్య సరిహద్దు వివాదం నెలకొన్న నేపథ్యంలో చైనాకు బద్ధశత్రువైన వియత్నాంకు భారత్ అత్యంత శక్తివంతమైన బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణిని విక్రయించిందన్న ప్రచారం నేపథ్యంలో విదేశాంగ శాఖ స్పష్టతనిచ్చింది.

నిబంధనలు కఠినం చేస్తే మీకే బాధలు: చైనా మీడియా

చైనా విద్యుత్ పరికరాలపై నిబంధనలు కఠినతరం ఛేస్తే భారత ప్రజలే బాధపడతారని చైనా మీడియా పేర్కొంది. చైనా నుంచి వచ్చే ఉత్పత్తుల్లో భద్రతా లోపాలున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో వాటిపై ఆంక్షలు విధించాలని భారత్ యోచిస్తోంది. ఈనేపథ్యంలో చైనా ఈ మీడియా ఈ ప్రకటన చేసింది. తమదేశ ఉత్పత్తుల్లో నాణ్యత ఉందో లేదో పరిశీలించిన తర్వాత వాటిని వినియోగించుకోవాలని కూడా సూచనలు చేసింది.

విభేధాలు వివాదాలుగా మారొద్దు: తరుణ్ విజయ్

భారత్-చైనా మధ్యసరిహద్దు విభేధాలున్నప్పటికీ రెండు దేశాల్లో పెట్టుబడుల అవకాశాలను వదులుకోవద్దని భారత్-చైనా పార్లమెంటరీ పారిశ్రామిక కూటమి అధ్యక్షుడు తరణ్ విజయ్ అన్నారు.బీజింగ్ లో జరిగిన బ్రిక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సెమినార్ లో విజయ్ ప్రసంగించారు. ఈ ఏడాది జూన్ లో అస్టానాలో భారత ప్రధాని నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ ల భేటీని ప్రస్తావిస్తూ.. విభేదాలను వివాదాలుగా మారొద్దని.. రెండు దేశాల మధ్య విభేదాలే త్వరలో పెట్టుబడులకు అవకాశాలుగా మారుతాయని అన్నారు. భారత్-చైనా మధ్య నెలకొన్న డోక్లామ్ వివాదం త్వరలోనే పరిష్కారమౌతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిక్స్ సభ్యదేశాలైన బ్రెజిల్,రష్యా, ఇండియా, చైనా, సౌతాఫ్రికాలు ఉగ్రవాద నిర్మూలనకు కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు.

భారత్‌కు అమెరికా, జపాన్ సహకారం

భద్రత, రక్షణ విషయంలో భారత్‌కు పూర్తి సహకారం అందిస్తామని అమెరికా, జపాన్ ప్రకటించాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనా పెత్తనాన్ని నిలువరించేందుకు అవసరమైన సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. జపాన్ విదేశాంగ మంత్రి నిర్వహించిన వార్త సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించాయి. అమెరికా-జపాన్ దేశాలకు చెందిన నలుగురు ఉన్నతాధికారుల సమావేశంలో మిత్రదేశాల సమస్యలపై కూడా చర్చించారు. తమ సరిహద్దు దేశాల విషయంలో చైనా ప్రవర్తిస్తున్న తీరును ఆక్షేపిస్తూ.. ఆసియా పసిఫిక్ ప్రాంత దేశాలకు అవసరమైన భద్రతా,రక్షణ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఉత్తర కొరియాను చైనా రెచ్చగొడుతున్న జరుగుతున్న ప్రచారంపై కూడా ఈ భేటీ ప్రస్తావణకు వచ్చింది.దక్షిణ చైనా సముద్రంపై చైనా పెత్తనాన్ని అమెరికా-జపాన్ ఆక్షేపించాయి.

చైనా కంటే భారత్‌కే ఎక్కువ వీసాలు

కెనడాకు ఉపాధి కోసం వెళ్లేవారిలో ఆ దేశం చైనా కంటే భారత్‌కే అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. వర్క్ వీసాలు చైనా కంటే భారత్‌కే ఎక్కువగా మంజూరు చేస్తోంది. 2015లో కెనడా భారత్‌కు20,600 వర్క్ వీసాలు మంజూరు చేయగా చైనాకు 15,175 వీసాలు మంజూరు చేసింది. 2016లో సంవత్సరంలో భారత్‌కు 30,850 వీసాలు మంజూరుకాగా.. చైనాకు 21, 555 వీసాలు మంజూరయ్యాయి. ఈ ఏడాది జూన్ నాటికి భారత్‌కు 13,670 వీసాలు ఇవ్వగా.. చైనాకు కేవలం 8,680 వీసాలు ఇచ్చారు.

జపాన్ జోక్యంపై చైనా మందలింపు

భారత్-చైనా మధ్య నెలకొన్న డోక్లామ్ వివాదంపై జపాన్ వ్యాఖ్యలను చైనా ఆక్షేపించింది. జపాన్ ఉద్దేశపూర్వకంగా భారత్ మద్దతు ప్రకటించడం సరికాదని చైనా వ్యాఖ్యానించింది. ''భారత్ లోని జపాన్ రాయభారి కేంజి హిరమట్సు చేస్తున్న వ్యాఖ్యలు ఆక్షేపనీయం. కేంజి ఉద్దేశపూర్వకంగా చేస్తున్న వ్యాఖ్యలు సరికావు. భారత్ -చైనా మధ్య నెలకొన్న వివాదంపై మాట్లాడేముందే ఆయన ఆ అంశంపై పూర్తి అవగాహన తెచ్చుకోవాలి'' అని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి హు చువాంగ్ అన్నారు. డోక్లామ్ వద్ద చైనాతో ఏర్పడిన ప్రతిష్టంభనలో తాము భారత్‌కే మద్దతిస్తున్నట్లుకేంజి హిరమట్సు తెలిపారు. క్షేత్ర స్థాయిలో యథాతథ స్థితిని ఏకపక్ష బలంతో ఏదేశమూ మార్చజాలదని వ్యాఖ్యానించారు.

మిలిటరీ డ్రిల్స్ చైనాకు వ్యతిరేకం కాదు: రష్యా

త్వరలో జరుగనున్న రష్యా- భారత్ మిలిటరీ డ్రిల్స్ చైనాను టార్గెట్ చేయడానికి కాదని రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మారియా జకారోవో తెలిపారు. రష్యా- భారత్‌ల మధ్య కుదిరిన వివిధ రకాల ఒప్పందాల్లో భాగంగానే సైన్యం విన్యాసాలను సంయుక్తంగా ప్రదర్శించబోతున్నామని తెలిపారు.

భారత్- చైనా సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో రష్యా- భారత్ సైన్యం సంయుక్త విన్యాసాలపై చైనాకు ఉన్న అనుమానాలను ఆయన నివృత్తి చేశారు. డోక్లామ్ వివాదా నికి భారత్-చైనా సామరస్యపూర్వక వాతావరణంలోనే పరిష్కార మార్గం కనుగొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

చైనాకు బ్రహ్మోస్ భయం

ఈ ఏడాది ఏప్రిల్ లో చైనా లిబరేషన్ ఆర్మీ బ్రహ్మోస్ పై కీలక వ్యాఖ్యలు చేసింది. బ్రహ్మోస్ ద్వారా భారత్ సరిహద్దు దేశాలతో విరోధాన్ని పెంచుకునేలా ప్రవర్తింస్తోందని వ్యాఖ్యానించింది. ఇలాంటి కార్యకలాపాల వల్ల భారత్- చైనా మధ్య సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం సిక్కిం సరిహద్దులోని డోక్లామ్ వద్ద రెండునెలలకు పైగా నెలకొన్న ప్రతిష్టంభనతో చైనాకు బ్రహ్మోస్ భయం పట్టుకుంది.

భూటాన్‌కు భారత్ పూర్తి మద్దతు ప్రకటిస్తే సరిహద్దుల్లో చైనా సైన్యం నిర్మిస్తున్న రోడ్డు పనులను అడ్డుకోవడంతో వివాదం ముదిరింది. భారత్ విషయంలో చైనాచేస్తున్న వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తున్న వియత్నాం..తమది చిన్న దేశమైనప్పటికీ ఎలాంటి యుద్ధ పరిస్థితులు వచ్చిన ఎదుర్కొనేలా మిలిటరీని సిద్ధం చేస్తోంది. అమెరికా, జపాన్, భారత్ సహా పలు దేశాలన్నీ దక్షిణ సముద్రంపై చైనా పెద్దతాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాయి. సముద్ర వివాదం నేపథ్యంలో చైనా వియత్నం మధ్య 1979లో జరిగిన యుద్ధంలో రక్తం ఏరులైపారినప్పటికీ కొలంబియా విషయంలో వియత్నాం ప్రమేయాన్ని నిలువరించలేకపోయింది. భారత్ - వియత్నం మధ్య ఎంతోకాలంగా స్నేహపూర్వక వాతావరణం కొనసాగుతోంది. ఇటీవల ఇరుదేశాలు విశాఖపట్నంలో నిర్వహించిన మిలిటరీ భాగస్వామ్య ప్రదర్శనతో రెండు దేశాల మైత్రి మరింత బలపడింది. రష్యా నిర్మించిన కైలో- క్లాస్ సబ్ మెరైన్లను వియత్నాం- రష్యా దేశాల నేవీ అధికారులు నడుపుతున్నారు. తిరుగుబాటుదారులను నిలువరించే విషయంలోనూ వియత్నాం సైనికులకు భారత్ శిక్షణ ఇచ్చింది. ఈనేపథ్యంలో వియత్నాంతో చైనా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని భారత్ భావిస్తోంది.



స్పెయిన్‌లో ఐదుగురు ముష్కరుల హతం

కాంబ్రిల్స్: స్పెయిల్‌లో మరో ఉగ్రదాడిని పోలీసులు తిప్పికొట్టారు. బార్సిలోనాలో గురువారం జరిపిన వ్యాన్ దాడి వంటిదే కాంబ్రిల్స్‌లోనూ పునరావృతం చేయాలని భావించిన ఉగ్రమూకల యత్నానికి పోలీసులు అడ్డుకట్ట వేశారు. శుక్రవారం ఉదయం జరిగిన ఈ ఘటనలో ఐదుగురు ముష్కరులు హతమయ్యారు. హతమైన తీవ్రవాదులు బాంబు బెల్టులు ధరించిన ట్రక్కును పాదాచారులపైకి దూసుకెళ్ళారు. అయితే, వెంటనే ఉగ్రవాదుల దాడిని పసిగట్టిన పోలీసులు ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా ఉగ్రవాదులను మట్టుపెట్టారు. ఈ ఆపరేషన్‌లో ఐదుగురు పౌరులు, ఒక పోలీస్ అధికారి గాయపడ్డారు. బార్సిలోనాలో జరిగిన దాడి ఇస్లామిక్ స్టేట్ పనే అని అధికారులు ధృవీకరించారు. ఈ విషయాన్ని ఆ సంస్థ కూడా తామే దాడికి పాల్పడినట్లు శుక్రవారం ప్రకటించింది. ఐసిసిఎస్‌కు చెందిన ఇద్దరు తీవ్రవాదులు పోలీసుల కస్టడీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. తాజా గా దాడి జరిగిన నగరం కాంబ్రిల్స్, గురువారం ఉగ్రమూకలు యత్నించిన బార్సిలోనాకు సుమారు 130 కిలో మీటర్ల దూరం ఉంటుందని అధికారులు వెల్లడించారు. కాంబ్రిల్స్ ఘటనలో ముష్కరులు బాంబు బెల్టులు ధరించి భారీ స్థాయిలో ప్రాణ నష్టం చేసేందుకు పన్నాగం పన్నినట్లు అధికారులు చెప్పారు. దీంతో స్పెయిన్‌లోని అన్ని ప్రధాన, మధ్య స్థాయి నగరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. దేశంలోని ప్రతి మూలను జల్లెడపడుతున్నారు. బార్సిలోనా నగరంలో జరిగిన దాడికి, తాజా దాడులకు ఏమైనా సంబంధాలున్నాయా? అనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీస్ కూడా వెల్లడించాయి. కాగా, బార్సిలోనాలో లాస్ రాంబ్లాస్‌లో జరిగిన ఉగ్రమూకల దాడిలో 13 మంది అమయాకులు మృతి చెందిన విషయం విదితమే. అయితే, ఈ దాడుల్లోపాల్గొన్నది ఇస్లామిక్ తీవ్రవాది మౌస్సా ఓబుక్కర్‌గా అధికారులు గుర్తించారు. పాదాచారులపైకి దూసుకెళ్ళేందుకు ఉపయోగించిన ట్రక్కు ఓబుక్కర్ సోదరుడు పేర అద్దె తీసుకున్నట్లు సంబంధిత వాహన యాజమాని రికార్డుల్లో ఉందని అధికారులు ధృవీకరించారు. దాడి జరిగిన వెంటనే స్పెయిన్ ప్రధానమంత్రి స్పందించారు. యావత్ అధికార యంత్రాన్ని అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. మృతులు, క్షతగాత్రులకు అందాల్సిన చర్యలపై దృష్టి సారించినట్లు చెప్పారు. బార్సిలోనా దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించగా, శుక్రవారం భద్రతా బలగాలు ఉగ్రవాదులను హతమార్చడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎటువంటి ప్రాణనష్టం లేకుండా ఆపరేషన్ నిర్వహించిన సైన్యాన్ని కొనియాడారు. హై అలర్ట్ ప్రకటించి, ఉగ్రమూకల పూర్తిగా ఏరిపారేయాలని ఆదేశించినట్లు తెలిపారు. క్షతగాత్రులకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. మృతులకు ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. మూడు రోజులు జాతీయ సంతాప దినాలుగా ప్రకటిస్తున్నట్లు చెప్పారు. స్పెయిన్‌లోని రెండు ప్రధాన నగరాలైనా బార్సిలోనా, కాంబ్రిల్స్‌పై జరిగిన ఉగ్రదాడిలో భారతీయులు ఎవరూ లేరని భారత విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ పేర్కొన్నారు.




ఫిన్‌ల్యాండ్‌లో ఉగ్రదాడి

తుర్కు: అప్పుడే వారంతా స్పెయిన్‌లోని బార్సిలోనా ఉగ్రదాడిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అటువంటి భయాందోళన పరిస్థితి శత్రువు కూడా రావొద్దని ఉద్వేగంతో మనసులో మథనపడ్డారు. తాము నివసిస్తున్న ప్రదేశం బార్సిలోనా కంటే ఎంతో సురక్షితమైనదని భావించారు. కానీ విధి చాలా విచిత్రమైనది. ఆ అమాయకుల ఆందోళన ఆరు గంటల్లోనే ఆర్తనాదం చేసింది.

ఉన్మాదుల కత్తి పోట్ల భయంతో ఉరుకులు పరుగులు తీసిన భీతావహ సంఘటన... శుక్రవారం ఫిన్‌లాండ్‌లోని తుర్కు నగరంలో చోటు చేసుకుంది. అమాయక ప్రజానీకంపై కత్తులతో ఆగంతుకులు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు బలవ్వగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయప డ్డారు. గాయపడ్డవారిలో ఐదుగురు మహిళలు ఉండగా, అందులో ఓ చిన్నారి కూడా ఉంది.

ఎలాగైనా గెలవాలన్న భావన పోవాలి: ఈసీ



న్యూఢిల్లీ: నీతినియమాలకు తిలోదకాలిచ్చి ఎలాగైనా గెలుపొందాలనే భావన సర్వసాధారణమైందనీ, ఆ భావన పోతేనే ప్రజాస్వామ్యం పటిష్ట మవుతుందని కేంద్ర ఎన్నికల కమిషనర్ (ఇసి) ఓపీ రావత్ స్పష్టం చేశారు. ఆయన ఈరోజు ఢిల్లీలో అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ అనే సంస్థ నిర్వహించిన సదస్సులో ప్రసంగించారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరిగినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని ఆయన అన్నా రు. విలువలను వదిలేసి ఎలాగైనా గెలవాలన్న భావన రాజకీయ వ్యవస్థలోకి చొచ్చుకు వచ్చిందని ఆయన అన్నారు. ఇలాంటి ధోరణులను రూపుమాపడానికి రాజకీయ పార్టీలు, ప్రచార, ప్రసార సాధనాలు, ప్రజాహిత సంస్థలు కృషి చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. దేశంలోని కార్పొరేట్ సంస్థలు తమ నిజ ఆదాయం నుంచి 2012-13 సంవత్సరాల నుంచి 2015-16 సంవత్సరాల వరకూ రాజకీయ పార్టీలకు రూ. 956.77 కోట్లు విరాళంగా ఇచ్చినట్టు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ వెల్లడించిన నేపథ్యంలో ఎన్నికల కమిషనర్ చేసిన ఈ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఉంది. ఈ విరాళాల్లో రూ. 700 కోట్లు పైగా విరాళాలు అధికార పార్టీ అయిన బీజేపీకే లభించినట్టు ఆ సంస్థ వెల్లడించింది. ఐదు జాతీయ స్థాయి పార్టీలు రూ. 1,070.68 కోట్లు విరాళాలుగా స్వీకరించినట్టు కూడా ఆ సంస్థ వెల్లడించింది. పార్టీల ఫిరాయింపులపై కూడా ఎన్నికల కమిషనర్ ఓంప్రకాష్ రావత్ చణకులు విసిరారు. గుజరాత్ లో రాజ్యసభ ఎన్నిక సందర్భంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను కేంద్ర ఎన్నికల సంఘం అనర్హులుగా ప్రకటించిన కొద్ది రోజులకే రావత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.



హారిక ఓటమి

అబుదాబి: భారత గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక అబుదాబి ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ టోర్నీ నాలుగో రౌండ్లో ఓటమి చవిచూసింది. రొమేనియా గ్రాండ్ మాస్టర్ బగ్దాన్ డేనియల్ డీక్ ఆమెపై విజయం సాధించాడు. ఇప్పటివరకు ఓటమి ఎరుగని హారిక అదే జోరును కొనసాగించలేకపోయింది. నల్లపావులతో హారిక ఆరంభంలో దూకుడుగా ఆడింది. మూడో ఎత్తులో డీక్ బంటును బలితీసుకుంది. కానీ 78 ఎత్తుల తర్వాత డీక్ గెలిచాడు. ''గేమ్ తర్వాత దశల్లో అనవసరమైన ఎత్తు వేశాను. దీంతో పరిస్థితి వికటించింది. ఆట చివర్లో కూడా ఖచ్చితమైన ఎత్తు వేయలేకపోయాను. ఆ పొరపాటు చేయకపోతే ఓటమి నుంచి బయటపడేదాన్ని'' అని హారిక చెప్పింది. ఈ ఓటమితో ఆమె సంయుక్తంగా మూడో స్థానానికి దిగజారింది. ఇప్పటివరకు ఆమె రెండు విజయాలు, ఓ డ్రా, ఓ ఓటమి తన ఖాతాలో వేసుకుంది. హారిక ఐదో రౌండ్లో ఈషా కరవాదెతో తలపడుతుంది.

బ్లిట్జ్ చెస్ .. 8వ స్థానంలో ఆనంద్

సెయింట్‌లూయిస్: బ్లిట్జ్ చెస్‌లోనూ విశ్వనాథన్ ఆనంద్ ప్రదర్శన పేలవంగా ఉంది. 9 రౌండ్ల అనంతరం ఆనంద్ ఏడు డ్రాలు, రెండు పరాజయాలతో సంయుక్తంగా 8వ స్థానంలో నిలిచాడు. 18 రౌండ్ల పోరులో ఆనంద్ ఇంతవరకు ఏడు పాయింట్లు మాత్రమే దక్కించుకోగలిగాడు.





కోహ్లీ.. అచ్చొచ్చిన కుర్చీ

దంబుల్లా: టీమ్‌ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లి.. వన్డేల్లో అరంగేట్రం చేసింది తొమ్మిదేళ్ల క్రితం సరిగా ఇదే రోజు. 2008 ఆగస్టు 18న. ఆ సంగతిని విరాట్ శుక్రవారం గుర్తు చేసుకున్నాడు. అపుడు దంబుల్లా మైదానంలో తాను కూర్చున్న కుర్చీలోనే శుక్రవారం కూర్చొని నాటి సంగతుల్ని కోహ్లి గుర్తుకు తెచ్చుకున్నాడు. ఆ ఫోటోను సోషల్ మీడియాలో పెట్టాడు. ఆ మ్యాచ్‌లో విరాట్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు.

వన్డేల్లో కోహ్లినే నెంబర్ వన్

భారత జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లి.. ఐసీసీ తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో నెంబర్‌వన్‌గా కొనసాగుతున్నాడు. ఐసీసీ శుక్రవాం ం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో అతను 873 పాయింట్లతో ఉన్నాడు. రానున్న ఐదు వన్డేల సిరీస్‌లో విరాట్.. ఆసీస్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌పై 12 పాయింట్ల ఆధిక్యాన్ని పెంచుకునే అవకాశం ఉంది. వార్నర్ రెండో స్థానంలో నిలిచాడు. తొలి 15 మందిలో ధోని (12), ధావన్ (13), రోహిత్ (14) కూడా ఉన్నారు. బౌలర్లలో మన ఆటగాళ్లెవరూ తొలి 10 ర్యాంకుల్లో చోటు చేసుకోలేదు. భువనేశ్వర్ 13వ స్థానంలో ఉన్నాడు. టాప్ 15లో ఉన్నది అతనొక్కడే.

భారత్ మూడులోనే: వన్డే జట్ల ర్యాంకింగ్స్‌లో భారత జట్టు 114 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. లంకపై 4-1తో గెలిస్తే టీమ్‌ఇండియా అదే స్థానంలో నిలుస్తుంది. 3-2తో గెలిచినా 113 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోతుంది. అన్నే పాయింట్లతో ఉన్న ఇంగ్లాండ్ మూడో ర్యాంకుకు ఎగబాకుతుంది.

ఊరిస్తోంది.. స్వర్ణం

సింధు, శ్రీకాంత్ పైనే ఆశలు

లండన్ ఒలింపిక్స్‌లో సైనా నెహ్వాల్ కాంస్యం.. రియో ఒలింపిక్స్‌లో సింధు రజతంతో సంచలనం.. ప్రపంచంలోనే మేటి క్రీడాకారులైన చైనా వారిపై వీరిద్దరి స్ఫూర్తిదాయక విజయాలు.. బ్యాడ్మింటన్‌కు దేశంలో విపరీతమైన క్రేజ్ తీసుకొచ్చాయి. ఇపుడు క్రికెట్ తర్వాత అంత ప్రాచుర్యం ఉన్న ఆటగా బ్యాడింటన్ రెండో స్థానంలో ఉంది. దీనికి తగినట్లు మన షట్లర్లు సూపర్ సిరీస్‌లలో సత్తాచాటి అనేక టైటిల్స్ సొంతం చేసుకుంటున్నారు. కానీ ప్రతిష్ఠాత్మక ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మాత్రం నాలుగు దశాబ్దాల తర్వాత కూడా పసిడి మనల్ని ఊరిస్తోంది. ఈసారి ఫేవరెట్లుగా బరిలోకి దిగుతున్న పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ భారత అభిమానుల కలల్ని సాకారం చేస్తారా?



21 నుంచి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్

న్యూఢిల్లీ: స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో ఈనెల 21న ఆరంభమయ్యే ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ నుంచి ఈ సారి రికార్డు స్థాయిలో 21మందితో కూడిన భారీ బృందం పాల్గొంటోంది. ఈ ఏడాది ఇప్పటికే పీవీ సింధు బృందం ఏడు వ్యక్తిగత టైటిల్స్ సాధించిన నేపథ్యంలో ఈ సారి ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మనవాళ్లు సత్తాచాటి పసిడిని తెస్తారని అంచనాలున్నాయి. రియో ఒలింపిక్స్‌లో తెలుగు తేజం పీవీ సింధు రజతం కైవసం చేసుకోవడంతో ఆ అంచనాలు ఇపుడు రెట్టింపయ్యాయి. దీనికితోడు కిదాంబి శ్రీకాంత్, సాయిప్రణీత్, అద్భుత విజయాలు వారిని .. ప్రత్యేకించి సింధు, శ్రీకాంత్‌లను హాట్ ఫేవరెట్లుగా మార్చేశాయి. ఈ సారి భారత్ ఇటు పురుష, అటు మహిళల విభాగంలో నాలుగు విభాగాల్లోనూ పోటీ పడుతోంది. ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న మన షట్లర్ల గురించి క్లుప్తంగా..

కిదాంబి శ్రీకాంత్

2014లో చైనా ఓపెన్ సూపర్ సిరీస్‌లో ఒలింపిక్ ఛాంపియన్ లిన్ డాన్‌ను ఓడించినప్పటి నుంచి శ్రీకాంత్.. భారత పురుషుల బ్యాడ్మింటన్‌కు ముఖచిత్రంగా అవతరించాడు. మరెవరూ అతని దరిదాపుకైనా రాలేదు. డాన్‌పై విజయం గాలివాటం కాదని ఒలింపిక్స్‌లో చాటాడు. క్వార్టర్స్‌లో డాన్ చేతిలో ఓడినా తన సత్తా ఏమిటో చెప్పాడు. ఈ ఏడాది అతను జపాన్‌కు చెందిన అగ్రశ్రేణి షట్లర్ కజుమశను ఓడించి ఇండోనేషియా సూపర్ సిరీస్ ప్రిమియర్‌ను గెలుచుకున్నాడు. ఈ ఘనత సాధించిన తొలి భారత షట్లర్ అయ్యాడు. తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్ సిరీస్‌ను కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. ఫైనల్లో చైనాషట్లర్ చెన్ లిన్ లాంగ్‌ను మట్టికరిపించాడు. ఈ ఏడాది 15వ ర్యాంకుకు చేరుకున్న శ్రీకాంత్ ప్రపంచ నెంబర్ 8గా చాంపియన్‌షిప్‌లోకి అడుగుపెడుతున్నాడు. ఆ స్థాయికి తగ్గట్లు ఆడాల్సిన ఒత్తిడి శ్రీకాంత్‌పై ఉంటుంది. ప్రపంచ నెంబర్ 8 శ్రీకాంత్ తన తొలి పోరులో రష్యా షట్లర్ సెర్గీ సిరాంట్‌ను ఢీకొంటాడు. తర్వాత రౌండ్లో లిన్ యు సీన్ లేదా లుకాస్ కోర్వీతో తలపడతాడు. ఫైనల్ చేరితే చిరకాల ప్రత్యర్థి సోన్ వాహోను ఎదుర్కొంటాడు.

బి సాయిప్రణీత్

శ్రీకాంత్‌తో కలిసి సాయిప్రణీత్ సింగపూర్ ఓపెన్ సూపర్ సిరీస్ ఫైనల్ చేరి చరిత్ర సృష్టించాడు. ఫైనల్లో శ్రీకాంత్‌ను ఓడించి తొలి సూపర్ సిరీస్ టైటిల్ వశం చేసుకున్నాడు. ఈ సిరీస్ తర్వాత ఆరు వారాలకు థాయ్‌లాండ్ ఓపెన్‌లో గెలిచి తొలి గ్రాండ్ ప్రి పసిడి దక్కించుకున్నాడు. ఫైనల్లో ఇండోనేషియా మేటి షట్లర్ క్రిస్టీ జోనాటన్‌ను ఓడించాడు. మూడు మాసాల క్రితం బీడబ్ల్యూఎఫ్ ర్యాంకింగ్స్‌లో 14 స్థానాలు ఎగబాకి 19 వ ర్యాంకును అందుకున్నాడు. ప్రణీత్ తన తొలి పోరులో వీన్ నాన్‌తో తలపడతాడు. మూడో రౌండ్లో ప్రపంచ నెంబర్ 6 చు తీన్ చెన్ ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ పోరు ప్రణీత్‌కు పరీక్ష అవుతుంది. ఫైనల్లో లాంగ్ అంగస్ లేదా విక్టర్ అక్సెల్‌సెన్‌తో తలపడొచ్చు.

అజయ్ జయరామ్

టైటిల్స్ వేటలో శ్రీకాంత్, ప్రణీత్‌ల కంటే వెనుక ఉన్నా అజయ్ జయరామ్ సంచలనాలకు మారుపేరుగా నిలిచాడు. మలేసియా ఓపెన్ సూపర్ సిరీస్‌లో డెన్మార్క్ ఏస్ షట్లర్ విక్టర్ అక్సెల్‌సెన్, ఆసియా బ్యాడ్మింటన్‌లో చైనాకు చెందిన టియాన్ హువీలపై సంచలన విజయాలు సాధించాడు. ఐతే సింగిల్స్ డ్రాలో జయరామ్‌కు కఠిన సవాలు ఎదురుకానుంది. ప్రపంచ నెంబర్ 5 చెంగ్ లాంగ్ (చైనా) ఉన్న పార్శ్వంలో అతనున్నాడు. జయరామ్ తన తొలి పోరులో లుక వ్రైబర్‌ను ఎదుర్కొంటాడు.

సమీర్ వర్మ

సమీర్ గత జనవరిలో సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్‌లో తొలి గ్రాండ్ ప్రి టైటిల్ గెలిచాడు. ఇండియా సూపర్ సిరీస్‌లో క్వార్టర్స్ చేరాడు. వర్మ తన తొలి పోరులో వెటరన్ పాబ్లో అబియన్ (స్పెయిన్) ను ఎదుర్కొంటాడు.



పీవీ సింధు

పీవీ సింధు 2013 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఏకైక పతకాన్ని గెలిచిపెట్టింది. మహిళల సింగిల్స్‌లో భారత షట్లర్ సాధించిన తొలి పతకమిది. మరుసటి ఏడాది కూడా ఆమె మరో కాంస్యం తెచ్చింది. ఐతే నాలుగేళ్లలో చాలా మార్పులు జరిగి రియో ఒలింపిక్స్‌లో రజతం వశం చేసుకొని సింధు చరిత్ర సృష్టించింది. సింధు ఈ ఏడాదిని సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ సిరీస్‌లో మరిస్కా (ఇండోనేషియా)పై గెలుపుతో ఆరంభించింది. ఏప్రిల్‌లో ఒలింపిక్ చాంప్ కరోలినా మారిన్‌ను తొలిసారి ఇండియా ఓపెన్ సూపర్ సిరీస్‌లో మట్టికరిపించింది. దీంతో సింధు రెండో ర్యాంకును అందుకుంది. టోర్నీలో భారత్ తరఫున అత్యుత్తమ సీడింగ్‌తో పాటు ప్రపంచ నెంబర్ 5 సింధుపై అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. ప్రస్తుత ఫామ్ దృష్ట్యా ఆమెకు స్వర్ణం తేవడం అసాధ్యం కాబోదు.

నాలుగో సీడ్ సింధు రెండో రౌండ్లో కొరియాకు చెందిన కిమ్ హో మిన్‌ను లేదా ఈజిప్ట్‌షట్లర్ హడియా హోస్నీని ఎదుర్కొంటుంది. క్వార్టర్స్‌లో ఆమెకు కఠిన సవాలు ఎదురవుతుంది. చైనా ఐదో సీడ్ సున్ యుతో తలపడాల్సివుంటుంది.

సైనా నెహ్వాల్

భారత బ్యాడ్మింటన్ సూపర్‌స్టార్ సైనా నెహ్వాల్ ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పెను సవాలు కానుంది. రెండేళ్ల క్రితం ఇక్కడ రజతం గెలిచిన సైనా తర్వాత కాలంలో ఫామ్ లేమితో తంటాలు పడుతోంది. మోకాలి గాయం కారణంగా ఒలింపిక్స్‌లో మధ్యలోనే వైదొలగింది. ఐతే ఆమె జనవరిలో మలేసియా మాస్టర్స్ గెలిచింది.

తొలి రౌండ్లో సింధు మాదిరిగా బై లభించిన సైనా.. రెండో రౌండ్లో రెండో సీడ్ జ హ్యాన్ సంగ్ (కొరియా)ను ఎదుర్కొంటుంది. ఆమెపై సైనా రికార్డు ఏమంత గొప్పగా లేదు. జూన్‌లో ఆస్ట్రేలియా ఓపెన్‌లో సంగ్‌పై గెలిచిన సైనాకు క్వార్టర్స్‌లో చైనాకు చెందిన హి బింగ్జియో ఎదురవుతుంది.

వాళ్లిద్దరికి ఇంకా ఛాన్సుంది



చెన్నై: లంకతో వన్డే సిరీస్‌కు భారత జట్టులోకి వెటరన్ యువరాజ్ సింగ్, సురేశ్ రైనాలను ఎంపిక చేయకపోవడానికి 'యో-యో' ఫిట్‌నెస్ పరీక్షలో విఫలం కావడం కారణం కాదంట. ఈ విషయాన్ని సెలెక్షన్ కమిటీకి సన్నిహితంగా ఉండే వర్గాలు తెలిపాయి. ''ఆ వార్తలు పూర్తిగా తప్పు'' అని ఆయన చెప్పారు. యువీని తప్పించలేదని, విశ్రాంతినిచ్చామని చీఫ్ సెలెక్టర్ ప్రసాద్ చెప్పిన సంగతిని ఆయన ఉటంకించారు.

'యో-యో' పరీక్షఫలితాలను ఆధారం చేసుకొని ఏ ఆటగాడినీ జట్టు నుంచి బీసీసీఐ తప్పించబోదని జట్టు మాజీ ట్రెయినర్ రంజీ శ్రీనివాసన్ చెప్పాడు. ''యో-యో పరీక్ష ఆటగాడి ఏరొబిక్ ఫిట్‌నెస్‌ను అంచనా వేయడానికి మాత్రమే ఉద్దేశించింది. ఈ పరీక్ష ఆధారంగా బీసీసీఐ ఆటగాళ్లను తప్పించదు'' అన్నాడు.



కుక్ డబుల్ సెంచరీ

ఇంగ్లాండ్ 514/8 డిక్లేర్డ్

బర్మింగ్‌హామ్: అలిస్టర్ కుక్ (243, 407 బంతుల్లో, 33 ఫోర్లు) డబుల్ సెంచరీ సాధించడంతో విండీస్‌తో జరుగుతున్న తొలి డేనైట్ టెస్టులో ఇంగ్లాండ్ శుక్రవారం రెండోరోజు 514/8 భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. గురువారం ఆట ఆఖరుకు సెంచరీతో నిలిచిన కుక్ (153) రెండో రోజు డబుల్ సెంచరీ సాధించి జట్టు స్కోరు 514 పరుగుల వద్ద 8వ వికెట్‌గా వెనుదిరిగాడు. దాంతో అదే స్కోరు వద్ద కెప్టెన్ రూట్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు. రూట్ (136) కూడా తొలిరోజు సెంచరీ సాధించాడు. విండీస్ బౌలర్లలో చేజ్ 113 పరుగులిచ్చి 4 వికెట్లు తీశాడు. కడపటి వార్తలందేసరికి విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోయి 14 పరుగులు చేసింది.

కుంబ్లే కఠినంగా లేడు: సాహా

కోల్‌కత: మాజీ కోచ్ అనిల్ కుంబ్లే కఠినంగా వ్యవహరించడం తాను ఎన్నడూ చూడలేదని భారత జట్టు వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహా అన్నాడు. ఐతే ప్రస్తుత కోచ్ ఎపుడూ ప్రత్యర్థిని చిత్తు చేయాలని ప్రోత్సహిస్తాడని చెప్పాడు. ''కుంబ్లే కఠినంగా వ్యవహరించినట్లు నాకు అనిపించలేదు. కోచ్‌గా ఆయనకు కొన్ని విషయాల్లో కఠినంగా ఉండక తప్పేదికాదు. దాన్ని కొందరు కఠినం అనుకొని ఉంటారు. కొందరు భావించివుండకపోవచ్చు. కానీ నేను మాత్రం అనిల్ కఠినంగా ఉండేవాడని అనుకోలేద'' అని శుక్రవారం లంక నుంచి తిరిగి వచ్చాక ఇక్కడ చెప్పాడు. ఇద్దరు కోచ్‌లలో తేడా గురించి వివరిస్తూ.. ''అనిల్ ఎప్పుడూ 400, 500, 600 స్కోర్లు చేసి, తర్వాత ప్రత్యర్థిని 150-200కే ఔట్ చేయాలని చెప్పేవాడు. కానీ అది అన్నిసార్లు సాధ్యం కాదు. రవి ప్రత్యర్థిని చిత్తు చేయాలంటాడు. ఇదే వారిద్దరి మధ్య తేడా. వారిద్దరూ ఎపుడూ ఆశావహ దృక్పథంతోనే ఉంటారు'' అని సాహా వివరించాడు.





యోధా, యూ ముంబా మ్యాచ్ దృశ్యం

యోధాపై ముంబా గెలుపు

- **పాంథర్స్ చేతిలో ఓడిన బుల్స్**

లక్నో: ప్రొ కబడ్డీ లీగ్ అంతర్ జోనల్ పోరులో యూపీ యోధాపై యూ ముంబా గెలిచింది. శుక్రవారం ఇక్కడ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన పోరులో ముంబా 37-34 తేడాతో విజయం సాధించింది. ముంబా తరఫున షబీర్ బాపు 13 పాయింట్లు స్కోరు చేశాడు. ఐతే యూపీ తరఫున రిశాంక్ దేవదిగ 14 పాయింట్లు, అనూప్ కుమార్ 8 పాయింట్లు స్కోరు చేసినప్పటికీ జట్టు విజయం సాధించలేకపోయింది.

మరో మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ 30-28 తేడాతో బెంగళూరు బుల్స్‌పై గెలిచింది.

స్టార్క్ లేకుండానే భారత్‌కు ఆసీస్

- **జట్టును ప్రకటించిన సీఏ**



ఫాల్క్‌నర్

మెల్‌బోర్న్: ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ లేకుండానే స్టీవెన్ స్మిత్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు భారత్ రానుంది. ఆ జట్టు భారత పర్యటనలో సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 13వరకు పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ ఆడుతుంది. కుడి పాదం గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోని స్టార్క్‌ను ఆసీస్ సెలెక్టర్లు పక్కన పెట్టారు. ఆల్‌రౌండర్లు ఫాల్క్‌నర్, క్రిస్టియన్ తిరిగి జట్టులోకి వచ్చారు. కొత్తవాడైన హిల్టన్‌ను వన్డేల కోసం తీసుకున్నారు. టీ20ల్లో మాథ్యూవేడ్‌కు బదులు టిమ్ పైనెను వికెట్ కీపర్‌గా ఎంపిక చేశారు.

వన్డే జట్టు: స్టీవెన్ స్మిత్ (కెప్టెన్), డేవిడ్ వార్నర్, ఆస్టన్ అగర్, హిల్టన్ కార్ట్‌రైట్, నాథన్ కౌల్టర్ నీల్, పాట్రిక్ కమిన్స్, జేమ్స్ ఫాల్క్‌నర్, ఆరోన్ ఫించ్, జోస్ హాజెల్‌వుడ్, ట్రావిస్ హెడ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టోనిస్, మాథ్యూవేడ్ (కీపర్), ఆడమ్ జంపా.

టీ20 జట్టు: స్టీవెన్ స్మిత్ (కెప్టెన్), వార్నర్ (వైస్‌కెప్టెన్), జాసన్ బెహ్రెన్‌డ్రాఫ్, డాన్ క్రిస్టియన్, నాథన్ కౌల్టర్ నీల్, పాట్రిక్ కమిన్స్, ఆరోన్ ఫించ్, ట్రావిస్ హెడ్, మోసెస్ హెన్రిక్స్, మాక్స్‌వెల్, టిమ్ పైనె (కీపర్) కేన్ రిచర్డ్‌సన్, ఆడమ్ జంపా.



లంకతో ఆదివారం వన్డే సిరీస్ ఆరంభం కానున్న నేపథ్యంలో భారత జట్టు శుక్రవారం దంబుల్లాలో ప్రాక్టీసు చేసింది. ప్రాక్టీసు అనంతరం కోహ్లి సేన ఫిట్‌నెస్ కసరత్తులు కూడా చేసింది.

Printed & Published by **MOOTHA GOUTAM** on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.

కెమేరాతో క్లిక్ మనిపించగానే.... దృశ్యాన్ని ఫొటో భలే బంధిస్తుంది. ఆ రూపాన్ని ఉన్నది ఉన్నట్లుగా ఇట్టే ఒడిసి పట్టుకుంటుంది. కెమేరా బంధించిన చిత్రం... ఆహ్లాదానిచ్చేదైనా, అమృతాన్ని కురిపించేదైనా, విషయాన్ని చెప్పేదైనా, విషాన్ని కక్కేదైనా .... ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా...ఉన్నది ఉన్నట్లుగా చూపించడం మాత్రమే ఫొటోకు తెలిసిన విద్య. ప్రపంచ న్యాయశాస్త్రానికి ఫొటోను మించిన సాక్షి ఎవరుంటారు చెప్పండి. అందుకే కాబోలు తనకంటూ చరిత్రలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవమనే పేజీని దక్కించుకుంది. ఎంతమందికి వస్తుంది చెప్పండి ఈ అదృష్టం. ప్రపంచ వాస్తవ దృశ్యాలను ,కదిలించే కొన్ని సంఘటనలను... వీలైనంత ఎక్కువమందికి తెలియజేసి.... జరిగిన విషయం ఇదీ అని చెప్పడానికి... కెమేరా సంధించిన ఫొటోవెపన్ ను మించిన ఆయుధం మార్కెట్లో మరొకటి లేదు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా యావత్ ప్రపంచాన్ని కదిలించిన కొందరి ఫొటోగ్రాఫర్లు క్యాప్చర్ చేసిన కదిలించే దృశ్యాలు మీకోసం.



ఒక్క ఫొటో

ప్రపంచానికి కుదుపు




* 1830లోనే ప్రపంచానికి ఫొటోగ్రఫీ పరిచయం
* ఫ్రెంచ్ కళాకారుడు లూయిస్ ఫొటోగ్రఫీకి ఆద్యుడు
* ఎన్నో భావాలను ఒక్క చిత్రంతో తెలిపే ఫొటోగ్రఫీ
* 1857వరకు ఇండియాలోకి అడుగుపెట్టని ఫొటోగ్రఫీ
* లాలా దీన్‌దయాళ్ ద్వారా భారత్‌లోకి ఫొటోగ్రఫీ
* యుద్ధ వాతావరణాలను కళ్లకు కట్టిన అదుతే చిత్రాలు
* మారణ హోమాలపై ప్రపంచాన్ని కదిలించిన ఫొటోలు
* ప్రపంచ శాంతికి బీజం వేసిన పలు అపురూప ఫొటోలు
* చెగువేరాను ఒడిసిపట్టిన ఫొటోగ్రాపర్ అల్బెర్టో కోరాస్
* యూరప్ గేట్లు తెరిపించిన.. బాలుడి మృతదేహం ఫొటో
* ఆ ఒక్కపిక్... సైగాన్ ఎక్సిక్యూషన్‌ను కడిగిపారేసింది

కరిగేకాలంలో పరిగెత్తే జీవనయానాన్ని వెనుదిరిగి చూసుకోవడానికి మిగిలే తీపి గుర్తులు ఏమైనా ఉన్నాయా అంటే..అవి కచ్చితంగా.... ఈ ఫొటోలే. ఒక ఫొటో వెయ్యి భావాలను పలికిస్తుందని ఏదో సరదాకు చెప్పలేదు. మనం చూడని ఎన్నెన్నో వర్ణాలను అది మన కళ్లకు చూపిస్తుంది. 1830లో ఫ్రెంచ్ కళాకారుడు,రసాయన శాస్త్రవేత్త లూయిస్ జాక్వెస్ మాండే ఫొటోగ్రఫీని ప్రపంచానికి పరిచయం చేశాడు. రెండు గ్రీకు పదాల కలయికే ఫొటోగ్రఫీ. ఫొటో అంటే చిత్రం. గ్రఫీ అంటే గీయడం. ఫొటోగ్రఫీ అంటే కాంతితో చిత్రాన్ని గీయడమని అర్థం. 18వ శతాబ్దంలో నలుపు,తెలుపులతో మొదలైన ఫొటోగ్రఫీ ..ఆతరువాత కాలంలో రంగులు అద్దుకుని కలర్ ఫుల్ గా తయారైంది.

సరికొత్త పుంతలు తొక్కింది. ఇక ఆ తరువాత ఫొటో ఎంతటి శక్తివంతమైనదో తెలియజేయడానికి ప్రతి ఏడాది వచ్చే ఆగస్ట్ 19ని ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా జరపడం మొదలుపెట్టారు..

ఫ్లవర్ పవర్ మూమెంట్


వియత్నాంపై అమెరికా చేస్తోన్న వార్‌కు వ్యతిరేకంగా అమెరికాలోని పెంటగాన్ వద్ద సైనికులకు... మీరు పట్టుకోవల్సింది గన్‌లు కాదు పూలు అంటూ ఓ మహిళ వినూత్న నిరసన తెలిపింది. ఈ సాహసోపేత దృశ్యాన్ని ఫొటోగ్రాఫర్ మార్క్ తీశాడు. ఈ చిత్రం తర్వాత రోజుల్లో ఫ్లవర్ పవర్ మూమెంట్‌కు చిహ్నంగా మారిపోయింది.



గేట్లు తీయించిన ఫొటో



టర్కీ సముద్ర తీరానికి కొట్టుకొచ్చిన అయిలన్ కుర్దీ అనే మూడేళ్ల శరణార్థ బాలుడు చిత్రమిది. యుద్ధంతో అతలాకుతలమైన సిరియా నుంచి యూరప్ కు వలస వెళ్లడానికి ప్రయత్నిస్తూ అయిలన్ కుటుంబం సముద్రంలో జలసమాధి అయింది. సిరియా కుర్దిష్ ల కష్టాలను కళ్లకు కట్టినట్లు చూపించిందీ చిత్రం. కొన్ని కోట్ల హృదయాలను కరిగించిన ఈ ఫొటో చూశాక ... కుర్దిష్ శరణార్థులు తమదేశంలోకి రావడానికి యూరోపియన్ దేశాలు తమ సరిహద్దు గేట్లను తెరిచాయి. నీలోఫర్ డెమిర్ అనే పాత్రికేయురాలు ఈ ఫొటో తీసింది.



సైగాన్ ఎక్సిక్యూషన్

సౌత్ వియత్నాం, 1968లో సైనికులు మానవత్వం మరిచి సామాన్యులను కాల్చి చంపిన దృశ్యం. జనరల్ గుయన్ గోక్ లోన్.. యంగ్ వియత్ కాంగ్ ఫైటర్ ను నిర్దాక్షిణ్యంగా నడిరోడ్డుపై కాల్చిపారేశాడు. ఎడిల్ ఆడమ్స్ ఈ అపురూప చిత్రాన్ని తీశాడు.

భోపాల్ గ్యాస్ పాపం...

భోపాల్ గ్యాస్ ప్రమాదం ప్రపంచంలోనే అతిపెద్ద పారిశ్రామిక దుర్ఘటన. యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ ఫ్యాక్టరీనుంచి మిథైల్ ఐసోసైనేట్ అనే విషవాయువు లీకవ్వడంతో సుమారు 15వేల మంది చనిపోయారు. ఐదు లక్షలమంది తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ఈ ఘటనలో చనిపోయిన తన కొడుకు దేహాన్ని తండ్రి పూడ్చిపెడుతోన్న దృశ్యం. ఆ దుర్ఘటనకు సజీవ సాక్ష్యంగా నిలిచిన చిత్రమిది.



మాతృమూర్తి



కడుపేదరికం అనుభవిస్తూ ప్రాణాలు పోయేలా ఉన్నటువంటి... నైజీరియన్ బాయ్ హోప్ పరిస్థితి చూసి జనవరి 30,2016లో ఎన్జీవో అంజా రింగ్రెన్ లవన్ తన అక్కున చేర్చుకుంది. సరిగ్గా ఏడాది తరువాత హోప్ కోలుకోని అంజా రింగ్రెన్ సాయంతో స్కూలు చదువుకు వెళ్తున్నాడు.


సూడాన్ కరువు కోరలు

తినడానికి తిండిలేక బక్కచిక్కి ... ఎముకల గూడుతో తలనేలపైకి వంచిన చిన్నారి ఒకవైపు... ఈ చిన్నారి ఎప్పుడు చనిపోతుందా.... ఎప్పుడు విందు ఆరగిద్దామా అంటూ రాబందు ఎదురుచూపులు మరోవైపు. 1993 నాటి సూడాన్ కరువు పరిస్థితులను కెవిన్ కార్టర్ తన కెమేరాతో బంధించి ప్రపంచానికి చూపించాడు. ఈ ఫొటోకు అతనికి పులిట్జర్ అవార్డ్ వచ్చింది. సూడాన్‌లో కరవు పరిస్థితులను ప్రత్యక్షంగా చూసి డిప్రెషన్ లోకి వెళ్లిన తరువాత కెవిన్..ఆ తర్వాత కొంతకాలానికి ఆత్మహత్య చేసుకున్నాడు.




అబూ గరీబ్ జైలు

ఇరాక్ యుద్ధంలో అబూ గరీబ్ జైలులో అమెరికన్ సేనలు ఖైదీలపై సాగించిన హింసలను ఈ పిక్ కళ్లకు కట్టినట్లు చూపించింది. అమెరికన్ సేనల అరాచకాలకు పరాకాష్టగా ఈ ఫొటో చరిత్రలో నిలిచిపోయింది.




విజే డే

అమెరికన్ సైనికుడు జపాన్ పై సాధించిన విక్టరీ సందర్భంలో టైమ్ స్క్వేర్ వద్ద... తన భార్యను మనసారా ముద్దాడిన అపురూప చిత్రం. ఈ పిక్‌ను ఫొటోగ్రాఫర్ రిచా లామ్ తీశాడు.




చెక్కు చెదరని చెగువేరా



విప్లవాల గొంతు లేచేవేళ... ప్రపంచ యువతకు ముందుగా గుర్తొచ్చే పేరు... చెగువేరా. టీషర్ట్‌లు,పోస్టర్లు, క్యాప్ లు ,కార్డులతో పాటు ఎన్నో రకాల వస్తువులపై అతని ఒకే ఒక చిత్రం కనిపిస్తుంది. చెగువేరాకు సంబంధించిన చిత్రాలు ఎన్నో ఉన్నప్పటికీ... అల్బెర్టో కోర్డాస్ అనే ఫొటోగ్రాపర్ 1960 మార్చి 5న తీసిన ఈ ఒక్క చిత్రమే చెగువేరాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా చేసింది. అతనికి అభిమానులను మరింత ఎక్కువ తెచ్చిపెట్టింది.


మోనాలిసా ఆఫ్ ఆప్ఘన్

అందమైన నీలికళ్లు, ఆ కళ్లలో అంతులేని కోపం ..12ఏళ్ల వయస్సులో 1984లో తీసిన షరబత్ గులా..ఫొటో ఇది.1985లో నేషనల్ జియోగ్రాఫిక్ మేగజైన్ ఈ చిత్రాన్ని కవర్ పేజ్ ప్రచురించింది ఆఫ్ఘానిస్థాన్ వలసలకు ఈ బాలిక ఫొటో సజీవ సాక్ష్యం. ఈ ఒక్క ఫొటోతో గులా.... మోనాలిసా ఆఫ్ ఆఫ్ఘన్ గా పేరు తెచ్చుకుంది. బాలికల శరణార్థుల శిబిరంలో తలదాచుకున్న గులాను అమెరికన్ ఫొటోగ్రాఫర్ స్టీవ్ మెక్ కర్రీ తన కెమేరాలో ఇలా బంధించాడు.



దారుణానికి పరాకాష్ట

అమెరికా,వియత్నాం వార్ టైమ్లో నాపాం బాంబు దాడిలో శరీరం కాలిపోవడంతో...ఆ బాధకు తాళలేక నగ్నంగా పరిగెడుతోన్న వియత్నాం బాలిక.... పాన్ ది కిమ్ ఫుట్. ఈ దారుణ దృశ్యాన్ని... ఫొటోగ్రాఫర్ నిక్ తన కెమేరాలో బంధించాడు. ఆ బాలిక పడుతోన్న బాధను చూడలేక ఆమెకు తన కోటును కప్పి హాస్పిటల్ లో జాయిన్ చేశాడు. మీకు తెలుసో లేదో అమెరికా వియత్నాం యుద్ధం విరమించడానికి నిక్ తీసిన ఈ ఫొటో కూడా ఓ కారణంగా నిలిచింది.




ఫొటో అద్భుతంగా రావడమనేది తీసేవారి బట్టి ఉంటుంది. అపురూప చిత్రాన్ని ఒడిసి పట్టుకోవాలంటే ఫొటోగ్రాఫర్‌కు ఎంతో ఓర్పు,నేర్పు కావాలి. బయట అందంగా ఉన్నవారు ఫొటో తీస్తే మరింత భాగా కనిపిస్తారని చెప్పడానికి లేదు. మనల్ని మన కళ్లు మోసం చేసినా.... ఫొటో మోసం చేయదు. మన కంటికి గ్లామర్ గా కనిపించనిది కూడా... కెమేరా కంటికి అధ్భుతంగా కనిపించవచ్చు. కాకపోతే ఇక్కడ ఫైనల్ అవుట్ పుట్ అనేది ఫొటోగ్రాఫర్‌లో దాగిన క్రియేటివిటీ పైనే ఆదారపడి ఉంటుంది.

స్టిల్స్ రాజు, సినీ పరిశ్రమ



ఫొటోగ్రాఫర్... తన కెరియర్‌ను ఇట్స్ మై లైఫ్ అనుకుంటాడు. అబ్జర్వేషన్ చేసే శక్తి అతనిలో ఎంత ఎక్కువగా ఉంటే అతను అంత గొప్పగా క్రియేటివ్ ఫొటోలను తీయగలడు. బై నేచర్ బాడీలో గ్రహించే నాలెడ్జ్ ఎక్కువగా ఉండాలి. థింగ్స్ ను ఈజీగా అర్థం చేసుకోగలగాలి. పక్షి కొమ్మపై ఉండగా ఎవరైనా ఫొటో తీస్తారు. ఆ కొమ్మపై నుంచి అది ఎంత స్పీడ్ గా ఎగెరగలదో ముందుగానే గ్రహించి... దానికి తగ్గట్లుగా షట్టర్ స్పీడ్ ముందే సెట్ చేసుకున్నవాడే అసలైన ఫొటోగ్రాఫర్.

పోత్రియా వెంకీ ,ఫొటోగ్రాఫర్



ఫొటోగ్రఫీ మన ఫీలింగ్స్ తెలియజేసే సాధనం. మనం తీసిన ఫొటో పదికాలాలపాటు పదిలంగా భద్రపర్చుకోవచ్చు. ఈ ప్రపంచంలో ప్రతీ ఒక్కరూ గతాన్ని మర్చిపోతుంటారు. కానీ ఫొటో మాత్రం మన అనుభవాలు, అనుభూతులను గుర్తుచేస్తూనే ఉంటుంది.

రాకేశ్ సోని , సెలబ్రిటీ ఫొటోగ్రాఫర్



కరిగేకాలంలో చెదరని మధుర స్మృతులకు ప్రతిబింబాలు ఈ ఫొటోలు . జ్ఞాపకాలను మళ్లీ మళ్లీ తనివితీరా వీక్షించుకునే అవకాశాన్ని ఇచ్చిన తీపిగుర్తులు. ఒక్క చిత్రం ప్రపంచ స్థితిగతులనే మార్చేస్తుందనడానికి ఎన్నో ఉదాహరణలు. అప్పటి పరిస్థితులను ఇప్పటికీ ఎప్పటికీ మరిచిపోని విధంగా... ఫొటో మన జ్ఞాపకాలను పదికాలాలపాటు పదిల పరుస్తుంది. విషాద సంఘటనలే కాదు.. ఆహ్లాదకరమైన దృశ్యాలను మనోరంజకంగా మురిపిస్తుంది... మనోనేత్రాలను మైమరపిస్తుంది. నేటికాలంలో ఫొటో కొత్త పుంతలు తొక్కినప్పటికీ ఆ నాటి ఫొటోలోని జీవం నేటి ఫొటోల్లో అంతగా మనకు కనిపించదు.


- సూర్యమ్ కలిదిండి

చింతన

ధర్మం-మర్మం

పంచభూతాల గుణాలు ఏమిటి?


పంచభూతాలలో ప్రతి భూతం తన గుణమే కాక తన పుట్టుకకు కారణమైన భూత గుణాన్ని కూడా తీసుకొంటుంది. అనగా ఆకాశం గుణం శబ్దం, వాయువు గుణం స్పర్శ, వాయువుకు కారణమైన ఆకాశ గుణం శబ్దం కూడా వాయువుకు ఉంటుంది. అనగా వాయువునకు శబ్ద, స్పర్శ గుణాలు ఉంటాయి. ఇక అగ్ని గుణం రూపం. అగ్ని కంటే ముందున్న వాయుఆకాశ గుణాలు కూడా అగ్నికి ఉంటాయి. అనగా అగ్నికి శబ్ద, స్పర్శ, రూపం గుణాలుగా ఉంటాయి. ఇక జల గుణం రసం. రసముతో పాటు తన కంటే ముందు భూతాలైన ఆకాశ, వాయువు, అగ్ని గుణము లైన శబ్ద స్పర్శ, రూపము ఉంటాయి. ఇక భూమి గుణము గంధము. గంధముతో పాటు తన ముందు భూతాలైన ఆకాశ, వాయువు, అగ్ని, జలము గుణములు కూడా భూమికి ఉంటాయి. అనగా భూమికి శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు గుణములు. ఆకాశం - శబ్దం, వాయువు - స్పర్శ, అగ్ని - రూపం, జలం - రసం, భూమి - గంధం.



- డా॥ కందాడై రామానుజాచార్య

శ్రీ రమణాశ్రమ లేఖలు, స్మృతులు

సుజ్ఞాని ఎప్పుడూ పరమానంద భోగే



శ్రీ రమణాశ్రమం

వి: జగదీశ్వరునకు సాటివాడైనా తాను బ్రహ్మమను అనుసంధానము ప్రతిదినమును చేయకుండిన యెడల అజ్ఞానియై పోవుటకు అభ్యంతర మేదియు లేదు. దేహాదులు నేనను అహంత సులభముగ పోనే పోదు.

జ్ఞా: దీపము చేతబట్టి 'చీకటీ! ఉండు'మంటే ఉంటుందా? అలాగే దేహాదులు నేనను అజ్ఞానమును ఎదిరించి బ్రహ్మమే తానని తెలిసిన పిదప 'అజ్ఞానమా!ఉండు'మంటే ఉంటుందా ? పిల్లిని ప్రక్కనుంచుకొని 'చిలుకా! పలుకు' అంటే పలుకుతుందా? అట్లే జీవేశ్వర జగదాదులు అసత్యమని తెలిసిన పిమ్మట 'ఓ మాయా! రా', అంటే వస్తుందా ? తాను నపుంసకుడని తెలిసినవాడు స్త్రీ ఎదుట నేను పురుషుడనని చెప్ప సిగ్గుపడే పేడివలె బ్రహ్మ సత్యమని, మాయ అసత్యమని, బ్రహ్మము నిర్వికల్పమని, మాయ సంకల్ప వికల్పమని, తానే బ్రహ్మమని, బ్రహ్మమే తానని, సద్గురునాథుని సన్నిధానమున నిస్సందేహముగ నెటిగిన వానికి సంకల్పమేది, వికల్పమేది; బంధమేది, మోక్షమేది, జననమేది, మరణమేది, నగరమేది, విపినమేది, దానమేది, తపమేది, సన్న్యాసమేది, సంసారమేది అని చచ్చిన గొఱ్ఱె కన్నువలె జగమందున్న వాని యెదుట మాయ యొక్క సామర్థ్యము అణుమాత్రమైన ఫలిస్తుందా? బాగా యోచించి చూడండి. అని ఈ విధంగా జ్ఞానేశ్వరులు పలుకగా విఠోబా సంతసించి వారితో పట్టణానికెళ్లాడు. అక్కడ రాజుచే పూజింపబడి సుఖంగా ఉన్నాడు.

"కర్తు రాజ్ఞయా ప్రాప్యతే ఫలం"

11.8.46

దాదాపు పది నెలల క్రితం, కృష్ణభిక్షువు "తన ఆస్తి అన్నదమ్ములకు వ్రాసి ఇచ్చి సన్యసించి, దేశాటన చేస్తే శాంతి కలుగునా అని యోచిస్తున్నాను. భగవదాజ్ఞా ఎట్లా వుందో"నని నాకొక జాబు వ్రాశారు. భగవాన్‌తో మనవి చేశాను. భగవాన్ చకితులై, "ఆ, అట్లనా? అంతా తీర్మానం చేసేశారా?"అని రవంత నిదానించి, "వారి వారి కర్మానుసారం నడుస్తుంది "అన్నారు మళ్లీ.

ఇదయ్యా సమాచారమని వారికి వ్రాస్తే "కర్తు రాజ్ఞయా ప్రాప్యతే ఫలం" అన్నారు గదా? ఆ కర్తయేమైనా డిప్పుడు? అని మళ్లీ జాబు. ఈసారి భగవాన్‌తో మనవి చేయటానికి సంకోచించి ఏం వ్రాద్దామా అని యోచిస్తుంటే, మర్నాడే ఒక భక్తుడు "కర్తు రాజ్ఞయా ప్రాప్యతే ఫలం అన్నారే ఆ కర్త యెవరు?" అని భగవంతులను ప్రశ్నించాడు. "కర్త ఈశ్వరుఁడు. వారివారి కర్మానుసారం ఫలములనిచ్చేవాడు. అనగా సగుణబ్రహ్మమన్నమాట. అసలు బ్రహ్మము నిర్గుణం, అచలం, సగుణ బ్రహ్మమునకే ఈశ్వరుడని పేరు. ఈతడు వారి వారి కర్మానుసారం ఫలాలిస్తాడు. ఒక ఏజంటన్న మాట. పనిని బట్టి బత్తెములిస్తాడు. అంతే, ఆ ఈశ్వర శక్తి లేనిదే ఈ కర్మ నడవదు. అందుకే 'కర్మతజ్జడం' అంటారు పెద్దలు. ఇదే తాత్పర్యం" అన్నారు భగవాన్. వారి ప్రశ్నకింతకంటె జవాబేముంది? అదే కృష్ణభిక్షువునకు వ్రాశాను. విక్రమార్కుడు పాదరక్షల ప్రభావం వల్ల బ్రహ్మలోకానికి వెడితే బ్రహ్మదేవుడు సంతసించి వరం కోరుకోమన్నాడట. "అయ్యా, మీరు సృష్టించేటప్పుడు వారి వారి కర్మానుసారం ఫలితాలన్నీ నుదుట వ్రాస్తారనీ, ఆ వ్రాత తప్పదనీ, శాస్త్రాలు ఘోషిస్తున్నవే. ఇప్పుడు నాకు వరాలిస్తానంటారు. నుదుటి వ్రాత చెరిపి మళ్లీ వ్రాస్తారా? లేక పైపైన దిద్దుతారా? ఏమిటి కథ" అన్నాడట విక్రమార్కుడు. బ్రహ్మ అతని వివేకానికి సంతసించి చిరునవ్వుతో "ఏమీలేదోయ్. వాళ్ల వాళ్ల కర్మానుసారం ఏది ప్రాప్తమో అదే వాగ్రూపంగా వస్తుంది. ఆహా ఇచ్చామంటాము. అంతే, కొత్తగా ఇచ్చేదేమీ లేదు. ఇది గ్రహించలేక వరములకై తపస్సు చేస్తారు. నీవు వివేకివి గనుక మర్మం కనుక్కున్నావు. చాలా సంతసం కలిగింది" అని చెప్పి బ్రహ్మాస్త్రం బహుమతిగా ఇచ్చి పంపాడట. చిన్నప్పుడెప్పుడో చదివానిది. భాగవతం దశమస్కంధంలో ఇంద్రపరమైన యాగం మానిపించే నిమిత్తం నందుడికి కృష్ణుడు బోధించిన పద్యాలూ ఇందుకు సరిగా ఉన్నాయి చూడు.

కం. "కర్మమునఁ బుట్టు జంతువు,
కర్మమున వృద్ధిఁబొందు, గర్మమునఁజెడున్
కర్మమె జనులకు దేవత
కర్మమె సుఖదుఃఖములకుఁ గారణ మధిపా॥
కం. కర్మములకుఁ దగు ఫలములు
గర్ములకు నిడంగ రాజుగాని సదా ని
ష్కర్ముఁడగు నీశ్వరుండును
గర్మవిహీనునకు రాజుగాదు మహాత్మా॥".

- సూరినాగమ్మ

శ్రీ రమణాశ్రమము, తిరువణ్ణామలై వారి సౌజన్యంతో

Facebook page https://www.facebook.com/ Sri Ramana Telugu
website http://www.sriramanamaharshi.org/ tel/

సఫలతకు దైవానుగ్రహం అవసరమే!

ప్రయత్నానికి దైవానుగ్రహం తోడైతే సఫలత లభిస్తుంది. దైవం మీద భారం పెట్టి కూర్చోవడం మూర్ఖత్వం. తనను పుట్టించిన దేవుడు నా భోజనం సిద్ధం చేయడా అని సింహం కదలకుండా గుహలో కూర్చుంటే ఏ మృగం తనను తినమని సింహంవద్దకు వెళ్లదు. సింహం వేటాడితేనే దానికి ఆహారం దొరుకు తుంది.



"దైవానుగ్రహం ఉన్నట్లయితే ఆ పని దానంతటదే సఫలమవుతుందని ప్రయత్నించకుండా కూర్చున్నవాడు అధముడు. అలాంటివాడు ఎప్పటికీ పురోగమించడు"అని యోగవాశిష్ఠంలో చెప్పబడింది. "పట్టుదలతో ప్రయత్నించే ధీరులూ, ఉత్సాహవంతులు, సహనశీలురు, సమర్థవంతులు అయిన వారిని అదృష్టం వెతుక్కుంటూ వస్తుంది"అని అన్నారు స్వామి వివేకానంద. అలా పరిస్థితులు అనుకూలంగా మారడాన్నే అదృష్టం లేదా భగవంతుని దయ అంటాము. ఈ రెండూ ఒకటేనా లేక భిన్నమైనవా? ప్రయత్నం చేస్తేనే సఫలత సిద్ధిస్తుంది అని యోగవాశిష్ఠం అంటే, ప్రయత్నం చేస్తేనే దైవ కృప ఉంటుంది అని స్వామి వివేకానంద అంటున్నారు. ఈ రెండూ భిన్నమైనవి కావు. వీటిని ఇలా అన్వయించుకోవాలి. ప్రయత్నానికి దైవానుగ్రహం తోడైతే సఫలత లభిస్తుంది. దైవం మీద భారం పెట్టి కూర్చోవడం మూర్ఖత్వం. తనను పుట్టించిన దేముడు నా భోజనం సిద్ధం చేయడా అని సింహం కదలకుండా గుహలో కూర్చుంటే ఏ మృగం తనను తినమని సింహం వద్దకు వెళ్లదు. సింహం వేటాడితేనే దానికి ఆహారం దొరుకుతుంది.

ఇక్కడో ఉదంతాన్ని గమనిద్దాం. ఎవరైనా స్టేజ్ ఎక్కి పాట పాడుతూ ఉంటే తనూ అలా పాట పాడగలగాలి అనే కోరిక ఒకతనికి ఉండేది. అతను గాయకుడు కావాలని కీర్తినార్జించాలని కోరుకునేవాడు. అందుకు అభ్యాసం కూడా చేసేవాడు. ఒక పర్యాయం శ్రోతల ముందు పాడే అవకాశం లభించింది. అయితే అతని పేరు పిలవక ముందే అతని నరాలలో బలహీనత వచ్చింది. గాభరాపడ్డాడు. అతని గొంతు ఎండిపోయింది. చమటలు పట్టాయి. గొంతులో వాక్‌తంత్రులకు పక్షవాతం వచ్చినట్లు అనిపించింది. తను పాడలేను అనుకున్నాడు.

వెంటనే లేచి డ్రెస్సింగ్ రూంలోనికి వెళ్లి అద్దంలో తన ముఖం చూసుకున్నాడు. ముఖం వివర్ణమైంది. ఆ ముఖంలో ఏదో అదృశ్య మైన భయం కనిపించింది. రాక రాక చక్కని అవకాశం వచ్చినా నాకు దైవానుగ్రహం లేకపోయింది అని బాధపడ్డాడు. దేముడు కరుణించి ఉంటే ఈ అవాంతరం వచ్చి ఉండేది కాదనుకున్నాడు. అతను చేతులు కట్టుకొని కూర్చోలేదు. నిరాశ చెందలేదు. అనుకున్నది సాధించాలన్న సంకల్పం ఉంది. ఉన్నట్టుండి ఆత్మవిశ్వాసం, చేతన అతని హృదయాంతరంగాలలో ప్రవేశించాయి. రెట్టించిన ఉత్సాహంతో వచ్చి తన కుర్చీలో మళ్లీ కూర్చున్నాడు. అప్పుడతనిలో నిరాశా నిస్పృహలు లేవు. పట్టుదల, ఇచ్ఛాశక్తి, రెండూ పెల్లుబికాయి.

నిర్వాహకులు అతడ్ని స్టేజ్ మీదకు ఆహ్వానించారు. మైకు ముందు నిలుచున్నాడు, పాట వినిపించాడు. శ్రోతలు మంత్రముగ్ధులయ్యారు. కరతాళధ్వనులతో అతడ్ని అభినందించారు. ఆ తరువాత అతను ప్రసిద్ధ గాయకుడిగా వినుతికెక్కాడు. అతను ఇటాలియన్ గాయకుడు, "ఎనరికో కెరునో".

చాలామందికి తమ లక్ష్యాన్ని సాధించలేమోనన్న భయం ఉంటుంది. అలాంటి వారిలో ఆత్మవిశ్వాసం కొరవడుతుంది. అందువలన వారు ఏమీ సాధించలేరు. పనిలో సఫలత సాధించలేకపోవడానికి కారణం పట్టుదల, ఆత్మవిశ్వాసం లేకపోవడం. అయితే దేముడిని అడ్డం పెట్టుకొని అసఫలతను దాచివేస్తారు. ముందుగా సాధించలేమేమోనని భయపడినా, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉన్న కారణం వలన స్వప్రయత్నంతో ఆ ఇటాలియన్ గాయకుడు ప్రయత్నించినందున అతడ్ని అదృష్టం వరించింది.

అతని సఫలతకు కారణం స్వప్రయత్నమూ లేక భగవంతుని దయా (అదృష్టమా) బట్టలు కత్తిరించే కత్తెరకు రెండు బ్లేడులుంటాయి. కత్తెరతో గుడ్డ కత్తిరించబడుతుంది. మరి అది ఏ బ్లేడు వల్ల కత్తిరించబడింది? ఒక బ్లేడు గుడ్డను కత్తిరించలేదు. రెండు బ్లేడులు సంయుక్తంగా పనిచేస్తేనే గుడ్డ కత్తిరించబడుతుంది. అంటే స్వప్రయత్నానికి భగవంతుని కృప అవసరం అని భావించాలి. తమ తమ రంగాలలో మహోన్నత విజయాలు సాధించిన మేధావులంతా అదృష్టం కన్నా స్వప్రయత్నానికే ప్రాధాన్య మిచ్చారు అనడం సమంజసం కాదు. వారి స్వప్రయత్నానికి భగవంతుని కృప తప్పకుండా ఉండి ఉంటుంది. దైవకృప లేదా అదృష్టం లేనిదే విజయాలు ఎవరూ సాధించలేరు. ఎవరైనా శరీర శక్తి, ప్రకృతి పదార్థాలు రకరకాల ఐశ్వర్యాలు అనుభవిస్తున్నారంటే అది భగవంతుని ప్రసాదం. ఈ భావం నిలబడడానికే భగవద్భక్తి, శ్రద్ధలు ఎంతైనా అవసరం. మనోవాంఛలు నెరవేరుస్తున్న ఆ భగవంతునిపై మనం చూసే కృతజ్ఞతాభావం. అయితే భగవంతుని కృపను పొందడానికి పూజలు ఒక సాధనం కావచ్చు. కాని పూజల ద్వారానే సంపద, జ్ఞానం వంటివి వస్తాయని శాస్త్రాలు ఎన్నడూ చెప్పలేదు. 'ఉద్యమేన సిద్ధ్యంతి కార్యాణి', 'ఉద్యోగినం పురుష సింహముపైతి లక్ష్మీ'' అని మన ప్రాచీనులు ప్రయత్నాల ద్వారానే, శ్రమతోనే కార్య సిద్ధి లక్ష్మీ ప్రాప్తి, లేదా లభిస్తాయని చెప్పారు. అయితే ప్రయ త్నానికి, శ్రమకు దైవశక్తి తోడుండాలి. పూర్వ పుణ్యంలేని సామాన్యులకు కాలం కలసి రావాలంటే దైవానుగ్రహం కావాలి. అంత మాత్రాన దేవతల పూజలతోనే అన్నీ సాధించుకోగలం అనక్కరలేదు. ధర్మంతో కూడిన సత్కర్మలతోనే దేనినైనా సాధించగలమని ఋషుల మాట. మన ఉపనిషత్తులు, భగవద్గీతాది శాస్త్రాలు వ్యక్తి ప్రయత్నానికి, కర్తవ్యనిష్ఠకు ప్రాధాన్యాన్నిచ్చాయి. మన విధ్యుక్త ధర్మ నిర్వాణమే పూజ, కర్తవ్య నిర్వహణ సామర్థ్యం, తగిన సాఫల్యం భగవత్కృప, వచ్చిన సంపదలను, విద్యను సవ్యంగా వినియోగించుకోవాలన్నా, ఆ కృప ఉండాలి. దాని కోసం భగవంతుడ్ని సదా స్మరించాలి. మన కర్మలు భగవత్ శక్తి చేతనే చేస్తున్నామని, నిరహంకారంగా, నీతిగా చేస్తే అది అర్చనమే.

యతః ప్రవృత్తిర్భూతానాం మేన సర్వమిదం తతమ్।
స్వకర్మణా తమ భర్చ్య సిద్ధిం విన్దతి మానవః॥

ఎవని వలన నిఖిల ప్రాణుల ఉత్పత్తి, వానికి కర్మ ప్రవృత్తి కలుగుతున్నదో, ఎవరిచే నీ జగత్తంతయు వ్యాపింపబడియున్నదో అట్టి పరమేశ్వరుని, పూర్వజన్మ సంస్కారము వలన సిద్ధించిన తన వర్ణాశ్రమ విహిత కర్మలతో అర్చించి మానవుడు జ్ఞాన నిష్ఠా యోగతా రూపమగు సిద్ధిని పొందును. (గీత 18-46)దీనివలన స్పష్టమైనది ఏమంటే పురుష ప్రయత్నానికి దైవకృప తోడు కావాలి. తొలకరి జల్లులు రాగానే రైతు పొలం దున్ని తగు మోతాదులో ఎరువులు వేసి మంచి విత్తనాలు వేసినంత మాత్రాన పైరు పెరగదు. దైవ కృప ఉండి సకాలంలో సరియైన వర్షాలు కురుస్తేనే రైతు శ్రమ ఫలిస్తుంది. అందువలన సఫలతకు దైవానుగ్రహం అవసరమే.

- గుమ్మా ప్రసాదరావు
(భిలాయ్ నుంచి)
09755110398

పురాణ ప్రశ్నావళి

ఘటోత్కచుని కుమారుని పేరు
బర్బరీకుడు

జటాయువు సోదరుడు
సంపాతి



కృష్ణుని కుమారుల్లో సాంబుడు ఎవరికి పుట్టాడు
జాంబవతి

సముద్ర జలాలను తాగి వేసిన మహర్షి
అగస్త్యుడు

జరత్కారుని కుమారుడు
ఆస్తికుడు

కార్తవీర్యార్జునుని సంహరించినది
పరశురాముడు

నర నారాయణుల్లో నారాయణుని తొడ నుంచి పుట్టిన అప్సరస
ఊర్వశి



చ్యవన మహర్షి భార్య
సుకన్య

గరుత్మంతుని అన్నగారు, సూర్యుని రథ సారథి
అనూరుడు



శకుంతల పెంపుడు తండ్రి
కణ్వ మహర్షి


అంతర్వాహినిగా ఉందని పేర్కొనే పుణ్య నది
సరస్వతి

కల్మషపాదుని భార్య
మదయంతి

సీతాన్వేషణ సమయంలో హనుమంతాదులకు ఆతిథ్యమిచ్చిన యోగిని
స్వయంప్రభ

కృష్ణుని మనుమడు అనిరుద్ధుణ్ని వివాహం చేసుకున్న బాణాసురుని కుమార్తె
ఉష

భీముని గద పేరు
వ్రిగోరథం






అనూరుడు

← వ్రిగోరథం

- సేకరణ: జి.పి

భగవద్గీత



అధ్యాయం 4

శ్లోకం 30:

అపరే నియతాహారాః
ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి ॥
సర్వేప్యేతే యజ్ఞవిదో
యజ్ఞక్షపితకల్మషాః ॥

తాత్పర్యము :

యజ్ఞ ప్రయోజనమును తెలిసిన ఈ కర్తలందరును పాప ఫలముల నుండి శుద్ధిపడి, యజ్ఞఫలమనెడి అమృతమును ఆస్వాదించినందున నిత్యమైన భగవద్ధామము వైపునకు పురోగమింతురు.

భాష్యము :

పైన వివరింపబడిన వివిధ యజ్ఞముల లక్ష్యము ఇంద్రియ నిగ్రహణయే. ఇంద్రియ భోగానందమే భౌతిక బంధనానికి కారణమవుతోంది. కాబట్టి దానిని విడిచి ఉన్నతమైన ఆధ్యాత్మిక స్థితికి రానంత వరకూ ఎవ్వరునూ జ్ఞాన పరిపూర్ణమైన, ఆనందమయ జీవితానికి నోచుకోరు. జీవితంలో ఈ విధమైన పురోగతి చెందిన వారు ఈ జీవితములో ఆనందాన్ని, సంపదలను పొందుటయే కాక జీవితాంతమున శాశ్వతమైన భగవద్ధామాన్ని చేరి, బ్రహ్మ జ్యోతిలో లీనమగుట గానీ లేదా భగవంతుని సాన్నిధ్యాన్ని గానీ పొందుతారు.

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘ సంస్థాపకాచార్యులు కృష్ణ కృపామూర్తి శ్రీశ్రీల ఎసి భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు రచించిన 'భగవద్గీత' యథాతథము ఆధారంగా సమర్పిస్తున్నాము.

ఆంధ్రప్రభ యాప్‌లో శ్రావ్యమైన ఆడియోతో...

android Google play | iOS iTunes

దిన ఫలాలు

మేష రాశి
కుటుంబ సఖ్యత పెరుగుతుంది. విద్యా ప్రయత్నాలు లాభిస్తాయి. అధికారులతో సంబంధ, బాంధవ్యాలు మెరుగవుతాయి. ఆధ్యాత్మిక కార్యాలలో పాలొంటారు.ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. స్థిరాస్థి వ్యవహారాలో శుభపరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆదాయంలో మెరుగైన వాతావరణం మొదలవుతుంది.

వృషభ రాశి
వాహ్యార ఒప్పందాలు లాభిస్తాయి. విద్యా ప్రయత్నాలు లాభిస్తాయి. ఆరోగ్య ప్రతికూలత ఉంటుంది. గృహ సమస్యలు ప్రబలమవుతాయి. రాజకీయ ఒత్తిడులు పెరుగుతాయి. ఆదాయం పర్వాలేదు.

మిథున రాశి
వ్యాపార నిర్ణయాలు కలసి వస్తాయి. కోర్టు వ్యవహారాలలో ఉపశమనం ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్యం పర్వాలేదు. శత్రువులు / ప్రత్యర్థులు బలపడతారు. ఆదాయంలో గట్టి ప్రయత్నాలు తప్పనిసరి.

కర్కాటక రాశి
ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. కోర్టు లావాదేవీలు, సంభాషణలు ఉపకరిస్తాయి. మానసిక ధైర్యం కలిగి ఉంటారు. శుభవ్యయం ఉన్నా ఆదాయం సమాంతరంగా కొనసాగుతుంది. పనులపై ఒత్తిడి పెరుగుతుంది. ఆదాయంలో అనుకూలత పెరుగుతుంది.

సింహ రాశి
గృహ కార్యాలు, కార్యక్రమాలు లాభిస్తాయి. వాహన నిర్ణయాలు లాభిస్తాయి. రుణ ఒత్తిడులను తట్టుకోగలుగుతారు. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తప్పనిసరి. కొత్తవారిని తొందరగా నమ్మటం ద్వారా నష్టాలు, అవమా నాలు ఉంటాయి. ఆదా యంలో అయోమయ పరిస్థితులున్నా అధిగమించ గలుగుతారు.

కన్యా రాశి
సాహన నిర్ణయాలు లాభిస్తాయి. వ్యవసాయ కార్యాలలో ప్రగతి ఉంటుంది. ఆకస్మిక వ్యయం లేకపోలేదు. ఆరోగ్యంలో మెరుగైన మార్పులు ఉంటాయి. ఉద్యోగ అభివృద్ధి కొనసాగుతుంది. ఉద్యోగ విషయాల్లో స్థిరత్వం పెరుగుతుంది. ఆదాయంలో ఆశించిన ఫలితాలు పొందగలుగుతారు.

తులా రాశి
రుణ ప్రయత్నాలు వ్యాపారపరంగా విజయవంతమవుతాయి. విదేశీ లావాదేవీలు ఉపకరిస్తాయి. వ్యయం అధికమయినా, ఆదాయం కూడా సమాంతరంగా ఉంటుంది. ఆరోగ్యం ప్రతికూలత తగ్గుతుంది. విఘ్నాలను ఓర్పుతో జయించగలుగుతారు. ఆదాయంలో ప్రోత్సాహ పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.

వృశ్చిక రాశి
పరీక్షలు ఆరోగ్య పరంగా ఉపకరిస్తాయి. వ్యాపార కార్యకలాపాలలో నత్తనడక కొనసాగుతుంది. ఉద్యోగ ఒత్తిడులు ఉన్నా, గుర్తింపు కూడా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో జాగ్రత్తలు పాటించాలి ఆదాయం పర్వాలేదు.

ధనూ రాశి
వాహన కొనుగోళ్లు ఉపకరిస్తాయి. విదేశీ సంభాషణలు లాభిస్తాయి. ఉద్యోగ విషయాల్లో ప్రోత్సాహం ఉంటుంది. ఆరోగ్యంలో మెరుగైన పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి. పోటీ వ్యాపారపరంగా ఉన్నప్పటికీ ఎదుర్కోగలుగుతారు. విద్యాపరమైన సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయి.

మకర రాశి
వ్యాపార ఒప్పందాలు అనుకూలిస్తాయి. ఉద్యోగ విభేదాలు వెలుగు చూస్తాయి. పిల్లల విషయంలో శ్రద్ధ తప్పనిసరి. ఆరోగ్యవిషయంలో కూడా మంచికార్యాలలో కూడా విమర్శలకు గురవుతారు. ఆదాయంలో ఆటంకాలని చవిచూస్తారు.

కుంభ రాశి
ఆధ్యాత్మిక కార్యాలు, కార్యక్రమాలు ఉపకరిస్తాయి. ఆరోగ్యంలో మెరుగైన మార్పులు చేకూరుతాయి. శుభప్రయత్నాలకు నడుం బిగించగలుగుతారు. గతంలోని సంఘర్షణకు స్వస్తి చెప్పగలుగుతారు. ఆదాయ మార్గాలు సులభతరమవుతాయి. ఖర్చులు ఆకస్మికం .

మీన రాశి
ఆరోగ్య పరీక్షలు రక్షణను కలిగిస్తాయి. విదేశీ విద్యా ప్రయత్నాలు అనుకూలిస్తాయి. లావాదేవీలు ఉపకరిస్తాయి. సంబంధ బాంధవ్యాలను పటిష్ఠపరచుకోగలుగుతారు. ఆశించిన ఫలితాలు ఆర్థికంగా వేగంగా పొందలేకపోతారు. కోర్టు వ్యవహారాల్లో జాగ్రత్తలు పాటించాలి. ఆదాయంలో అనుకూల మార్పులు గోచరిస్తాయి.

శ్రీ నూకల సూర్యనారాయణ



సుమతి శతకము

బలవంతుడు నాకేమని
పలువురితో నిగ్రహించి పలుకుట మేలా
బలవంతమైన సర్పము
చలిచీమల చేత చిక్కి చావదె సుమతీ!

తాత్పర్యం: నేను బలవంతుడను నాకేమి భయమున్నది అని చాలామందితో నిర్లక్ష్యం చేసి పలికి విరోధము తెచ్చుకొనుట మంచిదికాదు. అది యెప్పుడును హానిని కలిగించును. మిక్కిలి బలముగలిగిన సర్పము కూడా చలిచీమలకు లోబడి చచ్చుచుండుట లేదా?

బాలప్రభ

పొడుపు కథ

అక్కడక్కడ బంతి
అంతరాల బంతి
మద్దూరి సంతలోన
మాయమైన బంతి



పాట తెచ్చిన తంటా!

అక్బర్ పాదుషా పరిపాలించే కాలంలో ఆయన ఆస్థానంలో ఒక గాయకుడు ఉండేవాడు. ఆ గాయకుడు గానం చేస్తుంటే అక్బరు చక్రవర్తి తన్మయత్వంలో మునిగిపోయేవాడు. అందువల్ల ఆ గాయకుడిపై గొప్ప అభిమానం కలిగి అప్పటికప్పుడు ఒక శాసనం చేశాడు. తన రాజ్యంలో తన ఆస్థాన గాయకుడు తప్ప మరెవ్వరూ పాడటానికి వీల్లేదు. ఒకవేళ ఎవరైనా పాడితే వాళ్లు శిక్షార్హులు. వెంటనే మంత్రివర్యులు ఆ శాసనాన్ని దేశమంతటా దండోరావేయించారు. చక్రవర్తి శాసనం గురించి తెలియని యాచకులు పాటలు పాడుకుంటూ తిరుగుతుంటే వారిని సైనికులు బంధించి చెరశాలలో వేసేవారు. ఇదిలాఉండగా ఒకనాడు కళ్లులేని ఒక తాత తన మనవడి ఆసరాతో వీధిలో పాడుకుంటూ వస్తున్నాడు. పాట విన్న సైనికులు ఆ తాతను కూడా బంధించి కారాగారంలో వేశారు. తన తాత చెరశాలలో పడేసరికి ఆ మనవడు ఏడుస్తూ తనకు తోచిన దారిలో వెళ్లిపోతున్నాడు. ఆ బాలుడిని ఒక సాధుపుంగవుడు చూశాడు. ఎందుకు బాబూ ఏడుస్తున్నావు? అని అడిగాడు. ఆ బాలుడికి సంగీతంలో శిక్షణ ఇవ్వడం ప్రారంభించాడు. ఒక సంవత్సరకాలంలో ఆ బాలుడు సంగీతంలో చక్కని ప్రావీణ్యం సంపాదించాడు. వాడికి సాధువు మంచి ఉపాయం కూడా చెప్పాడు.

ఆ మరునాడు ఆ బాలుడు అక్బరు చక్రవర్తి సంస్థానం ఎదురుగా నిలబడి పాట పాడటం ప్రారంభించాడు. శ్రావ్యమైన అతని పాట పూర్తికాగానే సైనికులు వచ్చి ఆ బాలుడిని బంధించారు. ఆ బాలుడు సైనికులతో నేను పాదుషా వారితో మాట్లాడాలి. అందుకు అవకాశం ఇవ్వండి అని అడిగాడు.

సైనికులు ఆ బాలుడిని అక్బరు ఎదుట హాజరుపరిచారు. నా శాసనం వినలేదా నువ్వు? అని ప్రశ్నించాడు అక్బరు చక్రవర్తి. విన్నాను ప్రభూ! కానీ నేను మీ ఆస్థాన గాయకుడితో పోటీ చేయడానికి వచ్చాను. అందుకు అవకాశం ఇవ్వండి అన్నాడు ధైర్యంగా. సరే మా గాయకుణ్ణి ఓడించలేకపోతే నీకు కఠిన శిక్ష విధిస్తాను. దీనికి అంగీకారమేనా? అన్నాడు అక్బరు. అలాగే మహారాజా నేను గెలిచినట్లయితే మీ శాసనాన్ని రద్దు చేసి పాడుకోవడంలో అందరికీ స్వేచ్ఛనివ్వాలి ఏమంటారు? అని అడిగాడు. అక్బరు చక్రవర్తి దానిని అంగీకరించాడు. ఆ మరునాడే పందెం ప్రారంభమైంది. ముందుగా ఆస్థాన గాయకుడు పాటపాడసాగాడు. ఆ బాలుని గానానికి అక్కడికి కొన్ని జింకలు వచ్చి చేరాయి. తన మెడలో వేశాడా బాలుడు. ఆ బాలుడు పాట పాడటం ముగించాడు. వెంటనే అక్కడ చేరిన జింకలన్నీ వెళ్లి పోయాయి.

ఆ బాలుడు కంగారుగా ఆస్థాన గాయకుడి వైపు చూస్తూ నా పూలదండను ఆ జింక ఎత్తుకుపోయింది. ఇప్పుడు మీరు పాటపాడి ఆ జింకను రప్పించి నా పూలదండ నాకు ఇప్పించండి మహాశయా, అన్నాడు వినయంగా. ఆస్థాన గాయకుడు తెల్ల మొహం వేశాడు. కానీ చేసేదిలేక గానం ప్రారంభించాడు. కానీ ఒక్క జింక కూడా రాలేదు. ఆ తర్వాత ఆ బాలుడు పాట ప్రారంభించాడు. మళ్లీ జింకలన్నీ వచ్చి అక్కడ చేరాయి. అక్బరు పాదుషా తన సైనికులను పిలిచి పాట పాడినందుకు శిక్షగా మనం బంధించిన ఖైదీలందరినీ విడిచిపెట్టండి అని ఆజ్ఞాపించాడు. అప్పటికప్పుడు అక్బరు తను చేసిన శాసనాన్ని రద్దు చేశారు. చెరసాలలో పడినవాళ్లు విడదలై వచ్చారు. ఆ బాలుని తాత కూడా వారిలో ఉన్నాడు. తమ విడుదలకు కారణమైన ఆ బాలుడి తాత సంతోషం పట్టలేక మనవణ్ణి కౌగిలించుకున్నాడు. విడుదలైన వాళ్లంతా కృతజ్ఞతలు తెలియజేశారు. అక్బరు చక్రవర్తి ఆ బాలుడిని ఘనంగా సత్కరించి అతనికి తన కొలువులోనే స్థానం కల్పించాడు.

- ఉలాపు బాలకేశవులు

అమ్మ మనసు



పుస్తకాల తోట

హాయ్ బుజ్జాయిలూ!! మన భారతమ్మ స్వాతంత్ర్యం పొందిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ మన అందరం మన దేశమాత ప్రతిరూపం అయిన జెండా పండగ చేసుకున్నాముకదూ? అమ్మ అంటే ఎంత గొప్పదో అమ్మ మనసు కూడా అంతే గొప్పది. దాని గురించి మరింత తెలుసుకోవాలంటే దాసరి వెంకటరమణ బాబాయ్ వ్రాసిన అమ్మ మనసు కథల పుస్తకం చదవాల్సిందే మరి. 22 కథలు గల ఈ పుస్తకంలోని అన్ని కథలు మెదడుకు మేతపెట్టేవే. ప్రతి కథలో యుక్తినిండి ఆసక్తిగా ప్రశ్నలప్రవాహాల్లో సాగి చివరికి చక్కని జవాబుతో కూడిన సందేశం అందించి ఆనందం కలిగిస్తుంది.

వైద్యుడి పొగరు కథలో ఒక గ్రామీణ వైద్యుడు ఆ దేశ రాజు యొక్క నయంకాని వ్యాధిని నయం చేసి తన ఊరిని ఎలా బాగుచేసాడో తెలుస్తుంది. ప్రచండమైన వేడిని తాను మింగి తనను నమ్ముకున్న వారికి చల్లదనం పంచేదెవరు? అన్న మునీశ్వరుడి ప్రశ్నతో ఆలోచనలో పడ్డ కిషోర్ అనే అల్లరిపిల్లవాడు దానితోనే తన జీవితాన్ని మార్చుకున్నతీరు చక్కగా చెప్పింది ''అమ్మ మనసు' కథ.

సమాజంలోని భిన్న మనస్తత్వ వ్యక్తులున్న వాళ్ల మనసు నొప్పించకుండా వారిద్వారా మన అవసరాలు ఎలా తీర్చుకోవాలో తెలియజెప్పే కథ '' నైపుణ్యం'' అలాగే చెడు మాటల వల్ల కలిగే ఇబ్బందులు, దైవ శక్తిని తెలుసుకోవడానికి అవసరమైన ''జ్ఞాననేత్రం'' గురించి ఇందులోని కథలు ఆసక్తికరంగా వివరిస్తాయి. కథలన్నీ సందేశం- యుక్తి సంగమాలుగ నడిచి చదవాలనే ఇష్టం కలిగిస్తాయి. కథల వాతావరణం కాస్త పాతకాలపు తీరు అలనాటి ప్రాంతాలు, వ్యక్తులు, పేర్లుతో ఉండటం కొద్దిగా కష్టం అనిపించినా ఇష్టం అయితే కష్టం కాదు అనే సామెత నిజం చేస్తుంది.

బాలసాహిత్య చరిత్రలోనే ఒక కొత్తరికార్డు సొంతం చేసుకున్న ఈ అమ్మమనసు పుస్తకం ఏకంగా ఆరుసార్లు ప్రచురణపొంది పన్నెండువేలకు పైగానే పుస్తకాలు అమ్ముడుపోయాయి. అంటే ఈ పుస్తకం ఎంత గొప్పదో ప్రత్యేకంగా చెప్పాలా!?? మరెందుకు ఆలస్యం దీనిని మీరు సొంతం చేసుకోండి మరి.

పుస్తకం పేరు: అమ్మ మనసు
రచయిత: దాసరి వెంకట రమణ
పేజీలు: 92, వెల రూ: 100
దొరికే చోటు: ఫ్లాట్ నెంబర్ 4, సుష్మ థియేటర్ ప్రక్కన వనస్థలిపురం, హైదరాబాద్-70
సెల్ : 9000572573
పరిచయకర్త: డాక్టర్ అమ్మిన

ఫొటోగ్రఫీ నా హాబీ



తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీ నిర్వహించిన వార్షికోత్సవంలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీలో యంగ్ అచీవర్ అవార్డును ధృవ్ సోని సొంతం చేసుకున్నాడు. హైదరాబాద్ హార్వర్డ్ పబ్లిక్ స్కూల్ నుంచి పదవతరగతి పూర్తిచేసిన ఈ బాలుడు 500 పై చిలుకు ఈవెంట్స్, 50 కి పైగా పెళ్లిళ్లకు ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ సేవలందించాడు.

ఇటీవలి కాలంలో ధృవ్ సోని అనేక అంతర్జాతీయ, జాతీయ ప్రాజెక్టులు నిర్వహించారు. న్యూయార్క్ ఫిల్మ్ అకాడమీలో పనిచేయాలన్నది తన చిరకాలవాంఛ అంటాడు ఈ యంగ్ ఫోటోగ్రాఫర్. ఫోటోగ్రఫీని హాబీగా ఎంచుకున్నాడు ఈ బాలుడు. ఎంత బిజీగా ఉన్న స్కూల్ ఎగ్గొట్టని ధృవ్ సోని పుట్టింది ఆగస్టు 19. అంటే ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం రోజు అన్నమాట.

ఇలా చేస్తే మీరే విజేతలు!



హాయ్ ఫ్రెండ్స్ చాలా హడావిడిగా ఉన్నట్టున్నారు. వీధు ల్లో పిల్లల హడావిడి కనిపిస్తుంది. ఎందుకా అని ఆలోచిస్తే అప్పుడు అర్థమైంది. ఈ వారంలోనే వినాయక చవితి అని... ఈ పండుగంటే పిల్లలందరికీ భలే ఇష్టం ఎందుకనీ.. ప్రతి పండుగ ఒకటే రోజు జరుపుకుంటారు కానీ ఇది మాత్రం వాడవాడలా, ఊరు ఊరా తొమ్మిదిరాత్రులు ఆనందమే ఆనందం. మరో విశేషం కూడా ఉంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలలో తమ ప్రతిభను ప్రదర్శించుకునేందుకు అవకాశం ఉంటుంది. అందుకోసమే నృత్యాలు, పాటలు, సంగీతం, మిమిక్రీ వంటి తమ కళలతో అందరిముందుకు వస్తారు. వారే భవిష్యత్తులో ఆయా రంగాల్లో గొప్పవారు కావడానికి ఇవి వేదికలుగా నిలుస్తాయి. అంతేకాదు చూసేవారికి కూడా ఆనందమే. వారికి సహకరించే వారు కూడా ఊపిరిసలపకుండా పనిచేస్తుంటారు. మరి అంతటి ఓపిక ఎలా వచ్చింది. ఎందుకొచ్చింది అనుకోకండి. తమ ప్రతిభను కనబరచడానికి ఇదొక వేదిక దొరికిందనే అవకాశమే వారికి పట్టుదల అలవాటు చేస్తుంది. ఈ సందర్భంగా మనం కొన్ని అంశాలను తెలుసుకుందాం. మన విజేతలం కావాలంటే ఏం చేయాలి? అనే ప్రశ్న ప్రతి ఒక్కరికీ వస్తుంటుంది. ఇలాంటి వేదికలను ఉపయోగించుకుని ఒక్కో మెట్టు ఎక్కుతూ మెట్టును చేరుకోవాలి. అందుకోసం కొన్ని అంశాలను మనం అలవాటు చేసుకోవాలి. ఇతరులు వెనుకాడుతున్నప్పుడు అంటే భయపడుతున్నప్పుడు మనం నమ్మకంతో ముందడుగు వేయాలి. మనపై మనం విశ్వాసాన్ని పెంచుకుని ముందుకుసాగాలి. ఇతరులు ఆడుకునే సమయంలో మనం ఆలోచిస్తుండాలి. ఇతరులు నిద్రిస్తున్న సమయంలో మనం చదువుకుంటూ, నేర్చుకుంటూ ఉండాలి. ఇతరులు పనులను వాయిదా వేస్తున్నప్పుడు మనం ఏం చేయాలి. ఒక నిర్దుష్టమైన సమయాన్ని పెట్టుకుని ఆ పని పూర్తి చేయాలి. ఇతరులు ఊహల్లో తెలియాడుతున్నప్పుడు మనం పనిలో చొరవ తీసుకుని ప్రారంభించాలి. ఇతరులు పని చేయాలి. ఎలా చేయాలి, ఎప్పుడు చేయాలి, ఎలా ప్రారంభించాలి, ఎక్కడ చేయాలి అనుకుంటున్న సమయంలోనే మనం పనులను మొదలు పెట్టాలి. ఇతరులు కాలక్షేపం చేస్తూ అంటే కబుర్లు చెప్పుకుంటూ టీవీ చూస్తూ కంప్యూటర్‌తో కాలక్షేపం చేస్తూ సెల్‌ఫోన్లో ఆడుతున్న సమయంలో మనం మన పనిలో నిమగ్నం కావాలి. ఇతరులు మాట్లాడుతున్నప్పుడు ఆ మాటలన్నీ శ్రద్ధగా వినాలి. ఎందుకంటే ఆ మాటల్లో మనకు పనికి వచ్చే అంశాలు ఎన్నో ఉంటాయి. అంతేకాకుండా ఏవి చేయకూడదో కూడా తెలుసుకునే అవకాశం కూడా ఉంటుంది. పనిలో చికాకు పడుతున్న సమయంలో, మీకు చిరాకు అనిపించినా దాన్ని పట్టించుకోకుండా మీరు చిరునవ్వులు చిందిస్తూనే ఉండాలి. ఈ పని నా వల్ల కాదు అనుకుంటూ చాలామంది మధ్యలోనే ఆ పనిని నిలిపివేస్తారు అది మంచి పద్ధతికాదు. ఆ పని శ్రమ అనిపించినా, కష్టం అనిపించినా దాన్ని కొనసాగించాలి. కానీ మధ్యలో నిలిపివేయకూ డదు. ఇలా మనం చిత్తశుద్ధితో చేయగలిగితే సునా యాసంగా మీరు అనుకున్నది సాధించగలరు. ఎందుకంటే ఇందుకంటే ఇష్టంలేని రంగంలో కష్టించడమే ఒత్తిడి. అంటే నచ్చిన రంగంలో ఎంతగా పాటుపడినా, కష్టపడినా, అలుసూ సొలుపూ ఉండదు. మీరంతా వినాయక చవితి సందర్భంగా ఈ నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. మీ ప్రతిభను పలువురు ప్రశంసించాలి.

- టి వేదాంతసూరి

బాల్యమంటే కథలతో సావాసం

బాలసాహితీ బంధువులు-18



చిరునామా
తిరుమల శ్రీ
7-1-221/1, 102
సిరిషైడ్, బల్కంపేట,
హైదరాబాద్-500016
సెల్ : 9394291998

తెలుగుతో పాటు హిందీ, ఆంగ్లభాషలపై మంచి పట్టుండి బాలల కోసం మూడు భాషల్లో రచనలు చేసిన తాతయ్య తిరుమలశ్రీ. ఖమ్మం జిల్లా భద్రాచలంలో 1945న పుట్టారు. అమ్మ మంగారత్నం, నాన్న పామర్తిసత్యం. ఎంఎ (సోషియాలజీ), ఎల్ఎల్‌బి, సిఎఎస్ చదివారు. భారతప్రభుత్వపు సిఎస్ఐఆర్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (సిఎఎస్) కి చెందిన వీరు, జాతీయ పరిశోధనాలయాల 'చీఫ్ కంట్రోలర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్' గా పదవీవిరమణ చేశారు. తిరుమలశ్రీ తాతయ్య అసలు పేరు పామర్తి వీరవెంకట సత్యనారాయణ. అయితే తిరుమలశ్రీ, విశ్వమోహిని వీరి కలంపేర్లు. ఈ తాతయ్య బాలలకోసం అనేక కథలు రాశారు. చందమామ, బాల, బాలజ్యోతి, బాలరంజని, బాలమిత్ర, బుజ్జాయి, బాలభారతి, బాబు, చిన్నారి, జాబిల్లి, చిన్నారిలోకం, ప్రియదత్త, బాలతేజం, చిన్నారులు, చిట్టివికటన్, చంపక్ (తెలుగు), చంద్రబాల, అపురూప, బాలభారతం, శ్రీవాణి పలుకు మాసపత్రికల్లోనూ, వెబ్ మ్యాగజేన్స్‌లోనూ 400కి పైగా కథలు ప్రచురింపబడ్డాయి. చందమామలో ప్రచురించబడిన 'పసిపాప చూపిన మార్గం' కథను మహారాష్ట్ర ప్రభుత్వం మరాఠీ పాఠ్యపుస్తకాలలో చేర్చడం విశేషం. ఆకాశవాణిలో కూడా పలు బాలల నాటికలు, కథలు ప్రసారం అయ్యాయి.

చందమామలో ప్రచురింపబడిన 'విమర్శ' కథలో ఆధునిక భావాలను చక్కగా చొప్పిస్తారు. కుటుంబ పెద్ద అభిప్రాయాలను కుటుంబ సభ్యులే ఏకగ్రీవంగా అంగీకరించలేనప్పుడు, రాజు ఆదేశాలను నిర్ణయాలను సామంతులు, పాలితులు ఏకగ్రీవంగా ఎలా ఆమోదించగలరు అనే సార్వత్రిక అంశంతో కథ నడిపిస్తారు. తిరుమల శ్రీ తాతయ్య తన పదిహేనేళ్ల వయసులో చదివిన మొదటి కథల పత్రిక చందమామ. అందులోని జానపద గాథలు, బేతాళకథలు, సీరియల్స్, అందమైన బొమ్మలు వీరిని ఎంతగానో ఆకట్టుకునేవి. చిన్నతనంలో వీరికి పుస్తక పఠనంపై ఆసక్తి రచనలు చేయాలన్న ఉత్సుకత కలగటానికి మూలం బాలల పత్రికలే! ఆ తర్వాత చందమామలోనే అనేక కథలు రాసి చందమామ రచయితగా గుర్తింపు తెచ్చుకున్నారు. తిరుమలశ్రీ కేవలం తెలుగుబాలలకోసమే కాకుండా హిందీ, ఇంగ్లీషు భాషల్లో కూడా పలు బాలల కథలు పత్రికల్లో ప్రచురించారు. ఆంగ్లంలో చంపక్, చందమామ, గోకులం, మ్యాజిక్ పాట్, చిల్డ్రన్స్ డైజెస్ట్, బెస్ట్‌యు, టింకిల్, చంద్రబాల పత్రికల్లో 150కి పైగా కథలు, హిందీ చంపక్‌లో 20 కథలు ఇప్పటివరకు ప్రచురించబడటం విశేషం. బాల్యమంటే గోళికాయలు, గూటిబిళ్లలు, కోతి కొమ్మచ్చులు, దాగుడు మూతలు, తొక్కుడు బిళ్లలాటలూ మాత్రమే కాదు. కథలతో సావాసం కూడా! అంటారు తిరుమలశ్రీ.



నిర్వహణ: పైడిమర్రి రామకృష్ణ
సెల్: 9247564699

దారితెలిసిన వలస పక్షులు

పిల్లలు ఇంట్లో ఉంటే అల్లరి చేస్తుంటారు. వీరికి మంచి విషయాలు చెప్పడం ద్వారా విజ్ఞానం పెరగడంతో పాటు కాలక్షేపం కూడా అవుతుంది. పక్షుల గురించి మీకు కొన్ని ఆసక్తికర అంశాలు. పక్షులు శాంతి సందేశాలు. మనకు రోజూ కనిపించే పక్షులే కాకుండా పలు రకాల పక్షులున్నాయని తెలుసు కదా! అయితే వీటిని మనం రోజు చూడలేకపోయినా వలస వచ్చినప్పుడు చూడొచ్చు. ఉదాహరణకు, నెల్లూరు జిల్లాలోని పులికాట్ సరస్సు వద్దకు ప్రతి ఏటా వివిధ రకాల పక్షులు వలస వస్తుంటాయి. ఇక్కడ వీటికోసం ప్రత్యేకంగా ఫెస్టివల్ కూడా నిర్వహిస్తుంటారు. వివిధ దేశాల నుంచి రకరకాల




పక్షులు ప్రతి ఏటా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వస్తుం టాయి. ఇలా ఎందుకు వెళతా యో, ఎలా వెళతాయో తెలుసా? ఈ భూమి మీద ఉన్న వివిధ ప్రాంతాలను గుర్తించే శక్తి వీటికి ఉంది. వలస పోవడానికి ముందు పక్షులు సమావేశమవుతాయి. అనంతరం తమ దృష్టి వ్యవస్థ ద్వారా ఒకే ప్రాంతానికి చేరుకుంటాయి. అలాగే తమ మెదడులో ఉన్న మాగ్నటైట్ ద్వారా భూ అయస్కాంత క్షేత్రాల్ని వెతుక్కుంటూ వాటికి తగ్గట్టు తమ దృష్టి వ్యవస్థను మార్చుకుంటూ అదే ప్రదేశాలకు చేరుకుంటాయి.

పకపక



ఆస్తి పంపకాల్లో

పరమేశ్వర్: అదేంటి ఫ్యానుకుండాల్సిన మూడు రెక్కల్లో ఒక్కటే మిగిలింది?
సంజీవ: ఆస్తి పంపకాల్లో నా కొడుకు లిద్దరు చెరో రెక్క పట్టుకుపోయార్ రా!






నెక్లెస్ చూసినప్పటినుండి

భార్య: ఏవండీ.. నాకు కడుపులో మంటగా ఉంది
భర్త: ఎప్పటినుండే
భార్య: ఎదురింటావిడ మెడలో నెక్లెస్ చూసినప్పటినుండి

గొలుసు

అప్పారావ్: కాపలాకి కుక్కను కొన్నారుగా. ఇంకా గేటు దగ్గర వాచ్‌మెన్ ఎందుకు?
సుబ్బారావ్: దాని మెడలో గొలుసు ఎవరైనా ఎత్తుకు పోతారని






పరీక్షల్లో ఫెయిల్

సుబ్బలక్ష్మి: ముఖం మీద టవల్ కప్పుకుని తిరుగుతున్నావేం?
చింటూ: పరీక్షల్లో ఫెయిల్ అయితే నాన్నగారు ముఖం చూపించొద్దన్నారని!

ఆలోచిస్తున్నానమ్మా

మీనాక్షి: గంట నుంచీ ఏమి చేయకుండా అలా ఆలోచిస్తున్నావెందుకు?
బన్నీ: సమయాన్ని వృధా చేయకుండా ఎలా ఉండాలోనని ఆలోచిస్తున్నానమ్మా!



బంగారు పలుకు

తెలివిగలవారు ఎప్పుడూ కూడా ఇతరులు వైఫల్యం పొందినచోట నుంచి విజయాన్ని సాధించటం ప్రారంభిస్తారు

- ఎల్ స్టోన్







స్పైడర్ తమిళ ఆడియోకు రజనీ?

మహేష్‌బాబు తాజా చిత్రం స్పైడర్ నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. దసరా సందర్భంగా సెప్టెంబర్ నెలాఖరులో ఈ చిత్రాన్ని విడుదల చేసే దిశగా పనులు చురుకుగా సాగుతున్నాయి. ఎ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఆడియోను త్వరలో విడుదల చేయాలనుకుంటున్నారట. అందులో భాగంగా తమిళ ఆడియోను చెన్నైలో విడుదల చేయాలని చిత్రబృందం నిర్ణయించుకున్నట్లు సమాచారం. అదీగాక మహేష్‌బాబు తొలిసారి ఈ చిత్రం ద్వారా తమిళ ప్రేక్షకులకు పరిచయం కానుండటంతో ఆడియో వేడుకను భారీగా జరిపితే బావుంటుందని భావించి, సూపర్‌స్టార్ రజనీకాంత్‌ను ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తున్నారట. రజనీ నటిస్తున్న 2.0. చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అదే సంస్థ స్పైడర్ చిత్రాన్ని విడుదల చేయనుండటంతో రజనీ ఈ వేడుకలో తప్పనిసరిగా పాల్గొంటారని వినిపిస్తోంది. మహేష్‌బాబు సరసన రకుల్‌ప్రీత్‌సింగ్ నాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి హేరీస్‌జైరాజ్ సంగీతాన్ని సమకూ రుస్తుండగా, సంతోష్‌శివన్ ఛాయాగ్రహణా న్ని అందిస్తు న్నారు. ఎన్.వి.ప్రసాద్, ఠాగూ ర్ మధులు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

చివరి దశ షూటింగ్‌లో
జై లవకుశ



జూ.ఎన్టీఆర్

జూ.ఎన్టీఆర్ తాజా చిత్రం జై లవకుశ షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఎన్టీఆర్ తొలిసారి త్రిపాత్రాభినయంలో కనిపించబోతున్న ఈ చిత్రంపై ఇప్పటికే అంచనాలు మిన్నంటాయి. అదీగాక వరుస విజయాలతో ఎన్టీఆర్ సందడి చేస్తుండటం కూడా ఈ చిత్రం పట్ల ట్రేడ్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఈ మధ్య వచ్చిన ఈ చిత్రంలోని లవ పాత్రకు సంబంధించిన లుక్ ప్రేక్షకాభిమానులను విపరీతంగా ఆకట్టుకోవడంతో వినాయకచవితి సందర్భంగా టీజర్‌ను విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. అలాగే దేవిశ్రీప్రసాద్ సంగీత సారథ్యంలో రూపొందిన ఆడియో ఎప్పుడెప్పుడు విడుదలవుతుందా! అని ప్రేక్షకలోకం ఆతృతగా ఎదురుచూస్తోంది. సెప్టెంబర్ మొదటివారంలో ఆడియోను విడుదలచేసి, అదేనెల 21న సినిమాను విడుదల చేసేందుకు చిత్రబృందం నిర్ణయించుకుంది. బాబి (కె.యస్.రవీంద్ర) దర్శకత్వంలో ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై కల్యాణ్‌రామ్ నందమూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ సరసన రాశిఖన్నా, నివేదాథామస్ కథానాయికలుగా నటిస్తుండగా, ఈ చిత్రానికి సి.కె.మురళీధరన్ ఛాయాగ్రహణాన్ని అందిస్తున్నారు.

ఫుల్ జోష్



అనుపమ పరమేశ్వరన్

ఒకేఒక్క మలయాళ చిత్రం ప్రేమమ్ ముగ్గురు హీరోయిన్ల కెరీర్‌నే మార్చివేసింది. వారిలో అనుపమ పరమేశ్వరన్ ఒకరు. అందంతో పాటు పాత్రోచితంగా చక్కటి అభినయాన్ని కనబరుస్తుండటం కూడా ఈ భామకెంతో కలిసొచ్చింది. దాంతో తెలుగు సినీరంగంలో అవకాశాలు రావడమే కాదు ఇప్పటికే హ్యాట్రిక్ విజయాలతో తన దూకుడును కొనసాగిస్తోంది. అ..ఆ, ప్రేమమ్, శతమానంభవతి చిత్రాలు టాలీవుడ్‌లో ఆమెకెంతో పేరు తెచ్చిపెట్టాయి. ఈ నేపథ్యంలో సినిమాలపై సినిమాలు రావడమే కాదు ఒకటికి నాలుగు చిత్రాలతో ఆమె బిజీబిజీగా ఉంటూ ఫుల్ జోష్‌తో ఉంది. లోగడ మలయాళంతో పాటు ధనుష్ సరసన కోడి అనే తమిళ చిత్రం చేసినా ఇప్పుడు తెలుగు చిత్రాలకే ఆమె అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు ఒప్పుకుంటున్న చిత్రాలను బట్టి తెలుస్తోంది. ప్రస్తుతం తెలుగులో రామ్, కిషోర్ తిరుమల కలయికలో స్రవంతి రవికిషోర్ నిర్మిస్తున్న ఉన్నది ఒకటే జిందగీ చిత్రంలోనూ, సాయిధరమ్‌తేజ్, కరుణాకరన్‌ల కలయికలో కె.యస్.రామారావు నిర్మిస్తున్న తాజా చిత్రంలోనూ అనుపమ నటిస్తోంది. ఇంకా నాని, మెర్లపాక గాంధీ కలయికలో రూపొందబోయే కృష్ణార్జున యుద్ధం చిత్రంలోనూ, నాగచైతన్య, చందూ మొండేటి కలయికలో రూపొందే సవ్యసాచి చిత్రంలోనూ అనుపమనే కథానాయికగా ఎంపిక చేసినట్లు వినిపిస్తోంది. ఇదిలావుండగా, ఈ మలయాళీ భామ తన డబ్బింగ్ తానే చెప్పుకోవాలని తెలుగు భాషను మరింత బాగా నేర్చుకుంటోందట.

సెప్టెంబర్ 8న మేడమీద అబ్బాయి



అల్లరి నరేష్, జాహ్నవి

అల్లరి నరేష్ నటిస్తున్న తాజా చిత్రం మేడమీద అబ్బాయి. జాహ్నవి ఫిల్మ్స్ పతాకంపై బొప్పన చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. నిఖిల విమల్ నాయిక. జి.ప్రజిత్ నటిస్తున్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 8న విడుదల చేయనున్నారు. నిర్మాత మాట్లాడుతూ కొత్తదనంతో ఉన్న కథతో చేస్తున్న చిత్రమిది. నరేష్ కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుందనే నమ్మకం ఉంది. రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో స్క్రీన్‌ప్లే హైలెట్‌గా ఉంటుంది. సహజమైన అంశాలతో థ్రిల్లింగ్ కలిగిస్తూనే నరేష్ తరహా వినోదం ఉంటుంది. సెన్సార్ సభ్యుల అభినందనలతో క్లీన్ యు సర్టిఫికెట్ లభించింది అని తెలిపారు.

జయప్రకాష్, తులసి, సుధ, సత్యం రాజేష్, ఆది, పద్మజయంతి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం ఉన్ని ఎస్. కుమార్, సంగీతం షాన్ రెహమాన్.

వైద్య విద్యార్థి కథతో
అర్జున్‌రెడ్డి

పెళ్లిచూపులు చిత్రం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించిన విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం అర్జున్‌రెడ్డి. ఆయన సరసన షాలిని హీరోయిన్, సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో భద్రకాళి పిక్చర్స్ పతాకంపై ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది. ఈ విషయాన్ని దర్శక, నిర్మాతలు తెలియజేస్తూ, ఇందులో విలక్షణ మెడికల్ విద్యార్థి పాత్రలో విజయ్ దేవరకొండ కనిపించనున్నారని, ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేషమైన స్పందన లభించిందని అన్నారు. అలాగే రధన్ సంగీతాన్ని అందించిన ఈ చిత్రం ఆడియో



విజయ్ దేవరకొండ, షాలిని

ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందేనని, ఏ పాటకు ఆ పాట ఎంతోబాగా అలరింపజేసినట్లు శ్రోతలు చెబుతున్నారని వారు అన్నారు. ఇవన్నీ సినిమాకు కలిసొచ్చే అంశాలని, చిత్రం కూడా తాము అనుకున్నట్లుగా చాలాబాగా రావడంతో తప్పకుండా ప్రేక్షకుల ఆదరణ లభిస్తుందన్న నమ్మకం ఉందన్నారు. నిర్మాత ప్రణయ్ వంగా మాట్లాడుతూ, హీరోహీరోయిన్లు అందించిన సహకారంతోనే హైదరాబాద్, డెహ్రాడూన్, మంగళూరు, న్యూఢిల్లీ, ఇటలీ వంటి లొకేషన్లలో షూటింగ్ చేయగలిగాం. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న చిత్రమిది. ఎగ్జిక్యూషన్, కెమెరా పనితనం, సౌండ్ డిజైనింగ్ వంటివి కూడా ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయి అని చెప్పారు. ఇంకా ఈ చిత్రంలో జియాశర్మ, ప్రియదర్శి, కమల్‌కామరాజు, సంజయ్ స్వరూప్, కాంచన తదితరులు తారాగణం. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: రాజ్ తోట, ఎడిటింగ్: శశాంక్.

మమ్మల్ని గౌరవంగా చూపిస్తున్నారు



నాయికలను అందాల ప్రదర్శనకే పరిమితం చేసే పరిస్థితిలో మార్పు వస్తోందని కరీనా కపూర్ చెబుతోంది. హిందీ తెరపై నాయికలు గౌరవప్రదంగా నటించే రోజులు వచ్చాయంటోంది. సమాజంలో ఆత్మవిశ్వాసంతో మహిళలు ఎదిగిన క్రమంలో...ఆ ప్రభావం చిత్ర కథల్లో కనిపిస్తుందని కరీనా చెప్పింది. సైఫ్ అలీఖాన్‌తో పెళ్లి, ఓ అబ్బాయి జన్మించాక కొంత కాలం విరామం తీసుకుంది కరీనా. ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చేందుకు సిద్ధమవుతోంది. 'వీర్‌దే వెడ్డింగ్ ' అనే చిత్రంలో స్వర భాస్కర్, సోనమ్ కపూర్‌తో కలిసి నటిస్తోంది. ఇటీవల కరీనా మాట్లాడుతూ...నాయికలు పరిశ్రమలో గౌరవంగా నటించే రోజులు వచ్చాయని చెప్పింది. 'కొత్తగా వస్తున్న దర్శకులు, రచయితలు నాయికల పాత్రలను ఉన్నతంగా రచిస్తున్నారు, తెరకెక్కిస్తున్నారు. ఇది బాలీవుడ్‌లో నాయికలకు గొప్ప దశ. వాళ్లు గతంలోలా అందానికే పరిమితం కావడం లేదు. మంచి సినిమాలు చేయగలుగుతున్నారు.' అని చెప్పింది. వృత్తిని, వ్యక్తిగత జీవితాన్ని సమతూకం చేయడంపై కరీనా స్పందిస్తూ...'నేను ఎప్పుడూ జీవితాన్ని సమతూకం చేస్తూనే వచ్చాను. పెళ్లై, కొడుకు పుట్టాక ఇంకాస్త జాగ్రత్తలు తీసుకుంటున్నా. ఈ విషయంలో నా భర్త, కుటుంబ సభ్యుల సహకారం చాలా ఉంది. ఒక గృహిణిగా, నటిగా నా బాధ్యతలు నిర్వహిస్తూ కొనసాగడం సంతృప్తిగా ఉంది. వ్యక్తిగతంగా నాకొక గుర్తింపు ఉండాలని భావిస్తాను.' అని అంది.

కరీనా కపూర్

యువత సమస్యలకు తెరరూపం
తారామణి

అంజలి, ఆండ్రియా, వసంత్ రవి ప్రధాన పాత్రలు ధరించిన తారామణి తమిళనాట విజయం సాధించింది. టెక్నాలజీ కారణంగా యువత ఎదుర్కొంటున్న సమస్యలను ఇందులో చూపించారు. ఈ చిత్రాన్ని తెలుగులో తారామణి పేరుతోనే డివి సినీ క్రియేషన్స్ పతాకంపై డి.వెంకటేష్ అనువదిస్తున్నారు.

నిర్మాత మాట్లాడుతూ ముక్కోణపు ప్రేమకథా చిత్రమిది. తమిళనాడులో బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. రామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తోంది. ఈ సినిమా ట్రైలర్‌ను కమల్‌హాసన్, పాటలను రజనీకాంత్ విడుదల చేశారు. ఇప్పుడు ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. అనువాద కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇదే నెల లేదా సెప్టెంబర్‌లో రిలీజ్ చేయబోతున్నాం అని చెప్పారు.



ఆండ్రియా, వసంత్ రవి